ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-10-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 251 పేజీలు: 16 వెల: 8.00



ఐఒడి అవార్డుకు నారా భువనేశ్వరి ఎంపిక 2లో
పప్పు దినుసుల సాగు మరింత పెరగాలి: ప్రధాని 5లో

# సంపద వృద్ధికి సమగ్ర కృషి



### ప్రజల కోసం పలు పబ్లిక్ పాలసీలు
## మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా పనులు
### 2027 డిసెంబరుకు పోలవరం పూర్తి
## వచ్చే జనవరికి క్వాంటం వ్యాలీ సిద్ధం: సీఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రతి ప్రతిపాదన, ప్రణాళిక కచ్చితంగా కార్యచరణలోకి తీసుకుని రావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.16 నెలల కితం పూర్తి ఆర్థికసంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని క్రమంగా గాడిలో పెడుతున్నామని, ఒకరకంగా మెరుపు వేగంతో కార్యచరణ చేస్తున్నామని, అమరావతి నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు.మరో రెండు రోజుల్లో సీఆర్డీఏ కార్యాలయం అమరావతిలో అందుబాటులోకి వస్తోందని సీఎం స్పష్టం చేసారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విధ్వంసం చేస్తే, మేము వికాసం వైపునకు తీసుకుని వచ్చామన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు అధిగమించమని కాదు.ఆ ప్రభావాన్ని సంక్షేమంపై పడనివ్వడంలేదు. సంపద సృష్టించే దిశలో నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఆదాయ అర్జన రంగాలపై దృష్టి పెట్టామన్నారు.సూపర్ సిక్స్ వాగ్దానాలను సూపర్‌హిట్ చేసామన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధిపై పలువురు మంత్రులు, ఎంఎల్‌ఏలు అధికారులు 15 ఏళ్ళ ఆయన ముఖ్యమంత్రి ప్రస్థానం సందర్భంగా అభినందించారు.ఈ సందర్భంగా సీఎం వారితో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.కొన్ని అంశాలపై సమీక్షలు నిర్వహించారు.ఆయా అంశాలపై సీఎం మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధి అన్ స్టాపబుల్ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో సంక్షోభాలు వస్తున్నాయని, నేపాల్, బంగ్లాదేశ్, ఫ్రాన్స్ ఇలా చాలా దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు చూస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు. సుస్థిరతకు, నాయకత్వానికి మారుపేరు భారతదేశమేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా సంస్కరణలు ప్రారంభించి అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరించామని అన్నారు. దీనిపై మాట్లాడుతూ విశాఖ, అమరావతి, విజయవాడ, తిరుపతి వంటి నగరాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నామన్నారు. సేవల రంగం ద్వారా ఎక్కువ గ్రోత్ సాధించేలా చర్యలు చేపట్టామన్నారు. అమరావతిలో ప్రారంభించిన ప్రతిపని రాబోయే మూడేళ్లల్లో పూర్తి అవుతాయని, రూ.50వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులు పూర్తయి, ప్రధానిచే ప్రారంభం అవుతాయన్నారు. 2019లో గెలిచి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తి అయ్యేది. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. అధికారంలోకి వచ్చాక పోలవరంపై దృష్టి పెట్టాం. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేస్తాం. కియా ఫ్యాక్టరీ కోసం గొల్లపల్లి రిజర్వాయరును ఒక్క ఏడాదిలో పూర్తిచేసి నీరిచ్చాం. హంద్రీనీవా ప్రాజెక్టు కాల్వల విస్తరణ పనులు కేవలం 100 రోజుల్లో పూర్తి చేసి నీరు ఇచ్చామని అని సీఎం అన్నారు. అమరావతిలో మొత్తం ప్రైవేట్ భూములే. హైటెక్ సిటిరాక ముందు హైదరాబాద్‌లో ఎకరం రూ.1లక్ష >>2



### మరిన్ని గ్లోబల్ సిటీలకు
# విమాన సర్వీసులు
### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ–సింగపూర్ మధ్య నూతన విమాన సర్వీస్‌ను ఇండిగో సంస్థ ప్రారంభించనుంది. ఈ సేవను విజయవాడ నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలకమైన పాత్రపోషించారు. తాజాగా ఈ సర్వీసుకు సంబంధించి వివరాలను రామ్మోహన్ నాయుడు మీడియాకు వెల్లడించారు. విజయవాడ నుండి వారానికి మూడు సార్లు మంగళ, గురు, శనివారాల్లో ఈ సర్వీసు ఉండనుందని, ఈ నవంబర్ 15 నుండి ఈ ఇండిగో విమాన సర్వీసు ప్రారంభం కానుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ నుండి సింగపూర్ లోని ఛాంగీ విమానాశ్రయాల మధ్య నేరుగా వారానికి మూడు సార్లు ఈ విమాన సర్వీసు స్థానికులకు సేవలందించనుంది.కాగా ఇదే సర్వీసు విషయమై ఈ సంవత్సరం జులై 28వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన సమయంలో ప్రస్తావన వచ్చినట్టు రామ్మోహన్ నాయుడు గుర్తు చేశారు. ప్రవాసాంధ్రుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు.. వందరోజులలోనే సర్వీసును ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర 2047లో ప్రవాసాంధ్రుల పాత్ర అత్యంత కీలకమైనదని రామ్మోహన్ నాయుడు తెలిపారు. చంద్రబాబు నాయుడు తన విజన్ ను స్పష్టంగా అమలుచేస్తున్న నేపథ్యంలో విమానయాన అవసరాలు పెరగనున్నాయనీ.. భవిష్యత్ లో కోటికి పైగా ప్రవాసాంధ్రులు ప్రయాణాలు జరిపే అవకాశం ఉండటంతో ఇంటర్నేషనల్ కనెక్టివిటీని మరింత విస్తృతం చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థుల >>2

### కాలుష్య నివారణకు
# ప్రత్యేక కమిటీ
### కొత్త పొల్యూషన్ పాలసీ తెస్తాం, ఏ సమస్యకైనా శాశ్వత పరిష్కారం కావాలి: డిసిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ సమస్యకైనా శాశ్వత పరిష్కారాన్ని ఆలోచించాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాలుష్య నియంత్రణకు సాంకేతిక కార్యచరణతో పాటు,పొల్యూషన్‌ను వ్యాప్తి చేసే వారి తీవ్రంగా స్పందిస్తామన్నారు. ప్రజారోగ్యంపై ప్రభావితం చేసే కాలుష్యానికి కారణమైన ఉత్పాదక వ్యవస్థలపై తీవ్రంగా స్పందించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్షలో కాకినాడ జిల్లా యంత్రాంగం పాల్గొంది. ఉప్పాడ తీర ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు కాకినాడ జిల్లాలో ఉన్న పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న కాలుష్య ఇబ్బందులపై చర్చించారు.



శనివారం కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్షిస్తున్న డిసిఎం పవన్ కల్యాణ్

కాకినాడలో చేపట్టిన మత్స్యకారులతో మాట.. మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారి సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకున్నారు పవన్ కల్యాణ్. పొల్యూషన్ ఆడిట్‌కి అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. కాకినాడ జిల్లాతోపాటు గోదావరి జిల్లాల్లో ఉన్న కాలుష్య పరిస్థితులు, పర్యావరణ పరిరక్షణపై వివరాలు అడిగి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు. ఉప్పాడ తీరం ప్రాంతంలో కాలుష్య నియంత్రణ అంశాలపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని డీసీఎం పవన్ అధికారులను కోరారు.కాకినాడ జిల్లాపై పారిశ్రామిక కాలుష్యం, మైనింగ్ మూలంగా తలెత్తుతున్న ఇబ్బందులపై డీసీఎం అధి.కారులకు కీలక సూచనలు >>2



శనివారం ఉండిలో కూరగాయలను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

## 'పిఎం ధన్‌ధాన్య కృషి యోజన'తో ఎంతో లబ్ధి
### కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ

**ఉండి, నరసాపురం ప్రభాతవార్త:** న్యూఢిల్లీలోని నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ (ఎన్.ఏ.ఎస్.సి) నుంచి నిర్వహించిన ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికెవై) పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. పశ్చిమగోదావరిజిల్లా ఉండి మండలం ఉండి కృషి విజ్ఞాన కేంద్రం >>2



## 16న ప్రధాని రాక
### కర్నూలులో పర్యటన షెడ్యూలు ఖరారు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఖరారయింది. ఈనెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఏపీలోని కర్నూల్ జిల్లాలో మోదీ పర్యటన కొనసాగనుంది. ఇందుకు సంబంధించి పూర్తి షెడ్యూల్ విడుదలైంది. ప్రధాని మోడీ టూర్ ఇలా ఉంటుంది, 16వ తేదీ ఉదయం 7.50గం టలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ప్రధాని నరేంద్ర మోడీ బయలుదేరుతారు. ఉదయం >>2

### కల్తీ మద్యం కేసులో
# బిగుస్తున్న ఉచ్చు
### జయచంద్రారెడ్డి అరెస్ట్‌కు రంగం సిద్ధం
### బెంగళూరులో ఎక్సైజ్ అధికారుల మకాం
### నిందితుల కస్టడీ పిటిషన్ 13కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ కేసులో మరింత మందిని నిందితులుగా చేర్చే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో ఎ2గా ఉన్న కట్టా రాజు ఇచ్చిన వివరాల ఆధారంగా నిందితుల సంఖ్య ఇప్పటికే 23కి పెరిగింది. ఈ సంఖ్య మరింత పెరగొచ్చని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. కొత్తగా ఎ–17గా జయచంద్రారెడ్డి,ఎ–18గా గిరిధర్‌రెడ్డిల పేర్లనూ కేసులో చేర్చారు. రిమాండ్‌లో ఉన్న నిందితులను విచారించడానికి కస్టడీకి ఇవ్వాలంటూ ఎక్సైజ్ పోలీసులు తంబళ్ళపల్లె కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ సోమవారానికి వాయిదా పడింది. ఇప్పటికే తమ అదుపులో ఉన్న కీలక నిందితుడు ఉ–1 జనార్ధన్‌రావు నుంచి పోలీసులు వివరాలు రాబట్టే ప్రయత్నం ఏస్తున్నారు. కీలక నిందితుడు,టిడిపి నుంచి సస్పెండైన జయచంద్రారెడ్డి అరెస్ట్‌కు ఎక్సైజ్ అధికారులు రంగం సిద్ధం చేశారు. బెంగుళూరులో ఆయన ఉంటున్న స్థావరాలను గుర్తించారు. ప్రత్యేక బృందాలు అక్కడికి వెళ్ళాయి. జయంచంద్రారెడ్డి బావమరిది గిరిథర్‌రెడ్డి కూడా లొంగిపోవడానికి సిద్ధమైనట్లు తెలిపింది. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన జనార్ధన్‌రావు జయచంద్రారెడ్డికి స్నేహితుడు కావడంతో ములకలచెరువుకు వచ్చిన సమయంలో పలువురితో పరిచయం పెంచుకున్నారు. వీరి ద్వారా నకిలీ మద్యం తయారుచేసి నియోజక వర్గంలో వైన్‌షాపులు బెల్ట్ షాపుల ద్వారా >>2



## పేర్ని నాని, మరో 29 మందిపై కేసు
### సిఐని బెదిరించారని అభియోగం

**విజయవాడ,అక్టోబరు 11,పభాతవార్త ప్రతినిధి:** వైసీపీ నేత,మాజీ మంత్రి పేర్ని నానితో పాటు మరో 29మందిపై కేసు నమోదుచేశారు.ఆర్.పేట సిఐ ఏసుబాబుపై >>2

## రూ.8కోట్ల ఎర్రచందనం స్వాధీనం



### ఇద్దరు అంతరాష్ట్ర స్మగ్లర్ల అరెస్టు

**తిరుపతి,అక్టోబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవుల్లో అమూల్యమైన జాతీయసంపద ఎర్రచందనం వృక్షాలను నరికి అక్రమంగా రవాణాచేస్తున్న ఎనిమిదికోట్ల రూపాయలు విలువైన ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ >>2



12-10Pg2exHMNWJQE.qxd:12-10Pg2exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1



# సంపద వృద్ధికి సమగ్ర కృషి

>> ఉండేది...ఇప్పుడు రూ.100 కోట్లకు చేరింది. పరిశ్రమలు, రహదారుల లాంటి అభివృద్ధి జరిగితే భూమి విలువ పెరుగుతుంది. అమరావతి రైతుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు అభివృద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా గుంటూరు-విజయవాడ-తెనాలి తదితర ప్రాంతాలు కలిసి మహానగరంగా రూపొందుతుంది. భూములిచ్చిన వారిని ఆదుకుంటాం. విస్తరణ విషయంలోనూ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుంది. భవిష్యత్ అవసరాల మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివృద్ధి చేస్తాం. అమరావతిలో 2026 జనవరికి క్వాంటం వ్యాలీ అందుబాటులోకి వస్తుంది. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్‌కు అవసరమైన అనుబంధ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వచ్చాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ విద్యా సంస్థలు కొన్ని ఉన్నాయి. మరికొన్ని రాబోతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలి. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నాను.ఇప్పుడు సంపద సృష్టిస్తున్నాం..పేదలకు అందిస్తున్నాం. ప్రజలందరికీ ప్రయోజనం కలిగేలా మంచి పబ్లిక్ పాలసీలు తీసుకువచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ కల్పన చేయటంతో పాటు దాన్ని సుసాధ్యం చేసే దిశగాపనిచేయాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.శరీరానికి పోషకాలు ఎంత అవసరమో సమాజానికి మంచి పాలసీల అవసరం అంతే ఉందని సీఎం అన్నారు. వచ్చే 22 ఏళ్లలో మన రాష్ట్రం ఎక్కడ ఉండాలన్న అంశాన్ని నిర్దేశించేందుకే విజన్ రూపొందించి అమలు చేస్తున్నట్టు వివరించారు. వచే."రాష్ట్రంలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం. 25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్‌స్టాపబుల్‌గా మారింది. 2038 నాటికి భారత దేశం నెంబర్1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నాను. ఈ ఏడాది..గతేడాది డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగాం. 2028-29 నాటికి రూ. 29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం. 2029- 2034నాటికి రూ. 57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు రూపొందించాం. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. 202829 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985 సాధిస్తాం. 20292034 నాటికి తలసరి ఆదాయం రూ.10.55 లక్షల కోట్లు సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు...నిర్దిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. దీనికి సంకల్పంతో పాటు మెగా డ్రీమ్స్ ఉండాలి. విజన్ 2020 సాకారం అయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదు. మెడికల్ కళాశాలకు భూమి మాత్రమే ఇచ్చి నిర్మాణం పూర్తి అయినట్టుగా కొందరు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించిన సీఎం..పీపీపీ విధానంలో వీటిని నిర్మించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. కాలేజీలను ఎక్కడా ప్రైవేటుకు అప్పగించటం లేదని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో నాడు నేను తీసుకున్న నిర్ణయాల వల్లే రైతు కూలీల పిల్లలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయ్యారని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని..వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఒకటికి వందసార్లు ఆలోచన చేసే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. సంజీవని ద్వారా సాంకేతికతతో అందరికీ ఆరోగ్యాన్ని అందించేలా ప్రాజెక్టును అమలు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే రాష్ట్రమంతటా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వైద్య చికిత్సలు ఇంటెన్సివ్ కేర్ లో కాకుండా ఇంటిదగ్గరే అందేలా సాంకేతికత తీసుకువస్తున్నామన్నారు. పోలవరం బనకచర్ల లింకుపై అడిగిన సీఎం ప్రశ్నకు సమాధానమిస్తూ .. గతంలో ట్యాంకర్లల్లో నీళ్లు తీసుకెళ్లాల్సిన పరిస్థితి రాయలసీమలో ఉండేదని.. ఇప్పుడు హంద్రీనీవాతో నీళ్లు ఇచ్చాక పరిస్థితి మారిందని అన్నారు. నీళ్లు ఇచ్చిన తర్వాత గోదావరి జిల్లాలతో పోలిస్తే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఉద్యాన పంటల వల్లే ఇది సాధ్యమైందన్నారు. కేవలం సముద్రంలో వృధాగా పోయే జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పీ4 ద్వారా పేదరికం లేని సమాజంతో పాటు ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకే నిరంతరం శ్రమిస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



కల్తీ మద్యం కేసులో ఏ-1 నిందితుడు జనార్ధన్‌రావును రిమాండ్‌కు తరలిస్తున్న దృశ్యం

## కల్తీ మద్యం కేసులో బిగుస్తున్న ఉచ్చు

>> విక్రయించినట్లు అధికారులు అంచనాకు వచ్చారు.జయచంద్రారెడ్డి ఇంట్లో పనిచేస్తున్న అన్బురాసు(బాబు) బ్యాంకు ఖాతా నుంచి లావాదేవీలు జరిగాయని గుర్తించారు. ఏ-2గా ఉన్న కట్టా రాజు వాంగ్మూలం ఆధారంగా బాబుపై పోలీసులు నిఘా ఉంచారు. నిందితులు బాబు,అష్రఫ్‌లను ఎక్సైజ్ సిబ్బంది అదుపులోకి తీసుకొని విచారిస్తే మరికొందరు పాత్రధారుల పేర్లు వెల్లడయ్యే అవకాశముంది.ఈ కేసు నిందితుల్లో ఒకరైన చైతన్యబాబు పీటీఎం లోని ఆంధ్రా వైన్స్ దుకాణం మేనేజర్‌గా పనిచేశారు. ఆంధ్రా వైన్స్‌ను కట్టా సురేంద్రనాయుడి నుంచి స్వాధీనం చేసుకున్న గిరిధర్‌రెడ్డి చైతన్య బాబును మేనేజరుగా నియమించుకొని వ్యవహారాలు నడిపారు.బెంగుళూరుకు చెందిన బాలాజీ, హైదరాబాద్ వాసి నకిరేకంటి రవిల పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో చేర్చిన అబ్కారీ పోలీసులు వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. నిందితుల జాబితాలో కొత్తగా పేర్లు చేర్చుతూ పోలీసులు తంబళ్ళపల్లె కోర్టులో మెమో దాఖలు చేసినట్లు కీలక సమాచారం.

## 16న ప్రధాని రాక

>> 10.20 గంటలకు కర్నూల్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు.ఉదయం 11.10 గంటలకు రోడ్డు మార్గం ద్వారా శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు మోదీ చేరుకుంటారు. ఉదయం 11.45కి భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 1.40 గంటలకు సుండిపెంట హెలిప్యాడ్ నుంచి నన్నూరు హెలిప్యాడ్‌కు ప్రధాని మోదీ చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30కు రాగమయూరి గ్రీన్ హిల్స్ వెంచర్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 4.15 కు రోడ్డుమార్గంలో నన్నూరు హెలిప్యాడ్‌కు చేరుకొని సాయంత్రం 4.40కు కర్నూలు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్తారు.

## మరిన్ని గ్లోబల్ సిటీలకు విమాన సర్వీసులు

>> అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఈ విమాన సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇది కేవలం విజయవాడకే కాకుండా, తూర్పు ఆంధ్ర ప్రజలకు కూడా వరంగా మారనుంది. సింగపూర్ వంటి అంతర్జాతీయ నగరానికి ప్రత్యక్ష కనెక్షన్ లభించడంతో విజయవాడ -గుంటూరు ప్రాంతాల విద్యార్థులకు, పరిశ్రమలకు, పారిశ్రామికవేత్తలకు, పర్యాటకులకు నూతన అవకాశాలు ఏర్పడతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సన్ రైజ్ స్టేట్ ఆంధ్రప్రదేశ్ లో అంతర్జాతీయ నగరం అమరావతి రూపుదిద్దుకుంటున్న నేపథ్యంలో ఈ ఇంటర్నేషనల్ కనెక్టివి మరింత లాభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతనవిమాన సర్వీస్ అందుబాటులోకి తెచ్చినందుకు స్థానికులు కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా రామ్మోహన్ నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ నుండి మల్టిపుల్ టైమింగ్స్‌తో ప్రయోజనం పొందేలా ఇండిగో సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంది. ప్రజా విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని ఫ్లైట్ టైమింగ్స్‌ను రూపొందించడంపై అభినందనలు వ్యక్తమ వుతున్నాయి.అంతర్జాతీయస్థాయిలో విజయవాడ అభివృద్ధి సాధించేందుకు ఈ విమాన సర్వీసు దోహదపడుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ రూట్లు తెరవాలని స్థానికులు కోరుతున్నారు.

## రూ.8కోట్ల ఎర్రచందనం స్వాధీనం

>> రవాణాలో కీలకంగా ఉన్న ఇద్దరు అంతర్‌రాష్ట్ర స్మగ్లర్లను అరెస్టుచేసి వారినుండి 10టన్నుల ఎర్రచందనం తిరుపతికి తరలించారు. శనివారం కపిలతీర్థంలోని ఎర్రచందనం అక్రమరవాణ నిరోధక టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో చీఫ్ లంకెల సుబ్బరాయుడు, ఎస్పీ పి.శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. తిరుపతి శేషాచలం అడవులనుండి ఎర్రచందనం దుంగలను పదిటన్నులు బరువున్న వాటిని విదేశాలకు తరలించేందుకు దేశరాజధాని ఢిల్లీకి చేర్చారు.అక్కడ భారీగా ఎర్రచందనం పట్టుబడటంతో ఢిల్లీ పోలీసుల సమాచారంతో తిరుపతి నుండి టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్, డిఎస్పీలు వి.శ్రీనివాసరెడ్డి, ఎండి షరీఫ్, సిఐ షేక్‌ఖాదర్‌బాష, ఎస్ఐ రఫీ సిబ్బందితో ఢిల్లీకెళ్ళారు. అక్కడ హైదరాబాద్ హాకీంపేటకు చెందిన మహమ్మద్‌ఇర్ఫాన్(36), మహారాష్ట్రకు చెందిన సంపత్‌పవార్(38)ని అరెస్టుచేశారు. వీరికి సహకరిస్తున్న వారిపై కూడా నిఘా ఉంచామన్నారు. ఢిల్లీలోని గోదాంలో అక్రమంగా నిల్వచేసిన 356 ఎర్రచందనం దుంగలు పదిటన్నుల బరువువాటిని తిరుపతికి తరలించామన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లను వదలిపెట్టే ప్రసక్తే లేదని, కఠినంగా వ్యవహరిస్తామని టాస్క్‌ఫోర్స్ చీఫ్ సుబ్బరాయుడు తెలిపారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని అభినందించారు.

## కాలుష్య నివారణకు ప్రత్యేక కమిటీ

>> చేసారు. సమీక్షలో ప్రధానంగా పిఠాపురం నియోజక వర్గం పరిధిలో తీర ప్రాంత కాలుష్యం గురించి సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. సమీక్షలో భాగంగా పవన్ కళ్యాణ్ కాకినాడలో చేపట్టిన మత్స్యకా రులతో మాట..మంతిలో మత్స్యకారులు ప్రస్తావించిన అంశాలు, వారు వెలిబుచ్చిన సందేహాలపై పీసీబీ నుంచి వివరాలు తీసుకొంటున్నట్లు వివ రించారు. మత్స్యకారుల జీవితాలకు భరోసా కల్పించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తుంది. తూ తూ మంత్రం చర్యలు కాకుండా మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలన్న లక్ష్యంతో ముం దుకు వెళ్తాం. 100 రోజుల్లో మత్స్యకారులు చెప్పిన ప్రతి సమస్యకు ప్రాథమిక పరిష్కార మార్గాలు చూపే విధంగా రోడ్ మ్యాప్ రూపొం దిస్తామని స్పష్టం చేశారు. తీరంలో కాలుష్య సమస్యకు పరిష్కారం చూపే దిశగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేస్తామని చెప్పారు. అందు కోసం తన అధ్యక్షతన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయిలో నూతన పొల్యూషన్ పాలసీ తీసుకురానున్నట్టు తెలిపారు. అంతకు ముందే సమస్య ఉన్న పరిశ్రమల్లో పొల్యూషన్ ఆడిట్ నిర్వహించనున్నట్టు చెప్పారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో మత్స్యకార సోదరులతో మాట... మంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. యు.కొత్తపల్లి మండల పరిధిలోని తీర ప్రాంత గ్రామాల నుంచి వచ్చిన మత్స్యకార ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మత్స్యకార సోదరులతో మాట్లాడే సమయంలో రెండు పరిష్కార మార్గాలు ప్రస్తావించారు. వ్యర్థాలను శుద్ధి చేసి వదలాలి. లేదా చేపలు గుడ్లు పెట్టే రెండు నెలలు వ్యర్థాలు సముద్రంలోకి వదలకుండా ఆపాలి అని అడిగారు. ఈ అంశాలపై అధ్యయనం చేసేందుకు ఒక కమిటీ వేస్తాం. గత ప్రభుత్వం మాదిరి మేము పారిశ్రామికవేత్తలను భయపెట్టి, బ్లాక్ మెయిల్ చేసి తర్వాత డబ్బు తీసుకుని సమస్యను గాలికి వదిలేయం. సమస్యకు కచ్చితమైన పరిష్కారం వెతుకుతాం. పరిశ్రమలు ఎంత మేర వ్యర్థాలను విడుదల చేస్తున్నాయి. శుద్ధి చేయకుండా వదులుతుంటే వారికున్న సమస్య ఏంటి? తదితర అంశాలపై పొల్యూషన్ ఆడిట్, ఎన్విరాన్మెంట్ ఆడిట్ నిర్వహిస్తాం. ఆడిట్ అనగానే పారిశ్రామికవేత్తలు భయపడతారు. ఇది భయపెట్టడానికి కాదు. ఎక్కడ పరిశ్రమలు స్థాపించినా కాలుష్యం ఎంత వస్తుంది? ఎంత శుద్ధి చేసి వదులుతున్నారు? అనే అంశాలు తెలుసుకోవాలి. ప్రస్తుతం ఉప్పాడ తీరంలో సమస్య ఉన్న పరిశ్రమలపై వారం రోజుల్లో పొల్యూషన్ ఆడిట్ నిర్వహించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించాం.పరిశ్రమల కాలుష్యం సముద్ర జలాల్లో కనబడుతుందని మత్స్యకార సోదరులు చెప్పారు. మూడు రోజుల్లోపు బోటులో సముద్రంలోకి వస్తాను. పరిశ్రమల కాలుష్య ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తాను. కాలుష్యం ఎక్కడ ఉందో చూపండి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు క్లీన్ అండ్ గ్రీన్ ఏపీ... హ్యాపీ ఏపీ అని చెప్పారు. . అందరూ ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. చిన్న చిన్న పరిశ్రమల వ్యర్థాలు పంట కాలువల్లో కలిపేస్తున్నారు. ఈ విషపూరిత సైకిల్ ని ఎక్కడో ఒక చోట బ్రేక్ చేయాలి. ముఖ్యమంత్రితో మాట్లాడి నా నాయకత్వంలో కాలుష్యం మీద ఒక కమిటీ ఏర్పాటు చేస్తాం. రాష్ట్రానికి కొత్త పొల్యూషన్ పాలసీ తీసుకువస్తాం. ఇతర ప్రాంతాల్లో వేట, ఫిష్ ల్యాండింగ్ సమస్యల మీద మచిలీపట్నం, అంతర్వేది మత్స్యకారులతో మాట్లాడుతున్నాం. ఈ సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం చూపుతాం. అన్ని సమస్యలకు ప్రాథమిక పరిష్కార మార్గాలు వెతికేందుకు 100 రోజుల సమయం ఇవ్వండి" అన్నారు.



అమితాబ్ బచ్చన్ 83వ పుట్టిన రోజు సందర్భంగా కోల్‌కతాలోని ఆయన విగ్రహం వద్ద వేడుక జరుపుతున్న అభిమానులు

## పేర్ని నాని, మరో 29 మందిపై కేసు

>> దౌర్జన్యం చేశారని చిలకలపూడి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వైసీపీ నేత సుబ్బన్నను శుక్రవారం విచారణ కోసం మచిలీపట్నం టౌన్ పిఎస్‌కు పిలిచారు. ఈ క్రమంలో అక్కడికి వెళ్ళిన పేర్ని నాని సిఐ విధులకు ఆటంకం కల్గిడడంతో పాటు హల్‌చల్ చేశారు. ఈ ఘటనను ఎస్పీ తీవ్రంగా పరిగణించారు. పేర్ని నాని అధ్వర్యంలో వైకాపా నేతలు మెడికల్ కళాశాల వద్ద ఇటీవల నిరసన చేపట్టారు. కళాశాలలో పరీక్షలు జరుగుతున్నాయని, నిరసన తెలిపేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పినా వినలేదు. వాగ్వాదానికి దిగి లాఠీలు లాక్కున్నారు. ఈ ఘటనలో 400 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి 41ఎ నోటీసులు ఇచ్చారు. ఠాణాకు విచారణకు రావాలని పోలీసులు వారికి నోటీసులు జారీ చేశారు. తాము చెప్పే వరకు పోలీసుల వద్దకు ఎవరూ వెళ్ళొద్దంటూ వైకాపా నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్న సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. దీంతో సుబ్బన్నను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసి పేర్ని నాని పెద్ద సంఖ్యలో వైకాపా కార్యకర్తలతో కలిసి మచిలీపట్నం టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. నేరుగా సిఐ గదిలోకి వెళ్ళి బెదిరింపులకు దిగారు. పలువురు వైకాపా నేతలు కూడ పోలీసులను అవహేళన చేస్తూ మాట్లాడారు. అలా మాట్లాడటం సరికాదంటూ సిఐ ఏసుబాబు అనడంతో పేర్ని నాని రెచ్చిపోయారు. ఆయనకు వేలు చూపిస్తూ..మా వాళ్ళనే తీసుకొస్తావా అంటూ ఆవేశపడ్డారని అభియోగం దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## 'పిఎం ధన్‌ధాన్య కృషి యోజన'తో ఎంతో లబ్ధి

>> సమావేశ మందిరం నుండి వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షి ంచే కార్యక్రమంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు. నేషనల్ అగ్రికల్చరల్ సైన్స్ కాంప్లెక్స్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రైతుల ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామన్నారు. పాల ఉత్పత్తుల్లో ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామని, వ్యవసాయ రంగంలో నేడు ధనధాన్య కృషి యోజన, పప్పుధాన్యాల ఆత్మ నిర్భరత అనే రెండు పథకాలు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏ పథకం ప్రారంభించిన పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని, రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఏనాడు పట్టించుకోలేదని, రైతులు ముఖాల్లో ఆనందం చూడాలనేది మా మొదటి ప్రాధాన్యత అని, రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, గత ప్రభుత్వాలు రైతాంగాన్ని పూర్తిగా నిరక్ష ్యల్ల చేశాయన్నారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం, వారికీ రెట్టింపు ఆదాయాన్ని పెంచడం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే నేడు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కార్యక్ర మాన్ని ప్రారంభించుకున్నమన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. రైతాంగం వరితోపాటు ప్రత్యామ్నాయ పంటలైన పప్పు ధాన్యాల సాగుపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. భారతదేశం నేడు ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని, శాస్త్ర సాంకేతిక రంగాల పురోభివృద్ధిలో ముందున్నమన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం పప్పు ధాన్యాల దిగుమతికి 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. కావున రైతాంగం పప్పు ధాన్యాల సాగుపై దృష్టి కేంద్రీకరిస్తే దిగుమతులు తగ్గించుకోవచ్చు అన్నారు. కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయించిందని ఈ పథకాన్ని వినియోగించుకొని అదనంగా ఆదాయాన్ని పెంచుకోవా లని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు సిహెచ్ శ్రీనివాస్, డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ ఆనంద్ కుమార్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయలక్ష్మి ృ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వర రావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్.మల్లికార్జునరావు, జిల్లాలోని మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎన్ ఆర్ పి అగ్రహారం సర్పంచ్ కనకదుర్గ, విద్యార్థులు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎపిపిఎస్‌సి ఇన్‌ఛార్జి చైర్మన్‌గా సి.శశిధర్



**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) ఇన్‌ఛార్జి చైర్మన్‌గా సి శశిధర్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు చైర్మన్‌గా ఉన్న మాజీ ఐపిఎస్ అధికారి ఎఆర్ అనురాధ పదవీకాలం ఇటీవల ముగిసింది. ఈ స్థానంలో ఎపిపిఎస్‌సి సభ్యులుగా ఉన్న శశిధర్‌కు ఇన్‌ఛార్జి చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారు.విజయవాడలోని ఎపిపిఎస్‌సి కార్యాలయంలో శశిధర్ లాంఛనంగా జరిగిన కారక్రమంలో బాధ్యతలు స్వీకరించారు. అలాగే ఎపిపిఎస్‌సి కార్యదర్శిగా ప్రభుత్వం పటాన్‌శెట్టి రవి సుభాష్‌ను నియమించింది. ఆయన వెంటనే కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.

## బెంగాల్ సిఇఒను బెదరించిన సిఎం మమతా బెనర్జీ

### మమతా విడియో క్లిప్ కావాలని ఆదేశించిన ఇసి

**కోల్‌కతా, అక్టోబరు 11:** పశ్చిమబెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ అధికారిని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బెదిరిస్తూ వ్యాఖ్యలు చేశారంటూ వార్తలు రావడాన్ని కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో కావాలని ఈసీ అడిగినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. బెంగాల్ సీఈఓ మనోజ్ అగర్వాల్ హద్దులు దాటితే ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలు బయటపెడతామని ఒక సమావేశంలో మమతా బెనర్జీ పేర్కొన్నట్టు సమాచారం. ఈ సమావేశానికి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ మనోజ్‌పంత్, మంత్రి అరూప్ బిశ్వాస్ కూడా హాజరైనట్టు తెలుస్తోంది. రాష్ట్ర అధికారులను కూడా సీఈఓ బెదిరించినట్టు ముఖ్యమంత్రి ఈ సమావేశంలో ఆరోపించారని చెబుతున్నారు.

## ఐఒడి అవార్డుకు నారా భువనేశ్వరి ఎంపిక

### ప్రజాసేవరంగంలో అంతర్జాతీయ గుర్తింపు

### నవంబరు 4న లండన్‌లో అవార్డు ప్రదానం

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రజాసేవ రంగంలో తన కృషికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. లండన్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (ఐఓడి) సంస్థ ఆమెను డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025 కు ఎంపిక చేసింది. ఈ అవార్డు ప్రతిష్ఠాత్మకమైన గ్లోబల్ రికగ్నిషన్‌గా పరిగణిస్తారు.నవంబర్ 4వ తేదీన లండన్‌లో జరిగే గ్లోబల్ కన్వెన్షన్ 2025 కార్యక్రమంలో నారా భువనేశ్వరి ఈ అవార్డును స్వీకరించనున్నారు. ప్రజా సేవ, సామాజిక ప్రభావం, నాయకత్వం వంటి అంశాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులకు ప్రతి సంవత్సరం ఇది అందజేస్తారు.ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార, సామాజిక, పరిపాలనా రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారు. భువనేశ్వరి ఈ అవార్డుతో దేశానికి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. నారా భువనేశ్వరికి అవార్డు లభించడంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఉద్యోగులు, స్వచ్ఛంద సేవకులు, అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రస్టీ చేసిన సేవలు మాకు స్ఫూర్తి. ఆమె కృషికి ప్రపంచ గుర్తింపు రావడం మాకు గర్వకారణం" అని వారు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.. ఈ అవార్డు ద్వారా నారా భువనేశ్వరి పేరు కేవలం ఒక సంస్థ నాయకురాలి పేరుగా కాకుండా, ప్రజాసేవకు అంకితమైన మహిళా నాయకురాలిగా ప్రపంచ వేదికపై ప్రతిధ్వనించింది. ఆంధ్రప్రదేశ్ లోని సేవా విలువలు, మహిళా సాధికారతకు ఇది ఒక ప్రతీకగా నిలుస్తుంది. నారాభువనేశ్వరికి ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ అందించిన ఈ అవార్డు, ఆమెనిరంతర కృషి, సామాజిక సేవా దృక్పథానికి అంతర్జాతీయ గుర్తింపు. ఆమె గెలుపు వ్యక్తిగతమైనది కాదు, అది భారత మహిళా నాయకత్వానికి, సేవా భావానికి, సమాజ బాధ్యతకు చిహ్నం.

**అబ్దుల్ కలాం, రాజశ్రీ బిర్లా సరసన భువనేశ్వరి:** ఇంతకు ముందు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కోఛైర్మన్ గోపీచంద్ హిందూజా, ఆదిత్య బిర్లా గ్రూప్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ఛైర్‌పర్సన్ రాజశ్రీ బిర్లా వంటి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తులు అందుకున్నారు. ఆ జాబితాలో ఇప్పుడు నారా భువనేశ్వరి పేరు చేరడం రాష్ట్రానికి గౌరవం, దేశానికి గర్వకారణంగా పలు అభివర్ణిస్తున్నారు. నారా భువనేశ్వరి నేతృత్వం వహిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, విపత్తు సహాయం వంటి రంగాల్లో ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న రక్తదాన శిబిరాలు, ఎన్టీఆర్ విద్యార్థి సహాయ పథకాలు, విపత్తు నిర్వహణ సేవలు, మహిళల ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందాయి. భువనేశ్వరి ఈ కార్యక్రమాల ద్వారా సమాజానికి చేరువైన ప్రజాసేవా నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారు.

## బిజినెస్‌మాన్ హత్యకేసులో హిందూ మహాసభ ప్రతినిధి అరెస్టు

**లక్నో, అక్టోబరు 11:** టూవీలర్ షాపు యజమాని హత్యకేసులో అఖిల్‌భారత్ హిందూ మహాసభ కార్యవర్గప్రతినిధి పూజా షాకున్ పాండేను ఆలిఘర్‌పోలీసులు అరెస్టుచేసారు.ఆలిఘర్‌లోని రోరావార్ ప్రాంతంలో 25 ఏళ్ల అభిషేక్ గుప్తా అనే టూవీలర్ షోరూమ్ ఓనర్‌ను పూజాషాకున్ ఆమె భర్త ఇద్దరు కిరాయి వ్యక్తులతో హత్యచేయించారని అభియోగాలున్నాయి. అశోక్ పాండే ఇద్దరు షార్ప్‌షూటర్లను ఏర్పాటుచేసాడు. వమ్మద్ ఫాజన్, ఆసిఫ్ అనే ఇద్దరు షూటర్లను కిరాయికి తీసుకని అభిషేక్ గుప్తాను హత్యచేయించారని పోలీసులు రోరావార్ పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదుచేసారు. గతనెల 26వ తేదీ గుప్తా రోరవార్‌నుంచి హత్రాస్ వెళ్లేందుకు బస్సు ఎక్కుతుండగా ఈ షార్ప్‌షూటర్లు తుపాకులతో కాల్పులుజరిపి హత్యచేసారని పోలీసులు అభియోగాలుమోసారు. పోలీసులు పూజా, అశోక్ ఇదనదరిపైనా కేసునమోదుచేసారు. ఎస్ఎస్‌పి నీరజ్‌కుమార్ జదౌన్ కథనం ప్రకారం పూజాను రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌నుంచి శుక్రవారం రాత్రి అరెస్టుచేసామన్నారు. అభిషేక్ కుటుంబం ఆమెపై లైంగిక వేధింపుల ఆరోపణలుచేస్తున్నట్లు తెలిపారు. అభిషేక్ అన్నింటినీ వదులుకోవడంతో ఆమె కక్ష పెంచుకుని తమ బిడ్డను హతమార్చిందని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు. అయితే పోలీసుల దర్యాప్తులో వీరిద్దరిమధ్య ఒక బిజినెస్ డీల్ చెడిందని అందువల్లనే కక్షలు పెరిగి హత్యకు దారితీసిందని అనుమానిస్తున్నారు. అశోక్‌పాండే ఇద్దరు షూటర్లు ఇప్పటికే జైలులో ఉన్నట్లు తెలిపారు. షార్ప్‌షూటర్లలో ఆసిఫ్‌పై 24 వేల రివార్డుకూడా ఉంది. పూజాషాకున్ పాండేను అన్నపూర్ణ మాగా కూడా పిలుస్తారు. మహామండలేశ్వర్ టైటిల్ కలిగి ఉన్న ఆమె హత్యజరిగిన రోజు రాత్రినుంచి అదృశ్యం అయ్యారు. ఆమెపైనా 50 వేల రివార్డు ఉన్నట్లు ఎస్ఎస్‌పి తెలిపారు. మహాత్మాగాంధీని హత్య చేసిన నాథూరామ్ గాడ్సేను ప్రశంసించడం ద్వారా పూజాషాకున్ వెలుగులోకి వచ్చింది. పూజా ఆమె భర్తకు ఈ షార్ప్‌షూటర్లు ఏడేనిమిదేళ్లుగా వెల్డింగ్‌పనులుచేయడంతో తెలిసారు.

## వారం - వర్జ్యం

12-10-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
షష్ఠి మ.2.22
మృగశిర మ.1.40
వర్జ్యం : రా.9.40-11.11
దు.సా.4.11-4.58
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్రుల చేస్తారు. బంధువుల కలయిక.

**వృషభం:** నూతన కాంట్రాక్టులకు సంబంధించి, ఒప్పందాలు చేసుకుంటారు.

**మిథునం:** నూతన పెట్టుబడులకు అనుకూలకాలం. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** ఉద్యోగులకు పదోన్నతులు, అప్రయత్నంగా అవకాశాలు లాభిస్తాయి.

**సింహం:** కొన్ని వ్యవహారాలలో ఊహించని విజయం సాధిస్తారు.

**కన్య :** నూతన కార్యక్రమాలు కొంతకాలం వాయిదా వేయడం మంచిది.

**తుల :** సోదరులతో ఏర్పడిన వివాదాలు తీరతాయి. ఆస్తి వివాదులు తీరి లబ్ధి పొందుతారు.

**వృశ్చికం:** సన్నిహితులు నుండి సహాయసహకారాలు అందుతాయి.

**ధనుస్సు:** పదవులలో, హోదాలు లభించటానికి సమయం పడుతుంది.

**మకరం:** మానవ సేవే మాధవసేవని నమ్ముతారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** పెద్దలు శ్రేయోభిలాషులు ఇచ్చిన సలహాలు పాటించడానికి కాలం కలిసి రాదు.

**మీనం :** విదేశాలలోని మీ సన్నిహితుల క్షేమ సమాచారం ప్రశాంతతకు కారణం అవుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇంటర్ పరీక్షల ఫీజు గడువు పెంపు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల ఫీజు గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఇంటర్మీడియట్ బోర్డు ఇన్‌ఛార్జి కార్యదర్శి భరత్ గుప్తా విడుదల చేశారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించే గడువు అక్టోబరు 10తో ముగియగా, దీనిని ఈ నెల 22 వరకు పొడిగించారు. ఈ నెల 22 వరకు రూ.1000 అపరాధ రుసుంతో చెల్లించే గడువును ఈ నెల 30 వరకు పొడిగించారు. మరోసారి ఫీజు చెల్లించే గడువు పొడిగించే అవకాశం ఉండదని వెల్లడించారు.

## వైద్య కళాశాలలపై జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ**

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం అభివృద్ధి చెందినా ప్రజలు సుఖంగా ఉన్నా జగన్ తట్టుకోలేరని, అందుకే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మరునాటి నుంచే విషప్రచారం చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి : సాదినేని యామినీశర్మ విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైద్య కళాశాలల నిర్మాణం విషయంలో జగన్,వైకాపా నాయకులు చెప్పేవన్నీ అబద్దాలని... అధికారంలో ఉన్నపుడు ఏమీ చేయలేక... ఇప్పుడు దొంగ ఏడుపులు ఎందుకని ప్రశ్నించారు. 'మొండి గోడలు..ఖాళీ స్థలాలు చూడ్డానికా నర్సీపట్నం వెళ్ళారు?రాష్ట్రంలో 17 వైద్య కళాశాలల కోసం కేంద్రం ఇచ్చిన రూ.1950 కోట్లను ఎందుకు ఖర్చు చేయలేక పోయారు. వైకాపా ప్రభుత్వం రూ.8,480 కోట్లు కేటాయించిందని చెబుతున్న జగన్..కళాశాలల భవనాలు ఎందుకు కట్టలేదు? కొన్నింటికి కనీసం భూ సేకరణ కూడా ఎందుకు చేపట్ల లేదు' అని ఆమె ప్రశ్నించారు. జగన్ పాలనలో కల్తీ మద్యంతో వేల మంది ప్రాణాలు కోల్పోయారని, రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రభుత్వాధినేతగా 24 ఏళ్ళు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి యామినీశర్మ శుభాకాంక్షలు తెలిపారు. మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందన్నారు.

## ఛాత్ పండుగ సందర్భంగా గుంతకల్లు మీదుగా బీహార్ కు ప్రత్యేక రైళ్లు..

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11, ప్రభాత వార్త:** బీహార్ రాష్ట్ర ప్రజలు భక్తి శ్రద్ధలతో ఈనెల 25 28 మధ్య నాలుగు రోజులపాటు ఆడంబరంగా జరుపుకునే ఛత్ పూజా పండుగను పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు, సికింద్రాబాద్ డివిజన్ ల మీదుగా దానాపూర్‌బెంగళూరు మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. దానాపూర్ నుంచి బెంగళూరుకు వెళ్ళే నెంబర్ 03251 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 12,13 తేదీల్లో ఆది, సోమవారాల్లో దానాపూర్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణం లో బెంగళూరు నుంచి దానాపూర్ వెళ్ళే నెంబర్ 03252 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ఈనెల 14,15 మంగళ, బుధవారాల్లో బెంగళూరు నుంచి బయలుదేరుతుంది. అలాగే ఈనెల 14 మంగళవారం దానాపూర్ నుంచి బెంగళూరుకు నెంబర్ 03259 ప్రత్యేక ఎక్స్ ప్రెస్, ఈనెల 16న గురువారం బెంగళూరు నుంచి దానాపూర్ కు నెంబర్ 03260 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైళ్ల బయలు దేరుతాయని రైల్వే వర్గాలు తెలిపాయి.

# పుస్తక పఠనంతో మానసిక దృఢత్వం



'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని ప్రదర్శిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**- మహిళల శక్తిని చాటి చెప్పిన పుస్తకం నన్ను కదిలించింది**
**- నేను లెఫ్టిస్టు కాదు.. రైటిస్టు కాదు**
**'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని ఆవిష్కరించిన డి సిఎం పవన్**

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ శక్తి అసమాన్యమైనదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు.ఆమె అనుకుంటే సూర్యుడిని సైతం మింగేయగలిగేంత అమోఘమైన శక్తి అని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ధర్మం మహిళలకు ఇచ్చే స్థానఅత్యున్నతమైనది. నాకు పుస్తకాలు చదవడం చిన్నప్పటి నుంచి అలవాటు అన్నారు. మొదటిగా నాకు మా అమ్మ బుచ్చిబాబు రాసిన "చివరకు మిగిలేది" అనే పుస్తకం ఇచ్చారు. ఆమె సూర్యుడిని కబళించింది అనే పుస్తకం రాసిన లక్ష్మీ ౹ ముర్డేశ్వర్ పురి అత్యున్నత పదవులు నిర్వహించి, మరో వైపు పుస్తక రచన చేయడం గొప్ప విషయం అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రశంసించారు. లక్ష్మీ ౹ ముర్డేశ్వర్ పురి లాంటి ఎందరో ఉన్నతమైన నారీమణుల ఆలోచన మహిళా సాధికారతకు అద్దం పడుతుందన్నారు. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లివారి కళాక్షేత్రంలో జరిగిన "ఆమె సూర్యుడిని కబళించింది" పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్నారు. లక్ష్మీ ౹ ముర్డేశ్వర్ పురి రచించిన నవల తెలు గులో సీని యర్ జర్నలిస్ట్ ఎ. కృష్ణా రావు అను వదించారు.ఈ పుస్తకావిష్కరణ అనం తరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "పుస్తక పఠనం మానసిక బలాన్ని పెంచుతుంది. విశాలమైన, విస్తృతమైన ఆలో చనలను పెంపొందిస్తుంది. మానసిక పరిపక్వత మనలో పెరగడానికి సామాజిక అంశాలపై మనదైన అవగాహన పెంచుకోవడానికి పుస్తకాలు చదవడం తప్పనిసరి. నేను తరచూ విభిన్నమైన పుస్తకాలను చదువుతాను. ఒక్కో పుస్తకంలో ఒక్కో రకమైన అంశం జీవితం దాగి ఉంటాయి. లక్ష్మీ ౹ మ్రపురి రాసిన పుస్తకం లో స్త్రీని అత్యంత శక్తిమంతమైన మనిషిగా చూపడం ఆమె ఉన్నతికి నిదర్శనం. నన్ను చాలా మంది లెఫ్ట్ భావాలు వదిలేసిన వ్యక్తిగా ప్రస్తావిస్తారు. నేనెప్పుడూ లెఫ్టిస్టు కాదు... రైటిస్టూ కాదు.. నేను ఎప్పుడూ ఒకేలా ఉన్నాను. ఆలోచిస్తాను. ప్రతి పుస్తకం విలువైనదే. దేశభక్తి మనకు పుట్టుకతోనే రావాలని కోరుకుంటాను. ఆధునిక భారత మహిళా శక్తికి ప్రతిరూపం ఈ పుస్తకం లక్ష్మీ ౹ మ్రపురి ఆమె సూర్యుడిని కబళించింది పుస్తకం భారతీయ మహిళల శక్తిని చాటి చెబుతుంది. అందరిలో ఉత్సుకతను రేపేలా పుస్తకానికి పేరు పెట్టడం విశేషం. ఈ కార్యక్రమంలో వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పుస్తక రచయిత్రి లక్ష్మీ ౹ మ్ర ముర్డేశ్వర్‌పురి, మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పుస్తక అనువాద కర్త శ్రీ ఎ. కృష్ణారావు గారు, రచయిత్రి, జర్నలిస్టు కుప్పిలిపద్మ ఎమ్మెస్కో పబ్లిషర్స్ అధినేత విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## 20న దీపావళి ఆస్థానం ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీపావళి ఆస్థానం ఈనెల 20వతేదీ సోమవారం నిర్వహిస్తున్నారు. దీపావళిపండుగ సందర్భంగా ఈ వైదిక కార్యక్రమం చేపడతారు. దీపావళిరోజు 20వతేదీ సోమవారం ఉదయం బంగారువాకిలిలో ఘంటామండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఆస్థానంలో భాగంగా మలయప్పస్వామి శ్రీదేవిభూదేవులతో కలసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు. సేనాధిపతి విశ్వక్సేనులు స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు. ఆ తరువాత స్వామికి ప్రత్యేక పూజ,హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. సాయంత్రం ఉత్సవర్లు సహస్రదీపాలంకారసేవలోపాల్గొని ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. కాగా సోమవారం దీపావళి ఆస్థానం సందర్భంగా ఆలయంలో జరిగే కల్యాణోత్సవం,ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలు రద్దయ్యాయి. సుప్రభాతం, అర్చన,తోమాల సేవలు ఏకాంతంగా జరుగుతాయి.

## తిరుమలేశుని దర్శన వివరాలు ఇక వాట్సాప్‌లోనే

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి భక్తులు ఇకపై నాలుగురకాల సేవలను,దర్శనాల వివరాలను సులభంగా తెలుసుకునేందుకు ప్రభుత్వం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. తిరుమలలో సర్వదర్శనం రద్దీ, ఉచిత టైమ్ స్లాట్ టోకెన్లు జారీ ,ఎన్ని టోకెన్లు ఉన్నాయి, దర్శనానికి ఎంత సమయం పడుతోంది అనే సమాచారంతో బాటు ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు వివరాలు ,గదుల డిపాజిట్ రీఫండ్ వివరాలు సులభంగా తెలుసుకునే వాట్సాప్ సేవలు అందుకోవచ్చు. ఇందుకోసం 9552300009 వాట్సాప్ నంబర్‌ను చరవాణిలో సేవ్‌చేసుకుని అవసరమైన సేవల వివరాలు పొందేలా టిటిడి సదుపాయం కల్పించింది. అందుబాటులో ఉన్న ఆప్షన్ల నుండి ఆలయ బుకింగ్ సేవలు ఎంచుకుంటే సమాచారం తెలుసుకోవచ్చు.

దర్శన టిక్కెట్లు, సేవా రిజర్వేషన్లు, వసతి, ఇతరసేవలు బుక్ చేసుకునేందుకు చాట్‌బాట్ సూచనలు తెలియజేస్తుంది. వాట్సాప్‌లో బుకింగ్ వివరాలు తెలుస్తాయి. భక్తులకు సులభంగా సేవ లందించేలా టిటిడి అధికారులు సాంకేతికతను వినియోగించు కుంటున్నారు.

# దళితులను అడ్డుపెట్టుకుని రాజకీయాలా?

**- అంబేద్కర్ విగ్రహంతో రాజకీయమా! - విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు : హోంమంత్రి అనిత**



సమావేశంలో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

**వెదురుకుప్పం, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** దళితులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేసి కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సహించదని, ఎంతటి వారైన కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో శనివారం ఆమె పర్యటించారు. ఇటీవల దేవళంపేట కూడలిలోగల ప్రపంచ మేథవి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహంను నిప్పు పెట్టడంపై సంఘీభావం తెలిపడంకు ఆమె హాజరైన్నారు. ముందుగా నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహంకు గజమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కేవలం రాజకీయ ప్రయోజనం పొందవం కొరకు వైసీపీ నాయకులు అంబేద్కర్ విగ్రహంకు నిప్పు పెట్టి తెలుగు దేశం నాయకుల పై నెట్టే ప్రయత్నం చేశారని స్పష్టమవుతున్నదని చెప్పారు. కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ చలికాచుకోవడంకు ప్రయత్నాలు చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి సహించరని, అలాంటి వారిపై వెంటనే కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. రాజ్యాంగంలో అంబేద్కర్‌గారు కల్పించిన హక్కుతో రాజకీయంగా ఎదిగి డిప్యూటీ సీఎం స్థాయి పదవి చేపట్టిన వ్యక్తి అనుచరులతో ఆయన విగ్రహంకు నిప్పు పెట్టించి రాజకీయాలు చేయాలని చూడటం సిగ్గు చేటని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే అసలు దోషలు ఎవరు అని తెలుసుకునే ప్రయత్నం చేయాలని లేకుంటే ఇంటికి పరిమితం కావలని సూచించారు. దోషులను వెనకేసుకుని రాజకీయ లబ్ధి కొరకు నిరసనలకు దిగడం విచిత్రమని స్వామి తల్లిదండ్రులు కూడా ఆయనను క్షమించరన్నారు. సంఘటనకు సంఘీభావం తెలపడం కొరకు తాను మీ ఆడపడుచుగా మీ వద్దకు వచ్చానని... ప్రజలు వైకాపా విధానాలు గుర్తించి కూటమి ప్రభుత్వం చేపట్టుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అండగా నిలబడి సహకరించాలని కోరారు. సోషియల్ మీడియాను సక్రమైన దారిలో పెట్టడంకు చంద్రబాబు నాయుడు ఒక కమిటీ వేసి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. చిత్తూరులో జరిగిన గ్యాంగ్ రేప్ కేసులో నింధితులను బహిరంగంగా తీసుకు వెళ్ళడం జరిగిందన్నారు. అంబేద్కర్ విగ్రహంకు నిప్పు పెట్టిన స్థానిక సర్పంచ్, వైకాపా అనుచరుడు గోవిందయ్యను అరెస్టు చేశారన్నారు.

## రాష్ట్రంలో వైద్య రంగాన్ని, ఆరోగ్యశ్రీ పథకాన్ని దెబ్బతీస్తున్నారు : వైఎస్సార్సీ నేత విడదల రజనీ



**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్య రంగాన్ని, ఆరోగ్యశ్రీ పథకాన్ని దెబ్బతీస్తున్నారని వైద్య ఆరోగ్య శాఖ మాజీ మంత్రి విడదల రజనీ అన్నారు. రజనీ మీడియాతో మాట్లాడుతూ జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వంన వైద్య, ఆరోగ్యరంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకుని వచ్చిందన్నారు. ఫలితంగా ఆధునాత ఆరోగ్యసేవలు ప్రజలకు అందేవన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో రూ.25లక్షల వరకు వైద్య సేవలకు వీలు కల్పించామన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వైద్యసేవలు నిర్వీర్యం చేసిందన్నారు. ఆస్పత్రులను పట్టించుకో పోగా వాటిని ప్రైవేటీకరిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వడం లేదని తెలిపారు. దీంతో తాము చికిత్సలు చేయలేమంటూ ప్రభుత్వానికిలేఖ రాశారని తెలిపారు. గతంలోనూ ఇలాగే చెబితే డబ్బులు ఇస్తామంటూనే ఇవ్వలేదని విమర్శించారు. దీంతో తాము వైద్యం చేయలేమంటూ చేతులెత్తేశారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడి కక్కడ విషజ్వరాలు పెరుగుతున్నాయని, తీవ్ర మైన వ్యాధులు ప్రబలుతున్నాయని, ప్రజల ప్రాణహానీ జరుగుతోందని అన్నారు. అయినా ప్రభుత్వంలో చలనం లేదని పేర్కొన్నారు.

## బాణాసంచా తయారీ, నిల్వల ప్రక్రియలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరి

**అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పివి రమణ**

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** బాణసంచా తయారీ, నిర్వహణ, నిల్వ ప్రక్రియలలో భద్రతా ప్రమాణాలను పాటించి అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు నిర్దేశించిన ప్రామాణిక నిర్వహణ విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన,అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ పీవీ రమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పేలుడు పదార్థాల నియమాలు, 2008కి అనుగుణంగా, లైసెన్స్ పొందిన తయారీదారులు విధిగా భద్రతా చర్యలను పాటించాలని వీటిలో ముఖ్యంగా తయారీ భవనాలు బేస్మెంట్లు లేకుండా ఒకే అంతస్తు నిర్మాణాలుగా ఉండాలన్నారు. బాణసంచా తయారీ షెడ్లు ఒకదానికొకటి మరియు జనావాస ప్రాంతాల నుండి కనీసం 45 మీటర్ల సురక్షిత దూరంలో ఉండాలన్నారు. కర్మాగారాల్లో దూళి, దుమ్ము లేకుండా తగిన జాగ్రత్తలతో గృహ నిర్వాహక పద్ధతులను పాటించాలన్నారు. ఫ్యాక్టరీ లోపల ఎటువంటి ఫైర్ సంబంధిత మంటలు, ధూమపానం, అగ్గిపెట్టెలు, లైటర్లు, మొబైల్ ఫోన్లు ఖచ్చితంగా నిషేధించబడ్డాయన్నారు. తయారీ కార్యకలాపాలు ఉదయం 7:30 నుండి సాయంత్రం 5:30 వరకు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించుకోవాలన్నారు. రసాయన మిక్సింగ్ వంటి ప్రమాదకర ప్రక్రియలను మానవ తప్పిదాలను తగ్గించడానికి ఆటోమేటిగా చేయాలన్నారు. పేలుడు పదార్థాలను నిర్వహించడానికి స్పార్కింగ్ కాని సాధనాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రతి కార్మికుడు వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించాలన్నారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని, మద్యం సేవించిన వారిని ఫ్యాక్టరీలోకి అనుమతించకూడదన్నారు. ఉద్యోగులకు భద్రతా విధానాలు, అత్యవసర ప్రతిస్పందనలపై సమగ్ర శిక్షణ ఇవ్వాలన్నారు. కార్మికులకు జీవిత బీమా మరియు వైద్య బీమా పాలసిని చేయాలన్నారు. ఫ్యాక్టరీలలో ఆటోమేటిక్ అగ్ని గుర్తింపు వ్యవస్థలు,తగిన అగ్నిమాపక యంత్రాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## రాజధాని రైతులకు వార్షిక కౌలు రూ.6.64 కోట్లు ఖాతాల్లో జమ

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణానికి భూమిలిచ్చిన రైతులు,భూ యజమానులకు చెల్లించాల్సిన వార్షిక కౌలును ప్రభుత్వం జమ చేసింది. రైతుల బ్యాంకు ఖాతాల లింకేజీ ప్రక్రియలో తలెత్తిన సాంతకేతిక కారణాలు,కొందరు రైతులు ప్లాట్లను విక్రయించడం,మరణించిన రైతుల వారసుల ఖాతాల వివరాలు సకాలంలో అధికారులకు అందలేదు. దీంతో పలువురు రైతుల ఖాతాల్లో 9వ,10వ,11వ ఏడాదికి సంబంధించి వార్షిక కౌలు సొమ్ము జమ కాలేదు. ఈ తరహా సమస్యలను పరిష్కరించిన ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికారిక సంస్థ (ఏపీ సీఆర్డీఏ) 495 మందికి అందాల్సిన పెండింగ్ వార్షిక కౌలు రూ.66,480,402 సంబంధిత రైతులు,భూ యజమానుల ఖాతాలలో చేసింది.

# అనూహ్యంగా పెరిగిన పెరటాసి రద్దీ

**- కాలినడకన భారీగా గోవిందమాల భక్తులు కొండకు - సర్వదర్శనానికి 24 గంటలు**



**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల దివ్యక్షేత్రం భక్తులతో జనసంద్రంగా మారింది. వారాంతం సెలవులు,రెండవ శనివారం, ఆదివారం రావడంతోబాటు పవిత్రమైన పెరటాసిమాసం నాల్గవశనివారంతో తిరుమలలో లక్షలాదిమంది భక్తులు ఉన్నారు. ఏకంగా వీరంతా ఆ దేవదేవుని దర్శనానికి సర్వదర్శనం క్యూలైన్లలో శిలాతోరణం వద్దనుండి నిరీక్షిస్తున్నారు. సాధారణంగా దసరా సెలవులు తరువాత భక్తుల రద్దీ మోస్తరుగా ఉంటుంది. అయితే పెరటాసి మాసం కూడా కావడంతో గత పదిరోజులుగా భక్తుల రద్దీ తిరుమలలో అలాగే కొనసాగుతోంది. ముఖ్యంగా శనివారం మరింతమంది భక్తులు తమిళనాడు, కర్నాటక నుండి తరలి వచ్చారు.. కొండపై దర్శనానికి వెళ్ళలేని భక్తులు భక్తితో కాటేజీల వద్ద, ఆలయం ముందు పిండిదీపాలు పెట్టి మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆలయానికి ఎదురుగా అఖి లాండం వద్ద కొబ్బరికాయకొట్టి ఏడు కొండలస్వామీ గోవిందా గోవింద నామస్మరణతో పునీతులవుతున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుమలకు కాలినడకన 25వేలమంది భక్తులు చేరుకున్నట్లు టిటిడి సమాచారం. దీంతోబాటు తిరుమలలో యాత్రికుల వసతి సముదాయం వెంకటాద్రి నిలయం అందుబాటులోకి రావడంతో నాలుగు వేలమంది సామాన్యభక్తులకు వసతి కల్పించేందుకు సులభమైంది. పెరటాసిమాసం నాల్గవశనివారం కావడంతో తిరుమలకొండపై భక్తుల రద్దీ భారీగా పెరిగింది. సామాన్యభక్తులు తిరుమలలో స్వామివారి దర్శనానికి 24గంటలుపాటు నిరీక్షించాల్సిన అవసరం కనిపిస్తోంది.భక్తులకు క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడని గోవింద నామంతో ఉన్నారు. ఉదయం నుండి వైకుంఠం క్యూకాంప్లెక్స్-2లోకి ప్రవేశించే భక్తుల సంఖ్య అంతకంతకూ పెరిగింది. తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన మాసం కావడంతో అనూహ్యంగా రద్దీ పెరిగింది. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ శ్రీవారి సేవకులతో నిరంతరాయంగా అన్నప్రసాదాలు,తాగునీరు,కాఫీ, పాలు అందించేలా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ,, వీఎస్ఒలు ఎన్టీవీరామ్ కుమార్, సురేంద్ర, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, సెల్వం, పోమాన్నా రాయణ పర్య వేక్షిస్తున్నారు. సాయంత్రంవరకు 43వేలమంది భక్తులు మహాలఘులో గోవిందుని దర్శనం చేసుకున్నారు. ఈ రద్దీ వారంరోజులు కూడా ఇలాగే వుండవచ్చని టిటిడి అధికారులు భావిస్తున్నారు. దర్శనం సమయం వివరాలను, వసతిసౌకర్యంపై టిటిడి అధికారులు ఎప్పటికప్పుడు ప్రసార సాధనాల ద్వారా భక్తులకు తెలియజేస్తున్నారు.

# ప్రతి కుటుంబానికీ ఆదాయం.. మెరుగైన జీవనోపాధి లక్ష్యం

**ప్రతి ఇంటా చిన్న పరిశ్రమ స్థాపించేలా ప్రణాళిక - నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను విజయవాడ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం చంద్రబాబు**



నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతీ కుటుంబానికి మెరుగైన ఆదాయం, జీవనోపాధి కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానంలో భాగంగా ప్రతీ ఇంటా చిరు వ్యాపారమో చిరు పరిశ్రమనో స్థాపించేలా పని చేస్తున్నామని సీఎం వెల్లడించారు. శనివారం నెల్లూరులోని మైపాడు గేట్ వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌ను సీఎం అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.7 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా ఈ దుకాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 30 మాడ్యులర్ కంటైనర్లతో 120 దుకాణాలను ఏర్పాటు చేసి వీధి వ్యాపారులకు స్థిర వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించింది. వీటిని వర్చువల్‌గా ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా లబ్దిదారులైన దుకాణదారులతో మాట్లాడారు. అనంతరం సీఎం మాట్లాడుతూ..."నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్‌లో దుకాణాలు పొందిన 120 మంది ఇప్పుడు ఎంట్రప్రెన్యూర్‌లు అయ్యారు. 18 ఏళ్లకు పైగా వీధి వ్యాపారాలు చేసి ఇప్పుడు అత్యాధునిక దుకాణాలు పొంది వ్యాపారాలు చేస్తున్న మీ అందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను. మహిళలు, దివ్యాంగులు, వెనకబడిన వర్గాలకు ఈ దుకాణాలను అత్యంత పారదర్శకంగా కేటాయించాం. గతంలో అపరిశుభ్రమైన పరిస్థితుల్లో వ్యాపారాలు చేసుకునే స్థితి నుంచి ఇప్పుడు అత్యాధునిక దుకాణాల ద్వారా వ్యాపారం చేసుకునే సౌలభ్యం మీకు కలిగింది. కొనుగోలుదారులకు అన్ని వస్తువులూ ఒకే చోట లభించేలా ఈ స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ ప్రాంతం ఏర్పాటు అయ్యింది. ఎవరైనా ఒక వస్తువు కొనుగోలు చేయాలంటే ఎక్కడికీ వెళ్లకుండా ఒకే చోట ఉండేలా ఏర్పాటు చేయటం అభినందనీయం. రూఫ్ టాప్ సీటింగ్, వైఫై లాంటి ఏర్పాట్లు చేయటం సంతోషంగా ఉంది. ఈ వినూత్న ప్రయత్నం చేసిన మంత్రి నారాయణ, పురపాలక శాఖ, మెప్మా అధికారులను అభినందిస్తున్నాను. ఈ తరహా వినూత్న ఆలోచనలు, ప్రయత్నాలు మరిన్ని జరగాలి. అని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం పేదలు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా కార్యక్రమాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ద్వారా నెల్లూరుకు ముందుగానే దీపావళి వచ్చిందని.. ఈ వెలుగులు శాశ్వతం చేస్తామని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో ఆధునిక దుకాణాలను ఏర్పాటు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. నెల్లూరు మైపాడు గేట్ వద్ద స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్ ఏర్పాటు చేసి తొలిసారి ఓ మంచి ప్రయోగం చేశామని, ఇది చరిత్రలో నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. 120 మంది చిన్నపారిశ్రామిక వేత్తలుగా మొదటి అడుగు వేశారని.. మీరు మరింతగా ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి అభిలాషించారు. రాష్ట్రంలో డ్వాక్రా, మెప్మా సంఘాలకు చెందిన 1 లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తామని అన్నారు. నెల్లూరు మైపాడు గేట్‌లో ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ మార్కెట్‌లో దుకాణాలు దక్కించుకున్న మహిళలు అమితానందాన్ని వ్యక్తం చేశారు. మహిళా వ్యాపారులతో ముఖ్యమంత్రి అమరావతి నుంచి వర్చువల్‌గా మాట్లాడి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ స్మార్ట్ దుకాణాలు వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు తెస్తాయన్న అంశాలను వారి నుంచే అడిగి తెలుసుకున్నారు.

దుకాణాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. వీధి వ్యాపారాలకు సైతం కిరాయి చెల్లించుకోలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం తమకు ఈ దుకాణలు ఇచ్చి ఆదుకుని తమ జీవితాల్లో వెలుగులు నింపిందని లబ్దిదారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన సీఎం పేదలు, మధ్యతరగతి వారి జీవన ప్రమాణాలు పెంచేందుకే ప్రభుత్వం కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

## ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 'మన అమరావతి రంగుల చిత్ర కళా ప్రదర్శన'

**- పరిషత్ అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్ - చిత్ర కళా కృతులకు ఆహ్వానం**

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో 2026 జనవరి 3, 4, 5 తేదీలలో గుంటూరులో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణం, జరుగుతున్నాయి.ఈ సందర్భంగా "మన అమరావతి" అనే పేరుతో ఒక అద్భుతమైన చిత్ర కళా ప్రదర్శన నిర్వహిస్తున్నారు.ఈ ప్రదర్శనలో తెలుగు సంస్కృతి, తెలుగు భాషా వైభవం, ఆంధ్ర ప్రదేశ్ కీర్తి, పర్యావరణం మరియు ప్రకృతి సౌందర్యం వంటి అంశాలను ప్రతిబింబించే "చిత్రకళా కృతులను" ప్రదర్శించేందుకు వర్ధమాన, ప్రముఖ చిత్రకారులను ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.కృతిమ మేధ (ఏఐ)తో రూపొందించిన చిత్రాలు అంగీకరింపబడవు. ఈ ప్రదర్శనలో పాల్గొనే ప్రతీ కళాకారునికి ప్రశంసా పత్రము, మరియు మహాసభల అభినందన పతకం అందజేయబడుతుంది. చిత్రకారులు తమ చిత్రాలను క్రింది చిరునామాకు 15 డిసెంబర్ 2025 కల్లా పంపాలని డా.గజల్ శ్రీనివాస్ కోరారు. చిత్ర ప్రవేశికలను ఎస్. విజయ్ కుమార్ సమన్వయకర్త - చిత్ర కళా ప్రదర్శన మన అమరావతి" 202, సత్యవతి హోమ్స్, కనకమేడల కన్వెన్షన్ ఎదురుగా, ముఖ్య రోడ్, ఎస్‌విఎన్ కాలనీ, గుంటూరు - 522006 చిరునామాకు పంపాలి.

## రైల్వే పదోన్నతుల కోటాలో స్టేషన్ మాస్టర్, గూడ్స్ ట్రైన్ మేనేజర్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11, ప్రభాత వార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న స్టేషన్ మాస్టర్, గూడ్స్ ట్రైన్ మేనేజర్ ఖాళీల భర్తీకి రైల్వే శాఖ చర్యలు చేపట్టింది. స్టేషన్ మాస్టర్ పోస్టుల భర్తీకి 25 శాతం జనరల్ సెలక్షన్ పదోన్నతుల కోటాలో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 21 స్టేషన్ మాస్టర్ పోస్టులను దరఖాస్తు చేసుకునేందుకు అర్హులైన అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తులను తమ తమ ధృవీకరణ పత్రాలతో ఈనెల 15 లోగా తాము పనిచేసే కార్యాలయాలలో అందజేయాల్సి ఉంటుంది.

12-10pg4.qxd:12-10pg4.qxd 1/1/02 6:37 AM Page 1



# భూభారతిలోనూ 'ధరణి' సమస్యలే!

అమరవాది సంపత్‌కుమార్

కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ధరణిని మార్చి కొత్తగా భూభారతి తీసుకువచ్చినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి మార్గదర్శకాలే దిక్కు అయిందనే విమర్శలువస్తున్నాయి. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయంలో ఉన్న అధికారులు, సలహాదారులను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించడంతో ఇటువంటి సమస్య ఉత్పన్నమవుతోందన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. నాడు ధరణిలో పొందుపరిచిన అంశాలనే భూభారతిలో యధాతథంగా ఎత్తిపోసింది. 33 మాడ్యూల్స్‌ను 6కు తగ్గించామంటూ గొప్పగా ప్రకటించింది. ఇందులోనూ మాయ చేసింది. ప్రస్తుతం ఉన్న 33మాడ్యూల్స్‌లోని వివిధ అంశాలన్నింటిని కలిపేసి ఆరు మాడ్యూల్స్‌లో పొందుపరిచింది. అన్నీ కలిపేసి మాడ్యూల్స్ తగ్గించామంటూ ప్రకటించేసింది. ఇందులో ఒకటి రెండు మినహా కాంగ్రెస్‌సర్కారు కొత్తగా చేసిందేమీ లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భూభారతి అమలుకు సంబంధించి మాజీ రెవెన్యూ అధికారులు ధరణికి, భూభారతికి పెద్ద తేడాలేదని కేవలం పేరు మాత్రమే మారిందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం భూముల వ్యవహారాల కోసం ధరణి స్థానంలో భూ భారతి పేరుతో కొత్తపోర్టల్ అందుబాటులోకి వచ్చింది. అయితే ఈ పోర్టల్ మీద చాలా మందికి చాలా సందేహాలు వస్తున్నాయి. అవి ఎవరిని అడగాలో తెలియక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం టోల్ ఫ్రీనెంబర్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈటోల్ ఫ్రీ నెంబర్ ద్వారా భూమి సమస్యల పరిష్కారంతోపాటు, చాలా సందేహాలను సులభంగా నివృత్తి చేసుకోవచ్చు. అయితే ఇదే అంశంపై దేవాదాయశాఖకు చెందిన భూములు ప్రస్తుత భూ భారతిలోకి చేరాయాని ఒక అధికారిని ప్రశ్నిం చగా గత ధరణిలో ఉన్న భూములను కాపి పేస్టులా భూ భారతిలో కూడాఎక్కించినట్లు సదరు ఉన్నతాధికారి సమాధానం ఇచ్చారు. ధరణి పోర్టల్‌లో భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవడానికి 33 మాడ్యూళ్లు ఉండేవి. ఒక్కో సమస్యకు ఒక్కో మాడ్యూల్‌ను ఏర్పాటుచేశారు. అయితే అవగాహన లేకపోవటం వల్ల చాలా మంది రైతులు ఒకదానికి బదులు మరో మాడ్యూల్లో అప్లికేషన్ పెట్టుకునేవారు. అధికా రులు వాటిని రిజెక్ట్ చేసేవారు. దీంతో ప్రతిసారీ రూ.1,200 వెచ్చించి పదేపదే దరఖాస్తు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ మాడ్యూళ్ల సంఖ్యను 6కు తగ్గించారు. భూ భారతి పోర్టల్లో దరఖాస్తు చేస్తే ఇకపై భూయజమాని ఫోన్ నంబరుకు ఎస్ ఎంఎస్‌లు వస్తాయి. రైతుల అప్లికేషన్ స్టేటస్ చూసుకునేలా ట్రాకింగ్ వ్యవస్థ ఉంటుంది.




ధరణి పోర్టల్లో భూదస్త్రాలు కని పించేవి కావు. భూ భారతిలో ఎవరివైనా, ఎక్కడి నుంచైనా భూముల వివరాలు చూసేలా ఏర్పాట్లుఉంటాయి. 2020కి ముందు 32కాలమ్‌లతో పహాణీ ఉండేది. అందులో భూయజమాని పేరు, భూ ఖాతా, సర్వే నంబరు ఇలా 32 కాలమ్‌లు ఉండేవి. ధరణి పోర్టల్ ద్వారా రైతు పేరు మాత్ర మే ఉండేలా పహాణీని అమలు చేసింది. ఈక్రమంలో భూముల వివరాల లభ్యతలేక రైతులు ఇబ్బందులు పడేవారు. ప్రస్తుత అవసరాలకు తగినట్లుగా భూభారతిలో 11 కాలమ్‌లతో కొత్త పహాణీని ఏర్పాటు చేశారు. ఎమ్మార్వో స్థాయిలో భూ సమస్య పరిష్కారం కాకపోతే ఆపైన ఆర్డీవోకు, అక్కణ్నుంచి కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. కలెక్టర్ ఇచ్చే ఉత్తర్వులతో విభేదిస్తే 30 రోజుల్లో భూపరిపాలనా ట్రైబ్యునల్‌లో సవాల్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. లీగల్‌ఇష్యూస్ పరిష్కా రానికి ల్యాండ్ ట్రైబ్యునళ్లు సైతం ఏర్పాటు చేస్తారు. భూ పరిపాలన ట్రైబ్యునల్ కమిషన్‌ను ప్రభుత్వం నియమిస్తుంది. భూ సమ స్యల విషయాల్లో రైతులకు న్యాయ సలహాలు, సూచనలు ఇచ్చేందుకు సర్కార్ మండల స్థాయిలో వాలంటీర్లను ఏర్పాటు చేయనుంది. పేదలకు పైసాఖర్చు లేకుండా ఉచితంగా న్యాయసలహాలు అందిస్తారు. 2017 -18 లో నాటి ప్రభుత్వం చేపట్టిన భూదస్త్రాల ప్రక్షాళన సందర్భంగా చిన్నచిన్న సమస్యలతో పక్కనపెట్టిన 18లక్షల ఎకరాల భూములకు స్పష్టత తీసుకురానున్నారు. భూభారతి చట్టంలోని 4(1) సెక్షన్‌ను అనుసరించి రాష్ట్రంలోని గ్రామాల్లో ఉన్న అన్ని రకాల భూములహక్కుల రికార్డులను రూపొందిస్తారు. కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి పోర్టల్‌లో వివిధ రకాల భూ సంబంధిత సేవలను రెండు ప్రధానవిభాగాలుగా వర్గీకరించారు. ఇందులో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ (ఖాతా మార్పిడి), రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్ఓఆర్) కరెక్షన్, నాలా (వ్యవసాయేతర భూమి మార్పిడి), అప్పీల్ (సమీక్ష), భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, భూ ముల మార్కెట్ విలువ, నిషేధిత భూముల జాబితా, ఈచలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వంటి ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక మాడ్యూల్స్‌ను రూ పొందించారు. ఈ సేవలు భూవివరాలను మరింత సులభంగా పొందేందుకు ఉపకరిస్తాయి. అంతేకాకుండా భవిష్యత్తుల భూమిత్ర అనే ఒకప్రత్యేకమైన ఆప్షన్‌నుకూడా వెబ్‌సైట్‌లో అం దుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రస్తుతం భూ భారతి పోర్టల్ పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా కొనసాగుతోంది. ఇందుకోసం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలం, కామారెడ్డి జిల్లాలోని లింగంపేట మండలం, ములుగుజిల్లాలోని వెంకటాపురం మండలం, నారాయణపేట జిల్లాలోని మద్దూరు మండలాలను ప్రభుత్వం ఎంపికచేసింది. ఈనాలుగు మండలాల్లో ప్రస్తుతం భూముల క్రయవిక్రయాలు పూర్తిగా భూభారతి పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నారు. భూ భారతి చట్టం పేరుతో ప్రభుత్వం రైతులపై భారం మోపు తుందనే విమర్శలు వస్తున్నాయి. మ్యుటేషన్ కోసం ఎకరాకు రూ.2,500 వసూలు చేయనున్నది. కొత్త పాస్‌పుస్తకం కోసం రూ.300 చెల్లించాల్సిందే. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా తెచ్చిన రికార్డు మార్పులు, ఇతర అప్పీళ్ల కోసం రూ.1,000 ఫీజు సమర్పించుకోవాల్సిందే. జూన్ 2వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని సర్కారు ప్రకటించింది. అయితే అప్పటి నుంచైనా పూర్తిస్థాయిలో అమలు చేస్తారా, లేదా? అనే సందేహాలు రెవెన్యూ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. తాజాగా పోర్టల్‌ను ప్రారంభించడంతోపాటు మార్గదర్శకాలు విడుదల చేసింది. భూభారతి అంతా సవ్యంగా ఉంటే పూర్తిస్థాయిలో అమలు చేయకుండా, ఎందుకు ఆసల్యం చేస్తున్నారని రైతులు ప్రశ్నిస్తున్నారు. తొలుత నాలుగుమండలాల్లో మాత్రమే అమలు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూన్2వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని సర్కారు ప్రకటించింది. గత ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని భూభారతిలోనూ అమలు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. ధరణిలోనూ ఇదేవిధానం అమల్లో ఉండేది. ఫౌతీ (వారసత్వ) భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి మ్యుటేషన్‌కు 30 రోజుల విచారణ గడువు విధించారు. అయితే ధరణిలో గడువుకు బదులుగా రిజిస్ట్రేషన్ సమయంలోనే కుటుంబ సభ్యుల ఆమోద పత్రం తీసుకునేవారు. భూభారతి చట్టం వ్యవసాయ, వ్యవసాయేతర, ఆబాదీ భూములకు వర్తిస్తుంది. ధరణిలో కూడా ఇదే విధంగా ఉండేది. కానీ, హైకోర్టు ఆదే శాలతో వ్యవసాయేతర భూముల సేవల్ని నిలిపేశారు. ఇప్పుడు భూభారతిలోనూ వ్యవసాయ భూముల సేవలే అందుతున్నా యి. వ్యవసాయేతర భూములపై స్పష్టత లేదు. భూములకు భూధార్ పేరుతో నెంబర్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ, ఇది ఎప్పటి నుంచి అమలు చేస్తారనే విషయాన్ని వెల్లడించలేదు. భూభారతి ప్రకారం యాజమాన్య హక్కుల నిర్ధారణ కోసం సివిల్ కోర్టును ఆశ్రయించాలి. భూ సమస్యలపై అప్పీలేట్ అథారిటీని ఏర్పాటు చేశారు. ఎంఆర్‌వో, ఆర్డీవో, కలెక్టర్లకు పరిష్కార బాధ్యతలను అప్పగించారు. గతంలో ధరణిలో కలెక్టర్‌కు మాత్రమే ఈ అధికారం ఉండేది. ఇక పాత భూసమస్యల పరిష్కారానికి ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తామని సర్కారు ప్రకటించింది. కానీ, ఎప్పటి నుంచి వీటిని ప్రారంభిస్తారనేది వెల్లడించలేదు. ప్రతి రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి చేశారు. అయితే నెల రోజుల క్రితం సర్వేయర్లను నియమించి సర్వే మ్యాప్‌కు సంబంధించి శిక్షణ ఇవ్వడం కొసమెరుపు.

గతంలో ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌లను కఠినంగా అమలు చేయాలని లేకపోవడంతో జనాలు కోర్టుల చుట్టూ తిరుగుతూ అప్పుల పాలవుతుంటే కబ్జాదారుడు మాత్రం కోట్లు సంపాదిస్తున్నారు. ల్యాండ్ గ్రాబింగ్ చేసే అవకాశం అధికంగా ప్రభుత్వ పెద్దల సహకారంతో జరుగుతుండటంతో దీని జోలికి రెండు ప్రభుత్వాలు వెళ్లడం లేదని ఆరోపణలుకూడా వినిపిస్తున్నాయి. సాధారణంగా ఏ కేసులో అయినా దొంగ అనే ముద్రపడితే ముద్రపడ్డ వారు తమ నిజాయితీని రుజువుచేసుకోవాల్సి ఉంటుంది. కాని భూకబ్జాల్లో మాత్రం యజమానే తన భూమి తనదేనని రుజువు చేసుకోవాల్సి వస్తోంది. అన్ని వ్యాధులను తగ్గించే సంజీవిని మందు మాదిరిగా భూభారతి అన్ని రెవెన్యూ సమస్యలకు పరిష్కారంకాదని నిపుణుల అభిప్రాయం. డబ్బు, నగలు, విలువైన వస్తువులను లాకర్లలో దాచుకోవచ్చుకాని భూమిని మాత్రం దాచుకోలేమంటున్నారు. ఉదాహరణకు ఒకవ్యక్తి 10ఎకరాలు ల్యాండ్ కొనుగోలు చేశారు. కొన్ని సమస్యల కారణంగా ఆయన ఇతర దేశానికి వెళ్ళాల్సివచ్చింది. తీరా అక్కడ నుంచి వచ్చిన తర్వాత తన భూమినికొందరు కబ్జా చేయగా ఏమీ చేయలేని తోచక సదరు వ్యక్తి పోలీసులను ఆశ్రయించారు. ఇది సివిల్ వివాదం కనుక సివిల్ కోర్టుకు వెళ్లండనిచెప్పి త సలహా ఇచ్చారంటున్నారు. ఇలాంటి సమయంలో కోర్టులకు వెళ్ళాల్సినఅవసరం లేకుండా భూ సమస్యలను ఒక్క భూ భారతితోనే పరిష్కరించుకొనే విధానం ఉండాలనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కౌలు రైతులకు కూడా హక్కులు కల్పిస్తామని చెప్పి ప్రభుత్వం దానిపై ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కౌలు రైతులను ఎలా గుర్తిస్తారు. రోజురోజు భూమి విలువ పెరుగుతున్న నేపథ్యంలో ఎటువంటి పత్రాలు లేకుండానే కబ్జాల పెరుగుతున్నాయి. ఇటువంటి సమయంలో భూయజమానికి భూమిని రైతులకు ఏ విధంగా కౌలుకు ఇస్తారు.

# ఆఖరి పోరాటం!

బీహార్

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికలకు ఇసి తాంబూలాలు ఇచ్చేసింది కానీ.. పార్టీలు మాత్రం ఇంకా తన్నుకుంటూనే ఉన్నాయి. కులాల కుంపట్లు రగులుతున్న బీహార్‌లో అభ్యర్థుల ఎంపిక పార్టీలకు కత్తిమీద సాము వంటిదే అయినా, ఈసారి ఏవిధంగానైనా అధికారంలోకి రావాలనే కాంక్షతో 'మహాఘటబంధన్' గెలుపు గుర్రాలను బరిలోకి దింపుతోంది. అధికార ఎన్డీయే కూటమి కూడా తిరిగి తామే అధికార పగ్గాలు చేపట్టగలమనే ధీమాతో పాత నాయకులకే ఎక్కువ శాతం టిక్కెట్లు ఇస్తూ కొత్తవ్యూహాలతో సాగుతోంది. ఇప్పుడు రాజకీయాల్లో నడుస్తున్న 'ట్రెండ్'కు తగ్గట్టుగా అసాధారణమైన హామీలు సైతం అలవోకగా ఇచ్చేస్తూ మహాఘటబంధన్ (ఎంజిబి) నాయకులు ముందుకు దూసుకువెళ్తుంటే, ప్రధాని మోడీ ప్రకటిస్తున్న వరాలు, డబులింజన్ సర్కార్‌నినాదాలతో ఎన్డీయే పరుగులు తీస్తోంది. ఎంజిబి శిబిరాలవైపు చూస్తే ఎక్కువ కనిపించేది తేజస్వియాదవే. ఆ కూటమిలోని ప్రధాన పక్షమైన ఆర్జేడీ అధినేత లాలూ యాదవ్ 'పుత్రరత్నం'గా తేజస్వి ఇప్పటికే ముందంజలో ఉండగా, ఎన్డీయే కూటమి నుంచి సాక్షాత్తు ప్రధానే ఎన్నికల ప్రచారానికి సారథ్యం వహిస్తూ పార్టీ నేతలకు స్ఫూర్తినిస్తున్నారు. ఈ రెండిటి మధ్యలో 'జన్ సురాజ్' పార్టీ కూడా ఈసారి చక్రం తిప్పగలదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారంలోకి రావాలనే కాంక్ష ఆ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్‌కు కూడా ఉన్నా, కనీసం 'కింగ్ మేకర్' అయినా కాకపోతానా! అనే ధీమాతో కనిపిస్తున్నారు. ఎన్నికల వ్యూహకర్తగా యాత్ర మొదలుపెట్టి, గత సంవత్సరం పార్టీని స్థాపించిన కిశోర్ ఈఎన్నికల ఫలితాలను ఎంతో కొంత ప్రభావితం చేయగలరనే అనుకుంటున్నారు. అయితే అధికార కూటమిలోని జెడియు అధినేత, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ భవిష్యత్తే ప్రస్తుతం ప్రశ్నార్థకమవుతోంది. ఎన్డీయే కూటమికి ముఖ్యమంత్రి అభ్యర్థి ఆయనే అని బిజెపి అంటున్నా, నితీశ్‌కే నమ్మకం కలిగినట్లు కనిపించడం లేదు. దానికి కారణం. ఇటీవల పలుమార్లు వృద్ధాప్య సమస్యలతో ఆయన నవ్వులపాలు కావడమే. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగుతున్న నేతగా ఉన్న పేరుకు ఇక ఫుల్‌స్టాప్ పడే సూచనలు కనిపిస్తున్నాయి. బీహార్‌కు తొమ్మిది సార్లు ముఖ్యమంత్రి అయిన నితీశ్ రికార్డు నిజానికి అసాధారణమే కానీ ఈ ఎన్నికల తర్వాత ఆయన మళ్లీ సిఎంకాగలరా! అనే అనుమానాలు అందరిలో కలుగుతున్నాయి. కొన్నిసార్లు ఆర్జేడీతో, మరికొన్ని సార్లు బిజెపితో చేతులుకలిపి నిలకడలేని నేతగా ఆయన పేరుతెచ్చుకున్నారు. అయినా రాజకీయాల్లో ఆయన గట్టిగానే నిలబడ్డారు. 1998లో ఎన్డీయే కూటమి ఏర్పడిన తర్వాత బీహార్‌లో నాలుగు సార్లు ఎన్నికలు జరిగాయి. ఆయన ఏ కూటమిలో ఉన్నా, ముఖ్యమంత్రి అభ్యర్థి ఆయనే అనే ప్రచారంతో కూటములు ముందుకు వెళ్లాయి. కానీ ఈసారి అటువంటి పరిస్థితి లేదనే అంటున్నారు. సభలు, సమావేశాలలో తొందరగా అలసటకుగురి కావడం, పరాకుగా మాట్లాడడం, అనుచరులపై చీకాకు పడడం ఆయన అనారోగ్య లక్షణాలుగా చెబుతున్నారు. మాట్లాడుతున్నప్పుడు గందరగోళానికి గురవుతూ బహిరంగ కార్యక్రమాల్లో అభాసుపాలవుతున్నారు. ఆయన ఈ విచిత్ర ధోరణిని తేజస్వి, ప్రశాంత్ కిశోర్‌లు తరచుగా ప్రస్తావిస్తూ తమకు అనుకూలంగా వాడుకొంటున్నారు. ముఖ్యమంత్రి సామర్థ్యాన్ని వారిద్దరూ పదేపదే ప్రశ్నిస్తున్నారు. తరచుగా కూటములు మారడంవల్ల నితీశ్ ప్రజల విశ్వసనీయతను కోల్పోయారని తేజస్వి ఘాటుగానే విమర్శిస్తున్నారు. 2020 ఎన్నికల తర్వాత నితీశ్ సిఎం కావడం వెనుక బిజెపి చూపిన ఔదార్యమే కనిపిస్తుంది. ఆ ఎన్నికల్లో ఎంజిబి కంటే ఓ పదిహేను సీట్లు మాత్రమే అదనంగా సాధించి ఎన్డీయే అధికారంలోకి వచ్చింది. 68 శాతం స్ట్రైక్ రేట్ తో 74 సీట్లలో గెలిచిన బిజెపి 37 శాతం స్ట్రైక్ రేట్ తో 43 సీట్లు మాత్రమే సాధించిన నితీశ్‌ను ముఖ్యమంత్రి పీఠంపైకూర్చోబెట్టింది. అంటే అప్పటికే జెడియు ప్రభావంబాగా తగ్గిందనే విషయం అర్థమవుతుంది. 2005లో జరిగిన ఎన్నికల్లో 88 సీట్లతో 20.46 శాతం ఓట్లు సాధించగా, తర్వాత సీట్లు, ఓట్లు కూడా గణనీయంగా పడిపోయాయి. నితీశ్ సిఎంఅయితే కావొచ్చు కానీ జెడియు పరిధిమాత్రం రాష్ట్రంలో కుదించుకుపోతూనే ఉంది. 2015 నాటికి జెడియు సీట్లు 71కి, ఓట్లశాతం 16.8కి పడిపోయింది. ఆ ఎన్నికల్లోనే జెడియు, ఆర్జేడీ, కాంగ్రెస్ కలిసి మహాఘట్ బంధన్‌గా ఏర్పడి బిజెపికి గట్టి పోటీనిచ్చాయి. 2020లో పరిస్థితి మరింత దిగజారినా 'కూటమి ధర్మం'లోభాగంగా బిజెపితిరిగి నితీశ్‌నే సిఎంను చేసింది. అంతవరకు కథబాగానే నడిచినా, గతరెండేళ్లుగా పరిస్థితిలో చాలామార్పు వచ్చినట్లుగా కనిపిస్తోంది. పలు వురు జెడియు నేతలు గత నాలుగైదు రోజుల్లో పార్టీని వదిలి వెళ్లిపోవడం ఓ పెద్ద కుదుపు అనేచెప్పాలి. సన్నిహితులే నితీశ్ కాలికింద గొయ్యి తవ్వుతున్నారనే అభిప్రాయం వినిపిస్తోంది. దీనిని బట్టి చూస్తే జెడియుకు గత ఎన్నికల కంటే సీట్లు ఇంకా తగ్గవచ్చు. అప్పుడు కూడా బిజెపి ఔదార్యం చూపగలదా! అన్నది సందేహమే. నితీశ్‌నుటార్గెట్‌చేస్తూ తేజస్వి చేసే 'వ్యతిరేక' ప్రచారం కూడా గణనీయమైన ప్రభావమే చూపవచ్చు. మరోవంక కాంగ్రెస్ అగ్రనేతరాహుల్ కూడా నితీశ్‌నే టార్గెట్ చేసి విమర్శిస్తున్నారు. ఇలా అనేకానేక కారణాల వల్ల నితీశ్ కుమార్‌కు ఇవే ఆఖరి ఎన్నికలు అవుతాయనీ మరోమారు ఆయన సిఎం కాలేకపోవచ్చనీ పరిశీలకులు భావిస్తున్నారు. 74 యేళ్లు దాటుతున్న నితీశ్ ఇటీవల తరచుగా అనారోగ్యానికి గురవుతూ రాజకీయాలపై తక్కువ ఆసక్తి చూపుతున్నారనే చెప్పాలి. ఏదిఏమైనా ఎన్నికల తర్వాతబీహార్ రాజకీయదృశ్యంలో చాలామార్పులొచ్చే సూచనలే కనిపిస్తున్నాయి. ఇప్పటికే వెలువడుతున్న సర్వేల్లో ఎన్డీయే ముందంజలో కనిపించినా, ఆ కూటమిలో నితీశ్ గ్రాఫ్ బాగా పడిపోయినట్లు చెబుతున్నారు. ఎన్నికల ఫలితాలు ఏం చెబుతాయో చూడాలి.


సిఎం నితీశ్ కుమార్

# 'ముత్తాకీ' పర్యటనపైనే నజర్!

అఫ్ఘానిస్థాన్

గన్ని మోహన్

భారత్‌లో ఈవారం పర్యటించిన విదేశీ ప్రముఖుల్లో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఒకరు కాగా రెండో వ్యక్తి అఫ్ఘానిస్థాన్ తాలిబన్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా భారత్ పర్యటనకు వచ్చిన ఆదేశ విదేశాంగమంత్రి అమీర్‌ఖాన్ ముత్తాకీ. ఆయన పర్యటనపైనే ఇప్పుడు అటు అఫ్ఘానిస్థాన్‌తోపాటు పొరుగుననే ఉన్న పాక్, అమెరికా వంటి దేశాలు కూడా ఆసక్తి చూపించాయి. ఎందుకంటే ముత్తాకీ ఐక్యరాజ్య సమితి నిషేధిత ఉగ్రవాదుల జాబితాలో ఉన్న వ్యక్తి కావడమే. అఫ్ఘాన్ తాలిబన్లను ఉగ్రవాదులుగా ముందునుంచీ పేర్కొంటున్న భద్రతా మండలి ఇతర నేతలతోపాటు ముత్తాకీని కూడా ఆ జాబితాలో చేర్చింది. అందువల్లనే ఇప్పుడు ఆయన భారత్‌లో పర్యటించేందుకు ప్రత్యేక అనుమతులు తీసుకున్నారు. నాలుగేళ్ల క్రితం అధికారం చేపట్టిన తర్వాత ఒక అఫ్ఘాన్ మంత్రి భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. భారత్ అందించిన మానవతాసాయం, కరోనా కాలంలో అందించిన ఉదారహస్తం తాలిబన్లు గుర్తుంచుకునే ఉన్నారు. మోడీతో కలుస్తారా లేదా అన్నది పక్కనపెడితే విదేశాంగ మంత్రితో ఆయన సమగ్ర చర్చలు జరిపారు. విదేశీ ఉగ్రవాదులను అఫ్ఘాన్ గడ్డపైకి అనుమతించవద్దని భారత్ కోరుతున్నట్లుగానే అఫ్ఘాన్ మంత్రి తమ గడ్డపై విదేశీ ఉగ్రవాదాన్ని ఎంతమాత్రం ఉపేక్షించమని, అటువంటి సంస్థలకు నూకలు చెల్లు అని ప్రకటించారు. పైగా ఆయన పర్యటనలో ఉన్న సమయంలోనే పాకిస్థాన్ సైనిక దళాలు అఫ్ఘాన్ రాజధాని కాబూల్‌పై దాడిచేసి తెహ్రీక్ తాలిబన్ పాకిస్థాన్ ఉగ్రవాదులను మట్టుబెట్టారు. అందులో సంస్థ చీఫ్ కూడా ఉన్నట్లు దాయాది ప్రకటించుకుంది. అయితే అఫ్ఘాన్‌లోని తాలిబన్ ప్రభుత్వాన్ని ఇంకా ప్రపంచదేశాలు గుర్తించలేదు. ఈ జాబితాలో భారత్ కూడా ఉంది. భారత్, రష్యా పర్యటనలకు ఉందే ముత్తాకి తమ అధినేత హైబతుల్లా అఖుండ్‌జాదాతో కాందహార్‌లో చర్చలు జరిపినట్లు తేలింది. అసలు పాకిస్థాన్ వైపు ముందు పర్యటన ఉన్నప్పటికీ ముందు భారత్‌తో సంబంధాలు పెంచుకునే లక్ష్యంతో రష్యా పర్యటనను సైతం పక్కనపెట్టి భారత్ పర్యటకు వచ్చారు. నిజానికి భారత్ రిపబ్లిక్ ఆఫ్ అఫ్ఘానిస్థాన్‌కు మద్దతుదారే. అయితే తాలిబన్ల పాలన వచ్చినప్పటినుంచి ఆచితూచి అడుగులువేస్తోంది. పొరుగుననే ఉన్న పాక్‌తో సమస్యలు, భద్రతా చిక్కులు, పాక్, తాలిబన్ల మధ్య ఉన్నశతృత్వం వంటి వాటివల్ల భారత్ కొంత వరకూ తాలిబన్లవైపు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మద్దతు ఇవ్వడంపై మన దేశ పరంగా స్పష్టతలేదు. భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా అఫ్ఘాన్‌లో పర్యటించారు. విదేశాంగ మంత్రికూడా ముత్తాకీతో చర్చలు జరిపారు. ఆదేశ ఆహారవైద్య మంత్రి గత నెలలో నిర్వహించినహెల్త్ ఎగ్జిబిషన్ సందర్శనకు కూడా వచ్చారు. అఫ్ఘాన్ భూకంప సమయంలో భారత్ ఉదారంగాసాయం అందించింది. ఇరాన్ చాబహార్‌పోర్టు ద్వారా మరింతగా సాయం అందించింది. ముత్తాకి పర్యటనలో కీలక అంశం తమ ప్రభుత్వాన్ని భారత్ గుర్తించే విధంగా చర్చలు జరుపుకోవడమేనన్నది తెలిసిందే. అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు క్షీణించడాన్ని భారత్ తనకు అనుకూలంగా మార్చుకుంటుందనే చెప్పాలి. తాలిబన్ల ప్రభుత్వాన్ని కేవలం రష్యా మాత్రమే గుర్తించిం ది. పాక్ సహా మరే ఇతర దేశం కూడా అఫ్ఘాన్ తాలిబన్ ప్రభుత్వాన్ని గుర్తించలేదు. చర్చల్లో ప్రధానంగా కాబూల్‌లో భారత రాయబార కార్యాలయం ప్రారంభిస్తామని కూడా ప్రకటించారు. దీనితో రెండు దేశాల మధ్య ప్రత్యక్ష సంబంధాలు, దౌత్యపరమైన సంబంధాలు పెరుగుతాయని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. భారత్ కనుక తాలిబన్ సర్కారును గుర్తిస్తే అదే దారిలో మరి కొన్ని దేశాలు ముందుకు రాగలవని అందుకే ముత్తాకి భారత్‌లోపర్యటనకు వచ్చినట్లు పరిశీలకులు చేస్తున్న విశ్లేషణల్లో కూడా నిజం లేకపోలేదు. దీనికితోడు అఫ్ఘాన్‌లోని బగ్రామ్ ఎయిర్‌బేస్ తిరిగి ఇచ్చేయాలని లేదంటే స్వాధీనం చేసుకుంటామన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలను కూడా తాలిబన్ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. అందుకే మాస్కోఫార్మా ట్ చర్చలకు కూడా అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి వెళ్లారు. ఈ కూటమి సదస్సు బగ్రామ్ ఎయిర్ బేస్ స్వాధీనాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. అఫ్ఘాన్ పొరుగు దేశాల్లో సైనికదళాల మొహరింపు ఆమోదనీయం కాదని రష్యా ఫార్మాట్ సదస్సు లో తీర్మానం చేసారు. దీనికితోడు అఫ్ఘాన్‌పై అమెరికాకు ముందు నుంచీ చిన్నచూపే ఉంది. ఇప్పుడున్న సుంకాల బెడద మరోటి వచ్చిపడింది. ముందు తమ విదేశాంగ విధానం ద్వారా ప్రపంచ దేశాలకు చేరువ కావడం ద్వారా అమెరికా, పాక్ వంటి దేశాల హెచ్చరికలను సునాయాసంగా ఎదుర్కొనవచ్చని అఫ్ఘాన్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ముత్తాకి మొట్టమొదటిసారి భారత్ పర్యటనకు వచ్చారు. చర్చల సారాంశం తెలియకపోయినా అఫ్ఘాన్‌తాలిబన్ ప్రభుత్వానికి భారత్ మద్దతు అనేదికీలక అజెండా అని స్పష్టం అవుతోంది. అయితే భారత్ వైఖరి ఇక్కడ కీలకం అవుతోంది. అఫ్ఘాన్‌కు మద్దతివ్వడం ద్వారా మిత్ర దేశాలతో పాటు ప్రపంచ వాణిజ్య, దౌత్యబంధం ఎక్కడా దెబ్బతినకుండా చూసుకోవాలన్నది భారత్ లక్ష్యం ఆదిశగా చూస్తే మరికొంత కాలం వేచిచూసేధోరణి భారత్ అవలంభించక తప్పదు. భారత్ గడ్డపైనుంచే తమదేశంలో విదేశీ ఉగ్రవాదుల స్థావరాలు ఎంతమాత్రం అంగీకరించబోమని, అటువంటి సంస్థలు, నిషేధిత వ్యక్తులకు ఇక నూకలు చెల్లినట్లేనని చెప్పడం ద్వారా ముత్తాకి భారత్‌కు మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేసారని భావించాల్సివస్తోంది. ఏది ఎలా ఉన్నా ఇపుడు అఫ్ఘాన్‌తో భారత్ వైఖరి అనేది ఇపుడు ఆదేశంతోపాటు భారత్‌తో ధృఢమైన బంధాలున్న దేశాలకు కూడా కీలకంకాగలదని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.


అమీర్‌ఖాన్ ముత్తాకి

# నిర్వీర్యం అవుతున్న సమాచార హక్కు చట్టం

బండారు రామ్మోహనరావు


రెండువేల ఇరవైనాలుగు సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీలతో సహా మిగతా పార్టీలన్నీ కూటమి కట్టి కలిపిన యుపిఏ కూటమి కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత 2005లోనే వరసగా కొన్ని అభ్యుదయకరమైన చట్టాలు రూపొందాయి. అందులో మొదట సమాచార హక్కు చట్టంతో పాటు గృహహింస వ్యతిరేకచట్టం, మహాత్మా గాంధీ ఉపాధిహామీ గ్యారెంటీ చట్టం వచ్చాయి. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 2025 అక్టోబర్ 12నాటికి సరిగ్గా 20 సంవత్సరాలు పూర్తవుతుంది. ఆ చట్టం ఉద్దేశం, పరిధి పరిమితులు ఎంతో ఉన్నతంగా ఉన్నా అమలులో 20ఏళ్ల ప్రస్థానంలో ఏం జరిగింది ఏం జరగాలి అనే విషయాలను మనం చర్చించుకుందాం. సమాచార హక్కు చట్టం దేశంలో మిగతా చట్టాల కమిటీ చాలా ప్రత్యేకమైన చట్టంగా చెప్పుకోవచ్చు. ఈ చట్టం మిగతా చట్టాల కంటే విస్తృతమైనది విలువైనది. స్వాతంత్ర్యాంతరం ఇప్పటివరకు పార్లమెంట్ ద్వారా ఏ చట్టం చేసినా నిబంధనలు, విధివిధానాలు రూపొందించినప్పటి నుండే అది అమలవుతుందనే ఒక క్లాజు తప్పనిసరి ఉండేది. ఏదైనా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి మెజార్టీ సభ్యులు ఆమోదిస్తే అది చట్టంగా మారడానికి దేశంలో రాష్ట్రపతి, రాష్ట్రాలలో గవర్నర్లు సంతకం చేయాలి. ఆ చట్టానికి సంబంధించి విధివిధానాలు తయారైనతర్వాత ఆచట్టం వాస్తవంగా అమలులోకి వచ్చేది. ఇలా చాలాచట్టాలు రాష్ట్రపతి గవర్నర్ల సంతకమైన తర్వాత కూడా విధివిధానాలు రూపొందించకుండా శిశుమరణాల లాగానే పురుట్లోనే సంధి కొట్టి మరణించేవి. ఒక మాటలో చెప్పాలంటే ఆ చట్టాలు అమలు కాకపోయేవి. అలా 2002లో సమాచార స్వేచ్ఛ హక్కు చట్టం కూడా వచ్చింది. దాని విధివిధానాలు ఖరారు కాకపోవడం వల్ల అది అక్కరకు రాని చుట్టంగా మారిపోయింది. ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని 2005 జూన్ 15న భారత పార్లమెంటులో సమాచార హక్కు చట్టం బిల్లు పాసై చట్టంగా మారింది. ఆ చట్టంలోనే రాష్ట్రపతి సంతకం అయిన రోజు నుండి 120 రోజుల తర్వాత వెంటనే చట్టం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ ఒక్క చట్టంలో మాత్రమే ఇలాంటి ఏర్పాటుచేశారు. ఆ చట్టంలో ఉన్న విధంగానే సరిగ్గా జూన్ 15 2005రోజు నుండి అక్టోబర్ 12, 2005 వరకు 120రోజులు నిండి ఆరోజు నుండి దేశవ్యాప్తంగా ఈ చట్టం అమల్లోకి వచ్చింది. సమాచార హక్కు చట్టానికిఉన్న ప్రాధాన్యత అది. ఆ తర్వాత ఏం జరిగిందంటే ఈ చట్టం ప్రకారం దేశంలో జాతీయ సమాచార హక్కుచట్టం కమిషన్ ఏర్పడింది. అదేవిధంగా రాష్ట్రాలలో ప్రతిరాష్ట్రానికి ఒక సమాచార హక్కుచట్టం కమిషన్ ఏర్పాటు చేశారు. ఈ సమాచార హక్కు చట్టంలో మొత్తం ఆరు అధ్యాయాలు 31 సెక్షన్లు ఉన్నాయి. ఏ చట్టమైన ప్రజలకు అవగాహన లేకపోతే ఆ చట్టం నిరుపయోగంగా మారిపోతుంది. కనుక సమాచార హక్కు వివిధవర్గాలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం అప్పట్లో మంచి ప్రయత్నంచేసింది. చట్టం పట్ల ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకు, ప్రభుత్వ అధికారులకు, పౌర సమాజానికి వేరువేరుగా అవగాహన కల్పించడానికి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఒక మంచి ప్రయత్నం జరిగింది. హైదరాబాదులోని సెంటర్‌ఫర్ గుడ్ గవర్నెన్స్ వారితోకలసి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పౌర సమాజానికి శిక్షణ ఇవ్వడానికి లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఒక ఒప్పందం కుదురుచుకుంది. ఆ ప్రకారం పౌర సమాజానికి లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 200కు పైగా నియోజకవర్గాలలో ఒక సంవత్సరానికి పైగా సమాచార హక్కు చట్టం గురించి అవగాహన శిబిరాలను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత ప్రెస్ మీడియా మిత్రులకు అవగాహన కల్పించడానికి ప్రెస్ అకాడమితో పాటు ఆంధ్రప్రదేశ్‌వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ కూడా ఒక ఒప్పందం కుదుర్చుకుని వారు మీడియా మిత్రులకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు, అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చింది. మాజీ ఐఎస్ మాజీ ఆర్డీవోలు వాళ్లందరి ద్వారా ప్రభుత్వ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ అధికారులకు ఇచ్చిన శిక్షణ తూతూమంత్రంగా ముగిసింది. కొంతమంది బాధ్యత కలిగిన కమిట్మెంట్ ఉన్న అధికారులు ఈ శిక్షణ బాగా ఇచ్చినా కూడా ఆ శిక్షణను స్వీకరించే అధికారులలో కొందరిలో నిర్లిప్తత ఎక్కువమందిలో ఈ సమాచార హక్కు చట్టం పట్ల వ్యతిరేకత ఉండడం వల్ల సమాచార హక్కు ప్రజలకు అందకూడదు. అందితే తమకే నష్టం అని భావించిన అధికారులు ఈశిక్షణను సీరియస్‌గా తీసుకోలేదు. తీసుకున్నా చట్టంలోని లొసుగులను ఉపయోగించుకొని ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ఎలా తప్పించుకోవచ్చో ఆ చట్టంలోని క్లాజులను బాగా ఆకలింపు చేసుకున్నారు. అందుకే ఇప్పుడు మీరు ఏదైనా సమాచారం కోరితే ముక్తసరిగా ఇది సమాచార హక్కు పరిధిలోకి రాదని మా వద్ద మీరడిగిన సమాచారం లేదని సమాధానం ఇచ్చి ఊరుకుంటున్నారు. అందుకే అధికారుల సహకారం లేనిదే ఈ సమాచారహక్కు చట్టం అమలు సాధ్యం కాదని తేలిపోయింది. ఇక సమాచార హక్కు చట్టం కమిషన్ల నియామకంలో కూడా మొదట కొంచెం చిత్తశుద్ధితో పనిచేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమాచార హక్కుచట్టం వల్లతమ అవినీతిపరులు బయటపడుతున్నాయని తమ చాపకిందికి నీళ్లు వస్తున్నాయని తెలుసుకొని ఉద్దేశపూర్వకంగానే మెల్లమెల్లగా సమాచార హక్కు చట్టం కమిషనర్లను నియమించే విషయంలోనిర్లక్ష్యం చేయ డం మొదలుపెట్టాయి. చాలా రాష్ట్రాలలో సమాచార హక్కు కమిషన్లు ఉనికిలో లేకుండా పోయాయి. ఆఫీసుస్టాఫ్ ఉంటా రు కానీ సమాచారహక్కు కమిషనర్లు ప్రధాన ఎన్నికప్రధాన కమిషనర్‌ల నియామకం లేకపోవడంవల్ల ఏళ్లతరబడి సమాచార హక్కు కమీషన్లు పనిచేయడం లేదు. ఒకవేళ సమాచార హక్కు కమిషనర్లను నియమించినాకూడా వారి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు నాయకులకు అడుగులకు మడుగులొత్తే అధికారులను మాత్రమే కమిషనర్లుగా నియమిస్తున్నారు. పౌర సమాజంలో సమాచార హక్కుచట్టం గురించి పోరాడిన అనేకమంది ఉద్యమకారులను కాదని తమ తాబేదారులుగా ఉన్న తమపార్టీ సానుభూతిపరులను అనధికారులను కూడా సమాచార హక్కు కమిషనర్లుగా నియమించుకుంటున్నారు. దాని ద్వారా సమాచార కమిషన్ కమిషన్లు చాలా పెద్ద తప్పులు చేసిన అధికారులను కూడా కేవలం మందలించి ఊరుకుంటున్నారే తప్పఎవరికైతే న్యాయం చేయాలో వారికి సరైన న్యాయం చేయడంలేదు. కిందిస్థాయి అధికారులు సమాచారం ఇవ్వని సందర్భంగా పై సమాచార హక్కు కమిషనర్లను ఆశ్రయిస్తే ఫిర్యాదుదారులను అప్పీలుదారులనేమో విచారణ సందర్భంగా దోషిగా నిలబెట్టిన విధంగా నిలుచుండబెట్టే మాట్లాడిస్తున్నారు. అదే సమాచార ఇవ్వకుండా అలసత్వం చేసి తప్పిదాలకు పాల్పడ్డ అధికారులను కూర్చుండబెట్టి విచారణ జరుపుతున్నారు. సమాచార హక్కు కోసం తపించే ఫిర్యాదుదారులకు కమిషన్లు ఇచ్చే మర్యాద ఈ విధంగా ఉంది. అలాగే సమాచార హక్కు కమిషన్లకు విచారణ నిమిత్తం వచ్చిన అధికారులు తాము ఆ కమిషన్ల ముందు హాజరైనందుకు టీఏ, డీఏలు కూడా క్లైమ్ చేసుకుం టున్నారు. కానీ ఫిర్యాదుదారు తన సొంత ఖర్చుతో ఈ కమిషన్ల ముందు హాజరు కావలసి వస్తుంది. సమాచారం ఇవ్వని అధికారులు నేరస్తులుగా ఉండికూడా వారు అధికార దర్పంతో విచారణ ఎదుర్కొంటే సమాచారం పొందని దర ఖాస్తుదారులు బేలగా కమిషన్ ముందు నిలబడే పరిస్థితి తయారయింది. ఇప్పటికి కూడా పౌర సమాజం ఈ సమాచార హక్కును ఉపయోగించుకోవడానికి ఎంతో ఉత్సాహం చూపుతుంది. కానీ అధికారుల సహాయ నిరాకరణ పెద్ద అవరోధంగా మారింది. అలాగే సమాచార హక్కు అమలు చేసే అధికారులు కమిషన్లు ప్రవర్తిస్తున్న తీరువల్ల సమా చారహక్కు చట్టం రెండు దశాబ్దాల తర్వాత తుప్పు పట్టిన చట్టంగా మిగిలిపోయింది. తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు సమాచార హక్కు నిర్వీర్యం కావడానికి మొదట ప్రభుత్వం తర్వాత ప్రభుత్వంలో పని చేసే అధికారులు కమీషనర్ల పనితీరు చివరికి ప్రజలలో సమాచార హక్కు పేరు మీద బ్లాక్ మెయిల్ చేసే కార్యకర్తలు వెరసి సమా చార హక్కు చట్టం ప్రజలకు అందని ద్రాక్షగా మిగిలిపోతుం ది. ఇది మారాలంటే ప్రభుత్వం చిత్తశుద్ధితో స్వచ్ఛందంగా వెల్లడించే క్లాజు 4.1బి ప్రకారం 17 అంశాలతో కూడుకున్న సమాచారాన్ని ఆయా ఆఫీసులలో మొదట వెల్లడించాలి. అప్పుడు సమాచారం




# పప్పు దినుసుల సాగు మరింత పెరగాలి

## పిఎం ధన్‌ధాన్య కృషి యోజనను ప్రారంభించిన ప్రధాని మోడీ

### రైతుల ఆదాయం పెంచేదిశగా చర్యలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** భారత్ ఇతర దేశాల దిగుమతులపై ఆధారపడకుండా ఉండాలంటే వరి, గోధుమ పంటలతోపాటు ప్రొటీన్ అధికంగా లభించే పప్పుల సాగును మరింత పెంచాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ఆయన పీఎం ధన్ ధాన్య కృషి యోజన, మిషన్ ఫర్ ఆత్మనిర్భరత కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, దేశ వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయడంలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను మన దేశంలో పండించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చును తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్ల కాలంలో వ్యవసాయ రంగానికి రూ. 5 లక్షల కోట్ల సబ్సిడీలు ఇస్తే, తమ ప్రభుత్వం పదేళ్ల కాలంలో రూ. 13 లక్షల కోట్లకు పైగా సబ్సిడీలు ఇచ్చిందని ఆయన తెలిపారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే అన్ని రంగాల్లో నిరంతరం కొత్త మార్పులు చోటుచేసుకోవాలని మోదీ అన్నారు. ఈ ఆలోచనలో భాగంగానే ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని తీసుకువచ్చామని వెల్లడించారు. గత ప్రభుత్వం దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనుకబడినవిగా ప్రకటించి వదిలేసిందని, తాము అధికారంలోకి వచ్చాక ఆ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాజెక్టులను అమలు చేస్తోందని తెలిపారు. వీటన్నింటినీ ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాలలోని అనేక ప్రాంతాల్లో గత పాలకులు రోడ్లు వేయించలేదని, అలాంటి ప్రాంతాలను తమ ప్రభుత్వం డిజిటల్ ఇండియా దిశగా నడిపిస్తోందని అన్నారు. గత పదకొండేళ్లలో రైతులు పలు విజయాలు సాధించారని, పదివేలకు పైగా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పడ్డాయని తెలిపారు.



# వయనాడ్ పంటపొలంలో మోడీ ఆకృతిలో సాగుచేసిన రైతు!

**తిరువనంతపురం, అక్టోబరు 11:** ప్రధాని నరేంద్ర మోదీపై తనకున్న అభిమానాన్ని కేరళకు చెందిన ఓ రైతు తయ్యిల్ ప్రసీద్ తన పొలంలో వివిధ రకాల, రంగుల వరి వంగడాలతో మోదీ చిత్రం ఆకృతిలో సాగు చేశారు. 40మీటర్ల పొడవు, 30 మీటర్ల వెడల్పుతో ఉన్న ఈ పొలాన్ని పై నుంచి చూసినప్పుడు అందులో మోదీ చిత్రం ఓ అందమైన పెయింటింగ్‌లా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. దశాబ్దానికి పైగా ఆయన వివిధ ఆకృతుల్లో పంటలు సాగు చేస్తున్నారు. గతంలోనూ బుద్ధుడు, స్వామి వివేకానంద, ఆదియోగి వంటి పలు ఆకృతుల్లో పంటలు పండించినట్లు ప్రసీద్ పేర్కొన్నారు. మోదీతోపాటు భారతదేశ పటం ఆకృతిలో సాగు చేసినట్లు తెలిపారు. వాస్తవానికి సెప్టెంబర్ 17న ప్రధాని మోదీ 75వ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రధాని చిత్రం ఆకృతిని రూపొందించడానికి ప్రయత్నించినప్పటికీ పంట పెరుగుదల ఆలస్యం కావడంతో మోదీ చిత్రం ఆకృతిలోని సాగు ఇప్పుడు చేతికి వచ్చిందన్నారు. వివిధ రకాల వరిని పెంచడంతో పాటు తయ్యిల్ ప్రసీద్ దేశంలో దొరికే 350కి పైగా రకాల వరి వంగడాలను సేకరించి బతేరీలో ఓ మ్యూజియం ఏర్పాటు చేశారు. సంప్రదాయ వరి వంగడాలను సంరక్షించడం కోసమే దీనిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2023లో తయ్యిల్ ప్రసీద్ ఉత్తమ రైతుగా నేషనల్ ప్లాంట్ జీనోమ్ అవార్డును పొందారు.



## డబ్లిన్‌లో భారతీయ మహిళపై జాత్యహంకార దూషణలు

**డబ్లిన్, అక్టోబరు 11:** ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లో నివసిస్తున్న స్వాతి వర్మ అనే భారత యువతికి ఒక భయానక అనుభవం ఎదురైంది. జిమ్ నుంచి ఇంటికి నడిచి వెళ్తున్న ఆమెపై గుర్తు తెలియని మహిళ జాత్యహంకార దూషణలకు పాల్పడింది. ఈనెల 8న జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగుతోంది. స్వాతి వర్మ తన ఇంటికి సమీపంలో ఉండగా, డబ్లిన్ సిటీ యూనివర్సిటీ (డీసీయూ) బ్యాడ్జ్ ధరించిన ఒక మహిళ ఆమెను సమీపించింది. దారి అడుగుతుందేమోనని స్వాతి భావించగా ఆమె అనూహ్యంగా నువ్వు ఐర్లాండ్‌కు ఎందుకొచ్చావు, ఇక్కడ ఏం చేస్తున్నావు మీ దేశానికి తిరిగి వెళ్ళిపో అంటూ దురుసుగా ప్రశ్నించడం ప్రారంభించింది. ఈ అనూహ్య పరిణామంతో స్వాతి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆ మహిళ అక్కడితో ఆగకుండా నీకు వర్క్ వీసా ఉందా అని ప్రశ్నించింది. దానికి స్వాతి బదులిస్తూ అవును, నేను ఇక్కడ ఉచితంగా ఉండటం లేదు. పన్నులు చెల్లిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు నా వంతు సహకారం అందిస్తున్నానని స్పష్టం చేశారు. అయితే, ఆ మహిళ నువ్వు చేసిన అతిపెద్ద తప్పు అదే వెంటనే ఇండియాకు తిరిగి వెళ్లు అని బదులిచ్చింది. ఈ సంభాషణలో కొంత భాగాన్ని స్వాతి తన ఫోన్‌లో రికార్డ్ చేశారు. ఆ వీడియోలో, నువ్వు ఇక్కడ ఇల్లు అద్దెకు తీసుకుని యజమానులకు డబ్బులిస్తున్నావు. వాళ్లకు అధికారం ఇస్తున్నావు. కానీ, నేనే అధికారం, నేనే శక్తిని అంటూ ఆ మహిళ వింతగా మాట్లాడటం వినిపిస్తోంది. ఈ క్రమంలో ఒక బాటసారి కల్పించుకోగా, అతడిపై కూడా ఆమె అదే విధంగా దూషణలకు దిగింది. ఈ దాడితో తాను తీవ్రంగా భయపడ్డానని, షాక్‌కు గురయ్యానని స్వాతి తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నారు. తాను సురక్షితంగా ఉండాలన్నదే తన మొదటి ఆలోచన అని తెలిపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, స్వాతికి భారీగా మద్దతు లభిస్తోంది. ఆమె ధైర్యాన్ని, సంయమనాన్ని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

# ట్రంప్ వయసు 79.. ఆయన గుండెకు 65!



## వైట్‌హౌస్ డాక్టర్లు వెల్లడి

**వాషింగ్టన్, అక్టోబరు 11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (79) అసాధారణ ఆరోగ్యంతో ఉన్నారని వైట్‌హౌస్ విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టిన అత్యధిక వయసు కలిగిన వ్యక్తిగా ట్రంప్ గుర్తింపు పొందారు. అయితే ఆయన గుండె వయస్సు మాత్రం అతని వయస్సు కన్నా 14 యేళ్లు చిన్నదిగా ఉన్నది వైట్‌హౌస్ వైద్యవర్గాలు పేర్కొన్నాయి. గత జనవరిలో వైట్‌హౌస్‌లో తిరిగి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన 79 యేళ్ల ట్రంప్ తన పరిపాలనలో వినూత్న మార్పులు తీసుకువచ్చారు. 'ట్రంప్ అసాధారణ ఆరోగ్యంతో ఉన్నారు. అతని గుండె ఎంతో చక్కగా పనిచేస్తున్నదని ట్రంప్ వ్యక్తిగత వైద్యుడు సీన్ బార్బబెల్లా తెలిపారు. ఈ విషయాన్ని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మీడియాకు వెల్లడించారు. ట్రంప్ తన అంతర్జాతీయ ప్రయాణానికి ముందుగా కోవిడ్-19 బూస్టర్ టీకాలు తీసుకోవడంతో పాటు పలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. మంచి రోగనిరోధక శక్తి పొందారని కరోలిన్ లీవిట్ తెలిపారు. ట్రంప్ గుండె పని తీరు అతనికన్నా 14 యేళ్ల చిన్న వయసులో అంటే 65 యేళ్ల వయసులో ఉన్న గుండె మాదిరిగా చురుకుగా పని చేస్తున్నదన్నారు. ట్రంప్ ఆరోగ్యంపై యేడాదిగా పలు వార్తలు వెలువడుతున్నాయి. 2024 ఎన్నికల సమయంలో నాటి అధ్యక్షుడు జో బైడెన్ వయసు, ఆరోగ్యంపై అప్పటి ప్రత్యర్థి ట్రంప్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో బైడెన్ అధ్యక్ష పోటీ నుంచి తప్పుకున్నారు. ఆ సమయంలో ట్రంప్ తాను ఆరోగ్యపరంగా ఫిట్‌గా ఉన్నానని ప్రకటించుకున్నారు. తాజాగా ట్రంప్ మేరీల్యాండ్‌లోని బెథెస్డాలోని వాల్టర్ రీడ్ నేషనల్ మిలిటరీ మెడికల్ సెంటర్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరు నెలల తర్వాత ట్రంప్ చేయించుకున్న వైద్య పరీక్షల్లో కొలెస్ట్రాల్‌నియంత్రణలో ఉందని వెల్లడయ్యింది. గత జూలైలో అధ్యక్షుడు ట్రంప్ తన కాళ్ల దిగువ భాగంలో వాపు, కుడి చేతిలో గాయాల సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. దీనికి సంబంధించిన ఫొటోలు కూడా అప్పట్లో దర్శనమిచ్చాయి. ఈ సమయంలో వ్యక్తిగత వైద్యుడు సీన్‌బార్బబెల్లా మాట్లాడుతూ 70 యేళ్లు పైబడిన వారిలో కాళ్లలో వాపు కనిపించడం సాధారణమైన స్థితి అని తెలిపారు. అలాగే తరచూ కరచాలనం చేయడం, ఆస్పిరిన్ వాడకం కారణంగా ట్రంప్ చేతికి గాయాలు కనిపిస్తున్నాయని తెలిపారు. 2020లో ట్రంప్ తన మొదటి పదవీ కాలంలో కోవిడ్-19 బారిన పడి కోలుకున్నారు.

# తేజస్వి యాదవ్‌కే ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రజల ఓటు!



**పాట్నా, అక్టోబరు 11:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న కొద్దీ రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. తాజాగా వెలువడిన సీ ఓటర్ ఒపీనియన్ పోల్ ఫలితాలు ఈ ఉత్కంఠను మరింత పెంచాయి. ఈ సర్వే ప్రకారం, అధికార బీజేపీజేడీయూ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 40 శాతం అవకాశాలు ఉన్నాయని తేలింది. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాత్రం ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్‌కే ప్రజలు పట్టం కట్టారు. సీ ఓటర్ సర్వే అంచనాల ప్రకారం ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ కూటమి 38.3 శాతం ఓట్లతో ఎన్డీఏకు గట్టి పోటీ ఇస్తోంది. మరోవైపు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన ప్రశాంత్ కిశోర్ జన్‌సురాజ్ పార్టీ కూడా 13.3 శాతం మద్దతుతో మూడో స్థానంలో నిలిచి కీలక పాత్ర పోషించనుంది. కూటముల వారీగా ఫలితాలు ఇలా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రిగా ఎవరిని చూడాలనుకుంటున్నారనే ప్రశ్నకు భిన్నమైన సమాధానాలు వచ్చాయి. ఏకంగా 36.5 శాతం మంది ప్రజలు తేజస్వి యాదవ్‌కు మద్దతు తెలిపారు. ఆ తర్వాత 23.2 శాతంతో ప్రశాంత్ కిశోర్ రెండో స్థానంలో నిలవగా, ప్రస్తుత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కేవలం 15.9 శాతం మద్దతుతో మూడో స్థానానికి పరిమితం కావడం గమనార్హం. ఎన్నికల తేదీలు సమీపిస్తున్నా, రెండు ప్రధాన కూటముల్లోనూ సీట్ల పంపకాలపై ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. ఎన్డీఏలో జేడీయూ 102, బీజేపీ 101 స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) 45 సీట్లు డిమాండ్ చేస్తుండటంతో చర్చలు కొలిక్కి రావడం లేదు. ఈ సమస్యను పరిష్కరించేం దుకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాట్నా చేరుకుని నేతలతో సమావేశమయ్యారు. ఇక విపక్ష మహాఘట్ బంధన్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆర్జేడీ 135 నుంచి 140 స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తుండగా, మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు 50నుంచి 52 సీట్లు ఆఫర్ చేసింది. అయితే, కాంగ్రెస్ 70 సీట్లు కావాలని పట్టుబడుతోంది. గత ఎన్నికల్లో 70 స్థానాల్లో పోటీ చేసి కేవలం 19 సీట్లే గెలుచుకున్న నేపథ్యంలో, ఈసారి కాంగ్రెస్ డిమాండ్‌కు ఆర్జేడీ తలొగ్గడం లేదు. సీపీఐ (ఎంఎల్) కూడా తమకు కేటాయించిన సీట్లపై అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. బీహార్‌లోని మొత్తం 243 అసెం బ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. నవంబర్ 6న తొలి విడత, నవంబర్ 11న రెండో విడత పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. ఈ నేపథ్యంలో, య్వరలో సీట్ల సర్దుబాట్లు పూర్తి చేసుకుని అభ్యర్థులను ప్రకటించేందుకు పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి.

# ముత్తాకి ప్రెస్‌మీట్‌కు అనుమతిలేని మహిళలు!

## తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసిన మహిళా జర్నలిస్టులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్ ముత్తఖీ ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ సమావేశానికి మహిళా జర్నలిస్టులను అనుమతించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై పెద్ద ఎత్తున దుమారం రేగడంతో భారత ప్రభుత్వం తాజాగా స్పందించింది. ఈ ప్రెస్ మీట్ నిర్వహణలో తమకు ఎలాంటి పాత్ర లేదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయంలో ఈ మీడియా సమావేశం జరిగింది. అయితే, దీనికి మహిళా జర్నలిస్టులెవరినీ అనుమతించలేదు. కొంతమంది మహిళా రిపోర్టర్లను లోపలికి రాకుండా అడ్డుకున్నారని కూడా వార్తలు వచ్చాయి. దీంతో పలువురు జర్నలిస్టులు సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. తామంతా నిబంధనల ప్రకారం డ్రెస్ కోడ్ పాటించినా అనుమతించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై భారత విదేశాంగ శాఖ వివరణనిచ్చింది. ముంబైలోని ఆఫ్ఘన్ కాన్సుల్ జనరల్ కార్యాలయం నుంచి ఢిల్లీలోని కొందరు జర్నలిస్టులను ఎంపిక చేసి ఆహ్వానాలు పంపారని తెలిపింది. ఆఫ్ఘన్ రాయబార కార్యాలయ ప్రాంగణం భారత ప్రభుత్వ పరిధిలోకి రాదని స్పష్టం చేసింది. మరోవైపు ఈ ఘటన రాజకీయ రంగు పులుముకుంది. మహిళా జర్నలిస్టులను అవమానించడంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీవాద్రా ఈ విషయంపై స్పందిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశానికి గర్వకారణమైన మహిళలకు ఇలాంటి అవమానం జరగడం దారుణమని ఆమె అన్నారు. పర్యటనలో భాగంగా ఆఫ్ఘన్ మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమయ్యారు. వాణిజ్యం, అభివృద్ధి సహకారం వంటి అంశాలపై చర్చించారు. అయితే, ఆ తర్వాత జరిగిన మీడియా సమావేశానికి మాత్రం చాలా మంది జర్నలిస్టులకు సమాచారం ఇవ్వలేదు. కేవలం 1516 మందిని మాత్రమే ముంబై కాన్సులేట్‌కు చెందిన తాలిబన్ అధికారి ఇక్రముద్దీన్ కామిల్ స్వయంగా ఫోన్ చేసి పిలిచినట్లు తెలిసింది. ఇలా కొందరినే ఎంపిక చేసి పిలవడం, మహిళలను పూర్తిగా దూరం పెట్టడం పత్రికా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆఫ్ఘనిస్థాన్‌లో మహిళలపై తాలిబన్ల కఠిన ఆంక్షల నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన ఈ ఘటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## కాల్పుల విరమణ అమలుకు వచ్చిందన్న ఇజ్రాయెల్ మిలటరీ

**టెల్‌అవీవ్, అక్టోబరు 10 :** ఇజ్రాయెల్‌హమాస్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం శుక్రవారం నుంచి అమలులోకి వచ్చినట్టు ఇజ్రాయెల్ మిలిటరీ ప్రకటించింది. చర్చల్లో పేర్కొన్న విధంగా మోహరించిన తమ దళాలు వెనుదిరుగుతున్నట్టు ఐడీఈ ఎక్స్‌లో తెలిపింది. కాగా, సదరన్ కమాండ్‌లో మోహరించిన ఐడీఈ దళాలు మాత్రం కొనసాగుతూ ఏదైనా ముప్పు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటాయని పేర్కొంది. ఇజ్రాయెల్ దాడులతో స్వస్థలాలను వీడిన పాలస్తీనీయులు తిరిగి వెనక్కి వస్తున్నారు. ఒప్పందంలో భాగంగా హమాస్‌కు 72 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఆ డెడ్‌లైన్ లోగా హమాస్ తన వద్ద ఉన్న బందీలందరినీ ఇజ్రాయెల్‌కు అప్పగించాల్సి ఉంది. ప్రస్తుతం ఐడీఈ దళాల ఆధీనంలో 53 శాతం గాజా ప్రాంతం ఉంది. కాగా, హమాస్ చేతిలో ఉన్న బందీలందరూ సజీవంగానే ఉన్నారని భావిస్తున్నామని, వారిని సోమవారం మధ్యాహ్నం 12 గంటలలోగా అప్పగించాల్సి ఉందని ఇజ్రాయెల్ అధికారి పేర్కొన్నారు. ఇంతకు ముందు జరిగిన అప్పగింత రెడ్‌క్రాస్ చేతుల మీదుగా జరిగింది. ఒప్పందంలో భాగంగా 28 మంది బందీల మృతదేహాలను కూడా అప్పగించాల్సి ఉంది. అయితే దీనిని ఎప్పుడు చేస్తారన్న దానిపై స్పష్టత లేదు. అలాగే ఇజ్రాయెల్ జైళ్లలో జీవిత ఖైదును అనుభవిస్తున్న 250 మంది పాలస్తీనావాసులు, గాజా నుంచి 1700 మంది ఖైదీలను కూడా విడుదల చేయాల్సి ఉంది.


## అమేథిలో రాహుల్‌కు ఎదురైనట్లే రఘోపూర్‌లో తేజస్వికి తప్పదు

### జన్‌సురాజ్ పార్టీ అధినేత జోస్యం

**పాట్నా, అక్టోబరు 11:** కాంగ్రెస్ కంచుకోట అమేథీలో 2019లో రాహుల్ గాంధీకి ఎదురైన పరాభవం లాంటిదే, రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌కు కూడా తప్పదని జన్‌సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తేజస్వీ ప్రాతినిధ్యం వహిస్తున్న రఘోపూర్ నియోజకవర్గంలోనే ఈ ఎన్నికల్లో ఆయన అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. పాట్నాలోని రఘోపూర్‌లో తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్‌కు 15 ఏళ్లుగా కంచుకోటగా ఉన్న అమేథీలో రాహుల్ గాంధీ, బీజేపీ నేత స్మృతి ఇరానీ చేతిలో అవమానకర రీతిలో ఓడిపోయారు. ఇప్పుడు ఆర్జేడీకి, తేజస్వీ యాదవ్‌కు కూడా అదే గతి పడుతుందని స్పష్టం చేశారు. రఘోపూర్ నియోజకవర్గం దశాబ్దాలుగా లాలూ కుటుంబం ఆధిపత్యంలోఉందని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. 1995, 2000లలో లాలూ ప్రసాద్ యాదవ్, 2005లో రబ్రీ దేవి, ఆ తర్వాత 2015, 2020లలో తేజస్వీ యాదవ్ ఇక్కడి నుంచే గెలిచారని గుర్తు చేశారు.

## అడవిపందులను చంపి తినేందుకు కేంద్రం అనుమతించాలి

### కేరళ మంత్రి ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు



**తిరువనంతపురం, అక్టోబరు 11:** అడవి పందులు పంట పొలాలను నాశనం చేస్తున్నాయని, వాటి నుంచి పంటలను కాపాడాలని తన వద్దకు వచ్చిన గ్రామస్తులకు ఒక మంత్రి ఇచ్చిన సమాధానం వారిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఆ అడవి పందులను చంపి తినడమే మార్గమని, మరో మార్గంలేదని ఆయన సూచించడంతో గ్రామస్తులు కంగుతిన్నారు. కేరళలోని పాలమేల్ గ్రామ పంచాయతీ నిర్వహించిన ఒక కార్యక్రమంలో కేరళ వ్యవసాయ మంత్రి పి.ప్రసాద్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో పంట పొలాలలో అడవి పందుల సమస్యను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు కోరారు. స్పందించినమంత్రి, వాటిని చంపడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించదన్నారు. కానీ, పంట నష్టాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే అడవి పందులను చంపడమే మార్గమని అన్నారు. అడవిపందులను చంపి తినేందుకు కేంద్రం ప్రజలకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా అడవి పందుల సమస్యను వేగంగా పరిష్కరించి పంటలను కాపాడుకోగలమని అన్నారు.

# వికలాంగురాలిపై అత్యాచారం..నిందితుడి అరెస్టు



**కోల్‌కత్తా, అక్టోబరు 11:** పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో తాజాగా మరో వైద్య విద్యార్థినిపై అత్యాచారం జరిగిన ఘటన నుంచి తేరుకోకముందే ఇంకో ఘోరం చోటుచేసుకుంది. బెంగాల్ రాజధాని కోల్‌కతాలో వికలాంగు రాలిపై ఓ యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. పోర్ట్ డివిజన్లోని నైదాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. బాధితురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలించారు. శనివారం ఉదయం నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. అయితే నిందితుడి వివరాలను వెల్లడించేందుకు పోలీసులు నిరాకరించారు. అతడిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు. కాగా, గతంలో ఆర్జీకర్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో వైద్యవిద్యార్థినిపై అత్యా చారం, హత్యఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ ఘటన తాలూకా చేదు జ్ఞాపకాలను మరువకముందే తాజాగా ఒకే రోజు రెండు జరిగాయి. ఒకటి వికలాంగురాలిపై అత్యాచారం కాగా, మరొకటి ఒడిశా నుంచి వచ్చిన వైద్యవిద్యార్థినిపై అత్యాచారం. రెండో ఘటనపై కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


## కరూర్ బాధిత కుటుంబాలకు 17న విజయ్ పరామర్శ

### ప్రత్యేక వేదిక వద్ద వారితో సమావేశం



**చెన్నై, అక్టోబరు 11:** టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో విజయ్ భారీ భద్రత నడుమ బాధిత కుటుంబాలను కలవనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. బాధిత కుటుంబాలను వారి ఇళ్ల వద్ద కాకుండా ఓ ప్రత్యేక వేదికలో ఈ నెల 17న పరామర్శించనున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే వేదికకు సంబంధించిన వివరాలు ఇంకా వెల్లడించలేదు. విజయ్ బాధితులను కలిసే సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ భద్రతను ఏర్పాటు చేయాలని టివికె పార్టీ విజ్ఞప్తి చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ధృవీకరించారు. ఈ కార్యక్రమానికి పరిమిత సంఖ్యలో మాత్రమే మీడియాను అనుమతిస్తామని తెలిపారు. తిరుచ్చి విమానాశ్రయం నుంచి కరూర్‌లోని సమావేశ వేదిక వద్దకు విజయ్ చేరుకునే వరకు దారిలో ఎక్కడా జనం గుమిగూడకుండా విమానాశ్రయ, ట్రాఫిక్ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. కరూర్‌లోని వేదిక నుంచి ఒక కిలోమీటరు మేర ప్రజలెవరూ రాకుండా చర్యలు తీసుకోవాలని పార్టీ వర్గాలు కోరినట్లు తెలిపారు. కేవలం బాధిత కుటుంబ సభ్యులకు మాత్రమే వేదిక వద్దకు ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. కరూర్‌లో విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనకు సంబంధించి టివికెకు సంబంధించిన కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దీన్ని తొలుత వ్యతిరేకించిన న్యాయస్థానం ఆ తర్వాత సిట్ దర్యాప్తుకు ఆదేశించింది. మరోవైపు ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు రూపొందించేవరకు హైవేలపై ఏ రాజకీయ పార్టీ సభలకు పోలీసులు అనుమతివ్వరని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది.

## దగ్గుమందు మరణాలకు అధికారుల నిర్లక్ష్యమే కారణం: వెల్లడించిన కేంద్రం



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** దగ్గుమందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ కంపెనీని ఇప్పటివరకు వారు ఒక్కసారి కూడా తనిఖీ చేయ లేదన్నాయి. దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ పలు వైఫల్యాలను గుర్తించినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కోల్డ్‌రిఫ్ దగ్గుమందు వద్ద మధ్యప్రదేశ్‌లో 20 మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గుమందును తమిళనాడులోని కాంచీ పురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా సిరప్‌లో 48.6శాతం డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలింది. ఇది అత్యంత విషపూ రితమైనదిగా అధికారులు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ తన దర్యాప్తులో పలు లోపాలను గుర్తించినట్లు సమాచారం.

# సంక్షిప్తంగా..

## పోలీసు శిక్షణా కేంద్రంపై ఆత్మాహుతి దాడి: ఏడుగురు మృతి



**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** దాయాది పాకిస్థాన్‌లో ఉగ్రమూక మరోసారి రెచ్చిపోయింది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని ఓ పోలీసు శిక్షణా కేంద్రంపై ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఈ దాడిలో ఏడుగురు పోలీసులు మరణించారు. దాడి తర్వాత అక్కడ కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. దేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలోని రట్టా కులాచి పోలీసు శిక్షణా పాఠశాలపై ఉగ్రవాదులు శుక్రవారం రాత్రి ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. పేలుడు పదార్థాలు నిండిన ట్రక్కు శిక్షణ పాఠశాల ప్రధాన ద్వారాన్ని ఢీకొట్టింది. ఈ దాడిలో ఏడుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దాడికి ప్రతీకారంగా పోలీసులు ఆప్రాంతంలో కాల్పులు జరిపారు. ఈ ప్రతీకార కాల్పుల్లో తొలుత ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే, ఆ ప్రాంతంలో మరింత మంది ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న అనుమానంతో దాదాపు 5 గంటల పాటు భద్రతా సిబ్బంది ఆపరేషన్ చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో మరో ముగ్గురు ఉగ్రవాదులు మరణించారు. ఇక ఈ ఘటనలో 13 మంది పోలీసులు కూడా గాయపడ్డారు.

## లాహోర్‌లో అల్లర్లు:11 మంది మృతి



**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ (టిఎల్‌పి) కార్యకర్తలు గురువారంనుంచి పాకిస్థాలోని పలు ప్రాంతాల్లో ఆందోళనలు కొన సాగిస్తున్నారు. ఈ అల్లర్లలో పంజాబ్ పోలీసులు తమ 11 మంది కార్యకర్తలను హత్య చేసినట్లు ఆపార్టీ చీఫ్ సాద్‌రిజ్వీ ఆరోపించారు. ఘర్షణల సమయంలో 24 మందికిపైగా కార్యకర్తలు గాయపడినట్లు పేర్కొన్నారు. వారిని ఆస్పత్రులకు తీసుకువెళ్తే వైద్యం చేయడానికి కూడా అక్కడి వైద్యులు నిరాకరిం చారన్నారు. తమ పార్టీ కార్యకర్తలపై పోలీసులు ఉద్దేశపూర్వకంగానే దాడులు చేస్తున్నారని సాద్ రిజ్వీ ఆరోపించారు. శాంతియుతంగా చేపట్టిన నిరసనలను హింసాత్మకంగా అణచివేయాలని చూస్తున్నారన్నారు. ఎవరి ఆదేశాలతో తమపై కాల్పులు జరుపుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. తన నివాసంపై దాడిచేసి తన తల్లిని, భార్యా పిల్లలను అదుపులోకి తీసుకున్నారని మండిపడ్డారు. గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ కార్యకర్తలు గురువారం పాక్‌లోని పలు ప్రాంతాల్లో నిరసనలు చేపట్టారు.

## అమెరికాలోని టెన్నెస్సీలో భారీ పేలుడు: 19 మంది గల్లంతు



**వాషింగ్టన్, అక్టోబరు 11:** అమెరికాలోని టెన్నస్సీ రాష్ట్రంలో భారీ పేలుడు సంభవించింది. స్థానిక మిలిటరీ యుద్ధ సామగ్రి ప్లాంట్‌లో ఒక్కసారిగా భారీపేలుడు జరగగా 19మందివరకు గల్లంతైనట్లు సమాచారం. పేలుడు దాటికి సమీపంలోని కార్లు చెల్లాచెదురయ్యాయి. చాలా కార్లు మంటల్లో దగ్ధమయ్యాయి. దీంతో ఆఅటవీప్రాంతమంతా దట్టంగా పొగ వ్యాపించింది. స్థానిక అక్యురేట్ ఎనర్జెటిక్‌సిస్టమ్స్ (ఎఇఎస్)అనే కంపెనీ ప్రాంగణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భారీపేలుడు జరిగినసమయంలో ఫ్యాక్టరీలో 19మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రమాదతీవ్రతకు వారంతా గల్లంతయ్యారు. వీరిలో చాలా మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు.

## నా తలరాత నాకు తెలుసు: డికె శివకుమార్



**బెంగళూరు, అక్టోబరు 11:** కర్ణాటకలో కొంతకాలంగా సిఎం మార్పుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది చివర్లో ముఖ్యమంత్రి మార్పు ఉండవచ్చన్న కథనాలపై శనివారం డిప్యూటీ సిఎం డికె శివకుమార్ స్పందించారు. తనకేంతొందరలేదని, తన తలరాత ఏంటో తనకు తెలుసునని వ్యాఖ్యానించారు. కొన్ని మీడియా సంస్థలు వాస్తవాలను వక్రీకరిస్తున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ముఖ్యమంత్రి పదవి చేపట్టాలనే ఆశ తన కు ఉందనేలా పరోక్షంగాబదులిచ్చారు. కర్ణాటక ప్రభుత్వంలో ప్రస్తుతం రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న 50శాతంమంది మంత్రులను తొలగించి, కొత్తవారికి అవకాశం ఇస్తారన్న కథనాలు వినిపిస్తున్నాయి.

## ఉత్తరకొరియాలో 'హాస్వాంగ్ 20' క్షిపణి ప్రదర్శన

**ప్యాంగ్యాంగ్, అక్టోబరు 11:** అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ తన సైనిక శక్తిని ప్రదర్శించడంలో ఉత్తర కొరియా వెనక్కి తగ్గడం లేదు. రష్యా, చైనా వంటి అగ్రరాజ్యాల మద్దతుతో మరింత ధీమాగా కనిపిస్తున్న ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్, తాజాగా అత్యంత శక్తిమంతమైన ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. అధికార వర్కర్స్ పార్టీ 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్యాంగ్యాంగ్‌లో భారీ స్థాయిలో నిర్వహించిన సైనిక కవాతులో ఈ ఆయుధ ప్రదర్శన చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి రష్యా, చైనాలకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధులు హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భారీ సైనిక కవాతులో 'హ్వాసోంగ్20' అనే సరికొత్త ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని (ఐసీబీఎం) ఉత్తర కొరియా ప్రదర్శించింది.

# అన్నపర్రు బిసి హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య స్థితిని తెలుసుకున్న సిఎం చంద్రబాబు

## ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని ఆదేశం

**విజయవాడ, అక్టోబర్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అన్నపర్రు బీసీ బాలుర హాస్టల్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి సవిత, అధికారులతో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. విద్యార్థుల అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గుంటూరు జనరల్ ఆస్పత్రిలో 24 మంది విద్యార్థులు ఉన్నారని.. వీరిలో ఒక విద్యార్థికి ఇతర అనారోగ్య సమస్యలు కూడా ఉండడంతో ఐసీయూలో ఉంచి ప్రత్యేక వైద్యం అందిస్తున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. పెదనందిపాడు వైద్య శిబిరంలో చికిత్స పొందిన వారిలో ఇద్దరు మినహా అందరిని డిశ్చార్జ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని సీఎం అడిగారు. విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని మంత్రి తెలిపారు. ఐసీయూలో ఉన్న ఓ విద్యార్థికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని... అయితే నిపుణుల సూచనలతో ఆ విద్యార్థిని మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించినట్టు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా మెరుగైన తర్వాతే ఆస్పత్రి నుంచి డిశ్చార్చ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్నపర్రు హాస్టల్లోని సౌకర్యాలు, ఆహారంలో నాణ్యత, మంచి నీటి సరఫరా వంటి అంశాలపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం అన్నపర్రు గ్రామంతో సహా హాస్టల్లో శానిటేషన్ కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. ఫుడ్ పాయిజన్ వల్ల ఈ ఘటన జరిగిందని వైద్యులు ప్రాథమికంగా చెప్పారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నీటి, ఆహార నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబుకు పంపామని మంత్రి సవిత సీఎం దృష్టికి తెచ్చారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు వివరాలు తెలియజేయాలని మంత్రి, అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆస్పత్రిలో ఉన్న విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేలా తాము చర్యలు తీసుకుంటున్నామని సీఎం భరోసా ఇచ్చారు.



# తిరుపతిలో ప్రమాదకరంగా గరుడవారధి

## - కనీస రక్షణచర్యలు తీసుకోని అధికారులు

**తిరుపతి,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రా స్థలంగా ఖ్యాతిగడించిన తిరుపతినగరంలోని గరుధవారధిపై ప్రమాదాలు చోటుచేసు కుంటు న్నాయి. వరుసగా జరుగుతున్న ప్రమాదాలకు కారణాలను కనిపెట్టడంలో స్మార్ట్‌సిటీ అధి కారులుగానీ, పోలీసు అధికారులుగానీ అక్కడ రక్షణ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. తిరుచానూరుమార్గంలోని మార్కెట్‌యార్డు సమీపంలోనుండి తిరుమలకు వెళ్ళే మార్గంలో కపిలతీర్థం కూడలి సమీపం వరకు ఉన్న గరుధ వారధి ఫ్లైఓవర్‌పై తరచూ లక్ష్మీపురం కూడలిలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు అదే ప్రాంతంలో 50వరకు ప్రమాదాలు జరగ్గా ఆరుగురు ప్రాణాలు కోల్పో యారు. శుక్రవారం నాటి ఘటనను పరిశీలిస్తే చంద్రగిరి మండలం కందులవారిపల్లికి చెందిన కనిష్క్(22), కొట్టాలకు చెందిన వాస్తవ్‌క ~మినేని(19) ఇంజనీరింగ్ విద్యార్థులు బుల్లెట్ ను నడుపుతూ అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొన్నాడు. వారధిపై నుండి 30అడుగుల క్రిందపడటంతో సంఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయవిచారఘటనతో పోలీసులు కలచివేసింది. తిరుమలకు దేశం నలువైపుల నుండి వస్తున్న యాత్రికులకు నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ఇబ్బందులు లేకుండా గరుధవారధిపై యాత్రి కులు సాఫీగా సాగిపోయే వీలుంది. అయితే ఈ వారధిపై అమితమైన వేగంతో వాహనాలు వచ్చి ప్రమాదాలకు గురవు తూన్నాయి. వారధిపై వాహనాలు నడిపే సమయంలో అవగాహన లేకపోవడం, అతివేగం చివరకు ప్రాణాలు గాల్లో కలసిపోతున్నాయి. అలాగే తిరుపతి ఆర్టీసి బస్టాండ్ సమీపంలోని శ్రీనివాసం నుండి కపిలతీర్థం మార్గంవరకు ఉన్న ఈ వారధిపై కూడా తరచూ వాహనాలు వేగంతో దూసుకెళ్ళి అదుపుతప్పి బోల్తాపడటం, ద్విచక్రవాహన దారులు క్షతగాత్రులవడం, కార్లు ఢీకొనడం వంటివి జరుగుతున్నాయి. అయినా గరుడ వారధిపై ప్రమాదాల నియంత్రణకు పోలీసులు సిసి కెమెరాలు అమర్చడం, పోలీసులను నియమించడం చేయాల్సి ఉన్నా ఆ దిశగా ఆలోచన కూడా లేకపోతున్నారు .తోంది. దీంతో తరచూ తిరుమలకు ప్రముఖులు ఎవరైనా వచ్చిన సమయాల్లో వారధిపై రాకపోకలు నిలుపుదలచేస్తున్నారు. అంతేతప్ప జెట్‌వేగంతో దూసుకెళుతున్న వాహనదారులను పట్టుకుని అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. తిరుపతిలో గరుధవారధికి ఇరువైపులా సేఫ్టీరైలింగ్స్, స్పీడ్ లిమిట్ కెమెరా గన్స్ ఏర్పాటు అవసరం ఎంతైనా ఉంది. ప్రమా దాలను నివారించడానికి ఇవీ తక్షణం ఏర్పాటు చేయాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. గరుడవారధిపై నిబంధనలు పాటించేలా, వేగనియంత్రణ చేయాలని కాంట్రాక్టర్ నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు. అంతేగాక వారధిపై సిసికెమెరాలు ఏర్పాటుఅవసరం ఉంది.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో జగ్గయ్యపేట స్విమ్మర్ల ప్రభంజనం

## 38 స్వర్ణపతకాలు, 17 రజిత పతకాలు, 9 కాంస్య పతకాలు కైవసం చేసుకున్న క్రీడాకారులు




రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో అత్యంత ప్రతిభతో అత్యధిక పతకాలను కైవశం చేసుకున్న జగ్గయ్యపేట స్విమ్మర్స్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త** రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ టోర్నమెంట్స్ లో మరోకసారి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు ప్రతిభ ప్రదర్శించి అత్యధికంగా 64 పతకాలు కొల్లగొట్టారు. గుంటూరులో ఆదివారం రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన 8వ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ (ఇంటర్ డిస్ట్రిక్ట్ మాస్టర్స్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్)" -2025 పోటీల్లో దివంగత జిడిఎంఎస్‌ఏ అధ్యక్షులు కెప శ్రీకాంత్‌రెడ్డి స్మృతికి అంకితం చేస్తూ ఏపిఎంఎస్‌ఏ అధ్యక్షులు ఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అత్యంత ప్రతిభతో ఎన్‌టిఆర్ జిల్లా క్రీడాకారులు చాంపియన్‌షిప్‌ను కైవశం చేసుకున్నారు. ఆర్గనైజర్ యుగంధర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఎంపి శ్రీకృష్ణదేవరాయలు ఉదయం ఈపోటీలను ప్రారంభించగా రాత్రి జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ చీఫ్ జస్టిస్ ఎస్ హరినాథ్ విజేతలకు పతకాలు, సర్టిఫికెట్లు బహూకరించారు. ఈపోటీల్లో 11 మంది మహిళలు, 9 మంది పురుషులుపాల్గొని మొత్తం 64 పతకాలు కొల్లగొట్టి విజయదుందుభి మ్రోగించారు. 38 స్వర్ణపతకాలు, 17 రజిత పతకాలు, 9 కాంశ్య పతకాలు సాధించారు. డ్రీమర్స్ స్విమ్మర్ స అసోసియేషన్ వ్యవస్థాపకులు, కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు పురుషులకు, యువకోచ్ పి సందీప్ యువకులకు శిక్షణ ఇవ్వగా పాండురంగారావు సతీమణి స్టేట్ విన్నర్ లక్ష్మీ మ మహిళలకు శిక్షణిచ్చి వారు సైతం విజయకేతనం ఎగురవేసేందుకు విశేష పరిశ్రమచేశారు. అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టోర్ని మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్ విజేతల వివరాలను పత్రికలకు వెల్లడించారు. పోటీల్లో వయసుల వారి కేటగిరిలో, నాలుగు రకాల పోటీల్లో కస్తాల ఏసుమణి (+65) 4 సర్ణపతకాలు, భోగిరెడ్డి వననాగలక్ష్మి మ (+60) 4 స్వర్ణపతకాలు, జంపాని శారద (+60), కోచ్ పొట్టాబత్తిన లక్ష్మి మ (+55) 4 స్వర్ణపతకాలు, అలాగే యలదండి ఉమామహేశ్వరి (+55) 1 స్వర్ణం, 2 రజితాలు, ఏనుగుల సీతరావమ్మ (+50) 4 స్వర్ణపతకాలు, యన్నాకుల ఉషారాణి (+50) 2 స్వర్ణం, 3 రజితాలు, కూరపాటి సరితాదేవి (+40) 1 స్వర్ణం, 1 రజితం, 2 కాంస్యం, తుమ్మడపు నాగమణి (+45) 4 స్వర్ణపతకాలు, చిట్టిప్రోలు రాధ (+45) 1 స్వర్ణం, 2 రజితం, ఎండ్ల వెంకట్రావమ్మ (+40) 1 స్వర్ణం, 2 రజితాలు, గంజి మోహన్‌రావు (+70) 3 స్వర్ణం, 1 రజితం, యన్నాకుల రాంబాబు (+55) 1 స్వర్ణం, 1 రజితం,1 కాంస్యం, డాక్టర్ సామినేని దీపక్ (+45) 2 రజితం, కూచిపూడి శ్రీనివాస్ (+45) 2 రజితం, కొండ అశ్విని ప్రసాద్ (+35) 1 స్వర్ణం, 2 రజితం, కోజ గోపి (+30) 2 స్వర్ణం, 1 రజితం, 1 కాంస్యం, దిడ్డి కృష్ణ (+50) 1 రజితం, 2 కాంస్యం, గుంటుపల్లి సాయిభరత్ (+25) 1 స్వర్ణం, 2 రజిత పతకాలు సాధించారు. అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు స్విమ్మర్లకు ప్రయాణ సౌకర్యాలను సొంత ఖర్చుతో ఏర్పాటుచేశారు. కాగా విజేతలను జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీవిప్ సామినేని ఉదయభాను ఉన్నారు.

# దుర్గమ్మ ఆలయ చైర్మన్‌గా బొర్రా రాధాకృష్ణ

## - నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం



నూతన ధర్మకతృత్వమండలి ప్రమాణ స్వీకార దృశ్యం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 11, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయానికి నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం శనివారం నిర్వహించారు. చైర్మన్‌గా బొర్రా రాధాకృష్ణ, సభ్యులుగా అవ్వారు శ్రీనివాసరావు, బడేటి ధర్మారావు, గూడపాటి వెంకట సరోజిని దేవి, జిబి నాగేశ్వరరావు, జి హరికృష్ణ, జింకా లక్ష్మిదేవి, మన్నె కళావతి, మోరు శ్రావణి, పనబాక మాలక్ష్మి, పెనుమత్స రాఘవరాజు, ఏలేశ్వరపు సుబ్రహ్మణ్యకుమార్, ఎస్ సరిత, టి రమాదేవి, తరిగొప్పల పార్వతిలతో పాటు ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఆలయ ప్రధాన అర్చకులు లింగంబొట్ల దుర్గాప్రసాద్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఇఓ వికె శీనా నాయక్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.

మరో మెంబర్ పద్మావతి ఠాకూర్ వ్యక్తిగత కారణాలతో అందుబాటులో లేనందున మరో రెండు రోజుల్లో ప్రమాణ స్వీకారం చేస్తారని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. నూతన పాలకమండలికి మంత్రులు కొలుసు పార్ధసారధి, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య లు అభినందనలు తెలిపారు.

# మీ బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది..

### అన్నపర్రు బిసి హాస్టల్ విద్యార్థి తల్లిదండ్రులకు మంత్రి ఎస్.సవిత భరోసా

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** మీ బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది.. మీ బిడ్డ కోలుకునేలా మెరుగైన వైద్యమందిస్తాం.. అధైర్యపడొద్దు అంటూ ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్న అన్నపర్రు బీసీ హాస్టల్ విద్యార్థి నరసింహారావు తల్లిదండ్రులకు రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్.సవిత భరోసా ఇచ్చారు. జీజీహెచ్ లో చికిత్స పొందుతున్న బీసీ హాస్టల్ విద్యార్థి నరసింహకు మెరుగైన వైద్యం కోసం మంత్రి సవిత ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు శనివారం ఎయిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్న విద్యార్థిని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి సత్యనారాయణతో కలిసి మంత్రి సవిత పరామర్శించారు. నరసింహా ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవల గురించి అక్కడి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి తక్షణమే కోలుకునేలా వైద్య సేవలందించాలని మంత్రి సవిత తెలిపారు. ఎయిమ్స్ డైరెక్టర్ నటరాజన్ తోనూ మంత్రి సవిత ఫోన్లో మాట్లాడారు. మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందని ఆయన తెలిపారు. అక్కడే ఉన్నవిద్యార్థి తల్లిదండ్రులు గురవయ్య, సుజాతను మంత్రి పరామర్శిస్తూ ఓదార్చారు. ~మీ బిడ్డకు మెరుగైన వైద్యం అందిస్తాం... మీ బిడ్డ ఆరోగ్య బాధ్యత మాది,అధైర్యపడొద్దు అంటూ భరోసా ఇచ్చారు. విద్యార్థి ఆరోగ్యం మెరుగుపడే వరకూ ఆసుపత్రిలోనే బీసీ సంక్షేమ శాఖాధికారులు ఉండాలని మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి సవిత వెంట జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి మయూరి, ఇతర అధికారులు ఉన్నారు.

# గిరిజన కుటుంబాలను ఆదుకుంటాం: ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**కొడవలూరు,(నెల్లూరు) అక్టోబర్ 11 ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం వినాయక కాలనీలో అగ్ని ప్రమాదానికి నాలుగు పూరి గుడిసెలు దగ్గమైనాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాధ్యతలను ఆరా తీశారు. బాధ్యత ఒక్కో కుటుంబాలనికి నిత్యవసర సరుకులు, 25 వేల రూపాయలు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే ఇళ్ల స్థలం కల్పించి ఇల్లు నిర్మాణం చేసే విధంగా జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరుగుతుందని 12 కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాకు వెంకటేశ్వర నాయుడు, తహాశీ ల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు, టిడిపి నాయకులు మంచి మంది పాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కర్కట మల్లికార్జున్,

తువ్వారా ప్రవీణ్ కుమార్ , పోలంరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, గరికపాటి రాజేంద్ర,పార్టీ యువ నాయకులు బండి కిరణ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం నివారణకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్

## - కాసుల కక్కుర్తితో కల్తీకి తెరలేపిందే జగన్ రెడ్డి - కల్తీ మద్యం కేసులో ఎవరున్నా, ఎంతటి వారున్నా వదిలిపెట్టం : మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కల్తీ మద్యం గురించి వైసీపీ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. విజయవాడలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పత్రికా సమావేశం నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా మొకలకలచెరువులో కల్తీ మద్యం దొరకడం వాస్తవం. ఆ కేసును క్షుణ్ణంగా విచారిస్తున్నాం. 23 మంది నిందితులుగా గుర్తించాం. 14 మందిని ఇప్పటికే అరెస్టు చేశాం. ప్రధాన సూత్రధారి జనార్ధన్ రావును కూడా గన్నవరం విమానాశ్రయంలో అరెస్టు చేశాం. భవానీపురంలో మరో కేసును గుర్తించాం. అక్కడ 12 మందిని నిందితులుగా గుర్తించి 5 గురిని అరెస్ట్ చేశాం. నలుగురికి పీటీ వారెంట్ ఇచ్చాం. జయచంద్రారెడ్డి పాత్ర కూడా ఉందని తేలింది. అందుకే అతని కోసం గాలిస్తున్నాం. ఈ స్కాం మొత్తాన్ని నాలుగు టీములుగా విడిపోయి కేసు విచారణ చేస్తున్నాం. హైదరాబాద్, బెంగళూరు సహా పలు ప్రాంతాల్లో ఆయా బృందాలు తిరిగి నిందితులను గుర్తించే పనిలో ఉన్నాయి. జయచంద్రారెడ్డి కల్తీ మద్యం కేసులో ఉన్నాడని తెలియగానే తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేశాం. తెనాలికి చెందిన వైసీపీ బూత్ కన్వీనర్ ఇదే స్కాంలో ఉంటే ఎందుకు సస్పెండ్ చేయలేదో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. కాకాణి గోవర్ధన్ రెడ్డి, మల్లాది విష్ణు లాంటి వారు తమ కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలు తీశారు. వారిని సస్పెండ్ చేయకపోగా పదవులివ్వడమే జగన్ రెడ్డి నైతికతా అని ప్రశ్నించారు. కల్తీ మద్యాన్ని ప్రజలెవరైనా గుర్తించే విధంగా అప్తాట్స్యా ప్ రూపొందించాం. బాటిల్ పై ఉండే క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ బాటిల్‌కు చెందిన ప్రతి సమాచారం తెలుసుకోవచ్చు. తయారైన చోటు, బ్యాచ్, డిపో, ఏ షాపుకు చేరింది అనే ప్రతి వివరాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించాం. కల్తీ వ్యాపారం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోం. ఒక బాటిల్ వస్తే అది ఎక్కడ తయారైంది, ఏ షాపుకు చేరిందనే ప్రతి వివరాలు ట్రాక్ చేస్తున్నాం. గత ఐదేళ్ల ట్రాక్ అండ్ ట్రేస్ విధానాన్ని జగన్ రెడ్డి నాశనం చేశారు. కూటమి వచ్చాక ఎక్సైజ్ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేశాం. ఎక్సైజ్ శాఖ మెరుగైన పనితీరు కారణంగానే ఈ రెండు చోట్ల కల్తీ మద్యాన్ని గుర్తించాం సేల్స్ ఎప్పటికప్పుడు మానిటర్ చేయడం కారణంగానే ఈ రోజు ఈ స్కాం బయటపడింది. గత ఐదేళ్లు.. సరిహద్దుల్లో అక్రమ మద్యం రవాణా చాలా ఎక్కువగా ఉండేది. పొరుగు రాష్ట్రాల కంటే ఇక్కడ ఎక్కువ ధరలు ఉండడంతో.. అక్రమంగా రవాణా చేశారు. నేడు ధరలు సమానం చేయడంతో పాటుగా, క్వాలిటీ మద్యాన్ని అందించడంతో అక్రమ రవాణా దాదాపు నిర్మూలించాం. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లో ఈఎన్‌ఏ, రెక్టిఫైడ్ స్పిరిట్ అమల్లో ఉంది. కానీ, మన రాష్ట్రంలో ఇలాంటి కల్తీ లేకుండా చూస్తున్నాం. నవోదయం 2.0 ద్వారా నాటు సారాను పూర్తిగా నిర్మూలించాం. 21 జిల్లాలను ఇప్పటికే సారా రహిత జిల్లాలుగా మార్చాం. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ప్రతి బాటిల్‌ను 13 సార్లు పరీక్షి స్తున్నాం. డిపోల నుండి షాపులకు చేరిన తర్వాత కూడా పరీక్షి స్తున్నాం. అత్యంత పారదర్శకంగా మద్యం విధానాన్ని అమలు చేస్తూ, ప్రజల కోసం పని చేస్తుంటే.. జగన్ రెడ్డి ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నాడు. గ

~త ఐదేళ్లు ప్రభుత్వ మద్యం షాపుల ద్వారా పారదర్శకంగా మద్యం అమ్మామని చెబుతున్నారు. అప్పటి వరకు ఉన్న మల్టీ నేషనల్ బ్రాండ్లు 2019 తర్వాత రాష్ట్రంలో ఎందుకు లేకుండా పోయాయి.? ప్రపంచంలో ఎక్కడా కనీ వినీ ఎరుగని బ్రాండ్లు ఎలా వచ్చాయి? ప్రభుత్వ షాపుల పేరుతో తన వారికి ప్రభుత్వ ఖజానాను దోచిపెట్టారు. రవాణా మొత్తాన్ని తమ వారి చేతుల్లో పెట్టారు. రాష్ట్రంలోని మద్యం వ్యాపారం మొత్తాన్ని సిండికేట్ చేసిన జగన్ రెడ్డి మద్యం గురించి మాట్లాడడం హాస్యాస్పదం.

# కల్తీ మద్యంపై సిబిఐ విచారణకు డిమాండ్

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

**నెల్లూరు రూరల్,అక్టోబర్ 11 ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి స్ట్రోలింగ్ పాయింట్స్ రాష్ట్రంలో అక్రమ సంపాదన కోసం నకిలీ మద్యం తయారీ ప్రారంభించారు.అమాయక ప్రజల ప్రాణాలు హరించే హక్కు కూటమి ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారు. ఈ నకిలీ మద్యం తయారీ సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో జరిగింది. కుటీర పరిశ్రమలాగా నకిలీ మద్యాన్ని తయారీ చేపట్టారు. నకిలీ మద్యం బాగోతం బయట పడ్డాక కొత్త డ్రామాలకు తెరలేపుతున్నారు.ఈ మాఫియా కేవలం మూడు నాలుగు ప్రాంతాలకే పరిమితం కాలేదు అనే అనుమానాలు వున్నాయి. అసలు మద్యం బాటిల్స్ ను పోలినట్లుగా తయారీ చేయడం వెనుక అధికార పెద్దల హస్తం వుంది.ఇలాంటి మాఫియా పనులులో టిడిపీ ప్రభుత్వం ఆరితేరిపోయింది.జయచంద్రరెడ్డి టిడిపీ ఎమ్మెల్యేఅభ్యర్థి నేటికి తంబళ్లపల్లె ఇన్చార్జ్ ఈ మాఫియాలో మరో ముగ్గురు కట్టా సురేంద్ర నాయుడు, జనార్ధన్ రావ్ చంద్రబాబు, లోకేష్ లతో సత్సంబంధాలు లేవా...మా హయాంలో ప్రభుత్వమే మద్యం షాపులు నడిచాయిక్యూఆర్ కోడ్ ద్వారా నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిపాముఅలాంటిది అక్రమ మద్యం కుంభకోణం మోపో మా వారిని జైలు పాలు చేశారు నేడు పట్టుబడ్డ వారు మా పార్టీ వారు కాదని వాదిస్తున్నారు దొంగ దొరికితే వైసిపీ కోవర్టు అంటూ డ్రామాలు ఆడటం పరిపాటిగా మారిందిచంద్రబాబు నాయుడు నోటిలో రానురాను అబద్దాలు మితిమీరిపోయాయి .జయచంద్ర వైసిపీ కోవర్ట్ అంటే ఎలా టికెట్ ఇచ్చాడో సమాధానం చెప్పాలి నేడు మీ పార్టీలో ఎమ్మెల్యేలు, మంత్రిలుగా వున్న మా పార్టీ నుండి వచ్చిన వారు అందరూ కోవర్టులేనా..? తప్పు చేసి దొరికిపోతే ఏదో ఒక డైవర్షన్ పాలిటిక్స్ చేయడంఏపిలోని ఇబ్రహీంపట్నం, ఏలూరు, అనకాపల్లిలో కూడా నకిలీ మద్యం తయారీకి ఆఫ్రికాకి లింకేంటి..రాష్ట్రంలో బెల్ట్ షాపులపై ఎక్కడా చర్యలు లేవు బెల్ట్ షాపులు నడుస్తున్నది టిడిపీ నేతల కనుసన్నల్లోప్రతి నియోజకవర్గంలో నకిలీ మద్యం యూనిట్స్ వున్నాయి.. మా వారిపై అక్రమ మద్యం కేసు పెట్టి ఆధారాలు లేకుండా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారునకిలీ మద్యం తయారీ పై ఎందుకు సిబిఐ ఎంక్వరీ వేయడం లేదు నెల్లూరులో నిజాలను ప్రచురించిన సాక్షి పేపర్ పై అక్రమ కేసులు మోపారు కలిగిరి సాక్షి రిపోర్టర్ ఇంటిపై ఎక్సైజ్ దాడులు చేయించారు.

# బాలికా విద్య, సాధికారతకు సమష్టిగా కృషిచేద్దాం

### డి ఆర్వో ఎం. లక్ష్మీ నరసింహం

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** వివక్ష అనే దానికి తావులేకుండా బాలికలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం పురోగతి సాధిస్తుందని, బాలికా విద్య, హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందని డీఆర్‌వో ఎం.లక్ష్మీ మనరసింహం అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శనివారం శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ (సీఆం ఏఎఫ్) ఆధ్వర్యంలో భాగస్వామ్య పక్షాలకు ప్రత్యేక వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్‌వో లక్ష్మీ మ నరసింహం మాట్లాడుతూ బాలికా విద్య, ఆరో గ్యం, హక్కుల పరిరక్షణ; సామాజిక వివక్షను రూపుమాపడం, బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడం తదితరాల్లో సమన్వయ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని కోరారు. గ్రామ స్థాయిలో బాలల సంక్షేమం, భద్రతా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. బాలికల హక్కులతో పాటు ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు వివిధ రకాల పోటీలు కూడా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అతిథులు అంతర్జాతీయ బాలికా దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# జొన్నవాడ కామాక్షితాయి ట్రస్టు బోర్డు ప్రమాణస్వీకారం

**బుచ్చి (నెల్లూరు)అక్టోబర్ 11 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకారం ఎం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సమక్షంలో అట్టహాసంగా జరిగింది. వేమిరెడ్డి దంపతులకు ఆలయ పాలక వర్గ సభ్యులు, వేదపండితులు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. స్వామి,అమ్మ వారిని దర్శించుకున్న తరువాత ప్రమాణస్వీకారం నిర్వహించారు.మొదట ట్రస్టు బోర్డు చైర్మన్‌గా తిరుమూరు అశోక్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ కావాలన్నా,పాలక మండలి సభ్యులు కావాలన్నా పూర్వ జన్మ సుకృతం అని అన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,నేను ఎంపిగా శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆశీస్సులతో గెలివడం జరిగిందని చెప్పారు. నూతన పాలక మండలి సభ్యులు కామాక్షితాయి దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.




అనంతరం పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు జొన్నవాడ కామాక్షితాయి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహాయ సహకారాలతో టెంపుల్ టూరిజం కార్యక్రమంలో భాగంగా జొన్నవాడ శ్రీకామాక్షితాయి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ట్రస్టు బోర్డు చేతులో ఉందని ఆమె సూచించారు. నిస్వార్ధంగా సేవ చేస్తు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం రాష్ట్ర బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి మాట్లాడుతు కూటమి ప్రభుత్వం హాయంలో ఆలయాలు పవిత్రతో విరాజిల్లుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అనుభవజ్ఞుల కన్నా నియోజక అభివృద్ధి బాగా చేస్తున్నారని అభినందించారు.

దాతృత్వానికి,దైవభక్తికి నిదర్శనం వేమిరెడ్డి దంపతులు : కమలాకర్‌రెడ్డి

# ఉపాధ్యాయుల రెగ్యులరైజ్ హామీ అమలు జరపాలి

## : రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**అమరావతి, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** అధికారంలోకి వచ్చిన వెంటనే రెగ్యులర్ ఉపాధ్యాయులుగా చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ శనివారం ధర్నా చౌక్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలాసార్లు రెగ్యులర్ చేయాలని అధికారులను కలసి వినతి పత్రాలు సమర్పించటం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ కలవడం జరిగింది. 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగస్తులుగా పని చేస్తున్న మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు జరపాలని విజ్ఞాపన సభ ద్వారా ప్రభుత్వాన్ని అర్ధిస్తున్నామని, నష్టపడిన మమ్ములను రెగ్యులర్ చేసి, ఉద్యోగ కాలపరిమితి వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకి పొడిగించాలని, ఏడాదికి 11 నెలల జీతం మాత్రమే ఇస్తున్నారని ఒక నెల సెలవు జీతం కూడా కలిపి 12 నెలల జీతం ఇవ్వాలనీ, 4072 మంది ఉపాధ్యాయుల్లో రిటైర్మెంట్ అయినన వారికి కనీసం 20 వేల పెన్షన్, అందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.



ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

### పెదపాలపర్రు గంగాసమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చక నివాస గృహప్రవేశం

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** గంగాసమేత మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి రూ.17 లక్షలు గ్రామస్తుల భక్తి, శివ శంకర నామ స్మరణతో ఘనంగా అర్చక నివాస గృహం ప్రారంభం శనివారం ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెదపాలపర్రు గ్రామానికి శుభదినంగా నిలిచింది. గ్రామంలోని పురాతనమైన, పవిత్రమైన శ్రీ గంగాసమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం అర్చక నివాస గృహప్రవేశం కార్యక్రమం గ్రామస్తులందరి భక్తి, ఆనందాల మధ్య ఘనంగా జరిగింది. ఈ పుణ్యకార్యానికి ప్రధాన కర్తగా గన్నమనేని హరి రామ కృష్ణ ప్రసాద్, దయాళ్ ప్యారి దంపతులు నిలిచారు. వీరు తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు గన్న మనేని భాస్కరరావు సీతారావమ్మ స్మారకా ర్థంగా ఈ భవన నిర్మాణానికి రూ.17 లక్షలు విరాళంగా అందించారు. ఈ నిర్మాణం వారి దాతృత్వానికి చిహ్నం .

# వారికి పువ్వులంటే ఇష్టం



ఓనమ్ పండుగ సందర్భంగా మల్లెల మాలలో కొంత తలలో తురుముకుని, మరికొంత బ్యాగులో పెట్టుకుని తీసుకెళ్లినందుకు మలయాళీ నటి నవ్యా నాయర్‌కి మెల్‌బోర్న్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు బయో సెక్యూరిటీ పేరుతో రూ.1.14 లక్షలు జరిమానా విధించిన విషయం తెలిసిందే. ఆ సంగతలా ఉంచితే... స్త్రీలకు పువ్వులంటే ఎందుకంత ఇష్టం... తలలో ఎందుకు పెట్టుకుంటారు... వాటితో మనకు ఉన్న సంబంధం ఏమిటి... అన్న పరిశీలన శాస్త్రీయ కోణంలో విశ్లేషిస్తే... రంగురంగుల్లో అందంగా కనిపించే పువ్వులంటే ఎవరికి ఇష్టం ఉండదు. ఆడమగా సంబంధం లేకుండా ఆ పూరేకల సోయగానికీ పరిమళానికీ ఎవరైనా ఫిదానే. కాకపోతే స్త్రీలకీ పువ్వులకీ ఉన్న అనుబంధం ప్రకృతి పంచిన సహజ బంధం. పువ్వులు వృక్షజాతి అభివృద్ధికి ఆహారోత్పత్తికీ మానవ జీవనానికి మూలాధారం. పూత వచ్చిందంటే ఆరోగ్యకరమైన ఫలాలు వచ్చేరోజు దగ్గరలోనే ఉన్నాయని అర్ధమయ్యేది. పూర్వం సంతానోత్పత్తిలో ఉన్న స్త్రీలకి పూలను అందించడం ద్వారా ప్రేమను వ్యక్తం చేసినవారు పురుషులు, తమలోని స్త్రీత్వాన్ని గుర్తించి ఆ పూల అందం, పరిమళం ఇంద్రియాలను సంతృప్తి పరచడంతో పాటు ఇచ్చిన వారి పట్ల సానుకూల దృక్పథాన్ని ప్రేమ భావనలు కలిగిస్తాయి. పూలను అందుకున్నప్పుడు మహిళల్లో ఆనందాన్ని కలిగించే డోపమైన్, సెరటోనిన్లు విడుదలవుతాయనీ; అవి ఆందోళనను తగ్గించి, నమ్మకాన్ని పెంచి, బంధాన్ని బలపరుసా రట్జెర్స్ విశ్వవిద్యాలయ పరిశోధనలు చెబుతున్నాయి. వాటిని అందుకోవడం వల్ల ఆనందం... ఆ క్షణంతోనే సమసిపోదు... దీర్ఘకాలం ఆనందంగా ఉండేటటువంటి రంగులు ఆహ్లాదాన్ని కలిగిస్తే, వాటి మృదువైన రేకల స్పర్శతో సాంత్వన లభిస్తుంది. పూలు అందుకోవడాన్ని మగవాళ్లతో తాజా మహిళలే ఎక్కువగా ఆనందిస్తారు. ఇక, దక్షి ణాది స్త్రీలే వీటిని ఎందుకు ఎక్కువగా జడ లోనో సిగలోనో పెట్టుకుంటారు ఆయుర్వేదం ప్రకారం శరీరం పంచభూత నిర్మితం. స్త్రీల శారీరక, మానసిక ఆరోగా అగ్ని(పిత్త) గుణాన్ని మార్చడానికి ఇవి దోహదపడతాయి. ముఖ్యంగా జాజులు, గులాబీల పరిమళం మనసునీ శరీరాన్నీ చల్లబరుస్తుంది. అదీగాక, దక్షి ణ వాతావరణం వేడిగానూ తేమతోనూ నిండి ఉంటుంది. కాబట్టి మల్లెల్లోని ఔషధం గ చల్లదనాన్ని అందిస్తాయి. చెమటను నియంత్రించడంలోనూ సాయపడతాయి. అంజ పెళ్లి పేరంటాలు, పండుగలు, వేడుకల్లోనే కాదు, ప్రతిరోజూ ఇక్కడి స్త్రీలు పూలు సంప్రదాయంగా వస్తోంది. ★

# 'లోపాలు శరీరానికే కానీ సంకల్పానికి కాదు'



మనలోని లోపాల్ని తలచుకుంటూ కూర్చుంటే అక్కడే ఆగిపోతాం.. అదే వాటిని అధిగమించే యత్నం చేస్తే నలుగురికీ స్ఫూర్తినివ్వ గలుగుతాం.. తాజాగా ఈ విషయం మరోసారి నిరూపించి చూపించింది యువ ఆర్చర్ శీతల్ దేవి. పుట్టుకతోనే చేతులు లేకపోయినా.. సమాజంలో తనకంటూ గుర్తింపు సంపాదించు కోవాలనుకుంది. ఈ పట్టుదలే తనను విలు విద్యలో ఆరితేరేలా చేసింది. చేతుల్లేకపోతేనేం.. కాళ్లతో బాణం వేయడం నేర్చుకొని.. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు కొల్లగొడుతోంది. ఇక ప్రస్తుతం జరుగుతోన్న పారా వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్ షిప్స్‌లో అత్యద్భుత ప్రదర్శన చేసింది శీతల్. ఈ పోటీల్లో మహిళల పాండ్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణంతో మెరిసిన ఈ యువ ఆర్చర్.. ప్రపంచ కాంపియన్ గా అవతరించింది. అంతేకాదు.. ఈ పోటీల్లో ఈ బంగారు పతకం సాధించిన చేతుల్లేని తొలి ఆర్చర్గా చరిత్ర సృష్టించింది. అంతకుముందు ఈ పోటీల్లో మరో మెడల్ని తన ఖాతాలో వేసుకుందామె. తన విజయాలతో నిరూపిస్తోన్న శీతల్ స్ఫూర్తిదాయక క్రీడా ప్రస్థానం తెలుసుకుందాం..




18 ఏళ్ల శీతల్ జమ్మూకశ్మీర్‌లోని ఓ మారుమూల గ్రామంలో పుట్టి పెరిగింది. ఆమెది నిరుపేద కుటుంబం. తండ్రి రైతు. తల్లి మేకల కాపరి. Phocomelia Syndrome అనే అరుదైన సమస్య రెండు చేతుల్లేకుండానే పుట్టింది శీతల్. దీంతో తమ కూతురిలోని వైకల్యాన్ని చూసి మొదట చాలా బాధపడ్డారు. అయినా తనకు ఆసక్తి ఉన్న రంగంలో సహకరించాలనుకున్నారు.

**ఫోన్ కాల్ ఇచ్చిన ఆలోచన!...** శీతల్ కూడా తన శారీరక లోపాన్ని చూసి ఎప్పుడూ అధైర్యపడలేదు. దీన్ని అధిగమించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనుకుంది. ఆ సమయం కోసం వేచి చూసింది. అనుకోకుండా ఓ రోజు స్థానిక ఆర్చరీ కోచ్ నుంచి వచ్చిన ఫోన్ కాల్ తన జీవితాన్నే మార్చేసిందంటోంది శీతల్. అసలు నేను క్రీడల్లోకి అడుగుపెడతానని కలలో కూడా చేతులు లేకపోయినా ఆర్చరీలో రాణిస్తానని అస్సలు ఊహించలేదు వైష్ణోదేవి ష్రైన్ బోర్డ్ ఆర్చరీ అకాడమీ కోచ్ కుల్‌దీప్ సర్ ద్వారా నా గురించి తెలుసుకున్నట్లు చెప్పారు. ఓసారి అక్కడికెళ్లాక.. ఎంతోమంది శారీరక, మానసిక లోపాలను చూశారు.. తమ లోపాల్ని గమనిస్తూ రాణించడం చూసి స్ఫూర్తి పొందా.. అప్పుడే నేనూ విలువిద్య సాధన చేయాలని నిర్ణయించుకున్నా.. అంటోందీ పారా అథ్లెట్.

**ఆరు నెలల్లోనే ఆరితేరింది !..** విల్లు ఎక్కు పెట్టి బాణం సంధించాలంటే రెండు చేతులే కీలకం! కానీ చేతుల్లేని శీతల్ కాళ్లతో ఆర్చరీ సాధన చేయాలనుకుంది. ఇలా తనలోని పట్టుదలను గుర్తించిన కోచ్ కుల్‌స్టాప్ ఆమె కోసం. ప్రత్యేక విల్లును తయారుచేయించారు. రెండు కాళ్లతో విల్లును ఎక్కు పెట్టి.. మెడ భుజం సహాయంతో బాణాన్ని సంధించడం నేర్చుకుందామె. ఇలా ఆరు నెలల్లోనే ఈ క్రీడల్లో ఆరితేరింది శీతల్. చేతుల్లేకుండా కాళ్లతో బాణం వేయడానికి ముందుగా చాలా ఇబ్బంది పడ్డా. ఈ సమయంలో కుర్దీప్ సర్ నాకు ఓ స్ఫూర్తిదాయక వీడియో చూపించారు. ప్రపంచంలోనే చేతుల్లేని తొలి ఆర్చర్‌గా గుర్తింపు పొందిన అమెరికన్ ఆర్చర్ మట్ స్టుజ్మ్యాన్ కూడా కాళ్లతో బాణం వేస్తూ కీర్తి గడించారు. ఆ వీడియో చూశాక నాలో పట్టుదల పెరిగింది. ఫలితంగా నేను ఆరు నెలల్లోనే పర్ఫెక్ట్ లక్ష్యానికి గురిపెట్టేలా బాణం వేయగల నైపుణ్యాలను సాధించ గలిగాను.. అంటోన్న ఈ యువ ఆర్చర్.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా రాణిస్తోన్న ఆరుగురు ఆర్చర్లలో ఒకరిగా గుర్తింపు పొందింది. వీరిలో శీతల్ ఒక్కరే అమ్మాయి కావడం విశేషం!

**ఆ ఘనత శీతల్‌దే !..** ప్రస్తుతం శీతల్ ఆర్చరీ క్రీడలోకి అడుగుపెట్టి దాదాపు నాలుగేళ్లు పూర్తి కావస్తోంది. ఈ సమయంలోనే అంతర్జాతీయ స్థాయిలో పోటీపడుతూ పలు పతకాలు సాధించిందామె. 2023 మేలో జరిగిన 'యూరోపి యన్ పారా ఆర్చరీ కప్'లో రజత పతకం కైవసం చేసుకున్న మరో అంతర్జాతీయ పోటీలో కాంస్యం చేజిక్కించుకుంది. ఆపై అదే ఏడాది చెక్ రిపబ్లిక్ జరిగిన 'ప్రపంచ పారా ఆర్చరీ ఛాంపియన్‌షిప్' లో పసిడి పతకమే లక్ష్యంగా బరిలోకి దింపి రెండు పాయింట్ల తేడాతో రన్నరప్ రజత పతకం తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయి ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ ఫైనల్స్ చేరిన చేతుల్లేని తొలి మహిళా ఆర్చర్ చరిత్ర శ్రీతల్. కల నెరవేరిన వే! ప్యారిస్ పారాలిపిక్స్‌లో కాంస్య పలితకం నెగ్గిన శీతల్.. పారాలింపిక్స్‌లో పతకం గెలిచిన పిన్న భారతీయ క్రీడాకారిణిగా కీర్తి గడించింది. పోటీ ఏదైనా పతకం ఖాయం అనేంత ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగే ఈ యువ ఆర్చర్‌కి.. 'పారా వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్స్'లో పసిడి పతకం గెలవాలన్నది కల. రెండేళ్ల క్రితం తృటిలో అవకాశం చేజారి రన్నరప్‌గా నిలిచిన ఆమె.. ఈసారి మాత్రం గురి తప్పలేదు. ప్రస్తుతం దక్షి ణ కొరియా వేదికగా జరుగుతోన్న ప్రపంచ పారా ఆర్చరీ చాంపియన్‌షిప్స్‌లో 'మహిళల వ్యక్తిగత కాంపౌండ్ విభాగం'లో స్వర్ణ పతకం చేజిక్కించుకుంది శీతల్. ఈ పోటీల్లో ఈ బంగారు పతకం సాధించిన చేతుల్లేని తొలి ఆర్చర్ గా చరిత్ర సృష్టించింది. అంతేకాదు.. ఫైనల్లో తుర్కియేకు చెందిన ప్రపంచ నెం.1 ఆర్చర్ ఓజ్నూర్ క్యూర్ గిర్డిపై 146-143 తేడాతో గెలవడం మరో విశేషం! ఇక ఈ టోర్నీలోనే కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్, కాంపౌండ్ మహిళల ఓపెన్ టీమ్.. విభాగాల్లోనూ తన సహ క్రీడాకారులతో కలిసి వరుసగా కాంస్య, రజత పతకాలు కొల్లగొట్టింది పారా ఆర్చర్. ఇలా తాజాగా ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించడంతో ప్రస్తుతం శీతల్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. ప్రపంచ ఛాంపియన్గా నిలిచిన క్షణం నేనెప్పటికీ మర్చిపోలేను. లోపాలు మన శరీరానికే కానీ, సంకల్పానికి కాదు. ఆత్మవిశ్వాసం, ధైర్యం.. మనం కన్న కలలు నెరవేర్చుకోవాలంటే ఈ రెండే కీలకం! అంటూ తన మాటలతోనూ నేటి యువతలో స్ఫూర్తి నింపుతోన్న శీతల్ క్రీడా ప్రస్థానం అనన్య సామాన్యం అని చెప్పడంలో సందేహం లేదు. ★


# హద్దులు తప్పనిసరి



**భార్యాభర్తల మధ్య ఎంత ప్రేమైనా ఉండొచ్చు. కానీ కొన్ని హద్దులు మాత్రం తప్పనిసరిగా ఉండాలి. అవే భవిష్యత్తులో మీరు**

- పెళ్లి నిశ్చయం అవగానే అతనితో ప్రతి చిన్న విషయాన్నీ చర్చించడం మొదలు పెడుతున్నారా? ఈ తీరు సరి కాదు. అప్పటికి అవి సంతోషంగా అనిపించినా తర్వాత అవే సమస్యలుగా మారతాయి. మన ఇష్టాయిష్టాలను పంచుకోవడంలో తప్పులేదు. కానీ మన గతం గురించి పూసగుచ్చినట్లు ప్రతిదీ చెబితే భవిష్యత్తులో వైవాహిక జీవితంలో సమస్యలు తలెత్తవచ్చు.
- . మీ బలహీనతలను అవతలి వారితో విపులంగా పంచుకోవడమూ మంచిది కాదు. భవిషత్తులో అవే వారికి ఆయుధాలుగా మారతాయి.
- మనమధ్యలో డబ్బు ప్రస్తావన రాకూడదు లాంటి మాటలు పక్కనపెట్టి.. ఆర్థికాంశాల గురించి తప్పనిసరిగా మాట్లాడుకోవాలి. జీతం.. ఖర్చులు వంటివి ముందుగానే ప్రణాళిక వేసుకుంటే మంచిది. ఇద్దరూ ఉద్యోగస్థులైతే ఇంటిపని పంచుకోవడం వంటివి చర్చించు కోవడం తప్పనిసరి. అవతలి వ్యక్తి వీటికి సానుకూలంగానే ఉన్నారా తెలుసుకోండి. లేంటే పెళ్లి తర్వాత చిన్న విషయాలు అనుకున్నవే పెద్దగా మారి ఇబ్బందులు తెచ్చిపెడతాయి. ★

# కుంగుబాటుని గుర్తించడం ముఖ్యం..



**వెనుకపడుతుంటారు. అలసట, ఇతరత్రా ఆందోళనలు అన్నీ సాధారణమే అని కొట్టిపారేస్తుంటారు. కానీ, దీన్ని నియంత్రించకపోతే మరెన్నో అనారోగ్యాలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు మానసిక నిపుణులు. మరి దీన్నెలా గుర్తించాలో తెలుసా?**

♦ ఒక్కోసారి కంటిమీదకు కనుకురాదు. వచ్చినా కలత నిద్రే. మరోసారి ఏడెనిమిది గంటలు నిద్రపోయాక కూడా అలసటగానే అనిపిస్తుంది. ఈ అలసట మనసునే కాదు.. శరీరాన్నీ ప్రభావితం చేస్తుంది. దాంతో ఒళ్లునొప్పులూ, తలనొప్పి వంటివి సహజంగానే ఇబ్బంది పెడతాయి. వీటికి ఒత్తిడీ, కుంగుబాటే కారణం కావొచ్చుట. మరి ఇలాంటి లక్షణాలు తరచూ కనిపిస్తుంటే చికిత్స తీసుకోవడానికి వెనుకాడొద్దు!

♦ చిన్నచిన్న విషయాలు గుర్తుండవు. తెలియని దిగులు వెంటాడుతుంది. దేనిమీదా ఏకాగ్రత ఉండదు. అప్పటికప్పుడు భావోద్వేగాల్లో తీవ్ర మార్పులు కనిపిస్తాయి. చిన్న విషయానికే ఏడవడం, తీవ్రమైన కోపం, అపరాధభావం వంటివన్నీ కలగలపి కనిపిస్తుంటాయి.

♦. లైంగిక వాంఛలు తగ్గడం కూడా కుంగుబాటు లక్షణమే. మెదడులోని అనేక విషయాలు అలజడి రేపడమే ఇందుకు కారణం. ఎక్కువ రోజులు భాగస్వామికి దూరంగా ఉండటానికి యత్ని స్తుంటే ఓసారి వైద్యులను సంప్రదించడమే మేలు. ★

# చింతకాయ రుచులు



చింతకాయ తింటే.. నాలుక జివ్వుమంటుంది. పళ్లు పులిసినట్లవుతాయి. వీటితో వంటలు మాత్రం కమ్మగా ఉంటాయి. వేడివేడి అన్నంలో చెంచాడు చింతకాయ పచ్చడి కలిపి తిన్నామంటే.. నాలుక్కి పండగే నాలుగు ముద్దలు ఎక్కువ లాగించేస్తాం. మీ కోసం కొన్ని చింతకా స్పెషల్స్..

## ఊరగాయ



**కావలసినవి:** చింతకాయలు పావు కిలో, పసుపు 4 చెంచాలు, మెంతులు చెంచా **తయారీ:** చింతకాయలను కడిగి తడి లేకుండా తుడవాలి. వచ్చినంత వరకూ కచ్చాపచ్చా దంచాలి. ఈ తొక్కును తడి లేని జాడీలో లేదా అనువైన పాత్రలోకి తీసివేసి బిగించాలి. మూడు రోజుల తర్వాత చేత్తో మెదుపుతూ గింజలు తీసేసి.. మరోసారి నా మెంతులను వేయించి, చల్లారాక గ్రైండ్ చేసి తొక్కులో కలపాలి. దీన్ని సీసాలో అదిమి ఏడాదికి పైగా నిలవుతుంది. తినదలచినప్పుడు కొంత నూరుకోవాలి. కప్పు చింతకాం ఎండుమిర్చి 25, వెల్లుల్లి ఒక పాయ, నూనె పావు కప్పు, ఆవాలు, మినప్పప్పు చెంచా చొప్పున, ఎండుమిర్చి 2, వెల్లుల్లి ఐదారు రెబ్బలు, కరివేపాకు రెబ్బలు, ఇంగువ చెంచా **తయారీ:** చెంచాలో మిరప కాయలను వేయించాలి. వెల్లుల్లి జోడించి గ్రైండ్ చేసి కప్పు చింతకాయ తొక్కులో కలపాలి. కడాయిలో నూనె ఆవాలు, శనగపప్పు, మినప్పప్పులను వేయించాలి. అవి కాస్త వేగాక వెల్లుల్లి, ఎండుమి ఇంగువలను ఒకదాని తర్వాత ఒకటిగా జోడించి.. మంచి వాసన వస్తుండగా సెగ తీ పూర్తిగా చల్లారనిచ్చి.. పచ్చడిలో కలపాలి. ఇక తిని ఆనందించడమే తరువాయి.

## రోటి పచ్చడి



**కావలసినవి:** చింతకాయలు 200 గ్రాములు, ఉప్పు రుచికి సరిపడా, పసుపు చెంచా, వెల్లుల్లి ఒక పాయ, పచ్చిమిర్చి 20, వేయించిన మెంతుల పొడి అ నూనె 2 టేబుల్ స్పూన్లు, ఆవాలు, శనగపప్పు, మినప్పప్పు, మెంతులు, జీలకర్ర చొప్పున, వెల్లుల్లి రెబ్బలు 6, ఎండుమిర్చి 4, **తయారీ:** వెల్లుల్లి రెబ్బలకు పొట్టు తీయాలి. చింతకాయలను కడిగి తడి లేకుండా బరకగా గ్రైండ్ చేయాలి. అందులో పసుపు, ఉప్పు, మెంతుల పొడి, వెల్లుల్లి జతచే గ్రైండ్ చేయాలి. కడాయిలో నూనె కాకనిచ్చి.. ఆవాలు, శనగపప్పు, మినప్పప్పు, వెల్లుల్లి, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువలను ఒకదాని తర్వాత ఒకటిగా వేయాలి. వేగిన తర్వాత.. పచ్చడి వేసి కాస్త వేయించి సెగ తీయాలి. అంతే.. ఘుమ చింతకాయ పచ్చడి సిద్ధమైపోతుంది.

## చారు



**కావలసినవి:** కందిపప్పు పావు కప్పు, చింతకాయలు ఆరేడు, ఎండుమిర్చి 3, రెబ్బలు, రసంపొడి ముప్పావు చెంచా, జీలకర్ర చెంచా, బెల్లంపొడి 2 చెంచాల రుచికి కావలసినవి, నూనె ఒకటిన్నర చెంచా, ఆవాలు, మిరియాలపొడి అర చెంచాకు, ఎండుమిర్చి 1 పావు కరిచి 1 చెంచా **తయారీ:** కందిపప్పు ఉడికించి, మెత్తగా మెదపాలి. కడిగిన చింతకాయలకు వెల్లుల్లి, సగం జీలకర్ర జతచేసి బరకగా దంచాలి. ముప్పావు లీటరు నీళ్లలో పప్పు, చింతకాయ పసుపు, ఉప్పు, రసంపొడి, బెల్లం వేసి మరిగించాలి. సన్న సెగ మీద ఏడెనిమిది నిమి దించాలి. కడాయిలో నూనె వేడిచేసి.. ఆవాలు, మిగిలిన జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువలతో తాలింపు వేస్తే నోరూరించే రసం తయారవుతుంది.

## పులిహోర



**కావలసినవి:** బియ్యం అర కిలో, చింతకాయలు వంద గ్రాములు, ఎండుమిర్చి పచ్చిమిర్చి 8, కరివేపాకు 3 రెబ్బలు, పల్లీలు గుప్పెడు, ఉప్పు రుచికి సరిపడా చెంచాలు, అల్లం అంగుళం ముక్క, ఆవాలు, శనగపప్పు, మినప్పప్పు, పసుపు చెంచా ఇంగువ **తయారీ:** అల్లం పొట్టు తీసి సన్నగా తరగాలి. కడిగి, తుడిచిన చింతకాయలను గ్రైండ్ అన్నం కొంచెం పొడిపొడిలాడేలా వండి ఉంచాలి. కడాయిలో నూనె వేడయ్యాక.. ఆవా శనగపప్పు, మినప్పప్పు, పల్లీలను వేయించాలి. ఆవాలు చిటపటలాడుతున్నప్పుడు.. ఎం అల్లం ముక్కలు, కరివేపాకు, ఇంగువ, సాగానికి చీల్చిన పచ్చిమిర్చి, పసుపు జోడించాలి చింతకాయల పేస్టు, ఉప్పు కలపాలి. పచ్చివాసన పోయే వరకూ వేయించి దించే మిశ్రమాన్ని అన్నంలో కలిపితే.. వారెవా అనిపించే పులిహోర సిద్ధం.

## బెండకాయలతో...



**కావలసినవి:** చింతకాయలు 8, బెండకాయలు పావుకిలో, ఉల్లిపాయలు నూనె 3 చెంచాలు,ఉప్పు రుచికి తగినంత, కారం చెంచా, పసుపు పోపు దినుసులు **తయారీ:** బెండకాయలను కాస్త పెద్ద ముక్కలుగా కోయాలి. చింతకాయలను ఉల్లి, పచ్చిమిర్చిలను గ్రైండ్ చేయాలి. కడాయిలో సగం నూనె వేడిచేసి.. ఉల్లి ముక్కలు, నూరిన చింత కాయలు, కారం, ఉప్పు, పసుపు జతచేసి. సన్న సెగ మీ ముక్కలు మెత్తబడ్డాక.. మిగిలిన నూనెతో తాలింపు వేయాలి. ఇది ప్రత్యేకంగా నచ్చేస్తుంది.

# ప్రభువుకు మహిమకరంగా సేవ చేయాలి..

అంతర్వాణి



'అంతట పేతురు-వెండి బంగారములు నాయొద్ద లేవుగాని నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను, నజరేయుడైన యేసుక్రీస్తు నామమున నడువుమని చెప్పి..వాని కుడిచెయ్యి పట్టుకొని లేవనెత్తెను, వెంటనే వాని పాదములును చీలమండలును బలము పొందెను' (అపొస్తలుల కార్యములు 3:6,7). పేతురు యేసుక్రీస్తు 12మంది శిష్యులలో ఒకడు. అంతేకాదు ప్రభువుకు మరింత సమీపంగా ఉన్న ముగ్గురు శిష్యులలో పేతురు కూడా ఒకరు. ప్రభువు జీవించినంత కాలం ఈ 12మంది శిష్యుల్లో ఎన్నో లోపాలు ఉన్నాయి. సంకుచితమైన మనసు, అనుమానపు మనసు, స్వార్థం ఇలా మనందరిలో లాగానే వీరిలో కూడా ఉన్నాయి. కానీ యేసుక్రీస్తు మరణించి, పునరుత్థానమైన తర్వాత వీరిలో గొప్ప మార్పు వచ్చింది. ఆ మార్పు ఎంతలా అంటే చివరికి ప్రభువు సువార్త నిమిత్తం హతసాక్షులుగా మారారు. పేతురు, యోహానులు దేవాలయంలోకి ప్రార్థన చేసుకునేం దుకు వెళ్తున్న సమయంలో పుట్టినది మొదలు కొని కుంటివాడైన ఒక వ్యక్తి దేవాలయం బయట భిక్షం అడుక్కునేవాడు. ఈ వ్యక్తి పేతురు, యోహానులను చూచి భిక్షమడిగాడు. కానీ వారివద్ద డబ్బు, వెండి, బంగారం లేదు. ఆ కుంటివాడికి భిక్షం కంటే స్వస్థత అవసరమని, రక్షణ అవసరమని పేతురు, యోహానులు గ్రహిం చారు. వారిలో పరిశుద్ధాత్మ కార్యం వల్ల, ఆ వ్యక్తిని పేతురు యేసుక్రీస్తు నామంలో స్వస్థపరిచాడు. వెంటనే అక్కడ ఉన్న ప్రజలంతా విస్మయంతో పేతురువైపు, కుంటివాడుగా ఉండి, బాగుపడి, నడుస్తున్న అతనివైపు చూస్తున్నారు. వెంటనే పేతురు ధైర్యంగా మీరెందు మా సొంతశక్తితో ఆయనకు స్వస్థత ఇచ్చామని చూస్తున్నారు..కానేకాదు. యేసుక్రీస్తు ద్వారానే ఇతడు బాగయ్యాడు. మీరు సిలువ వేసి, హతమార్చిన నజరేయుడైన యేసుక్రీస్తు నామం వల్లే ఇతడు బాగుపడ్డాడు. 'రక్షణ' యేసుక్రీస్తు నామంలో తప్ప మరెవరీ నామంలో లేదని బోధించాడు. అతడి బోధ విన్న దాదాపు ఐదు వేలమంది పురుషులు దేవుడిని విశ్వసించారు. వీరేకాదు ఇంకా అనేకులు ప్రభువును నమ్మారు. ఇంత గొప్ప ఉజ్జీవ ప్రసంగం పేతురు చేశారు. దేవుడి నామంలో స్వస్థపరిచాడు. పేతురు తన సేవాపరిచర్య అంతా దేవుడికి మహిమకరంగా చేశారు. ఎక్కడా ప్రభువు మహిమను దొంగలించ లేదు. నేడు పేతురులాంటి సేవను చేస్తున్నామా? అని ప్రతిఒక్కరూ ప్రశ్నించుకోవాలి. అపొస్తలుడైన పౌలు కూడా ఇదే కదా చెబుతున్నది.. మీరేమీ చేసినా దేవుడికి మహిమకరంగా చేయమన్నాడు. మనం ఏదీ చేసినా అదంతా దేవుడికే మహిమ, ఘనత చెందేలా చేయాలి. అప్పుడే మన సేవ ఫలిస్తుంది. మనకు ఏ తలాంతు ఉన్నా అదంతా ప్రభువు కృపనుబట్టి మాత్రమేనని గ్రహించి, కేవలం దేవుడే మహిమ పొందేలా చేయాలి. లేకపోతే ఆ సేవ ఎంతోకాలం నిలవదు. దేవుడికి మహిమ లేని పరిచర్య అది ఎంత గొప్పదైనా, ప్రజలకు మేలు జరుగుతుందేమో కానీ దేవుడు ఆ పరిచర్యను త్రోసివేస్తాడు. జాగ్రత్త సుమా!

-పి.వాణిపుష్ప

# ఆభరణాలు మన్నాలంటే ..



↘ ఆభరణా లను జాగ్రత్తగా వాడుకుంటే చాలాకాలం వస్తాయి. నగలను కొనేటప్పుడు వాటి ధరగూర్చి కాక నాణ్యతగూర్చి ఆలోచించడం ముఖ్యం.

↘ అభరణాలకు మురికిపడితే పాలిష్ పెట్టించ కూడదు. పాలిష్ పెట్టించకుండా రెండు చెమ్చాల సర్ఫ్‌ఫౌడర్‌ను అరగ్లాసు నీటిలో కరిగించి ఆ మిశ్రమంలో బంగారు నగలను ఒక రాత్రంతా నాననిచ్చి తెల్లవారాక బ్రష్‌తో శుభ్రపరుచుకోవాలి. ఆ పిదప క్లాత్‌తో తుడిచి పెట్టుకోవాలి. ★

12-10pg10.qxd:12-10pg10.qxd 1/1/02 6:31 AM Page 1



## మెర్సిడిస్ వరల్డ్ గోల్ఫ్ ఫైనల్‌లో
# మెరిసిన ఇండియా టీమ్!



**స్టట్‌గార్ట్, అక్టోబరు 11:** జర్మనీలోని స్టట్‌గార్ట్‌లో జరిగిన మెర్సిడెస్ గోల్ఫ్ ట్రోఫీ వరల్డ్ ఫైనల్ 2025లో టీమ్ ఇండియా అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది, ప్రపంచ గోల్ఫ్ కప్ నెట్ విభాగంలో మొత్తం 163 పాయింట్లతో మొదటి స్థానంలో నిలిచింది, చైనీస్ తైపీ (156) మరియు స్వీడన్ (155) కంటే ముందుంది. భారత జట్టులో విజయ్ కుమార్ రెడ్డి (హైదరాబాద్), ఈశ్వర్ కాప్సి (బెంగళూరు) మరియు శివ్ అగర్వాల్ (ముంబై) మెర్సిడెస్‌బెంజ్ యొక్క ప్రధాన అమెచ్యూర్ గోల్ఫ్ ఛాంపియన్‌షిప్‌కు నిలయమైన 'డెర్ ఓష్‌బర్గ్‌హాఫ్'లో ఆకట్టుకున్నారు. రెండురౌండ్లలోను విజయ్‌కుమార్‌రెడ్డి 43 మరియు 34 పాయింట్లు సాధించగా, కాప్సి 38 మరియు 34, మరియు అగర్వాల్ 23 మరియు 48 పాయింట్లు సాధించి భారతదేశం మొట్టమొదటి మెర్సిడెస్ గోల్ఫ్ ట్రోఫీ వరల్డ్ ఫైనల్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు. ప్రతి ఏటా జరిగే వరల్డ్ ఫైనల్ 60 కి పైగా దేశాలలో జరిగే మెర్సిడెస్ ట్రోఫీ జాతీయ క్వాలిఫైయర్‌ల నుండి విజేతలను ఎంపికచేస్తుంది, ఇందులో మూడు రౌండ్లలో దాదాపు 200 మంది గోల్ఫర్లు పోటీ పడుతున్నారు. 2025 ఈవెంట్ మెర్సిడెస్‌బెంజ్ గ్లోబల్ కార్యాలయం స్టట్‌గార్ట్‌లో జరిగే ట్రోఫీ ఇండియా సిరీస్ యొక్క దీర్ఘకాలిక విజయలక్ష్యాన్ని సాధించింది, ఈ సిరీస్ ప్రతి ఏటా 60వేల మందికి పైగా భారతీయ గోల్ఫర్లను ఆకర్షిస్తుంది. భారతదేశ జాతీయ ఫైనల్స్ విజేతలు 'స్టట్‌గార్ట్'లో దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని పొందారు, అయితే ప్రత్యేకమైన "డ్రైవ్ టు మేజర్" పోటీ మరోసారి ఒక విశిష్ట భారతీయుడికి ది ఓపెన్ ఛాంపియన్‌షిప్‌కు విఐపి ట్రిప్‌ను అందించింది. ఈ సంవత్సరం "డ్రైవ్ టు మేజర్" విజేత కేదార్ థాపర్, గత జూలైలో ఉత్తర ఐర్లాండ్‌లోని రాయల్ పోర్ట్‌రష్‌లో జరిగిన ది ఓపెన్ ఛాంపియన్‌షిప్‌కు అన్ని ఖర్చులతో కూడిన ట్రిప్‌ను సంపాదించాడు, అక్కడ అతను ది ఓపెన్ యొక్క అధికారిక ఆటోమొబైల్ భాగస్వామి అయిన మెర్సిడెస్‌బెంజ్ అతిథిగా చివరి రౌండ్ తర్వాత ఛాంపియన్ షిప్ వేదికలో ఫైనల్స్ ఆడాడు. మెర్సిడెస్‌బెంజ్ యొక్క ప్రపంచ ప్రధాన కార్యాలయం స్టట్‌గార్ట్‌లో ఏటా జరిగే మెర్సిడెస్‌ట్రోఫీ వరల్డ్ ఫైనల్ అమెచ్యూర్ గోల్ఫ్ యొక్క అత్యంత ప్రతిష్టాత్మక ఈవెంట్‌లలో ఒకటిగా ఉంది ఈ పోటీ వివిధ దేశాలమధ్య స్నేహం మరియు బ్రాండ్ ప్రభావిత ఆతిథ్యరంగాన్ని కలపడం లక్ష్యాలుగా ఈ ఈవెంట్ జరుగుతుంటుంది.



## జోహోర్ కప్ తొలి మ్యాచ్‌లో భారత్ విక్టరీ

**న్యూఢిల్లీ:** సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్-2025, తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ గ్రేట్ బ్రిటన్‌ను భారత్ ఓడించింది. మలేషియాలోని జోహోర్ బహ్రులో శనివారం జరిగిన 2025 సుల్తాన్ ఆఫ్ జోహోర్ కప్‌లో భారత పురుషుల హాకీ జట్టు గ్రేట్ బ్రిటన్‌తో తన ప్రచారాన్ని ప్రారంభించింది. గ్రేట్ బ్రిటన్ జట్టుతో తలపడిన భారత్ 3-2 తేడాతో ఉత్కంఠభరితమైన విజయంతో టోర్నమెంట్‌ను ప్రారంభించింది. 22వ నిముషంలో భారత్ ఎదురుదాడిలో మ్యాచ్‌లో తన తొలి గోల్ సాధించింది. 26వ నిముషంలో గ్రేట్ బ్రిటన్ భారత రక్షణకు వ్యతిరేకంగా 3 ఆన్ 2 పరిస్థితిలో 1-1తో సమం చేసింది.



మొదటి క్వార్టర్ తర్వాత రెండు జట్లు గోల్ కోసం చేసిన గట్టి ప్రయత్నంలో రెండు గోల్స్ వచ్చాయి. రెండవ అర్ధభాగంలో భారత్ ఆటను తన ఆధీనంలో ఉంచుకుంటూ బ్రిటిష్ రక్షణ వ్యవస్థపై ఒత్తిడి తెచ్చింది. ఆట ముగియడానికి కేవలం 2 సెకన్లు మాత్రమే ఉండగా, భారత్‌కు పెనాల్టీ కార్నర్ లభించింది. 45వ నిముషంలో కెప్టెన్ రోహిత్ గోల్ కీపర్ శక్తివంతమైన డ్రాగ్‌ఫ్లిక్‌తో సులభంగా గోల్‌గా మార్చాడు. అయితే 46వ నిముషంలో బ్రిటన్ చివరి క్వార్టర్ మొదటి నిమిషంలో పెనాల్టీ స్ట్రోక్‌తో స్కోరును 2-2గా సమం చేసింది. 52వ నిముషంలో రోహిత్ తన రెండవ పెనాల్టీ కార్నర్ కన్వర్షన్ తర్వాత రెండు గోల్స్ పూర్తి చేసి భారత్‌ను తిరిగి 3-2తో ఆధిక్యంలోకి తీసుకెళ్లి బ్రిటన్‌ను ఓడించాడు.




# కంగారూలకు టెర్రర్
## ఆస్ట్రేలియాను హడలెత్తించిన బౌలర్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా, ఆస్ట్రేలియా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఈ నెల 19న పెర్త్‌లో ప్రారంభమవుతుంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైంది. గత సిరీస్‌లో టీమ్ ఇండియాలో భాగమై ఆసిస్‌ను బెంబేలెత్తించిన ప్లేయర్లలో ఇద్దరికి ఈసారి చోటు దక్కలేదు. గత ఆస్ట్రేలియాతో జరిగిన చివరి ఐదు వన్డే సిరీస్‌లను పరిశీలిస్తే భారత్ బౌలర్లు కంగారులను కంగారెత్తించారు. ఈ బౌలర్లను చూస్తే ఆస్ట్రేలియాకు టెర్రర్.

అయితే ఇప్పుడు జరగనున్న మ్యాచ్‌కు టీమిండియాలో వారిలో ఇద్దరికి భారత్ సెలక్టర్లు స్థానం కల్పించకపోవడం విశేషం. గత సిరీస్‌లలో ఆసిస్‌ను హడలెత్తించిన 5 గురు భారత్ బౌలర్లలో 2019లో ఆస్ట్రేలియాతో జరిగిన స్వదేశీ వన్డే సిరీస్‌లో కుల్దీప్ యాదవ్ భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నాడు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో అతను 10 వికెట్లు పడగొట్టాడు. రెండవ, మూడవ వన్డేల్లో అతను మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌ను ఆస్ట్రేలియా 3-2తో గెలుచుకున్నప్పటికీ, కుల్దీప్ ఖచ్చితంగా ఆసీస్‌కు కష్టకాలం ఇచ్చాడు. అలాగే 2020లో ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో మహ్మద్ షమీ అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్‌లో షమీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు, మూడు మ్యాచ్‌ల్లో మొత్తం 7 వికెట్లు పడగొట్టాడు. అందుకే టీం ఇండియా ఆస్ట్రేలియాను 2-1 తేడాతో ఓడించింది. 2021లో భారత్, ఆస్ట్రేలియా మూడు వన్డేలు కూడా ఆడాయి. ఈ సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-1తో గెలుచుకుంది. సిరీస్‌ను గెలవడంలో టీమ్ ఇండియా విఫలమైనప్పటికీ, మహమ్మద్ షమీ, జస్ప్రీత్ బుమ్రా ఆసీస్‌కు కష్టకాలం ఇచ్చారు. ఇందులో ఇద్దరు బౌలర్లు చెరో 4 వికెట్లు పడగొట్టారు. శార్దూల్ ఠాకూర్ కూడా 3 వికెట్లు పడగొట్టాడు. అలాగే 2022లో భారత్, ఆస్ట్రేలియా జట్లు మూడు వన్డేల సిరీస్ కూడా ఆడాయి.

ఈ సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-1తో గెలుచుకుంది. టీమ్ ఇండియా తరఫున మహమ్మద్ సిరాజ్ అసాధారణ ప్రదర్శన ఇచ్చి 5 వికెట్లు తీసుకుని అత్యధిక వికెట్లు పడగొట్టిన ప్లేయర్‌గా ఉన్నాడు. 2023 ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌కు ముందు, భారత్, ఆస్ట్రేలియా మూడు వన్డేల సిరీస్ ఆడాయి. ఈ సిరీస్‌లో భారత్ ఆస్ట్రేలియాను 2-1 తేడాతో ఓడించింది. భారత్ విజయంలో మహమ్మద్ షమీ కీలక పాత్ర పోషించాడు. భారత్ తరఫున షమీ కేవలం రెండు మ్యాచ్ ల్లోనే 6 వికెట్లు పడగొట్టాడు.

# భారత్ 518తో ఇన్నింగ్స్ డిక్లేర్
## 378 రన్స్‌తో వెనుకబడిన వెస్టిండీస్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. ముందుగా బ్యాటింగ్‌లో భారీ స్కోర్ చేసిన భారత్ ఆ తర్వాత బౌలింగ్‌లో చెలరేగింది. రవీంద్ర జడేజా (3/98) తీన్మార్ బౌలింగ్‌తో రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 43 ఓవర్లలో 4 వికెట్లకు 140 పరుగులు చేసింది. ఆ జట్టు ఇంకా 378 పరుగుల వెనుకంజలో ఉంది. ఓపెనర్లు త్యాగనరైన్ చంద్రపాల్ (67 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 34), జాన్ కాంప్‌బెల్ (25 బంతుల్లో 2 ఫోర్లతో 10) మరోసారి నిరాశపర్చగా, అలిక్ అథనాజే (84 బంతుల్లో 5 ఫోర్లతో 41), షైహోప్ (46 బంతుల్లో 5 ఫోర్లతో 31 బ్యాటింగ్) పర్వాలేదనిపించారు. రోస్టన్ ఛేజ్ (0) డకౌట్ కాగా, టెవిన్ ఇమ్లాచ్ (14 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. భారత బౌలర్లలో జడేజా మూడు వికెట్లు, కుల్దీప్ యాదవ్ ఒక వికెట్ పడగొట్టాడు. అంతకు ముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 134.2 ఓవర్లలో 5 వికెట్లకు 518 పరుగుల భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (258 బంతుల్లో 22 ఫోర్లతో 175), శుభ్‌మన్ గిల్ (196 బంతుల్లో 2 సిక్స్‌లతో 16 ఫోర్లతో 129 నాటౌట్) శతకాలతో చెలరేగారు. నితీష్ కుమార్ (43), ధ్రువ్ జురెల్ (44), కేఎల్ రాహుల్ (38) హాఫ్ సెంచరీలు చేజార్చుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో జొమెల్ వారికన్ 3, రోస్టన్ ఛేజ్ ఓవికెట్ పడగొట్టారు. కాగా, రెండోరోజూ టీమిండియా ఆధిపత్యం చెలాయించింది. 318/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆట ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. రెండో ఓవర్‌లో అనవసర పరుగుకు యత్నించి యశస్వి జైస్వాల్ రనౌట్‌గా వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 74 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్‌తో కలిసి గిల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో గిల్ 95 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. మరో ఎండ్‌లో నితీష్ దూకుడుగా ఆడే యత్నంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా, మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడిన గిల్ తొలి సెషన్‌ను ముగించాడు. దాంతో టీమిండియా 427/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది.





## జిఎస్టీ తగ్గింపుతో ట్రాక్టర్ సేల్స్‌జోరు

**ముంబయి, అక్టోబరు 11:** జీఎస్టీ తగ్గింపు, పండుగ సీజన్ నేపథ్యంలో పెరిగిన డిమాండ్‌తో సెప్టెంబర్ ట్రాక్టర్ల అమ్మకాలు రికార్డులను సృష్టించాయి. ట్రాక్టర్, మెకనైజేషన్ అసోసియేషన్ డేటా ప్రకారం సెప్టెంబర్‌లో దేశీయ మార్కెట్లో 1.46లక్షల కంటే ఎక్కువ ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. గతంలో అత్యధిక సంఖ్య అక్టోబర్ 2024లో 1,44,675 ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ రేట్లను తగ్గించింది. తాజాగా ట్రాక్టర్లపై జీఎస్టీని 12 శాతం నుంచి కేవలం 5శాతానికి తగ్గించారు. 1,800 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థం కలిగిన రోడ్ ట్రాక్టర్లపై పన్నును 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య మొత్తం 7.61 లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. ఇది గత సంవత్సరం ఇదే కాలం కంటే 20 శాతం ఎక్కువ. దీపావళి సీజన్‌లో డిమాండ్ మరింత పెరుగుతుందని, వార్షికఅమ్మకాలు మొదటిసారిగా 10లక్షల యూనిట్లను దాటవచ్చని నిపుణులు భావిస్తున్నారు. భారత్‌లో అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారు మహీంద్రా అండ్ మహీంద్రా, సెప్టెంబర్‌లో డీలర్‌షిప్‌లకు సరఫరాలను 50 శాతం పెంచింది. ఎంఅండ్ఎం వ్యవసాయ పరికరాల వ్యాపార అధ్యక్షుడు విజయ్ నక్రా మాట్లాడుతూ.. జీఎస్టీ రేటు తగ్గింపు నవరాత్రి తొమ్మిది రోజుల్లో అమ్మకాల్లో గణనీయమైన పెరుగుదలకు దారి తీసింది. ఎస్కార్ట్స్ కుబోటా అమ్మకాలు సెప్టెంబర్‌లో 49 శాతం పెరిగి 17,800 యూనిట్లకు చేరుకున్నాయి. ఇది కంపెనీ చరిత్రలో అత్యుత్తమ నెలగా నిలిచింది. సోనాలికా ట్రాక్టర్స్ దాదాపు 27,800 ట్రాక్టర్లను విక్రయించింది.

## గూగుల్‌పేతో చెల్లింపుల
# రక్షణ లేదు!
### టెలికాం సెక్రటరీ నీరజ్ మిట్టల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** గ్లోబల్ పేమెంట్ అగ్రిగేటర్ గూగుల్‌పే ఇప్పటివరకూ ఫ్రాడ్‌రిస్క్ ఇండికేటర్ (ఎఫ్ఆర్ఐ)వ్యవస్థలోకి రాలేదని టెలికాం సెక్రటరీ నీరజ్ మిట్టల్ అన్నారు. దీనితో గూగుల్‌పేలో జరుగుతున్న లావాదే వీలకు ఎలాంటి రక్షణ లేదని అన్నారు. ఎఫ్ఆర్ఐలో చేరకపోవడంవల్ల మూడోవంతు యుపిఐ చెల్లింపులు సురక్షితంగా లేవని అన్నారు. సైబర్‌మోసాల కట్టడికోసం టెలికాం డాట్ ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్ (ఎఫ్ఆర్ఐ)ను ప్రవేశపెట్టింది. బ్యాం కులు, యుపిఐ సర్వీస్‌ప్రొవైడర్లు ఆర్థికసంస్థలతోముందుగానే ఉన్న సమాచారం ఆధారంగా పనిచేస్తుంది. డిజిటల్ చెల్లింపులను ఏదైనా మొబైల్ నంబరుకు చేసే సమయంలో ఈ టూల్ తనిఖీచేస్తుంది. ఏదైన మొబైల్‌నంబరువల్ల ఆర్థికమోసం జరిగేందుకు ఎంత అవకాశం ఉందో కూడా ఎఫ్ఆర్ఐ మీడియం, హై, వెరీ హై అని వర్గీకరించి తెలియచేస్తుంది.

# క్రిప్టో మార్కెట్‌లో 7 లక్షల కోట్ల డాలర్లు ఆవిరి!
## చైనాపై 100% సుంకాలు వేస్తామన్న ట్రంప్ ప్రకటన కీలకం



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తీసుకున్న కొత్తనిర్ణయం క్రిప్టో మార్కెట్‌ను సమూలంగా వణికించింది. క్రిప్టోమార్కెట్‌లో ఏకంగా రెండు లక్షలకోట్ల డాలర్లు ఆవిరి అయ్యాయి. చైనాపై 100శాతం సుంకాలనుప్రకటించడమే క్రిప్టోమార్కెట్‌పై ఒత్తిడిని పించింది. బిట్‌కాయిన్, ఎథెరియం, డాగ్‌కాయిన్‌వరకూ క్రిప్టో ఆస్తులన్నీ దెబ్బకు క్షీణించాయి. ఇవేకాకుండాఅమెరికా స్టాక్ మార్కెట్‌కూడా గణనీయమైన నష్టాలు ఎదుర్కొంది. టెస్లా, అమెజాన్‌స్టాక్‌లు ఒత్తిడికి లోనయ్యాయి. ట్రంప్ నిర్ణయం ప్రపంచ వ్యాప్తంగా 1.6 మిలియన్లకుపైగా క్రిప్టో పెట్టుబడిదారులను ప్రభావితంచేసింది. ఆయన నిర్ణయం 19 బిలియన్‌డాలర్లకుపైగాక్రిప్టో షేర్లను తుడిచిపెట్టింది. ఒక గంటలోనే ఏడు బిలియన్ డాలర్లకుపైగా వాటాలు తుడిచిపెట్టుకుపోఆయయి. డిజిటల్ ఆస్తుల చరిత్రలో అతిపెద్ద అమ్మకంగా రికార్డు అయింది. క్రిప్టో మారెనకట్‌క్యాప్ 560 బిలియన్ డాలర్లుగా చెపుతున్నాయి. క్రిప్టో, స్టాక్ మార్కెట్లను కలిపితే పెట్టుబడిదారులు ఒక్కరోజులో సుమారు రెండు ట్రిలియన్ డాలర్లు లేదా 177.44 లక్షలకోట్లు కోల్పోయారని బిజినెస్ అనలిస్టులు చెపుతున్నారు. ట్రంప్ ప్రకటించిన ట్రేడింగ్ మొదటి గంటలోనే ఏడు బిలియన్ డాలర్లకుపైగా పొజిషన్లు స్క్వేర్‌చేసారని తేలింది. మల్టీకాయిన్ క్యాపిటల్ ప్రధాన వ్యాపారి బ్రియాన్ స్టుగాట్స్ ఎక్స్ఛేంజిలు డీఫై ప్లాట్‌ఫామ్‌ల ద్వారా భయాందోళనలు రావడంతో మొత్తం మార్కెట్‌నష్టాలు 30 బిలియన్ డాలర్లకు మించే ఉంటుందని అంచనావేస్తున్నారు.




వాణిజ్యం

# డీమార్ట్ రాబడులు రూ.16,218 కోట్లు!

**ముంబయి, అక్టోబరు 11:** ప్రముఖ రిటైల్ సంస్థ డీమార్ట్ (అవెన్యూ సూపర్‌మార్ట్స్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను శనివారం ప్రకటించింది. ఈ ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. కంపెనీ ఆదాయం గణనీయంగా పెరిగినప్పటికీ, నికర లాభం గత త్రైమాసికంతో పోలిస్తే తగ్గింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో డీమార్ట్ రూ. 746.55 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇది గత త్రైమాసికంలో నమోదైన రూ. 829.73 కోట్లతో పోలిస్తే సుమారు 10 శాతం తక్కువ. అయితే, గతేడాది ఇదే సమయంతో (రూ. 710.37 కోట్లు) పోల్చినప్పుడు లాభం 5 శాతం పెరగడం గమనార్హం. మరోవైపు, కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం భారీగా పెరిగింది. ఈ త్రైమాసికంలో ఆదాయం రూ. 16,218.79 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 15 శాతం అధికం. అదేవిధంగా, గత త్రైమాసికంతో పోలిస్తే ఆదాయం దాదాపు 2 శాతం వృద్ధి చెందింది. ఆదాయం పెరిగినా లాభం తగ్గడానికి ప్రధాన కారణంగా ఖర్చులు పెరగడమేనని తెలుస్తోంది. ఈ త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఖర్చులు రూ. 15,248.89 కోట్లకు చేరాయి. ఇది గతేడాదితో పోలిస్తే 16 శాతం, గత త్రైమాసికంతో పోలిస్తే 2.5 శాతం ఎక్కువ. దీంతో కంపెనీ లాభదాయకతపై ప్రభావం పడింది. ఎబిటా (వడ్డీ, పన్నులు, తరుగుదల ముందు లాభం) మార్జిన్ గతేడాది 7.9 శాతం ఉండగా, ఈసారి 7.6 శాతానికి తగ్గింది. ఈ ఫలితాలపై అవెన్యూ సూపర్‌మార్ట్స్ సీఈఓ అన్షుల్ అసావా మాట్లాడుతూ, ఈ త్రైమాసికంలో మా ఆదాయం 15.4 శాతం పెరిగింది. నికర లాభం 5.1 శాతం వృద్ధి చెందింది. ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లలో చేసిన మార్పుల ప్రయోజనాన్ని వినియోగదారులకు బదిలీ చేశాం. ఈ త్రైమాసికంలో 8 కొత్త స్టోర్లను ప్రారంభించాం. దీంతో సెప్టెంబర్ 30 నాటికి మా మొత్తం స్టోర్ల సంఖ్య 432కు చేరిందని వివరించారు.




## రిలయన్స్ పవర్ సిఎఫ్ఒను
# అరెస్టు చేసిన ఇడి!

**ముంబయి, అక్టోబరు 11:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. రూ.68 కోట్ల నకిలీ బ్యాంక్ గ్యారెంటీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రిలయన్స్ పవర్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) అశోక్ కుమార్ పాల్‌ను శనివారం అరెస్ట్ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) నిబంధనల కింద ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఏడేళ్లుగా రిలయన్స్ పవర్‌లో సీఎఫ్‌వోగా పనిచేస్తున్న అశోక్ పాల్, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈసీఐ)కి రూ.68 కోట్లకు పైగా విలువైన నకిలీ బ్యాంక్ గ్యారెంటీని సమర్పించారని ఈడీ ఆరోపించింది. ఈ నకిలీ గ్యారెంటీలను నిజమైనవిగా నమ్మించేందుకు, ఎస్‌బీఐ, పీఎన్‌బీ వంటి ప్రముఖ బ్యాంకుల పేర్లను పోలిన ఫేక్ ఈమెయిల్ డొమైన్లను సృష్టించి ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాకుండా, ఫిలిప్పీన్స్‌లోని మనీలాలో అసలు ఉనికిలోనే లేని ఓ విదేశీ బ్యాంక్ బ్రాంచ్ నుంచి కూడా గ్యారెంటీ పత్రాలు సృష్టించినట్లు అధికారులు గుర్తించారు. ఈ మోసంలో ఒడిశాకు చెందిన బిస్వాల్ ట్రేడ్‌లింక్ అనే చిన్న కంపెనీ కీలక పాత్ర పోషించినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. కేవలం కాగితాలపై మాత్రమే ఉన్న ఈ కంపెనీ ద్వారానే రిలయన్స్ పవర్ తరఫున నకిలీ గ్యారెంటీలను ఏర్పాటు చేసినట్లు తేలింది. ఈ ఆరోపణలకు సంబంధించి బిస్వాల్ కంపెనీ డైరెక్టర్‌ను గత ఆగస్టులోనే అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17 వేల కోట్లకు పైగా బ్యాంకు రుణాలను దారి మళ్లించాయన్న ఆరోపణలపై ఈడీ ఇప్పటికే విస్తృత దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా యస్ బ్యాంక్ నుంచి పొందిన రూ.3 వేల కోట్ల రుణం, రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు సంబంధించిన రూ.14వేల కోట్ల మోసంపై విచారణ కొనసాగుతోంది. ఈ కేసుల దర్యాప్తులో భాగంగానే తాజా అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది. గతంలో ఈడీ అధికారులు అనిల్ అంబానీని కూడా విచారించిన విషయం తెలిసిందే.

# ఎక్ఛేంజిల్లో 'టాటాసన్స్' లిస్టింగ్‌చేయండి
## -షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** టాటాగ్రూప్‌ప్రధాన సంస్థ టాటాసన్స్‌ను స్టాక్ మార్కెట్‌లో నమోదుచేయాలంటూ ఎస్పీ గ్రూప్ ఛైర్మన్ షాపూర్జీ పల్లోంజీ మిస్త్రీ స్పష్టంచేసారు. టాటాసన్స్‌లో 66శాతం వాటా కలిగిన టాటా ట్రస్ట్ సభ్యుల వివాదాలనేపథ్యంలోమరోమారు మిస్త్రీ ఈ వ్యాఖ్యలుచేసారు. టాటాసన్స్‌లో 18.37శాతం వాటాతో షాపూర్జీ పల్లోంజీ కుటుంబం అతిపెద్ద మైనార్టీ వాటాదారుగా ఉంది. ఆర్బీఐ నిర్దేశించిన ఎన్‌బిఎఫ్‌సి అప్పర్‌లేయర్ వర్గీకరణ కింద టాటాసన్స్‌ను గతనెల 30లోగా స్టాక్ ఎక్ఛేంజిల్లో నమోదుచేయాల్సి ఉందని మిస్త్రీ అన్నారు. నిబంధనలు పాటించి ఎక్స్ఛేంజిల్లో నమోదుచేయాలని కోరారు. పారదర్శకత పరంగా ఈ ప్రతిష్టాత్మక సంస్థ తన వ్యవస్థాపకుడు జెంషెడ్‌జీ టాటాస్ఫూర్తిని కొనసాగిస్తుందనే ఆశిస్తున్నట్లు షాపూర్జీ అన్నారు. ఉద్యోగులు, ఇన్వెస్టర్లు, ప్రజలు ఇలా అన్ని వర్గాలకు ఈసంస్థపై ఉన్న విశ్వాసాన్ని కొనసాగిస్తుందనే అనుకుంటున్నామని పేర్కొన్నారు. సమానత్వం న్యాయం ప్రజాప్రయోజన సూత్రాల ఆధారంగా ఆర్‌బిఐ నిర్ణయం తీసుకుంటుందన్న నమ్మకం తమకు ఉందన్నారు. అనుకున్నట్లే బోర్డు సమావేశం జరిగినా వివాదాస్పద అంశాలేవీ చర్చకురాలేదు. బోర్డు నియామకాలు, పాలన అంశాలజోలికి పోలేదు.



ఆసుపత్రులు, గ్రామీణాభివృద్ధి ప్రాజెక్టులు వంటి ధాతృత్వఅంశాలపైనే నివేదికలు రాగా వాటిపై చర్చించారు. మెహ్లీ మిస్త్రీ ఆధ్వర్యంలోని నలుగురు ట్రస్టీలు, నియోల్ టాటా వర్గానికి మధ్య పొరపొచ్చాలు వచ్చి టాటాసన్స్‌ను విభజించాలన్న స్థాయికి వివాదాలు చేరుకున్న సంగతి తెలిసిందే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

# గ్లోబల్ డేటా క్యాపిటల్‌గా 'గ్రేటర్'



**ఆసియాలో అభివృద్ధి చెందుతున్న మహానగరం**
**భారీ పెట్టుబడులకు ఆకర్షిస్తుంది..**

(ప్రభాతవార్త -విశాఖపట్నం)

దేశంలో మహా విశాఖకి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మహానగరంగా ఆవిర్భవిస్తుంది. ఆసియాలో అభివృద్ధి చెందుతున్న విశాఖ.. ప్రస్తుతం డేటా రంగంలో దూసుకుపోతోంది. డేటా రంగంలో అత్యధిక పెట్టుబడులు తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారు. లోకేష్ చేస్తున్న కృషితో అత్యధిక డేటా కంపెనీలు విశాఖకు వచ్చేందుకు మొగ్గ చూపిస్తున్నాయి. ఇందులో భాగంగా.. భారీ పెట్టుబడులు పెడుతున్నాయి. కాగా.. టీసీఎస్ కూడా రూ.లక్ష కోట్లతో డేటా కేంద్రం పెట్టేందుకు సిద్ధమయింది. ఇక ఫేస్ బుక్ కంపెనీ మెటా కంపెనీ తన 'వాటర్‌వర్త్' అండర్ సీ కేబుల్ ప్రాజెక్ట్ కింద ముంబై, విశాఖపట్నాలను కేబుల్స్ ల్యాండింగ్ సైట్లుగా ఎంచుకుంది. యుఎస్-ఇండియా మధ్య కనెక్టివిటీని పెంచాలని ప్రణాళిక వేస్తోంది. ఈ 10 బిలియన్ డాలర్ల ప్రాజెక్ట్ 50,000 కి.మీ. పొడవైన అండర్‌సీ కేబుల్‌ను దాదాపు 7,000మీ. లోతులో వేస్తుంది, ఇది గ్లోబల్ డేటా ట్రాన్స్‌మిషన్‌కు 99 శాతం ఆధారం. అదే సమయంలో, గూగుల్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఆసియాలోనే అతిపెద్ద 1 జిడబ్ల్యు డేటా సెంటర్ క్లస్టర్‌ను విశాఖలో నిర్మిస్తోంది. విశాఖ పోర్ట్ సిటీగా, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఉండటంతో ఐటీ అండ్ డిజిటల్ హబ్‌గా అభివృద్ధి చెందుతోంది. ఇది డేటా ట్రాన్స్‌ఫర్‌కు తక్కువ లేటెన్సీ అందిస్తుంది. అండర్‌సీ కేబుల్స్ ల్యాండింగ్ సైట్‌గా ఉండటం వల్ల గ్లోబల్ కనెక్టివిటీ పెరుగుతుంది. ఇది డేటా సెంటర్‌లకు హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను హామీ ఇస్తుంది. గూగుల్ 2 బిలియన్ డాలర్ల రెన్యూవబుల్ ఎనర్జీ సౌర, విండ్ పెట్టుబడితో 1 జీ డబ్ల్యు కెపాసిటీని ఉత్పత్తి చేయనుంది. విశాఖ గ్రీన్ ఎనర్జీ పొటెన్షియల్‌తో ఇది సస్టైనబుల్‌గా ఐటీ ఇండస్ట్రీ అంచనా వేస్తోంది. కోస్టల్ సిటీ అయినప్పటికీ, విశాఖలో డిసాస్టర్ మేనేజ్‌మెంట్ ప్లానింగ్ బలంగా ఉంది. ఇది డేటా సెంటర్‌లకు సురక్షిత జోన్‌గా మార్చింది. కూలింగ్ సిస్టమ్స్‌కు అనుకూలమైన మితమైన వాతావరణం ఉంది. నీరు ఎక్కువ అవసరమే కానీ.. దానికి తగ్గట్లుగా ప్రణాళికల్ని ఆ సంస్థలు సిద్ధం చేసుకుంటున్నాయి. విశాఖ డేటా సెంటర్ హబ్‌గా మారడం దక్షిణ భారతదేశంలో ఏ ఐ అండ్ క్లౌడ్ రెవల్యూషన్‌కు మైలురాయి అనుకోవచ్చు. విశాఖకు ఉన్న ప్రత్యేకతల వల్లే ఇది సాధ్యమవుతోంది. వచ్చే పదేళ్లలో విశాఖ ప్రపంచంలోనే ప్రముఖ నగరంగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.

# డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ



**నేడు విశాఖలో మంత్రి నారా లోకేష్ పర్యటన -సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన -రూ.1,500 కోట్ల పెట్టుబడి, వెయ్యి మందికి పైగా ఉద్యోగాలు కల్పించనున్న సిఫీ**

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి. డేటా సెంటర్ల హబ్‌గా విశాఖ రూపుదిద్దుకోనుంది. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ఈ దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నారు. ఆదివారం విశాఖలో మొట్టమొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్‌తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకోవడంతో పాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది. రాష్ట్రంలో సాంకేతిక రంగం అభివృద్ధిలో భాగంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. నాస్ డాక్ లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ నిర్మించబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్‌తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్‌ను సిఫీ అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీని మెరుగు పరుస్తూ.. ఎడ్జ్ స్థాయిలో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించే అవకాశం కల్పిస్తుంది. భారతదేశంతో పాటు ఆగ్నేయాసియాలోని సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయ్ లాండ్ వంటి దేశాల మధ్య త్వరితగతిన డేటా ప్రాసెసింగ్ చేస్తూ విశాఖ సీఎల్ఎస్ వ్యూహాత్మక ల్యాండింగ్ పాయింట్‌గా పనిచేస్తుంది.

## గణనీయంగా విదేశీ విద్యార్థుల సంఖ్య పెంచాలి


10లో

**నూతన లక్ష్యాలతో ముందుకు సాగాలి -శతాబ్ది ఉత్సవాల సలహా కమిటీ సమావేశంలో పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి**

## జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి

**జాయింట్ కలెక్టర్ కే.మయూర్ అశోక్**


10లో

## వీఎంఆర్డీఏ సెంట్రల్ పార్క్‌లో.. యాంటి డ్రగ్ గ్లో థీమ్ పార్క్‌కు శ్రీకారం

**వర్చువల్ విధానంలో ప్రారంభించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు**


10లో




## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కోటి సంతకాల 'ప్రజా ఉద్యమం' పోస్టర్ ఆవిష్కరణ

**రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం ప్రారంభం..**


10లో

## మనవడే దొంగ

**స్నేహితులతో కుమ్మక్కై ఇంట్లో చోరీ -బంగారం, నగదు, చాకుతో ఇద్దరు అరెస్ట్**


10లో

## విశాఖ క్రీడాకారులు తమ ప్రతిభను విశ్వవ్యాప్తంగా చాటాలి

**26న విశాఖపట్నం డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్-2025 పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**


10లో

## విశ్వనాథన్‌కు ఘన సత్కారం


10లో

## రోగుల సేవలో కోడేరు ఆరోగ్య కేంద్రం

**నడవడానికి మాత్రం దారి కరువు**



10లో

## అరకు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ అమిత్


10లో

**నూతన భవన నిర్మాణ పనులపై ఆరా -సిఐ, ఎస్ఐల పనితీరుపై సంతృప్తి**

## విఎంఆర్డిఎ ఆధ్వర్యంలో సిటీ లెవల్ పార్క్ శంకుస్థాపన

**హాజరైన సీఎం రమేష్, ప్రణవ్ గోపాల్, కొణతాల**


10లో

# జిల్లాలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి

**విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

జిల్లాలో ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖరీఫ్ సీజన్ 2025-26లో ధాన్యం సేకరణకు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సీజన్‌లో జిల్లాలో మొత్తం 40 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 10,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ధాన్యానికి కనీస మద్దతు ధరను సాధారణ రకం (కామన్) క్వింటాకు 2,369 కాగా, ఎ గ్రేడ్ రకం క్వింటాకు ?2,389గా నిర్ణయించినట్లు తెలిపారు. ఇది గత సంవత్సరం కంటే రూ.69 ఎక్కువగా ఉందని ఆయన వివరించారు. రైతులు ధాన్యం విక్రయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా టోల్‌ఫ్రీ నంబర్ 1967 కు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సంప్రదించవచ్చని, అదనంగా జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 7702003581 ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# మనవడే దొంగ

**(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)**

దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న సంచలన దొంగతనం కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు.తన సొంత ఇంట్లోనే చోరీకి ప్రణాళిక రూపొందించిన యువకుడుతో సహా మరొక నిందితుడుని పోలీసులు అరెస్ట్ చేశారు.శనివారం మీడియా సమావేశంలో ఇన్చార్జి క్రైమ్ ఏసిపి నరసింహమూర్తి వివరాలను తెలియజేశారు. వృద్ధురాలు తన కూతురు ఇద్దరు మనవాళ్ళతో కలసి శనివాడ జాబిలీ హిల్స్ రోడ్ నెంబర్-1, అగనంపూడిలో నివసిస్తున్నారు. పది రోజుల క్రితం శ్రీకాకుళం నుంచి వృద్ధురాలు పెద్ద కూతురు కొడుకు ఆమె ఇంటికి వచ్చాడు. ఈ మేరకు ఈ నెల 8వ తేదీ మధ్యాహ్నం 2:30గం.లకి వృద్ధురాలుని ఒక్కదాన్నే ఇంటి వద్ద వుంచి ఆమె కుమార్తెలు గాజువాక మార్కెట్‌కి వెళ్ళారు. అదే అదునుగా భావించి ఎవరో గుర్తు తెలియని దుండగుడు ఆమె ఇంటిలోపలకి ప్రవేశించి, వృద్ధురాలు మెడపై కత్తి పెట్టి, చంపేస్తాను అని భేదిరించి, ఆమె మెడలో వున్న బంగారు గొలుసు, చేతికి వున్న 4 బంగారు గాజులు,1 ఉంగరమ్, చెవిదిద్దులు జత దొంగిలించికొని పరారయ్యారు.తర్వాత వృద్దురాలు కుమార్తె దువ్వాడ పోలీస్ స్టేషన్లో జరిగిన దొంగతనం కోసం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి సీపీ శంఖబ్రత బాగ్చి , క్రైమ్ డీసీపీ లతమధురిల ఆదేశాల మేరకు ఏసిపి ద్వారకా,ఇన్చార్జ్ క్రైమ్స్, ఎ.నరసింహ మూర్తి పర్యవేక్షణలో సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేశారు.దర్యాప్తుబృందం సాంకేతికఆధారాలను విశ్లేషించగా, ఈ దొంగతనం ఇంటిలోపల ప్రణాళికతోనే జరిగినదని తేల్చారు. విచారణలో వృద్ధురాలి పెద్ద మనవడు అరాజల సుమంత్ తన స్నేహితుడుతో కలిసి దొంగతనంకు పథకంరచించి, అమలుచేసినట్లు బయటపడింది.

## నేరం చేసిన తీరు ...

నిందితులు బొత్స సురేశ్, అరాజల సుమంత్అద్దరు మంచి స్నేహితులు, వాళ్ళ ఇద్దరు చెడు అలవాట్లుకి బానిసై, బెట్టింగ్ లలో డబ్బులు పోగొట్టుకొని బాగా అప్పులు చేసినట్లు, ఆ క్రమం లో అప్పుల వాళ్ళ ఒత్తిడి ఎక్కువ అవ్వడంతో, ఏదైనా దొంగతనం చేసి అప్పులు తీర్చి వీలాసాలు చేద్దామనే ఉద్దేశ్యంతో, ఒక పథకం ప్రకారం వృద్ధురాలి పెద్ద మనవడుఅరాజల సుమంత్ ఎవరు లేని సమయం చూసుకొని దొంగతనం చేద్దాం అని నిర్ణయించుకొని అవకాశం కోసం ఎదురు చూసారు.,ఈ నెల 8వ తేదీ ఉదయాన్నే సుమంత్ అతని స్నేహితుడని అగనపూడిపిలిపించి, ఆ రోడ్ లో మూడో ఇల్లు మాదే అని చూపించాడు., అక్కడ నుంచి స్టీల్ ప్లాంట్ వైపు నడుచుకొంటూ వెళ్తుండగా అప్పుడు సుమంత్ సురేష్ తో ఈ రోజు మధ్యానం మా ఇంట్లో వాళ్ళు అందరు గాజువాక వెళ్తారనీ, కనుక అప్పటి వరకు స్టీల్ ప్లాంట్ రోడ్ లో వేచి ఉండమని చెప్పి, సుమంత్ ఇంటికి వెళ్ళిపోయాడు. అప్పుడు సురేష్ స్టీల్ ప్లాంట్ వాకింగ్ గ్రౌండ్ లో వేచి వున్నాడు. సరిగ్గా మధ్యాహం 2: 30 గంటలకు సుమంత్ వాళ్ళ చిన్న పిన్ని లక్ష్మి తిరిగి భిలాయ్ వెళ్ళే క్రమంలో, వాళ్ళ పెద్ద పిన్ని, చిన్న పిన్ని కలసి గాజువాక షాపింగ్ కి వెళ్ళారు.వాళ్ళ పిల్లలు అందరు కాలేజీ కి వెళ్ళిపోయారు. ఆ సమయం లో సుమంత్ సురేష్ కి ఫోన్ చేసి మా అమ్మమ్మ, నేను మాత్రమే ఇంట్లో వున్నామని చెప్పి, సుమంత్ అదే సరైన సమయని భావించి, మా అమ్మమ్మ తో నాకు నిద్ర వస్తుంది అను చెప్పి క్రింద ఇంటి తలుపులు వేసుకొని, మా అమ్మమ్మని పై ఇంటి కి పంపిచేసానని, మా అమ్మమ్మ పై ఇంటి లోపలకి వెళ్ళిపోయింది, కనుక ఇదే అమ్మమ్మ ఒక్కర్తే పైనే వుందని చెప్పాడు. ఒక అర గంట లో పని ముగించాలని సురేష్ తో చెప్పాడు. అంతట అప్పటి వరకు గ్రౌండ్ లో వేచి వుండే సురేష్, వెంటనే వాళ్ళ ఇంటి దగ్గరకి వెళ్లి, ఎవరు చూడకుండా గేటు లోపలకి వెళ్లిగ అప్పుడు క్రింద ఇంటిలో వున్న సుమంత్ పై ఇంటికి వెళ్ళమని సైగ చేశాడు. అనుకున్న ప్రకారం సురేష్ మెట్ల మార్గం ద్వార పైకి వెళ్లి, చుట్టుపక్కల గమనించి పై ఇంటిలోకి వెళ్లి హాల్ లో సుమంత్ వాళ్ళ అమ్మమ్మ దివాన్ సెట్ పై కూర్చొని ఉండడం చూసి, అప్పుడే వెంటనే తలుపు గడియ పెట్టి, పథకం ప్రకారం తనతో పాటు తెచ్చుకున్న చిన్న చాకుని తీసి వృద్ధురాలి మెడ పై కత్తి పెట్టి భేదిరించాడు. ఆమె మెడలో వున్నా బంగారు గొలుసు, చేతికి వున్నా నాలుగు గాజులు, ఒక ఉంగరం, చెవిదిద్దులు ని బలవంతగా తీసుకొని, అక్కడ నుంచి పారిపోయాడు. తర్వాత సౌత్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ , సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వారిని కనిపెట్టి వారివెంట పడడంతో తప్పించుకునే ప్రయత్నంలో చోరి సొత్తుతో పరారి అయ్యే క్రమంలో నిందితులను పోలీసులు వల పన్ని పట్టుకున్నారు.నేరస్తుల నుండి 4 బంగారు గాజులు,బంగారు ఉంగరం,చెవి దిద్దులు జత, బంగారు గొలుసు ,రూ. 2 వేలు నగదు, ఒక చాకు స్వాధీనం చేసుకొన్నారు.

## యువత తప్పుదారులు పెట్టొద్దు : ఏసిపి నరసింహామూర్తి

ఆన్లైన్ లో ట్రేడింగ్, బెట్టింగ్‌లకి పాల్పడి, సులువుగా డబ్బులు సంపాదించాలి అనే ఆకర్షణలతో చాలా మంది యువత తప్పుదారులు పడుతున్నారనీ, ఏసిపి నరసింహామూర్తి అన్నారు.అలా చేయడం ద్వారా వారి కుటుంబాలని, వారి జీవితాన్ని నాశనంచేస్తాయన్నారు. తల్లితండ్రులు వారి పిల్లలపై ఎల్లప్పుడు ఏమి చేస్తున్నారో గమనిస్తూ వుండాలన్నారు. తప్పు దారిలో వెళ్ళకుండా జాగ్రత్తపడాలన్నారు. వృద్ధులు, మహిళలు ఇంట్లో పంటరిగా వున్నప్పుడు లోపలినుంచి గడియపెట్టుకొని జాగ్రత్తపడాలన్నారు. సి.సి. కెమెరాలు తప్పకుండ మీ ఇంటికి, ముఖ్యమైన జంక్షన్లలో అమర్చుకోవాలన్నారు.

# రోగుల సేవలో కోడేరు ఆరోగ్య కేంద్రం

**చింతూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

చింతూరు మండలం ఏజీ కోడేరులో ఉన్న ఆరోగ్య కేంద్రం ద్వారా రోగులకు విస్తృతమైన వైద్య సేవలు లభిస్తున్నాయి. కానీ ఆరోగ్య కేంద్రానికి చేరుకోవడానికి సరైన దారి లేక అందులో పని చేసే సిబ్బందితో పాటు రోగులు కూడా అవస్థలు పడుతున్నారు. వర్షం వస్తే బురద నీళ్లు నిలబడటంతో ఆసుపత్రిలోకి రోడ్డు మీద నుంచి వెళ్ళటం కోసం ఇటుకలు, రాళ్లు గడ్డిలో వేసి వాటి పైనుంచి ప్రజలు దాటడం గమనార్హం. ముగ్గురు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారుల దృష్టికి ఆ చిన్న సమస్య తీసుకొని వెళ్ళిన సమస్య పరిష్కారం చేయలేదని అక్కడికి వెళ్ళిన ప్రభాతవార్తతో గ్రామ ప్రజలు తెలిపారు. కేవలం ఐదు నుంచి పదివేల రూపాయలు వెచ్చిస్తే ఆ సమస్యను సులువుగా పరిష్కరించవచ్చు కానీ ఆ దిశగా ఏ అధికారి కూడా ప్రయత్నం చేయకపోవడం గమనార్హం. ఆరోగ్య కేంద్రం ముందు గడ్డి పెరిగిపోయి మురుగునీరు ఆగిన దృశ్యాన్ని ఫోటోలో చూడవచ్చు. అధికారులు స్పందించాలని కోరుతూ ప్రభాతవార్త ఈ చిరు కథను.

# వీఎంఆర్డీఏ సెంట్రల్ పార్క్‌లో..

**విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

వీఎంఆర్డీఏ సెంట్రల్ పార్క్‌లో నూతనంగా సుమారు 2 ఎకరాల స్థలంలో రూ.3.5 కోట్లతో నిర్మించనున్న యువగళం యాంటి డ్రగ్ గ్లో థీమ్ పార్క్ ను వర్చువల్ విధానంలో కేంద్ర పౌర విమానయక శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. శనివారం ఉదయం వీఎంఆర్డీఏ సమావేశమందిరంలో జరిగిన కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్, మెట్రోపాలిటన్ కమిషనర్ కెఎస్ విశ్వనాధన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే మొదటిసారిగా డ్రగ్స్ వలన కలిగే అనర్ధాలను తెలియజేయటంతో పాటు యువత లో చైతన్యం కలిగించేలా ఈ యాంటీ డ్రగ్ పార్క్ ను అందుబాటులోకి తీసుకొనివస్తున్నామన్నారు. యువగళం పాదయాత్ర సమయంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యక్షంగా చూసిన పలు సంఘటనల కారణంగా ఆయన 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న ఆలోచన ను ప్రేరణగా తీసుకొని, విశాఖ సెంట్రల్ పార్క్ ఆవరణలో ఈ యువగళం యాంటీ డ్రగ్ గ్లో థీమ్ పార్క్ ను ఏర్పాటు చేసామన్నారు. కేంద్ర పౌర విమానయక శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, యువ శక్తి అత్యంత ముఖ్యమైన వనరులని, అలాంటి యువత పెడత్రోవ పట్టకుండా ఇటువంటి వినూత్నమైన ఆలోచనతో వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో ఒక పార్క్‌ను నిర్మించటం విశాఖకే ఓ మనోహరంగా నిలుస్తుందన్నారు.

ప్రపంచ స్థాయి పార్కును నెలకొల్పేందుకు ప్రేరణ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలు కార్యరూపం లోకి తీసుకువస్తున్న వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్‌కి, అధికారులకు అభినందనలు తెలిపారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అనుకున్న సమయంలో పార్క్ నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఈ పార్క్ నిర్మాణంలో ప్రజలు, యువత సలహాలు తీసుకొని, ముం దుకు వెళ్దామని పేర్కొన్నారు. కాగా.. భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తయ్యే సమయానికి జాతీయ రహదారికి అనుసంధానించే విధంగా బృహత్ ప్రణాళిక రహదారులు నిర్మాణం చేపట్టి, పూర్తి చేసేలా చర్యలు చేపడు తున్న వీఎంఆర్డీఏకి కృతజ్ఞతలు తెలిపారు. డ్రగ్స్ రహిత విశాఖగా తనవంతు గా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ని ప్రత్యేకంగా ప్రశంసించారు. దక్షిణ నియోజక˘వర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, విశాఖలో ఈ తరహా పార్క్ నిర్మాణం అవసరమని, యువతిని సన్మార్గంలో నడిపించేలా పార్క్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్, జాయింట్ కమిషనర్ కె రమేశ్, కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, ముఖ్య ప్రణాళిక అధికారి శిల్ప, డి ఎఫ్ ఒ సుజాత శివాని పాల్గొన్నారు.

# విదేశీ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలి

**విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రతా బాగ్చి అన్నారు. శనివారం ఏయూ పాలకమండలి సమావేశం మందిరంలో నిర్వహించిన శతాబ్ది ఉత్సవాల నిర్వహణ సలహా కమిటీ సమావేశంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విదేశాల్లో పనిచేసి ఆచార్యులను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఆహ్వానించాలని, వారితో ప్రత్యేక ప్రసంగాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని, కరికలంలో అవసరమైన మార్పులు చేయాలని చెప్పారు. ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగం సాదించే విధంగా ఏయూ విద్యార్థులు సన్నద్ధం చేయాలని సూచించారు. పూర్వ విద్యార్థుల సహకారం స్వీకరిస్తూ శతాబ్ది సంవత్సరంలో విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో ఆధునిక రించడం, అభివృద్ధి చేయడం లక్ష్యంగా నిర్దేశించుకోవాలని సూచించారు. అదేవిధంగా రీసెర్చ్ రంగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పరిశోధనలు జరిపి విదంగా ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. శతాబ్ది ఉత్సవాల సమయంలో నూతన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, సవాళ్లు అధిగమిస్తూ ముందుకు సాగాలని సభ్యులకు సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ ఆచార్య టి.పి రాజశేఖర్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను సభ్యులకు వివరించారు. క్లస్టర్ విభాగాలుగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను త్వరలో విడుదల చేస్తామని చెప్పారు. ప్రత్యేకంగా శతాబ్ది ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని పైలాన్ నిర్మాణం, క్రీడా కార్యక్రమాలు, కల్చరల్ ఫెస్ట్, విదేశీ విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న సెంటినరీ పీహెచ్డీ పోస్టుడాక్ స్కాలర్షిప్ ను పథకాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విదేశాల్లో సైతం పూర్వ విద్యార్థులతో కలిసి శతాబ్ది కార్యక్రమాలు నిర్వహించే విదంగా ప్రణాళిక చెయ్యాలని సూచించారు. బోధన, బోధనేతర సిబ్బంది సహకారంతో ఒక ప్రత్యేక భవనం నిర్మించే విధంగా నిధులు సమీకరించాలని పూర్వ ఉపకులపతి ఆచార్య బీలా సత్యనారాయణ సూచించారు. విశ్వవిద్యాలయంలో నెట్ జీరో వేస్ట్ మేనేజ్మెంట్ వ్యవస్థను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని వ్యర్థాల నుంచి ఇంధన ఉత్పత్తి చేసే దిశగా కృషి చేయాలని ఐఐపీఈ పూర్వ సంచాలకులు ఆచార్య వి ఎస్ ఆర్ కె ప్రసాద్ సూచించారు. కార్యక్రమంలో ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ కె.వి.వి రావు, ఉపాధ్యక్షులు డాక్టర్ కుమార్ రాజా ఇంజనీరింగ్ కళాశాల పూర్వ ప్రిన్సిపల్ ఆచార్య పి.ఎస్ అవధాని తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ క్రీడాకారులు తమ ప్రతిభను..

**విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

ఈనెల 26న పోలీస్ బేరక్స్ గ్రౌండ్స్ లో వెటరన్ అథ్లెటిక్స్ అసోసిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'విశాఖపట్నం డిస్ట్రిక్ట్ వెటరన్ అథ్లెటికక్స్ ఛాంపియన్షిప్-2025" పోటీలను "వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖపట్నం" నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శివాజిపాలెంలోని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కార్యాలయంలో శనివారం గోడ పత్రిక ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ట్రస్ట్' చైర్మన్ డాక్టర్ కమల్ బయిద్, వావ్ అధ్యక్షులు డాక్టర్ మంగ వరప్రసాద్, పీఆర్ఓ చింతలపాటి వంశీ కృష్ణ వర్మ ,కోశాధికారి ఎం. రామారావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులే కాకుండా 30 సం.రాల వయసు దాటిన ఔత్సాహిక క్రీడాకారులెవరైనా ఈ జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని, పతకాలు సాధించి రాష్ట్ర, జాతీయ, అంతరా జ్తీయ స్థాయికి ఎదిగి విశాఖకీర్తి ప్రతిష్టలు విశ్వ వ్యాప్తంగా చాటాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ట్రస్ట్ చైర్మన్, వావ్ చీఫ్ పేటర్న్ డా. కమల్ బయిద్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభా క్రీడాకారులను ఆదుకోడానికి ప్రత్యేక క్రీడానిధిని ఏర్పాటు చేస్తూ వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ట్రస్ట్ ' స్థాపించామన్నారు. వావ్ అసోసియేషన్ అధ్యక్షులు డా. మంగ వరప్రసాద్ ప్రసంగిస్తూ 5 కి.మీ.వాకింగ్, 100, 200, 400, 800, 1500, 5000 మీటర్ల పరుగు పందెం, ట్రిపుల్ జంప్ , లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్క్ త్రో, జావెలిన్ త్రో, హేమర్ త్రో తదితర పోటీలను నిర్వహిస్తామన్నారు. 30-34 వయసు నుండి ఆ పైబడి వయస్సు గల స్త్రీ, పురుషులకు వేరు,వేరుగా పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు స్వర్ణ,కాంస్య ,రజిత పతకాలను, పశంసా పత్రాలను అందించి గౌరవిస్తామన్నారు.ఈ పోటీలలో పాల్గొని ప్రథమ, ద్వితీయ స్థానాలు గెలుపొందిన క్రీడాకారులను డిసెంబర్ 13,14 తేదీలలో గుంటూరులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారంతా పోలీస్ బేరక్స్ గ్రౌండ్ లో ఈనెల 26వ తేదీ నాటి ఉదయం 6గం.లకే చేరుకోవాలని, ఈ నెల 20వ తేదీ లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, క్రీడాకారులందరికీ మంచి నీరు, అల్పాహారం, భోజనాది ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. వివరములు కొరకు 9701347311, 8309157522 ఫోన్ నెంబర్స్‌ను సంప్రదించ వలసినదిగా కోరారు.

# అరకు పోలీస్ స్టేషన్‌ను..

**అరకులోయ, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

అరకులోయ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను శనివారం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దర్ వార్షిక తనిఖీ చేశారు. సందర్శనలో భాగంగా స్టేషన్ రికార్డులను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పాత కేసుల వివరాలతో పాటు గంజాయి నిర్మూలనలో చేపడుతున్న చర్యలపై ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. అరకు సర్కిల్ పరిధిలో నమోదవుతున్న నేరాల సంఖ్యపై ఆరా తీశారు. అదేవిధంగా అరకు సర్కిల్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి, అరకు సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు, డుంబ్రిగుడ సబ్ ఇన్స్పెక్టర్ పాపి నాయుడు పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అరకు పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నిర్మాణమవుతున్న నూతన భవన నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ అరకు సర్కిల్ స్టేషన్ పరిధిలో ఉన్న పాత కేసులను పరిశీలించి దర్యాప్తును ముమ్మరం చేసి పరిష్కరించాలని, గంజాయి రవాణా, సాగుపై గట్టి మెగా పెట్టాలని, వచ్చే పర్యాటక సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని పార్కింగ్ సమస్య తలెత్తకుండా చూడాలని, పర్యాటక ముసుగులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి షహబద్ అహ్మద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి పాల్గొన్నారు.

# విఎంఆర్డిఏ ఆధ్వర్యంలో

**అనకాపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

విఎంఆర్డిఏ ఆధ్వర్యంలో అనకాపల్లి పట్టణం స్థానిక కొత్తూరు కూడలి సమీపంలో సిటీ లెవల్ పార్క్‌కు శనివారం శంకుస్థాపన జరిగింది. అనకాపల్లి ఎంపి సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, విఎంఆర్ డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, విశాఖపట్నం మెట్రోపాలిటన్ కమిషనర్ కెఎస్ విశ్వనాధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ మొత్తం 5.68 ఎకరాల విస్తీర్ణంలో, అనకాపల్లి, సమీప గ్రామాల ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, ఆధునిక వసతులు, పచ్చదనం పెంపు మరియు అందమైన ప్రకృతి వాతావరణంలో పార్క్ నిర్మాణానికి రూపకల్పన చేయబడిందని అన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి మొత్తం ఖర్చు 4.5 కోట్లు అవుతుందని తెలిపారు. సైట్ లెవెలింగ్, కాంపౌండ్ వాల్, ప్రవేశ ద్వారం, టికెట్ కౌంటర్ మరియు వాచ్‌మన్ గది నిర్మాణం కొరకు 1.45 కోట్లు వెచ్చించడం జరుగుతుందని అన్నారు. శౌచాలయాలు, అంతర్గత నడక మార్గాలు, నీటి సరఫరా పంపిణీ, బోర్లు కోసం 1.60 కోట్లు, యువతకు వ్యాయామం పరికరాలు, పిల్లల కోసం ఆటపరికరాలు, ఓపెన్ జిమ్ పరికరాలు నిమిత్తము రూ 45 లక్షలు వెచ్చిస్తామని తెలిపారు. కోటి రూపాయల ఖర్చుతో ఆధునిక లైటింగ్, సురక్షితమైన విద్యుత్ వ్యవస్థ మరియు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె.రమేశ్, సిఈ వినయ్ కుమార్, ఎస్ ఈ భవానీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కోటి సంతకాల..

**విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల 'ప్రజా ఉద్యమం' పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా పార్టీ కార్యాలయంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈరోజు ప్రారంభించింది. ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడేందుకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించాలనే కుట్రలను అడ్డుకునేందుకు ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా జోరుగా కొనసాగనుంది. సంతకాల సేకరణలో మేధావి వర్గాలు, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజలు పాల్గొనాలి.

**ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రజల సొత్తు వాటి ప్రైవేటీకరణను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోం..**
**ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కి సూటిప్రశ్న...**

బీజేపీ నుండి ఆంధ్రప్రదేశ్‌లో మీరు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నారు గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి అధికారంలో ఉంది అనేక రాష్ట్రంలో బిజెపి అధికారం ఉంది బిజెపి అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో అయినా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పిందా... మరి ఎందుకు ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పుతున్నారు ఆంధ్రప్రదేశ్ అంటే మీకు అంత చిన్న చూపా... ఆంధ్ర ప్రదేశ్‌లో తురకపాలెంలో అతిసార సంభవించింది... కురుపాంలో గిరిజన బాలబాలికల హాస్టల్ లో సుమారు వందమంది ఆడపిల్లలకు ఆరోగ్యం బాగోలేకపోతే సరైన వైద్యం అందించలేక ఇద్దరు బాలికలు మరణించారు. అక్కడ సరైన వైద్య సదుపాయం లేక వారిని విశాఖ తీసుకొచ్చి వైద్యం అందిస్తున్నారు. అదే జగన్ పార్వతీపురం విజయనగరం జిల్లాల్లో ప్రారంభించిన మెడికల్ కాలేజీలు మీరు పూర్తి చేస్తే వారికి అక్కడే దగ్గరలో మెరుగైన వైద్యం అందేది కదా అని సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సాడి పద్మారెడ్డి, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, కె.వి.యన్ శశికళ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, ఎస్.ఇ.సి మెంబర్ పీలా వెంకటలక్ష్మి,వాలంటరీ విభాగం జోనల్ ప్రెసిడెంట్ యం.సునీల్ కుమార్, జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు నీలి రవి, కర్రి రామారెడ్డి, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, బొడ్డేటి కిరణ్, బలిరెడ్డి గోవింద్, కె.సుకుమార్, మాజీ కార్పొరేటర్ దల్లి రామకృష్ణ రెడ్డి, నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు రాఘవులు, పి.అప్పారావు మాస్టర్, షేఖ్ బాబ్జి,నీలాపు ఈశ్వరవు, హరిపట్నాయక్, మువ్వల సంతోష్, హరికృష్ణ, బిలాల్, బి.సతీష్, లక్ష్మణ్, బాధ శ్రీను, కొట్యాడ సూర్య, జిల్లా కమిటీ నాయకులు బోగవల్లి గోవింద్, ఎర్రంశెట్టి శ్రీను, నూకరాజు, పద్మా శేఖర్, గాలి ప్రసాద్, కె.చిన్న, మహాదాస్య గోపి, రవి, అమ్మాజీ, సీతయ్య రెడ్డి, అప్పల రెడ్డి, సాయి, రిషికేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుమారు రూ. 2.8 కోట్లతో పలు అభివృద్ధి పనులకు పనులకు నగర మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం అక్టోబర్ 11, ప్రభాతవార్త**

ప్రతి వార్డును అభివృద్ధి పరచడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, వార్డ్ కార్పొరేటర్ సారిపల్లి గోవింద తో కలిసి 3వ జోన్ 25 వార్డు పరిధిలోని శాంతిపురం ,మధురానగర్ ,రాజేంద్రనగర్, తదితర ప్రాంతాలలో తారు రోడ్డు, సిసి రోడ్డు ,సీసీ కాలువలు ,సిసి కల్వర్టుల నిర్మాణానికి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధికి ఎన్నో ప్రణాళికలు తయారు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా 3 వ జోన్ 25 వ వార్డు లో తారురోడ్లు, కాలువలు, కల్వర్టు ల నిర్మాణానికి జీవీఎంసీ నిధులతో అభివృద్ధి చేసేందుకు శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేశామన్నారు. విశాఖ నగరంలో గల అన్ని వార్డులలో ప్రజలకు అవసరమగు మౌలిక సౌకర్యాలు , రోడ్లు , కాలువలు తడితర అభివృద్ధి పనులకు జీవీఎంసీ ప్రణాళికలను చేపడుతుందని మేయర్ తెలిపారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని, వార్డును అభివృద్ధితోపాటు సంక్షేమం లో ముందు ఉంచేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. వార్డు సమస్యలను నిత్యం కార్పొరేటర్ తో చర్చించి ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్ , డాక్టర్ దీపిక, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భాగస్వామ్య సదస్సుకు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దండి..

**అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి : నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం అక్టోబర్ 11, ప్రభాతవార్త**

విశాఖ వేదికగా జరుగనున్న భాగ స్వామ్య సదస్సు కు విశాఖ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన 3, 5 జోన్ల పరిధిలోని నేషనల్ హైవే, తాటిచెట్లపాలెం, న్యూ కాలనీ రోడ్డు,తెలుగు తల్లి ఫ్లైఓవర్ వంతెన, సంపత్ వినాయక టెంపుల్ రోడ్డు సిరిపురం జంక్షన్ పార్కు హోటల్ జంక్షన్ తదితర ప్రాంతాల్లో రోడ్లను, ఫుట్ పాత్లు,అభివృద్ధి పరుస్తున్న కూడళ్లను జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో మేయర్ ముందుగా భాగస్వామి సదస్సుకు ఎంతో కాలం లేదని నగరంలో అభివృద్ధి పరుస్తున్న రోడ్లు ,ఫుట్పాతులు, కాలువల పనులు, మరమత్తు పనులను, అందంగా తీర్చిదిద్దుతున్న పెయింటింగు ,లైటింగు ,మొక్కల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజు కు మేయర్ ఆదేశించారు. న్యూ కాలనీ రోడ్లో అభివృద్ధి పరుస్తున్న సెంటర్ మీడియను పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని. తెలుగు తల్లి ఫ్లైఓవర్ వంతెనపై ఉన్న హ్యాంగింగ్ మొక్కలను పూర్తిస్థాయిలో అందమైనవి ఏర్పాటు చేయాలని, సంపత్ వినాయక టెంపుల్ రోడ్డులో రెండువైపులా ఉన్న మొక్కలను మరింత అభివృద్ధి పరచాలని, ద్రోణ రాజు సర్కిల్ , సిరిపురం సి ఆర్ ఆర్ రెడ్డి ఐలాండ్ పనులు త్వరగా పూర్తిచేయాలని, సిరిపురం జంక్షన్ ఐలాండ్ చుట్టూ ఎస్ ఎస్ రైలు ఏర్పాటు , పార్కు హోటల్ జంక్షన్ వద్ద ఫుట్పాత్లు , కర్బ్ పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, అలాగే ఏర్పాటు చేస్తున్న ఫౌంటైన్ పనుల వివరాలను అడిగి తెలుసుకుని మేయర్ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలను చేశారు. ఐలాండ్ లో ఉన్న పూల మొక్కలను సున్నితంగా కత్తిరించాలని స్వయంగా మేయర్ మొక్కలను కత్తిరించి ఉద్యానవన విభాగం వారికి సూచించారు. నగరంలో సెంటర్ మీడియన్ లలో, ఐలాండ్లలో పెంచుతున్న మొక్కలకు నిత్యం సమృద్ధిగా నీటి సరఫరా జరిపి మొక్కలను అందంగా అభివృద్ధి పరచాలని , ఏపీ గ్రీన్ కార్పొరేషన్ అధికారులు జివిఎంసి ఉద్యానవన విభాగం అధికారులు సంయుక్త కార్యాచరణతో రోడ్డుపై పురుపాత్రులపై ఐలాండ్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను చేపట్టాలని మేయర్ వారికి ఆదేశించారు. డిడిహెచ్ ఎం.దామోదర్ రావు, కార్య నిర్వాహక ఇంజనీర్లు గంగాధర్ ,శాంతిరాజ్ , డీఇఇలు, ఎఇలు,వార్డ్ ఎమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# చిలకపేటలో ఘనంగా దుర్గాదేవి మహోత్సవాలు



**విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

చిలకపేట యూత్ బాయ్స్ ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవంలో భాగంగా 39వ వార్డు, చిలకపేటలో దుర్గాదేవి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ మహోత్సవాల సందర్భంగా శనివారం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నదాన కార్యక్రమాన్ని విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకురాలు, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం, టీడీపీ నాయకులు దాణేష్, జనసేన నాయకులు శ్రావణ్, అసోసియేషన్ నాయకులు ఆది, చంటి, ధన తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథన్‌కు ఘన సత్కారం

**విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదలీలలో భాగంగా రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధ శాఖకు డైరెక్టర్, సాధారణ పరిపాలన శాఖ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రెటరీగా బదలీపై వెళ్తున్న వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ ని చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్, ఇంచార్జీ కమిషనర్ హరేందిర ప్రసాద్, అధికారులు, సిబ్బంది శనివారం ఘనంగా సత్కరించారు. చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ, తాను బాధ్యతలను చేపట్టిన నుంచి ఇప్పటి వరకు సమన్వయంతో ఇద్దరం కలసి పనిచేసి సంస్థను ముందుకు తీసుకొని వెళ్లేందుకు అనేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించామన్నారు. కొన్ని కార్యరూపం దాల్చాయి.. మరికొన్ని కార్యరూపం దాల్చే సమయంలో ఈ బదలీ జరిగిందన్నారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, విశ్వనాథన్ చేపట్టిన పలు కార్యక్రమాల్లో ముఖ్యముగా బృహత్తర ప్రణాళిక రహదారుల నిర్మాణం ఆచరణలోకి తీసుకొని రావడం, గొలుసు కట్టు చెరువుల పునరుద్ధరణ వంటివి చాలా గొప్పవని, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొంటూ నగరాభివృద్ధికి ఎంతో కృషి చేసారన్నారు. ఆయన బదలీ విశాఖ నగరానికి గొప్ప నష్టమని అన్నారు. తదుపరి విశ్వనాథన్, మాట్లాడుతూ విశాఖలో పనిచేయ డం ఒక గొప్ప అనుభూతి అని, చిరుద్యోగి నుంచి ఉన్నత ఉద్యోగి వరకు అందరి సహకారంతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం ఆనందకరమన్నారు. జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్టేట్ అధికారి దయానిధి, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్ మధుసూదన రావు, ముఖ్య ప్రణాళిక అధికారిని శిల్ప, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిథిలాపురి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి ఉత్సవం



మధురవాడ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరములు అయిన సందర్భంగా మధురవాడ మిధిలాపురి శాఖ ఆధ్వర్యంలో శత జయంతి ఉత్సవం శనివారం ఈరోజు ఎం.వి.పి లా కాలేజీలో ఉదయం 7 గంటల నుండి 8:30 గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్.ఎస్.ఎస్ సర్ కార్యవాహ (ఆర్.ఎస్.ఎస్ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ) దత్తాత్రేయ హొసబలే ముఖ్యవక్తగా పాల్గొన్నారు. వ్యక్తినిర్మాణం ద్వారా జాతి నిర్మాణం దేశ నిర్మాణం అనే లక్ష్యంతో ప్రారంభించబడి ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1) కుటుంబ ప్రబోధన, 2) సామాజిక సమరసత, 3) పర్యావరణ పరిరక్షణ, 4) స్వదేశీ జీవన విధానం, 5) పౌర విధులు అనే ఐదు అంశాలను తీసుకొని "పంచ పరివర్తన" కార్యక్రమాలను అమలు చేసి దేశాభివృద్ధికి, సమాజాభివృద్ధికి పనిచేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ఆయన తెలియజేశారు. 164 మంది గణవేష్ ధరించి స్వయం సేవకులు వ్యాయామాలు, యోగా ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమానికి అల్వార్ దాస్ విద్యాసంస్థల అధినేత సుంకర రవీంద్ర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ఎస్ఎస్ చేస్తున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని కొనియాడారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఉత్తమ విలువలకు ఆర్ఎస్ఎస్ ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశాఖ మహా నగర సంఘచాలక్ ప్రముఖ న్యాయవాది పి.వి.నారాయణరావు, మధురవాడ నగరసంఘ చాలక్ విళ్ళ చక్రధర్ రావు, ప్రాంత ప్రచారక్ ఆదిత్య, సహ ప్రాంత ప్రచారక్ జనార్ధన్, ప్రాంత సహసేవా ప్రముఖ్ డాక్టర్ తిరుపతి రావు, విశాఖ విభాగ్ ప్రచారక్ వెంకటరమణ, విశాఖ మహానగర్ ప్రచారక్ మురళి పాల్గొన్నారు.

## మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాథరావుకు ఘన నివాళులు



గాజువాక,అక్టోబర్ 11,ప్రభాతవార్త :

మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాథరావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జీవీఎంసీ 68వ వార్డ్ మింది గ్రామంలో గుడివాడ అప్పన్న మెమోరియల్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాథరావు 70వ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గురునాథరావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మంత్రి గా,ప్రజా ప్రతినిధి గా అయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం 150 మంది పేదలకు వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేసారు. మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ , గుడివాడ అప్పల రామమూర్తి , వైఎస్సార్సీపీ గాజువాక ఇన్‌ఛార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, దిలీప్, శ్రీధర్రాజు ,కార్పొరేటర్ పి వి సురేష్ ,వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గుడివాడ లతీష్, ఈటి శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెస్సెస్ నూరు వసంతాల వేడుకకు ముస్తాబు



గాజువాక,అక్టోబర్ 11,ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆరెస్సెస్) శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా విశాఖ జిల్లా,గాజువాక సమీపం,శ్రీనగర్ బస్తీ పరిధిలో నూరు వసంతాల వేడుకకు 76 వ వార్డు లోని అమరావతి పార్క్ ముస్తాబవుతోంది. బస్తీ ఇంచార్జి కరణంరెడ్డి నరసింగరావు సారధ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం భాజపా మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు పరిశీలించారు.ఉత్సవాలకు వచ్చే వారికి అన్ని వసతులు కల్పించాలని సూచించారు.ఆదివారం సాయంత్రం జరిగే ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.చిన్మయి మిషన్ స్వామీజీ రఘువీరానంద ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరిలో దేశభక్తి ఉండాలనే ఉద్దేశ్యంతో అన్ని ప్రాంతాల్లోనూ ఈ వేడుకలు జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాటా శ్రీనివాస్,గూటూరు శంకరరావు,నాగేశ్వరరావు,బొత్స దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి మధుకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కేఎన్ఆర్



గాజువాక,అక్టోబర్ 11,ప్రభాతవార్త

విశాఖకు విచ్చేసిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుకర్‌ను గాజువాక బీజేపీ నాయకులు కరణంరెడ్డి నరసింగరావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లామని కేఎన్ఆర్ తెలిపారు. కెఎన్ఆర్‌తో బీజేపీ నాయకులు గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## వ్యక్తి అదృశ్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసుల సమాచారం మేరకు పెద్దింటి వెంకట రామారావు అనే వ్యక్తి భార్య పెద్దింటి సువర్ణాదేవితో కలిసి పెందుర్తిలోని లక్ష్మీనగర్, సుజాతనగర్‌లో నివాసం ఉంటున్నారు.ఈ మేరకు ఈ నెల 6న ఉదయం సుమారు 10 గంటల సమయంలో పెద్దింటి వెంకట రామారావు ఇంటి నుండి బయటకు వెళ్లి, తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో అతని కోసం అన్ని చోట్ల వెతికినా కనపడక పోవడంతో భార్య పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఫోన్ నంబర్ 9440796039, లేదా దర్యాప్తు అధికారి హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ ఫోన్ నంబర్ 8341177148కు తెలియజేయవలసిందిగా పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి సతీష్ కుమార్ కోరారు.

## దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెలగపూడి



ఆరిలోవ, అక్టోబర్ 11, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పెదగదిలి ప్రాంతంలో జనసేన నాయకులు ధూళి రఘు సౌజన్య దంపతులు ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్న నవరాత్రి వేడుకల్లో తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు శనివారం పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు సాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. వార్డు అధ్యక్షులు, గాడి సత్యం, టీడీపీ పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు,జనసేన నాయకులు రావిపల్లి రవితేజ, స్థానిక నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## మానసిక వేదనకు గురై ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త):



మానసిక వేదనకు గురై ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది..పోలీసుల సమాచారం మేరకు సప్ప దివ్యభారతి(33) భర్త మృతి చెందడంతో పిల్లలతో పిఎంపాలెంలోని నూకలమ్మ ఆలయం దగ్గర నివసిస్తున్నారు. ఆమెకు బి.శ్రీను అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. దానిపై, ఆమె అత్త సప్ప నాగమణి వారి సంబంధాన్ని బయటపెట్టారు. దానిపై శ్రీనుతో ఆమెకు కొన్ని వివాదాలు తలెత్తాయి. దాని కారణంగా ఆమె మానసిక వేదనకు గురైంది. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గమనించి మృతురాలి సోదరి గిడితురి పరమేశ్వరికి సమాచారం అందించారు. దీంతో ఆమె పీఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది..ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు మృత దేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు.సిఐ బాలకృష్ణ నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రయాణికులను అప్రమత్తం చేయడమే లక్ష్యంగా రైల్వే ప్రత్యేక క్యాంప్‌లు



గాజువాక,అక్టోబర్ 11,ప్రభాతవార్త :

దువ్వాడ రైల్వేస్టేషన్లో రైల్వే మెజిస్ట్రేట్ జీ.కార్తీక్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంప్ నిర్వహించి వెయ్యి కేసులు పరిష్కరించారు. ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో నమోదు చేసిన 14 వందల కేసుల్లో వెయ్యి కేసులు పరిష్కరించి, రూ.మూడు లక్షల జరిమానా విధించారు. మహిళా, దివ్యాంగుల బోగీల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు, అలారమ్ లాగిన సంఘటనలు. స్టేషన్, బోగీల్లో ఆకతాయిగా వ్యవహరించిన జులాయిలు, ఆవరణం, బోగీల్లో ఆకతాయిగా ప్రవర్తించిన యువకులు, ప్రయాణికులు, ఆవరణలో ఆక్రమణలు చేసిన వ్యక్తులు, నో పార్కింగ్ జోన్లో వాహనాలు పార్కింగ్ చేసిన వాహనదారులపై కేసులు నమోదు చేసి రూ. మూడు లక్షల వసూలు చేసినట్టు దువ్వాడ ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ బుడుమూరు వెంకటరమణ చెప్పారు. ప్రత్యేక క్యాంప్ నిర్వహించడం ద్వారా ప్రయాణికులు అప్రమత్తం చేయడమే లక్ష్యంగా ప్రత్యేక క్యాంప్ నిర్వహించడం జరిగిందని ఆయన చెప్పారు. అనంతరం రైల్వే మెజిస్ట్రేట్ కార్తీక్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ సిబ్బంది. రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## బాసంగి లక్ష్మి కాంతమ్మకి ఘన నివాళి



గాజువాక,అక్టోబర్ 11,ప్రభాతవార్త

మింది పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు గా పనిచేస్తూపదవీవిరమణ చేసి తరువాత తోకాడ గ్రామంలో నివసిస్తున్న బాసంగి లక్ష్మి కాంతమ్మ మరణించిన వార్త తెలిసి వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి ఆమెకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ నాయకులు బలివాడ సత్యారావు గాజువాక సంఘ నాయకులు నాగు మంత్రి వేంకటేశ్వరరావు బాసంగి తిరుపతిరావు కరకవలస గౌరీప్రసాద్ ,లక్ష్మీ కాంతమ్మ కుటుంబ సభ్యులు కె సనత్ కుమార్ కె కిషోర్ అరసాడ సూర్యనారాయణ, బాసంగి శ్రీధర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## ఏపీ బీజేపీ అధ్యక్షులు మాధవ్ దృష్టికు గాజువాక సమస్యలు



గాజువాక,అక్టోబర్ 11,ప్రభాతవార్త :

ఏపీబీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ను గాజువాక బీజేపీ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగ రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెల్లామని చెప్పారు. దీనిపై రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సానుకూలంగా స్పందించారని అన్నారు. త్వరలో గాజువాకలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా దుర్గమ్మ అనుపోత్సవం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్

ఆరిలోవ, అక్టోబర్ 11, ప్రభాతవార్త



విజయదశమి పురస్కరించుకొని స్థానిక 12వ వార్డు పెదగదిలి లో ధూళి రఘు సౌజన్య దంపతులు ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్న నవరాత్రులు మహోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరయ్యారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు సాల్వాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మ వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గత పది రోజులు పాటు మండపంలో కొలువుదీరి పూజలు అందుకున్న దుర్గామాతను శనివారం ఘనంగా నిమజ్జనం చేశారు. అమ్మవారి ఊరేగింపులో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, మేళతాళాల ధ్వనులతో దుర్గమ్మను భక్తిశ్రద్ధల తో కనుల పండుగగా ఊరేగించి ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపు తిలగించేందుకు వచ్చిన భక్తులతో పెదగదిలి ప్రాంతమంతా కిటకిటలాడింది. మేళ తాళాలతో నేల వేషాలతో ఊరేగింపు సాగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇటు ఉత్సవ కమిటీ నిర్వాహకులు అటు పోలీసులు చర్యలు చేపట్టడంతో అమ్మవారి అనుపోత్సవం సజావుగా సాగింది.

## కేన్సర్ తో మరణించిన సావిత్రి కుటుంబాన్ని పరామర్శించిన పోతు సత్యనారాయణ



విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఇటీవల జీర్ణశయం కేన్సర్‌తో మరణించిన 26వ వార్డు రామక్రిష్ణా నగర్, రజక వీధికి చెందిన ఎల్డాటి సురేష్ భార్య సావిత్రి కుటుంబానికి స్థానిక నాయకుడు పోతు సత్యనారయణ పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి 5వేల నగదు, 5వేల నిత్యావసర సరుకుల కూపన్ అందజేయడం జరిగింది. స్థానిక పెద్దలు రామదుర్గా రజక సేవా సంఘం పెద్దలు చిన్నా, ఈశ్వరరావు, సూరిబాబు, మహిళలు పాల్గొన్నారు.

## ఎయిర్ బస్ సంస్థలో ఉద్యోగానికి విశాఖ వాసి ఎంపిక



విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎయిర్ బస్ సంస్థలో విశాఖపట్నం కైలాసపురం కస్తూరినగర్ కు చెందిన బయ్యపు కృష్ణ తేజ జావా డెవలపర్‌గా మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించారు. ఈ సంస్థలో రాతపరీక్ష తరువాత నాలుగు విడతలుగా నిర్వహించిన మౌఖిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచి సంవత్సరానికి రూ.22 లక్షలు ప్యాకేజీకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ తేజ తండ్రి బయ్యపు అప్పారావు ఆనందం వ్యక్తం చేశారు. సిద్ధాంతిగా పేరొందిన అప్పారావు తన తనయుని ఉన్నత విద్య కోసం ఎంతో తపన పడినట్టు తెలిపారు. అకుంఠిత దీక్ష, పట్టుదలతో ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించడం వల్లనే విజయం సాధ్యపడిందని ఆయన పేర్కొన్నారు.

## నగరంలో మొదటిసారి మెరిపించిన గ్లో అప్ గాల



విశాఖపట్నం, అక్టోబర్ 11 ప్రభాతవార్త

నగరం లో తొలిసారి నిర్వహించిన మేకప్ అవార్డ్స్ మెగా మోడలింగ్ ఈవెంట్, మిరిమిట్లు గోలిపే విధంగా ఆహుతులను అల్లరించింది. ఆంధ్ర రాష్ట్ర నాలు మూలల నుండి విచ్చేసిన 30 మంది మోడల్స్ రాంప్ పై ఇండియన్ బ్రైడ్స్, లేహెంగాస్, వెస్ట్రన్ గౌన్స్, మరియు వన్ మినిట్ సారీస్‌లో మెరుపుతీగలలా నడిచారు. ఈరోజుల్లో మేక్ అప్ ఒక్క ఆవశ్యకత తెలిచేస్తూ, విశాఖ బ్రాండ్ ఇమేజ్‌ను మరింతగా పెంచేయి విధంగా ఈ కార్యక్రమం వీరు మామా ఆధ్వర్యంలో నిర్వహించామని సౌమ్య తెలిపారు. మహిళా సాధికారంతే ధ్యేయంగా ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేపట్టే విధంగా సిరి మేక్ ఓవర్స్ ప్రణాళిక రూపొందించిందని. నవంబర్‌లో లేడీస్ పిక్నిక్ సైతం చేస్తున్నట్లు వీరు మామా తెలిపారు. కార్యక్రమానికి న్యాయ నిర్నేతలుగా మిస్ ఇండియా యూనివర్స్ హేమ లతా రెడ్డి, మిస్ ఒడిశా సుప్రియ, మిస్ ఆంధ్ర సరిత, అంతర్జాతీయ మోడల్ కోచ్ రోహిత్ సువ్వాడ వ్యవహారించారు. నైరా గోల్డ్ మెరిపించిన గ్లో అప్ గాల సిరి మేక్ ఓవర్స్ ఆధ్వర్యంలో గ్లో అప్ గాల పేరిట విశాఖ లో తొలిసారి నిర్వహించిన మేకప్ అవార్డ్స్ మరియు మెగా మోడలింగ్ ఈవెంట్, మిరిమిట్లు గోలిపే విధంగా ఆహుతులను అల్లరించింది.

## సంతోష్ నగర్‌లో మహా అన్నదానం

విశాఖపట్నం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తాటిచెట్ల పాలెం దరి సంతోష్‌నగర్ ఎస్ఆర్‌జేవైఏ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపం వద్ద మహాఅన్నదానం కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా విందుభోజన ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఐస్‌తో తొమ్మిది అమ్మవారి ప్రతిమలు ఏర్పాటు చేసి మహా దీపారాధన చేయునున్నారు. సోమవారం నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహింస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు శివ, సురేంద్ర గణేష్ నాగూర్ రవి, సూర్య, పండు, సారధి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## అనంతపద్మనాభస్వామి పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలి

పద్మనాభం, అక్టోబరు 11,ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో వేంచేసి యున్న అనంత పద్మనాభ స్వామి పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలని నూతనంగా ఇనచార్జి కార్య నిర్వాహక అధికారిగా శనివారం పదవీ బాధ్యతలు చేపట్టిన పి.ఎల్.ఎన్ రాజు కోరారు. ఈ మేరకు అనంతుని కొండ దిగువన ఉన్న కుంతీమాధవస్వామి ఆలయంలో ఉత్సవాల నిర్వాహణపై ఉత్సవకమిటీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆలయ హిందూధర్మ సాంప్రదాయాలను అనుసరించి వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఈనెల 16 నుండి 19 వరకు ఈ పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన అన్నారు. ఈ ఉత్సవాలకు ప్రజలు సహాయం అందించాలని కోరారు. ఈ ఉత్సవాలను కుంతీమాధవస్వామి ఆలయంలో నిర్వహిస్తారని అన్నారు. ఎంపీపీ కె.రాంబాబు, నాయకులు బి.సత్యనారాయణ, ఎర్రినాయుడు కె.సత్యనారాయణ, పద్దు, బి.సన్యాసినాయుడు, ఆర్ రవికుమార్, నాగు,అప్పలరాజు, మహెష,రాము రమణ, పాల్గొన్నారు.

## క్రీడా గాయాల చికిత్సలో మెడి కవర్ ముందడుగు

### విజయవంతంగా బయో సపోర్టెడ్ శస్త్ర చికిత్స

ఆరిలోవ, అక్టోబర్ 11, ప్రభాతవార్త



క్రీడా గాయాల చికిత్సలో ఒక కీలక ముందడుగుగా మెడికేర్ హాస్పిటల్ నిలిచింది. దక్షిణ భారతదేశం లోనే మొట్టమొదటి అత్యాధునిక ఏసీఎల్ (యంటిరియల్ క్రూసీయేట్ లెగ్మెంట్) పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించింది. మెడికవర్ సీనియర్ ఆర్తోస్కోపిక్ నిపుణుడు, ఆర్థోపెటిక్ సర్జన్ డాక్టర్ శ్రీధర్ గంగవరపు నేతృత్వంలో వైద్య బృందం ఈ ఆరుదైన శస్త్ర చికిత్సను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ గంగవరపు మాట్లాడుతూ 23 ఏళ్ల యువ క్రీడాకారుడికి ఏడాదికాలంగా తీవ్రమైన మోకాళ్ళ నొప్పి, కీలు అస్థిరతతో బాధపడడంతో ఎం ఆర్ ఐ స్కానింగ్ లో అతనికి పూర్తిస్థాయి ఏసీఎల్ చిరిగిపోవడం మెనిస్కాస్ గాయం కీలు అస్థిరతకు దారి తీసే లూజ్ లిగ్మెంట్స్ ఉన్నట్లు నిర్ధారించామ న్నారు. దీనిపై క్లిష్టమైన పరిస్థితిలో రోగి వేగంగా కోల్పోవడానికి సెగ్మెంట్ బలంగా పెరగడానికి డాక్టర్ శ్రీధర్ బృందం ప్రత్యేకంగా బయో సపోర్ట్ మెటీరియల్ ఉపయోగించి శరీరంలోకి సహజ కణజాలంతో కలిసిపోయి సెగ్మెంట్లో మరింత వేగంగా బలంగా నయం చేయడంలో సహాయపడుతుందని తెలిపారు. అలాగే గాయపడ్డ మెనిస్కాస్ లో కూడా మరమ్మత్తు చేయడంతో రోగి మోకాళ్ళకు కదలిక సాఫీగా మారిందన్నారు. శస్త్ర చికిత్స అనంతరం పరిణామాలు సంతృప్తికరంగా ఉన్నాయని, రోగికి ఫిజియోథెరపీని ప్రారంభించామని వైద్యులు తెలిపారు. ఈ ఆధునిక చికిత్స విధానం ద్వారా కోలుకునే వేగం పెరిగి రోగి తక్కువ కాలంలోనే తన క్రీడా కార్యకలాపాలకు సాధారణ జీవితానికి తిరిగి చేసుకోగలడని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మెడికవర్ సెంటర్ హెడ్ డాక్టర్ అరుణ్ కుమార్, మార్కెటింగ్ హెడ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 10/11/2025 11:13 PM Page 1






## జాతీయస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు యశ్వంత్ తేజ్ ఎంపిక

**అరకులోయ, అక్టోబర్ 11, (ప్రభాతవార్త)**



జాతీయ స్థాయి అండర్ 13 షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు అరకు స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థి బి యశ్వంత్ తేజ్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ఈనెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు జె ఎస్ కె చేతన్ ఆనంద్ స్పోర్ట్స్ సెంటర్ లో జరిగే యోనెక్స్ సన్ రైస్ జాతీయ స్థాయి అండర్ 13 షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు తమ స్పోర్ట్స్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి బి యశ్వంత్ తేజ్ పాల్గొంటున్నట్లు చెప్పారు . కాగా జాతీయస్థాయి అండర్ 13 బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థి యశ్వంత్ తేజ్ ను ప్రిన్సిపాల్ పి ఎస్ ఎన్ మూర్తి , అనంతగిరి ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ ఏ సన్యాసినాయుడు , బ్యాడ్మింటన్ కోచ్ కె రాజబాబు, శిక్షకులు, ఉపాధ్యాయులు ఈ సందర్భంగా అభినందించారు.

## బాలికల సంరక్షణ.. అందరి బాధ్యత..

**ఎటపాక: అక్టోబర్ 11, (ప్రభాతవార్త)**



బాలికల సంరక్షణ అందరి బాధ్యతని, సమాజంలో బాలికలపై జరుగుతున్న అకృత్యాలపై అవగాహన కల్పించాలని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ అన్నారు. ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ లో శనివారం జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇటీవల పరిస్థితులపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై విద్యార్థినులకు పలు సూచనలు చేశారు. అన్నీ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని వివరిస్తూ అన్ని శాఖల పేర్లతో ప్లకార్డులు తయారు చేసి వాటిని చదువుతూ నినదించారు. ఆ స్థాయిలో ఎదగాలని ఉన్నత విద్య అభ్యసించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికా, శ్రీనివాస్, అప్పాజీ, జ్యోతి, జ్యోత్స్న, నాగేంద్రమ్మ, వరలక్ష్మి, నమ్రత రమాదేవి శివాదేవి శ్రీను ఇమాన్సి, వెంకటలక్ష్మి, జయంతి, వాసవి, శివాని, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి రూ. 42 వేల కోట్లతో జిల్లాలో పీఎం ధన్ ధాన్య కృషి యోజన ప్రారంభం

**పాడేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



అన్నదాతల గౌరవార్థం, సుసంపన్న భారత్ నిర్మాణంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా రూ. 42 వేల కోట్లకు పైగా విలువైన వ్యవసాయ ప్రాజెక్టులను శనివారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా పీఎం ధన్ ధాన్య కృషి యోజన్త మరియు ˆపప్పు ధాన్య ఆత్మ నిర్భరత పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి అల్లూరి సీతారామ రాజు పాడేరు జిల్లాలో కలెక్టరెట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వంద జిల్లాలలో అమలు చేయనున్నˆధన్ ధాన్య కృషి యోజన్త పథకానికి అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎంపిక కావడం చాలా అభినందనీయమని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరేళ్ల పాటు అమల్లో ఉండే ఈ పథకం ద్వారా జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకత పెంపులో భాగంగా కీలక మార్పులు రానున్నాయని తెలిపారు. ఈ పథకం ముఖ్యంగా పంటల మళ్లింపు, మార్పిడి విధానాల ద్వారా లాభసాటి సాగుకు ప్రోత్సాహం అందిస్తుంది. నీటి పారుదల సౌకర్యాల మెరుగుదల, స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ఆచరణపై దృష్టి సారిస్తుంది. అంతేకాక, పంచాయతీ, మండల స్థాయిలో పంట కోత అనంతర నిల్వ సౌకర్యాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నారు. కార్యక్రమంలో పాడేరు మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక చైర్మన్ వంపూరు గంగులయ్య, బిజెపి గిరిజన మోర్చా నాయకులు పాంగి రాజారావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్ సహా ఇతర జిల్లా అధికారులు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సభ్యులు, రైతులు, స్వయం సహాయక సంఘ సభ్యులు ఉన్నారు.

## కోడేరుముకునూరు పంచాయతీల సమస్యల పరిష్కారానికి కృషి

### - టిడిపి మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్

**చింతూరు అక్టోబర్ 11, ప్రభాతవార్త**



మండలంలోని ఏజీ కోడేరు ముకునూరు గ్రామపంచాయతీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ స్పష్టం చేశారు. శనివారం ఆయన చింతూరు మండలంలోని ముక్కునూరు ఏజే కోడేరు పంచాయతీల్లో పార్టీ కార్యకర్తలతో గ్రామసభలు నిర్వహించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి, మఠం భాస్కర్ల ఆదేశానుసారం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏజి కోడేరు, ముకునూరు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రధానంగా రహదారి,వీధి లైట్లు, వరదల కారణంగా వర్షాల కారణంగా దుర్భరంగా ఉన్నాయని, ప్రజల తమ దృష్టికి తీసుకువచ్చారని పోలవరం సమస్య కూడా తీవ్రంగా ఉందని, పంట నష్టపరిహారం కోసం వ్యవసాయ అధికారితో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని, పశువుల వైద్యులు గ్రామానికి రావటం లేదని గ్రామస్తులు తెలపడంతో పశు వైద్య సంబంధిత ఉన్నత అధికారితో సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. తిమ్మిరి గూడెం లో పాఠశాల సమస్య పరిస్కారించాలని గ్రామస్తులు కోరారు. ఏ జి కోడెరులో అనారోగ్యంతో బాధపడుతున్న ఆలీకు 5000 రూపాయలు నగదు 10 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమములో మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్. ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం ముత్తయ్య, కార్యదర్శి అనిగ చంద్రయ్య,నరసింహారావు, మహిళా అధ్యక్షురాలు మంగ వేణి,జానీ, పి. సాల్మన్ రాజు, కోడేరు గ్రామస్తులు కూ రా బాబురావు, శీలం తమ్మయ్య దొర, జబ్బార్, జాఫర్, ప్రసంగి, ముకునూరు గ్రామస్తులు సన్యాసిరావు, సత్యనారాయణ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అరకు సర్కిల్ కార్యాలయంను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**అరకులోయ అక్టోబర్ 11, ప్రభాతవార్త**



అరకులోయ సర్కిల్ ఆఫీసును శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్దార్ వార్షిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సర్కిల్ ఆఫీస్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పాత కేసులను క్షుణ్ణంగా పరిశీలించి వాటి దర్యాప్తు వేగవంతం చేయాలని తెలిపారు. గంజాయి సాగు మరియు రవాణాపై గట్టి నిఘా పెట్టాలని తెలియజేశారు. గంజాయి నిర్మూలనలో భాగంగా రెవెన్యూ మరియు అటవీ శాఖ వారిని కూడా భాగస్వామ్యంగా చేయమని తెలియజేసారు. గంజాయి పాత నేరస్తులపై నిఘ ఉంచాలన్నారు. అరకు సర్కిల్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి, మరియు సర్కిల్ ఎస్సైల యొక్క పనితనాన్ని అభినందించారు. నూతన భవన నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ వచ్చే పర్యాటక సీజన్ ను దృష్టిలో పెట్టుకుని పార్కింగ్ సమస్య మరియు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని , పర్యాటక ముసుగులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. మరియు సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి షేక్ షాబాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

# పంచాయితీ అభివృద్ధే లక్ష్యం

### - బాబుసాల పంచాయితీ సర్పంచ్ మఠం బంగారమ్మ

**ముంచంగిపుట్టు అక్టోబర్ 11, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల బాబుసాల పంచాయితీ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు తీసుకువెళ్తానని ఆ పంచాయతీ సర్పంచ్ మఠం. బంగారమ్మ అన్నారు. ఇప్పటి వరకు తమ పంచాయితీలో చాలావరకు అభివృద్ధి కార్యక్రమాలు చేయటం జరిగిందని, ప్రధానంగా పంచాయతీలోని పలు మారుమూల గ్రామాలకు త్రాగునీరు, రహదారి సదుపాయాలు కల్పించామన్నారు. ఇందులో భాగంగా గాజుల బంద గ్రామంలో నాలుగు లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. అదేవిధంగా మత్స్య పురం గ్రామంలో 50 కుటుంబాలకు పైగా నివసిస్తున్నాయని వారు త్రాగునీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఆ గ్రామానికి 3 లక్షల రూపాయల వ్యయంతో మంచినీటి ట్యాంకులు ఏర్పాటుచేసి త్రాగునీటి సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా బాబుసాల పంచాయితీలో ఏ గ్రామంలో కూడా ప్రజలు త్రాగునీరు రహదారి సదుపాయం కోసం ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని సర్పంచ్ మఠం బంగారమ్మ తెలిపారు. తమ పంచాయతీలో చాలామంది సర్పంచులు మారారని అధికారులకు నాయకులకు తమ ఎదుర్కొంటున్న సమస్యలు విన్నవించినప్పటికీ ఏళ్లు గడుస్తున్న తమ సమస్యలు తీరలేదని సర్పంచ్ గా ఎన్నికైన మఠం.బంగారమ్మ అతి తక్కువ కాలంలో తమ పంచాయతీలో సమస్యలను తీరుస్తూ అభివృద్ధి పథంలో పంచాయతీని ముందుకు తీసుకువెళ్తున్నారని ప్రధానంగా త్రాగునీరు



రహదారి సదుపాయం కల్పించి తమ సమస్యలు పరిష్కరిస్తున్న సర్పంచ్ బంగారమ్మకు బాబు సాలపంచాయతీ గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మఠం. రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ పల్లుల .గణపతి, ఎంపీటీసీ మినుముల అప్పారావు, కిల్లో. వెంకటరావు, సమరెడ్డి. జలంధర్, పాంగి.గౌతం, కిముడు. సిద్దేశ్వర రావు, కిల్లో. సుందర్ రావు, బొరగం. తిమోతి, తోపాటు ఆయా పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## 13న చలో రంపచోడవరంకు ఆదివాసీలు తరలిరండి..

**రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త**



13న ఆదివాసీ సంఘాలు తలపెట్టిన చలో రంపచోడవరం కార్యక్రమానికి ఆదివాసీలందరూ తరలివచ్చి పాల్గొనాలని దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వంతు. బాలకృష్ణ కోరుతున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో వివరాలు ఇలా ఉన్నాయి. 5 వ షెడ్యూల్ ప్రాంతంలో నూరు శాతం ఉద్యోగాల నియామక చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు 100 శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలతో భర్తీ చేస్తానని అరకు సభలో చెప్పిన హామీ ఏమైందన్నారు. ఈ మెగా డియ స్సీలో ఆదివాసీల కు కూటమి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అనేకసార్లు ప్రభుత్వం నికి, రాస్తా రోకోలు, నిరసనలు, ధర్నా లు ద్వారా తెలియజేసినా ఇప్పటివరకూ స్పందన లేదన్నారు. ఆదివాసీ యువకులు, ఆదివాసీ ప్రజాసంఘాలు, ఆదివాసీ సమాజం ఏక దాటిపై ఐక్యంగా పోరాటం చేసే సమయం వచ్చిందన్నారు. 1/70 చట్టం, పీసా యాక్ట్, అటవీ హక్కులు చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. చలో రంపచోడవరంను విజయవంతం చేయాలని బాలకృష్ణ అన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించాలి

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో జరుగుతున్న టి ఎ ఆర్ ఎల్ రెండో వి విడత చివరి రోజు శిక్షణా కార్యక్రమాలకు రాష్ట్ర సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ కల్పన శైల హాజరై మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ టి ఏఆర్ ఎల్ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని పాఠశాలలో విధిగా అమలు చేయాలని మరియు విద్యార్థిని విద్యార్థుల అభ్యసనా స్థాయిలు పెంపొందించుటకు ప్రతి ఉపాధ్యాయులు తమ యొక్క ఆటంకాలను అధిగమించి అత్యున్నత స్థాయిలో తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తద్వారా జిల్లా స్థాయిలో విద్యార్థిని విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలని ఆమె పేర్కొన్నారు. ప్రతీ ఉపాధ్యాయులు సమస్య వైపు చూడకుండా లక్ష్యం వైపు ముందుకు నడవాలి అని అన్నారు. విద్యార్థులు కు ఎఫ్.ఎల్.ఎన్ స్టూడెంట్స్ కిట్స్ అందించడం జరిగిందని దానిని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఉప్పే మహా లక్ష్మయ్య మరియు ఆర్పీ తులసి ముంచంగిపుట్టు మండల విద్యాశాఖ అధికారి1 మరియు 2 అధికారులతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్తీక మాస ఉత్సవాల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

### - 21 నుండి నెల రోజులు పాటు కార్తీక మాస ఉత్సవాలు

**పాడేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



పాడేరు గిరి కైలాస క్షేత్రం, శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ రాజేశ్వరి అమ్మవారి దేవాల యంలో శనివారం ఈనెల 21 నుండి నెల రోజుల పాటు జరగనున్న కార్తీక మాస ఉత్సవాలకు సంబంధించిన ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు డాక్టర్ తమర్భ నర్సింగరావు, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాజీ శాసనసభ్యులు పాడేరు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ధర్మకర్త కొత్తగుల్లి సింహాచలం నాయుడు, రమాదేవి, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి,బురెడ్డి రామునాయుడు ఉప సర్పంచ్ పాడేరు ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఆలయ కమిటీ సభ్యులు, శివరాత్రి శ్రీనివాస్ కుమార్,సిద్ధాంతి కొండలరావు వెంకటరమణ, కుర్తాడా రామారావు కిముడు ప్రభాకరరావు, వంతిన్న రాజు బాబు, దేశి ది బాబురావు, యాదగిరి శ్రీనివాసరావు, శెట్టి నాగరాజు, వర్తక సంఘం పెద్దలు ఉడా శ్రీనాథ్, దోకుపర్తి నూకల అప్పలరాజు, శ్రీనాథ్ శ్రీను, పత్తి మూర్తి, కార్తీక్, వాసు , మండల విద్యాశాఖ అధికారి కూడా బొంజు బాబు, డిప్యూటీ తాసిల్దార్ అప్పలస్వామి, ఆధ్యాత్మిక మహిళా సేవ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. కాగా అక్టోబర్ 21 నుండి నవంబర్ 21 2025 వరకు కార్తీకమాస ఉత్సవాలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి.

## శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడుకి సన్మానం

**రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు శనివారంతో ముగిసాయి. శిక్షణ ఇచ్చిన డిఆర్పి కోటేశ్వరరావును పూర్వ విద్యార్థులు, శిక్షణ పొందిన నేటి ఉపాధ్యాయులు శాలువాలను కప్పి, పూలమాలలను వేసి సన్మానించారు. గురువు కోటేశ్వరరావు ఆశీర్వాదములను పొందారు. తన శిష్యులు ఉపాధ్యాయులు స్థాయికి ఎదగడం, వారికే శిక్షణ ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణ దొర, టి. సూరయ్యరెడ్డి, డిఆర్పీలు మఠం శేఖర్ బాబు, మఠం ఉదయ్ మనోహర్, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది ఏసుబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## దీపావళి సామాన్లు అమ్మకాలకు అనుమతులు పొందాలి: సిఐ

**రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త**



దీపావళి సామాన్లు అమ్మకాలకు అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గౌరీశంకర్ సూచిస్తున్నారు. పోలీస్, రెవిన్యూ, అగ్నిమాపక అధికారులు పరిశీలిన తర్వాత వారిచ్చిన అనుమతులు ప్రకారం జనవాసాలకు దూరంగా మందుగుడు సామాన్లు విక్రయాలు చేయాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు నివారణకు విక్రయ కేంద్రాలు వద్ద ఇసుక, నీరు వంటివి దగ్గరలో ఉంచుకోవాలని సి.ఐ అన్నారు. అనుమతులు లేకుండా దీపావళి సామాగ్రి విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకొంటామన్నారు.

## నూతన పెట్రోల్ బంక్ ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

పాడేరు లో శనివారం నూతన పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,జి సి సి చైర్మన్ శ్రావణ్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బంక్ యజమాని బొర్రా నాగరాజు, విజయారాణి తదితరులు పాల్గొన్నారు.



## రూ. 62,375 విలువగల గంజాయి పట్టివేత

**కొయ్యూరు అక్టోబర్ 11 ప్రభాతవార్త**



కొయ్యూరు ఎస్సై, పోలీసులకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు మండలంలోని చీడిపాలెం జంక్షన్ లో శనివారం మధ్యాహ్నం వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు రూ. 62,375,లు విలువ గల 12.475 కిలోల గంజాయి పట్టుబడినట్టు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు. బూదరాళ్ళ వైపునుండి చీడిపాలెం వైపు పల్సర్ మోటార్ సైకిల్ పై ఒక ప్లాస్టిక్ గోనె సంచిలో 12.475 కేజీల గంజాయిని ఇద్దరు వ్యక్తులు తీసుకువస్తుండగా తాము పట్టుకునే ప్రయత్నం చేయగా వారిలో చింతపల్లి మండలం జర్రిగడ్డ గ్రామానికి చెందిన కొర్రా ప్రసాద్ అలియాస్ సిరు, అనే వ్యక్తి తప్పించుకొని పారిపోగా, రెండవ వ్యక్తి ఒడిస్సా రాష్ట్రం, చిత్రకొండ బ్లాక్, బంజులి గ్రామానికి చెందిన ఖర సమేష్ అలియాస్ కొర్రా సోమేష్ అనే వ్యక్తి బైక్, గంజాయితో సహా పట్టుబడినట్టు ఎస్సై వివరించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి పట్టుబడిన వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు కొయ్యూరు ఎస్సై కిశోర్ వర్మ వివరించారు.

## ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ప్రతి కుటుంబానికి అండగా ఉంట

**ముంచంగిపుట్టు అక్టోబర్ 11, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల బాబుసాల పంచాయితీలో ఏ ఒక్క కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి మేమున్నామంటూ సర్పంచ్ తనయుడు వైసీపీ సీనియర్ నాయకులు మఠం రాజేంద్రప్రసాద్ తో పాటు సర్పంచ్ యువసేన ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులను అందిస్తూ వారిని ఆదుకుంటుంది. ఉల్లాస్ అనే గిరిజన గృహిణి గడిచిన కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ పది రోజుల క్రితం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న రాజేంద్రప్రసాద్ సర్పంచ్ యువసేన నాయకులంతా కలిసి శనివారం ఆ గ్రామానికి చేరుకుని ఆ కుటుంబానికి 100 కేజీల బిపిటి బియ్యాన్ని పెద్దకర్మ నిమిత్తం అందజేశారు. వీరికే కాకుండా పంచాయతీలో ఏ గ్రామంలోనైనా ఇలాంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి నిరుపేద కుటుంబానికి తాము అండగా ఉంటూ తమ వంతు సహకారాన్ని అందిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పల్లుల గణపతి, కిల్లో గణేష్, తో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఆధ్యాత్మికత పెంపొందించడమే లక్ష్యం

**కొయ్యూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



మండలంలోని ఐదు దేవాలయాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన మైక్ సెట్ లను ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శనివారం శరభన్నపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పెద్దల చేతుల మీదుగా ఐదు మైక్ సెట్ లను ఆయా గ్రామాల ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డివిడి ప్రసాద్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే గతంలో కార్తీక మాసంలో పలు ఆలయాలకు ధూప,దీప నైవేద్యాలు అందించడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఆధ్యాత్మికతను పెంపొందించే చర్యల్లో భాగంగా దేవతామూర్తుల విగ్రహాలను పంపిణీ చేయడం, పేదలు వృద్ధులు మహిళలకు దుప్పట్లు చీరలు పంపిణీ చేయడం, సామూహిక కుంకుమ పూజలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత మే నెలలో 108 ఆదివాసి జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించి నూతన వధూవరులకు చిన జీయర్ స్వామీజీ ఆశీస్సులు అందజేయడం జరిగిందన్నారు.

## ఉపాధిహామీ వేతనాల కోసం నిరసన

**రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త**



ఉపాధి హామీ పనులు చేసి ఆరు వారాలుగా వేతనాల కోసం ఎదురు చూస్తున్నామంటూ శనివారం జడ్డంగి చైతన్యనగర్ లో ఆదివాసీ నేత తెడ్ల రాంబాబు ఆధ్వర్యంలో గిరిజనులు నిరసన చేశారు. ఈసందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సర్వసబ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు ఉపాధిహామీ పథకాలలో అవినీతి జరుగుతుందంటూ ధ్వజమెత్తడం జరిగిందన్నారు. ఏఒక్క ప్రజాప్రతినిధులు కూడా ఉపాధిహామీ కూలీలకు వేతనాలు ఎందుకు అడగటం లేదన్నారు. ప్రతిసారి ఉపాధి వేతనాలు చెల్లించాలంటూ నిరసనలు ద్వారా ప్రభుత్వ అధికారులను అడగటం మాకు అలవాటు అయిపోయిందన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ నేత తెడ్ల రాంబాబు, గూడెం లక్ష్మీ, మోడీద వెంకటేశులు, పొడుగు లక్ష్మీ, బచ్చల బేబీ, తాటికొండ శ్రీనివాస్, రాజు, చిక్కాల చిన్న, గొర్రె మదురవాణి , డబ్బకోట దుర్గ దేవి, గూడెం బంగార్రాజు, సాయిన రమణ , బండి నాగేశ్వరావు, మొసరి సత్తిబాబు, రాటా సోమరాజు, లోత మల్లిరెడ్డి, పూసం శ్రీను, తెడ్ల పార్వతీ, పళ్ళ నాగమణి, తాటికొండ పార్వతీ, పాతర కాసులమ్మ, దాకమూరి సత్య వతి, బుడమ రాజారత్నం మరియు ఇతరులు బారి ఎత్తున పాల్గొన్నారు

## హిందూ ధర్మానికి రక్షకులు ఉండాలి: వేణు రత్నం

**రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త**



హిందువులు అంతా ఐక్యంగా హిందూ ధర్మానికి రక్షకులుగా ఉండాలని రాష్ట్రీయ స్వయం సేవక్ పరివార్ సంఘ పెద్దలు వెంకటరత్నం పిలుపు నిచ్చారు. శనివారం ఆర్. ఎస్. ఎస్ శతాబ్ది ఉత్సావాల్లో భాగంగా దూసరపాము, లబ్బర్తి గ్రామ దుర్గాదేవి ఆలయాల్లో కార్యక్రమాలను నిర్వహించారు. ఆర్. ఎస్. ఎస్. లక్ష్యంను వెంకటరత్నం వివరించారు. ప్రతీ రోజూ గ్రామంలో శాఖ నిర్వహణ చేసుకోవాలన్నారు ఈ రెండు గ్రామాల్లో ఆర్. ఎస్. ఎస్. వస్త్రాలను ధరించి జై శ్రీరామ్ అంటూ ర్యాలీని చేశారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పాల్ బాబు, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, సమరసత సేవా పొండే షన్ మండల కన్వీనర్ చోడి శివకృష్ణ, డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాధ్ రెడ్డి, పరిశీక ప్రకాష్ రావు దొర, రాజవొమ్మంగి, కొండపల్లి, తం టికొండ, కిర్రాబు, లబ్బర్తి పంచాయితీలకు చెందిన స్వయం సేవకులు పాల్గొన్నారు.

## 13న చలో రంపచోడవరంకు వాల్మీకి సంఘం పూర్తి మద్దతు

**రాజవొమ్మంగి, అక్టోబరు 11, ప్రభాతవార్త**





మెగా డిఎస్సీలో గిరిజనులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందంటూ 13 తేదీన ఆదివాసీ సంఘాలు తలపెట్టిన చలో రంపచోడవరం కార్యక్రమానికి వాల్మీకి సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆదివాసీ వాల్మీకి సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లగడ్డ అర్జున్, మండల వాల్మీకి సంఘ అధ్యక్షులు కూంట్రూ అర్జున్ ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో ఉద్యోగాల్లో నూరు శాతం గిరిజనులకే అని చెప్పిన కూటమి ప్రభుత్వం కేవలం 6శాతం మెగా డిఎస్సీలో ఉద్యోగ అవకాశం కల్పించడం దారుణమన్నారు. 5 షెడ్యూల్ ప్రాంతంలో అన్ని శాఖల ఉద్యోగాలను భర్తీ చేయుటకు పటిష్టమైన చట్టం చేసి గిరిజనులు న్యాయం చేయాలని అర్జున్ కోరుతున్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/11/2025 11:13 PM Page 1






# ఉత్తరాంధ్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



**అనకాపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఉత్తరాంధ్ర అభివృద్ధి కి కృషి చేస్తునే ఉందని అన్నారు. సామాన్య, మద్య తరగతికి చెందిన ఎంతోమంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, స్పీకర్ లు కాగలిగారంటే కేవలం తెలుగు దేశం వలనే అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర పై ప్రత్యేకమైన దృష్టి పెట్టి, ముంబాయికి దీటుగా విశాఖపట్నం ని అభివృద్ధి చేయడానికి పాటుపడుతున్నారని అన్నారు. విభజన చట్టంలో విశాఖపట్నంకి రైల్వే జోన్ మంజూరైనప్పటికీ నాటి వైసీపీ ప్రభుత్వంలో భూమి కేటాయింపు విషయంలో కాలయాపన చేయడం వల్ల జూన్ డిపిఆర్ విషయంలో జాప్యం జరిగి సాధించలేకపోయిన దాన్ని కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే జోన్ కి 55 ఎకరాలు భూమి కేటాయించి రైల్వేకి స్వాధీనం చేసిందని తెలిపారు. ప్రముఖ కంపెనీ గూగుల్ డేటా సెంటర్, అలాగే రైడన్ గూగుల్ అనుబంధ సంస్థ విశాఖపట్నం అనకాపల్లి జిల్లాలో తుర్లవాడ, అడివివరం, రాంబిల్లి మూడు క్యాంపస్ లు ఏర్పాటు చేయడానికి 87,500 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని దానికి క్యాబినెట్ ఆమోదం కూడా ఇవ్వడం జరిగిందని, వచ్చే నెలలో టిసిఎస్, కాగ్నిజెంట్, ఐబీఎం, హెచ్ఎస్ బిసి వంటి సమస్యలకు వ్యాపార కార్యకలాపాలు చేపట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో అధునాతన కార్బన్ కాంప్లెక్స్ తయారీ, ఆర్సిలర్ నిప్పన్ ఉక్కు కర్మాగారం, బల్క్ డ్రగ్, గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, విజయనగరం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ 4,500 కోట్లతో 2026 జూన్ నెలలో ప్రారంభం కానున్నదని, దీనివల్ల 50 వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు వస్తాయని, జేఎస్ డబ్ల్యూ ఆధ్వర్యంలో మెగా పరిశ్రమకు పార్కు 531 కోట్ల పెట్టుబడుతో 45000 మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయని, పర్యాటక అభివృద్ధి కోసం సెవెన్ స్టార్ హోటల్స్ భోగాపురం ఏరియాలో నిర్మాణం జరగబోతున్నాయని, మొత్తంగా 1,50,000 కోట్లు ఉత్తరాంధ్రలో 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం పెట్టుబడులు సాధించిందని అన్నారు. ఉత్తరాంధ్రలో నిరుద్యోగ యువతీ యువకులకు మంచి భవిష్యత్తు కల్పించడానికి ఐ.టి శాఖామాత్యులు నారా లోకేష్ తన స్థాయికి మించి శక్తివంతం లేకుండా శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోడి వెంకటరావు, పోలమరశెట్టి సూరిబాబు, రేఖ రమణమూర్తి, బర్నికాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విప్పలపాలెం ఆయకట్టు కాల్వల పూడికతీత

**గొలుగొండ అక్టోబర్ 11, ప్రభాతవార్త**



మండలంలో మేజర్ ఆయికట్టుగా ఉన్న విప్పలపాలెం ఆయకట్టు కాల్వల పూడికతీత పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నారు. చైర్మన్ గొర్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో రైతులంతా కలసి కాలువల్లో పూడికను తొలగిస్తున్నారు. ప్రధాన కాల్వలు ఇప్పటికే సిమెంట్ లైనింగ్ తో ఉన్నాయి. వీటికి విరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి నీటిపారుదలకు ఆటంకం ఏర్పడటంతో శనివారం హాయ్ కట్టునుండి కాలువలు మొత్తం శుభ్రం చేసి నీటి పారుదలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిద్ధం చేశారు.

## పెంటకోటలో మాజీమంత్రి గుడివాడ జయంతి వేడుకలు

### - ఘన నివాళులర్పించిన రాష్ట్ర వైసిపి నేత చిక్కాల రామారావు

**పాయకరావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాధరావు 70వ జయంతి వేడుకలు మండలంలోని పెంటకోటలో రాష్ట్ర వైఎస్సార్సీపి కార్యదర్శి చిక్కాల రామారావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వైఎస్ఆర్సీపీ నేత, నర్సీపట్నం,అనకాపల్లి నియోజకవర్గాల పరిశీలకులు చిక్కాల రామారావు ఆ పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మత్రి స్వర్గీయ గుడివాడ గురునాధరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ,ఆ పార్టీ శ్రేణులు చేపల ప్రసాద్,గేదెల తాతబాబు, మైలి రాంబాబు,చేపల నాగేశ్వరావు,బొంది గోపి,చేపల చిన్న,శివ గోపి,చిక్కాల యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కోటి సంతకాలతో... ప్రజా ఉద్యమం గోడ పత్రిక ఆవిష్కర ణగొలుగొండ అక్టోబర్ 11, ప్రభాతవా ర్తవైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజా ఉద్యమం పేరుతో గోడ పత్రికను శనివారం ఆవిష్కరించారు. పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో ఈ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలం నుండి పలువురు నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటి సంతకాలతో... ప్రజా ఉద్యమం గోడపత్రిక ఆవిష్కరణ

**గొలుగొండ అక్టోబర్ 11, ప్రభాతవార్త**



వైయస్ అర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజా ఉద్యమం పేరుతో గోడ పత్రికను శనివారం ఆవిష్కరించారు. పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో ఈ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలం నుండి పలువురు నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రాజయ్యపేటకు రామచంద్రయాదవ్.!



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులతో సమావేశం కావాలనే ఉద్దేశంతో బీసీవై నేత రామచంద్రయాదవ్ ఈనెల ఆదివారం రాజయ్యపేటకు రానున్నారు. రామచంద్రయాదవ్ ను రాజయ్యపేట గ్రామానికి రావడానికి హైకోర్టు అనుమతి ఇవ్వడంతో రాజయ్య పేటకు వస్తున్నారు అందుకు సంబంధించిన పర్యటన ఏర్పాట్లు మత్స్యకారులు పెద్ద ఎత్తున చేశారు.ఆ సందర్భంలో మండలంలోని రాజయ్యపేటకు వస్తానని రామచంద్రయాదవ్ ప్రకటన చేసి ఇచ్చి నమాట ప్రకారం వారం రోజుల్లోనే హైకోర్టు అనుమతితో ఇక్కడ మత్స్యకారులను కలుసుకునేందుకు వస్తున్నారు. రామచంద్రయాదవ్ బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం పర్యటిస్తున్నారు. రామచంద్రయాదవ్ రాక కోసం మత్స్యకారులు, రైతులు, గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. రాజయ్య పేటకు చేరుకొని బాధితులతో సమావేశమవుతారు. బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ వ్యతిరేక ఉద్యమంలో ఆయన పాల్గొంటారు. రామచంద్రయాదవ్ పర్యటనకు బిసివై పార్టీ శ్రేణులు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు.

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన ఫుడ్ కమిషన్ సభ్యులు.. సంతృప్తి.!


**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని శుక్రవారం రాత్రి ఉత్తరాంధ్ర ఆహారకమీషన్ సభ్యులు డా.వి.కాంతారావు పలు పాఠశాలలు తనిఖీలో భాగంగా నక్కపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ సందర్భంగా విద్యార్థులతో కొంతసేపు మాట్లాడి వారికి వండి పెడుతున్న ఆహార విషయాలను అడిగి తెలుసుకున్నారు వంటశాలను పరిశీలించి భోజన పదార్థాలు ఏ విధంగా ఉంటున్నాయని అడిగి తెలుసుకునగా విద్యార్థులు మంచిగా చెప్పడంతో ప్రిన్సిపల్ సలీమా తో పాటు వంట నిర్వాహకులు ఉపాధ్యాయులను అభినందించారు. ముందుగా పాఠశాల పరిస్థితులను వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తెలియజేశారు ఆయనతోపాటు ఎంఈఓ నరేష్ ఉన్నారు.

## ప్రధాన మోడీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న ఎంపీడీవో" దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని స్థానిక పరిషత్ కార్యాలయం తో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దాన్య కృషీ యోజన కార్యక్రమం లైవ్ కార్యక్రమం లో ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు పాల్గొని వీక్షించారు. ఆయనతోపాటు వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, రైతులు ఉన్నారు.

## స్టీల్ ప్లాంట్‌కు భూములు ఇచ్చేది లేదు.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



అర్సిల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ భూసేకరణలో భాగంగా మండలంలోని నెల్లిపూడి, వేంపాడు, అమలాపురం గ్రామానికి చెందిన రైతులు భూములు ఇచ్చేది లేదంటూ ఆదివారం ఆర్డిఓ వివి రమణ నిర్వహించిన రైతులు సమావేశం లో తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ తోపాటు శ్రీను రాజు, అయినంపూడి సురేష్ రాజు, శ్రీరామచంద్ర రాజు, కల్లేపల్లి దత్తుడ అప్పలరాజు, ఎరుపల్లి చిన్నబ్బాయి లతోపాటు పలువురు రైతులు అభిప్రాయాన్ని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ కు సంబంధించి ముందుగా 250 ఎకరాలు సేకరించిన ఉన్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భూమిని ఇచ్చేది లేదని వినతిపత్రం అందజేశారు.

## బోర్డు సమావేశానికి హాజరైన "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ 229వ బోర్డు సమావేశం రాజధానిలో చైర్మన్ తోట సుధీర్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరై పూర్తిస్థాయి లో అధికారులు,బోర్డు సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పాయకరావుపేట నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాఖ డైరెక్టర్‌గా ఎన్నికైన బోడపాటి శివదత్ పాల్గొని రేషన్ డిపోలకు సంబంధించిన కొన్ని విషయాలను బోర్డు దృష్టికి తీసుకువెళ్లారు.

## ప్రధానమంత్రి ప్రసంగాన్ని వీక్షించిన అధికారులు, ప్రజాప్రతినిధులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ధనధాన్య కృషి యోజన ప్రారంభోత్సవం సందర్భంగా భారత ప్రజలకు టీవీల ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోడీ సందేశాన్ని తెలుసుకునే విధంగా మండలంలోని ప్రధానమైన సెంటర్ల వద్ద పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేశారు. ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు పర్యవేక్షణలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పలు చోట్ల ప్రధానమంత్రి సందేశాన్ని వినేందుకు డ్వాక్రా మహిళలు, వివిధ ప్రజా సంఘాలు హాజరయ్యాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యోగులతో సహా ధన ధాన్య కృషి యోజన సందేశాన్ని తెలుసుకున్నారు. నక్కపల్లి సచివాలయంలో ఏవో ఉమా ప్రసాదు తో పాటు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి నానాజీ లతోపాటు పలువురు నాయకులు పాల్గొని విన్నారు. కార్యదర్శి పివిపి రాజశేఖర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లను కలిసిన నర్సీపట్నం జనసేన ఇన్చార్జ్ సూర్యచంద్ర

**నర్సీపట్నం,అక్టోబర్ 11,ప్రభాతవార్త**



నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర శనివారం విజయవాడలో జనసేన పీఏసీ ఛైర్మన్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గంలో పార్టీ విషయాలపై కొద్ది సేపు చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పని చేయాలని మంత్రి సూచించినట్లు సూర్యచంద్ర తెలిపారు. అనంతరం మంత్రిని సూర్యచంద్ర ఘనంగా సన్మానించారు.

## నిర్వాసితుల కాలనీకి శంకుస్థాపన..

**నక్కపల్లి, ప్రభాతవార్త**




ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో బాగా మండలంలోని పెద్ద బోధిగలం సమీపంలో ఉన్న లేఔట్‌లో శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్వాసితుల గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కాలనీలో గృహ నిర్మాణాలు నిర్మించుకునేందుకు ముందుకొచ్చిన గింజల నూకాలమ్మ, చిన్న అప్పారావు, చేపల బంగారు తల్లి ,బొందు రామయమ్మ, పీతల సత్యవతి, ఎజ్జల రత్నములను గృహ నిర్మాణాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణాలకు ముందుకు వచ్చిన వారిని ఆర్డిఓ వివి రమణ అభినందించారు. పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చిన కుటుంబాలను అభినందిస్తూ భవిష్యత్తులో ఈ కాలనీ అన్ని వసతులతో సిద్ధమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఉప తాసిల్దార్ నారాయణరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, కురుందాసు నూకరాజు, సర్పంచులు మున్నిషా బేగం, కాళ్ల శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ, వీఆర్వో లు కామరాజు తోపాటు పలువురు ఉన్నారు.

## ప్రధానమంత్రి ప్రసంగాన్ని వీక్షించిన ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



ధనధాన్య కృషి యోజన ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 11 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సందేశాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజలకు వివరించారు. చోడవరం మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కందప్ప రమణమూర్తి ప్రసంగాన్ని వీక్షించారు చోడవరం మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు పర్యవేక్షణలో పిఒపిఆర్డి అర్జునరావు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, ధన ధాన్య కృషి యోజన సందేశాన్ని తెలుసుకున్నారు అలాగే పంచాయతీ కార్యాలయంలో కూడా ధన ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, జనసేన సీనియర్ నాయకులు సిరిపురం రమేష్, జనసేన పిఎసిఎస్ అధ్యక్షులు మూలి నాయుడు, అనకాపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లిబాబు, ఎంపీటీసీ రూపా దేవి చిన్న, ఎంపీటీసీ శ్యామ్, గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, డైరెక్టర్ పప్పు శ్రీను, పార్థు, టిడిపి యువ నాయకులు సకురు కోటేశ్వరరావు, గవర్నమెంట్ బాలికోనత పాఠశాల చైర్మన్ గుమ్మడి సత్య సత్తిబాబు, సేనాపతి శ్రీనివాస్, వార్డు మెంబర్ టి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ఆర్ ఈ సి రోడ్డు దుస్థితిపై ఎంపీకి వినతి

**చోడవరం, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



చోడవరం నియోజకవర్గ పరిధిలో గల రావికమతం నుంచి తోటకూరపాలెం వెళ్లే ఆర్ ఈ సి రోడ్డు పూర్తిగా శిదిలమై పెద్ద పెద్ద గోతులు పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నియోజకవర్గం బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు గల్లా రాజేశ్వరరావు జిల్లా బిజెపి అధ్యక్షులు పరమేశ్వరరావు సమక్షంలో ఎంపీ సీఎం రమేష్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ రహదారి మీదుగా ఎర్ర వాయి ప్రాంత ప్రజలు నిత్యం వేలాది మంది తో పాటు విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారని ఈ గోతులు వలన పలువురు ప్రమాదాల బారిన పడ్డారన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, అనారోగ్యానికి గురైనవారు ఇటు అనకాపల్లి వెళ్లాలన్న, అటు రావికమతం వెళ్లాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఎంపీ స్పందించి ఈ రోడ్డును పరిశీలించి నిధులు మంజూరు చేస్తారని గుడ్డిప, గొంప, తట్టబంద,తోటకూరపాలెం గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## జీఎస్టీ తగ్గిన వస్తువులపై ప్రదర్శన..

### - పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



పట్టణంలోనే గుర్రప్ప కళ్యాణ మండపంలోని శనివారం జీఎస్టీ అధికారులు సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పై వస్తువులు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు అనంతరం జిఎస్టి అధికారులతో మాట్లాడుతూ ఇక్కడ ప్రదర్శించిన వస్తువులు జీఎస్టీ తగ్గింపు ముందు ఎంత తగ్గింపు తర్వాత ధర ఎంత నది వస్తువులపై ముద్రించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞత తెలియజేశారు. సామాన్య ప్రజలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ఎంతో లబ్ధి పొందుతారని అన్నారు. నియోజకవర్గంలోని ఏ మండలంలో ఏ స్థాయిలో జీఎస్టీ వసులవుతుందన్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో ఎలమంచిలి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి తీసుక తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ పివి శైలజ, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఎస్ మంజుల, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ పి స్వాతి, జీఎస్టీ అధికారి ఎం స్వర్ణలత, లంకెలపాలెం పరిధిలోగల జీఎస్టీ సిబ్బంది, ఆడిటర్ ఎన్.వి మాన్యాలు,ఎంపీడీవో కొండలరావు, పిఎసిఎస్ చైర్మన్ గోపి,జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, జనసేన పార్టీ నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, గంధం శివ, స్థానిక అంబికా ఎంటర్ప్రైజెస్ అధినేత హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గుర్రప్ప సత్రం నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సుందరపు

**ఎలమంచిలి అక్టోబర్ 11, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న గుర్రప్ప సత్రం నిర్వహణపై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఎండోమెంట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎంతో పేరుగాంచిన ఈ కళ్యాణమండపం నిర్వహణ పరిస్థితి ఇంత అధ్వానంగా ఉందంటూ నిడదీశారు. ప్రైవేటు ఫంక్షన్ హాల్ కు దీటుగా దీనిని తయారు చేయాలి కానీ ఇలా బురదమయంగా చెత్త మయంగా ఉండడం ఏమిటి అంటూ ప్రశ్నించారు. మీరు యువకులు కదా మీ ఆలోచనలు ఎంత స్పీడ్ గా ఉండాలి కళ్యాణ మండపం ఏ విధంగా అభివృద్ధి చేయాలి అన్న దానిమీద ఉండాలి కానీ ఇలా అధ్వాన పరిస్థితుల్లో ఉంచడం ఏమిటి అంటూ నిలదీశారు. వర్షాలు వస్తూ ఉంటాయి పోతాయి ఎండలు వస్తాయి అలాగని నిర్వహణ లోపం వస్తే ఎలాగంటు, వచ్చేసరికి పూర్తిస్థాయిలో నిర్వహణలోకం లేకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్,జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, గంధం శివ తదితరులు పాల్గొన్నారు.

## 29వ రోజుకు చేరిన మహా శాంతియుత దీక్ష.!

### - గుడివాడ అమర్నాథ్ రానున్నారు.. "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాజయ్య పేట వద్ద ఏర్పాటు చేయబోతు న్నబల్క్ డ్రగ్ పార్క్ రద్దు చెయ్యాలి కోరుతూ మత్స్యకారులు చేస్తున్న శాంతియుత దీక్షలు శనివారం నాటికి 29 రోజుకి చేరుకున్నాయి. మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,సిపిఐ , సిపిఎం, ఏపీ మత్స్యకార సంఘాల పాల్గొని బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే తీవ్రమైన కాలుష్యం వెదజల్లడం వల్ల మత్స్య సంపద,పచ్చని పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. దీనివల్ల మత్స్యకారులు రైతులు తీవ్రంగా నష్టపోయి జీవన మరణ సమస్యతో బాధపడతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బల్క్ డక్స్ పార్క్ రద్దు చేయాలని దీక్షలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, పూర్తిస్థాయిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మత్స్యకారుల పరిస్థితులు విన్నారని, కొద్ది రోజుల్లో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ రానున్నారని అన్నారు. బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేసే వరకు అనకాపల్లి జిల్లా జిల్లావ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్త ఆందోళనకు చేపడతామని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి హెచ్చరించారు. కార్యక్రమంల సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.బాబ్జి ,సిపిఎం ఎం రాజేష్,ఏపీ మత్స్యకార సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు కర్రి.చంద్ర శేఖర్, నాయకులు సత్తిబాబు, ఎరుపల్లి నగేష్ ,మత్స్యకార నాయకులు నానాజీ, సోమేష్, షోమీ, మహేష్, పీక్కి స్వామి, అప్పలరాజు, సూరి, తాతీలు, కాశి పాల్గొన్నారు.

## 25నాటికి రైతులు అందరూ ఈ పంట నమోదు చేసుకోవాలి

### - వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్

**నక్కపల్లి ప్రభాతవార్త**



ఆర్ ఎస్ కె సిబ్బంది కి ఈ పంట నమోదు పై శనివారం సమీక్ష నిర్వహించారు.నక్కపల్లి మండలం లో వ్యవసాయ ఉద్యాన పంటలు 21378 ఎకరాలకు గాను 15965 ఎకరాలు (73 )చేయడం తెలియజేశారు. ఆర్ ఎస్ కె సిబ్బంది అందరికి ఆయా గ్రామాల్లో గడువు లోపల రైతులు,ప్రజా ప్రతినిధులు తో సమన్వయం చేసుకొని ఈ పంట నమోదు చేయాలని ఆదేశించారు. ఈ పంట వలన కలిగే ప్రయోజనాలు వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ వివరించారు. ఈపంట నమోదు ఈనెల 25వ తేదీలోగా ప్రతి ఒక్కరు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమము లో ఏ ఈ ఓ లు శ్రీనివాస్,సాయి కుమారి,వ్యవసాయ సహాయకులు ధనరాజ్, ఆర్ ఎస్ కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## యువగలం పుస్తకాలను అందుకున్న "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో చేపట్టిన యువ గలం పాదయాత్ర కు సంబంధించిన పుస్తకాలను ఆయన చేతుల మీదుగా సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ శనివారం నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంలో అందుకున్నారు. లోకేష్ బోడపాటి అభినందిస్తూ మంచి భవిష్యత్తు ఉందని, కష్టపడని భుజం తట్టి ప్రోత్సహించారు. లోకేష్‌కి బోడపాటి శుభాకాంక్షలు తెలిపారు.

## రెవెన్యూ సిబ్బందిపై భౌతిక దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



కొత్తూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

కొత్తూరు మండల తహశీల్దార్ మరియు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించి, తప్పుడు ఆరోపణలు చేయడంతో పాటు భౌతిక దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని శనివారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ అన్నారు. మండల మెజిస్ట్రేట్, తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కొప్పల బాలకృష్ణ, రెవెన్యూ సిబ్బంది ముగడ మహేంద్ర, జయరాంలపై బలద గ్రామంలోని ఓ అగ్రకులానికి చెందిన మహిళ అక్రమంగా ప్రభుత్వ స్థలంలో నిర్మించుకున్న ఇళ్ళకు పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసారు. ఇదే విషయమై సదరు కొత్తూరు మండల తహశీల్దార్ బాలకృష్ణ నిబంధనలు ప్రకారం పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వడం సాధ్యం కాదని సున్నితంగా తెలియజేసారు. ఎమ్మార్వో ఇచ్చిన సమాధానంతో ఆమె తప్పుడు ఆరోపణలు చేస్తూ తహశీల్దార్ కె.బాలకృష్ణ, రెవెన్యూ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించి ఆమెపై భౌతిక దాడులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిర్ల ప్రసాద్ స్థానిక విలేకర్లకు వెల్లడించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని సూచించారు. ముఖ్యంగా కార్యాలయానికి వచ్చి విధులు నిర్వహిస్తున్న అధికారులపై దురుసుగా ప్రవర్తించి భౌతికంగా దాడులకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## సిహెచ్‌సికి సొండి కులస్తులు వితరణ



కవిటి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గల సిహెచ్‌సీ మరియు డయాలసిస్ కేంద్రంలో గల రోగులు, వారి సహాయకులకు కూర్చునే సదుపాయం లేకపోవడంతో శ్రీ చింతామణి సొండి కుల సంక్షేమ సంఘం సభ్యులు సుమారు 25,000 రూపాయల వ్యయంతో ఆరు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ బెంచీలను డాక్టర్ రాంజీ, నలాన సదానందంల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాండవ రామారావు, మొగిలిపురి నాగేశ్వరరావు, మొగిలిపురి రామకృష్ణ, తులాల సుధా, మొగిలిపురి సీతారాం, రత్నాల మహేష్, బంగారు ధనుంజయ్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాజాం మున్సిపాలిటీలో సమస్యలు తిష్ట

### చోద్యం చూస్తున్న మున్సిపల్ సిబ్బంది



రాజాం, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

రాజాం మున్సిపాలిటీ పరిధిలో అమ్మవారి కాలనీలో చాలా రోజులుగా మురుగు కాలువలు లేకపోవడంతో జనావాసాల మధ్య అలాగే చుట్టుపక్క ప్రాంతమంతా మురుగు నీరు చేరి స్థానికులు చాలా అవస్థలు ఎదుర్కోవల్సిన పరిస్థితులు తలెత్తాయి. వర్షం పడితే చాలు ఆ ప్రాంతమంతా మురుగు నీరుతో పాటు వర్షపు నీరు చేరి నిల్వ ఉండడంతో రాత్రి సమయాల్లో దోమలు, విష సర్పాలు వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ విధంగా చాలా రోజులుగా ఈ మురికి నీరు వలన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నా మున్సిపల్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. అలాగే ఆ ప్రాంతంలో వర్షపు నీరు ప్రవాహం అధికమై ఆ ప్రాంతానికి అనుకుని ఉన్న మట్టి రోడ్డు కొట్టుకు పోవడంతో అటుగా వెళ్లే ప్రాంతవాసులు, వాహనదారులు చాలా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి వచ్చింది. తక్షణమే ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు స్పందించి ఆ ప్రాంతంలో మురికి నీరు నిల్వ ఉండకుండా, అలాగే తాత్కాలిక మట్టి రోడ్డును ఏర్పాటు చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు. ఈ సమస్యపై ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా ఈ సమస్యపై తక్షణమే చర్యలు చేపడతామని తెలిపారు.

## గుంతలతో నిండిన ఉదయపురం రోడ్డు -పొంచి ఉన్న ప్రమాదం



సంతబొమ్మాళి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం బోరుభద్ర ఉదయపురం రహదారిలో పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. ఈ రహదారిపై ప్రయాణం చేసే వాహన చోదకులు ఆదమరిస్తే ప్రమాదం పొంచి ఉంది. నిత్యం బస్సులు, ఆటోలు ద్విచక్ర వాహనాలు తిరిగే ఈ రహదారిలో బోరుభద్ర పెద్ద చెరువు సమీపంలో పూర్తిగా గోతులమయమైంది. చెరువులోని నీరు రహదారి పైనుంచి ప్రవహించడం వల్ల సుమారు 200మీటర్లు పూర్తిగా శిదిలావస్థకు చేరుకుంది. ఇక్కడ నీటి ప్రవాహం ఉండడంతో తారు రోడ్డుకు బదులు సిమెంట్ రహదారి నిర్మిస్తే ఈ పరిస్థితి రాదనే అభిప్రాయం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అలాగే మలగాం చెరువు గట్టు పేట మధ్యలో రోడ్డుపై రెండు పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఒక మలుపు వద్ద రోడ్డు పైన పడిన గుంతలో తాటి కొమ్మలు పెట్టారు తప్ప ఆ గుంతను కప్పే ఆలోచన చేయలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. రహదారులు భవనాలు శాఖ పరిధిలో ఉన్న ఈ రోడ్డులో ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డులో ప్రమాదం జరగక ముందే గుంతలు పూడ్చేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



ఆముదాలవలస, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వంతో పాటు మేధావులు, సంఘ సేవకులు ముందుకు రావాలని అఖిల భారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కన్వీనర్, సంఘ సేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి అన్నారు. శనివారం ఆమె సొంపేట మండలం బారువా ప్రభుత్వ ఆసుపత్రి రోగుల కోసం వీల్ ఛైర్ ప్రధాన చేసి చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రుల నిర్వహణకు పూర్తిగా ప్రభుత్వంపై ఆధారపడకుండా ప్రజలు కూడా తమ సహాయ సహకారాలు అందజేసి అధికారులకు తగు చేయూత ఇవ్వాలని ఆమె కోరారు. బారువ ఆసుపత్రి 30 పడకల నిర్మాణం జరుగుతుందని ఈ నిర్మాణం పూర్తి చేసిన తర్వాత ఈ పరిసర ప్రాంతాల ప్రజలు మరిన్ని వైద్య సేవలు పొందుతారని ఆమె ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో బారువా ఆసుపత్రి చీఫ్ డాక్టర్ పెద్దింటి దుర్యోధనరావు తన పూర్తి సహకారం అందజేసినందుకు డాక్టర్ గుణవతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ గేదెల హేమంత్ కుమార్, డాక్టర్ నరేంద్రబాబు, హెడ్ నర్స్ ఇందుమతి, నర్స్ ఈశ్వరి, ఆనంద్, పాత్రికేయులు పాటు సీఆర్పీఎఫ్ ప్రొటెక్షన్ కమిటీ అడ్వైజర్ సిపాన గుణప్రసాద్, ఇచ్ఛాపురం నియోజకవర్గం కో-కన్వీనర్ పిట్ట పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో మహిళ మృతి



సంతకవిటి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

సంతకవిటి మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన గొర్లె దమయంతి (50) పాము కాటుతో మృతి చెందారు. శుక్రవారం పొలానికి నీరు కట్టేందుకు వెళ్లిన దమయంతి తనకు పాము కరిచిందని భర్త తెలపగా పొందూరు పీహెచ్‌సీకి తీసుకు వెళ్లగా శ్రీకాకుళం రిమ్స్ రిఫర్ చేయగా శ్రీకాకుళం ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయింది. అయినా హాస్పిటల్‌కి తీసుకుని వెళ్లినప్పటికి ఆమె మరణించినట్లు డాక్టర్లు తెలిపారని భర్త తేజేశ్వరరావు శనివారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై ఆర్.గోపాలరావు తెలిపారు.

## దైవత్వం కోసం పాదయాత్ర



వీరఘట్టం, అక్టోబర్ 11 ప్రభాతవార్త

దైవత్వం పొందేందుకు 20 కిలోమీటర్లు పాదయాత్ర చేసి తమకున్న దైవభక్తిని చాటుకున్నారు వీరఘట్టంకు చెందిన సనాతన భక్తులు. శనివారం స్థానిక పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నుండి గురుగుబిల్లి మండలం తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వరకు 20 కిలోమీటర్ల మేరకు దైవయాత్రను కొనసాగించారు. మెయిన్‌రోడ్డు గుండా నడుచుకుంటూ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, విద్యార్థులు బాగా చదువుకొని మెరుగైన విద్యాభ్యాసం కొనసాగించాలని, ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాలు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామిని వేడుకున్నారు.

## నాణ్యతతోనే మద్యం విక్రయాలు..ఎక్సైజ్ సీఐ సూర్యకుమారి వెల్లడి



వీరఘట్టం, అక్టోబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్రంలో నూతన మద్యం విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి నాణ్యమైన మద్యంను అందించేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, (ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నిబద్ధతతో పని చేస్తుందని ఎక్సైజ్ సి.ఐ సూర్యకుమారి వెల్లడించారు. శనివారం మండల కేంద్రం వీరఘట్టంలోని తమ సిబ్బందితో మద్యం దుకాణాలను క్షుణ్ణంగా తనిఖీలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఎప్పటికప్పుడు ప్రతి స్టేషన్ పరిధిలో మద్యం షాపులు మరియు బార్ల నందు పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది. నమూనాలను సేకరించి ఆ తరువాత రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖపట్నంలో గల ఎక్సైజ్ లేబొరేటరికి పంపించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గత అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు నమూనాలను సేకరించి నివేదికలను తెప్పించడం జరిగిందన్నారు. నివేదికలో ఇచ్చిన వివరాలను బట్టి ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సరఫరా చేస్తున్న మద్యం పూర్తి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్లుగా వెల్లడైందన్నారు. ఇక మీదట కూడా ప్రతి నెల అన్ని షాపుల నందు నమూనాలను సేకరించి పరీక్షించడం ద్వారా మద్యం నాణ్యతను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరికైనా మద్యం నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 14405కి ఫిర్యాదు చేయవచ్చునని ఆమె వివరించారు.

## తెదేపా నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే కోండ్రు

### పార్టీ కార్యకర్తల సంక్షేమమే తెదేపా ధ్యేయం -నూతన జీ ఎస్ టీ సంస్కరణలపై అవగాహన కార్యక్రమం



వంగర, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శనివారం వంగర పీఏసీఎస్ మేడపైన తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయంను ప్రారంభించారు. అనంతరం వంగర మండలం ఎం.సీతారాంపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చింతలూరు నీలకంఠేశ్వరరావు అనే యువకుడు గత కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు 5లక్షల ప్రమాద బీమా పత్రాన్ని అందజేసి, వారి ఖాతాలో మొత్తం ఐదులక్షల సొమ్మును జమ చేయించి, వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోండ్రు మాట్లాడుతూ దేశంలో కోటి మందికి పైగా కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యాన్ని అందిస్తున్న ఏకైక రాజకీయ పార్టీగా తెలుగుదేశం పార్టీ నేడు చరిత్ర సృష్టించిందన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక నిర్ణయాలు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తీసుకువచ్చారన్నారు. కార్యకర్తల సంక్షేమానికి నేటి వరకూ తెదేపా రూ.138 కోట్లు ఖర్చు చేసిందన్నారు. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా యువనేత నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక సంక్షేమమే లక్ష్యంగా పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకువచ్చారన్నారు. అనంతరం జీఎస్‌టీ సంస్కరణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేతలు మొదలుకొని అధికారులు, ప్రజలకు నూతన జీ ఎస్ టీ విధానం ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు నేడు సూపర్ హిట్ అయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో విప్లవాత్మక మార్పులు సీఎం చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు కూటమి ప్రభుత్వంలో 4.71 లక్షలమందికి ఉద్యోగాలిచ్చాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి, అన్న దాత సుఖీభవ, దీపం2. ఉచిత బస్సు వంటి పథకాలు కూటమి ప్రభుత్వం విజయవంతం చేసిందన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపులు నింపుతున్నాం. మరే ఇతర రాష్ట్రంలోనూ ఇవ్వనన్ని పెన్షన్లు ఏపీలోనే ఇస్తున్నామన్నారు. ప్రజలకు మేలు చేసేలా చాలా పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. నిత్యం పేదల గురించే సీఎం చంద్రబాబు ఆలోచన చేస్తున్నారన్నారు. మాజీ జెడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు, కోండ్రు జగదీష్, పిన్నింటి మోహనరావు, గురవాణ నారాయణరావు, కిమిడి అశోక్ కుమార్, సుమల వెంకట మన్మధరావు, దూబ ధర్మారావు, లచ్చుభుక్త కృష్ణమూర్తి, బెజ్జిపురపు త్రినాథ, బెజ్జిపురపు రవి, బలిజిరెడ్డి శ్రీను, పైల వెంకట రమణ, ఎలకల దుర్గబాబు, మరిపి జగన్ మోహన్, చిట్టి, శంకర్, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసీ పరామర్శ



కంచిలి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

కంచిలి మండలం బూరగాం గ్రామంలో ఇటీవల తలగాన చంద్రమ్మ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కంచిలి జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావులు ఆమె కుటుంబ సభ్యులకు కలిసి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, నివాళి అర్పించారు. అలాగే అదే గ్రామంలో లోయ దివాకర్ భార్యకు ఆరోగ్యం బాగోలేదన్న విషయం తెలిసి వాళ్ల ఇంటికి వెళ్లి పరామర్శించారు.

## అక్కన్నగుడలో వైయస్సార్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



సీతంపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పాలకొండ మాజీ ఎమ్మెల్యే వి.కళావతి తెలిపారు. శనివారం అక్కన్నగూడ సామాజిక భవనంలో మండల వైయస్సార్ పార్టీకి చెందిన కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామాల్లోకి తీసుకువెళ్లి వివరించాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ, జెడ్పీటీసీ ప్రతినిధి ఎస్.రాము. చెంచయ్య. ఏఎంసి మాజీ ఛైర్మన్ మోహన్‌రావు. మాజీ ఎంపీపీ ఎస్ లక్ష్మి, ఎంపీటీసీ కోటేశ్వరరావు, చంద్రశేఖర్, సర్పంచ్ వెంకునాయుడు పాల్గొన్నారు.

## వీకేఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ వెచ్చా సంతోష్, ప్రముఖ ప్రసూతి వైద్య నిపుణురాలు వెచ్చా నీలిమల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీకేఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ శనివారం నూతన ప్రాంగణంలోకి మార్చారు. మెయిన్ రోడ్డుపైన రామకృష్ణ మెడికల్ స్టోర్ ప్రక్కన హాస్పిటల్ ప్రారంభించారు. తెన్నేటి తేజేశ్వరశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, కౌన్సిలర్లు ఆశి లీలారాణి, కాళ్ల దిలీప్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను కట్టడి చేయండి



ఇచ్ఛాపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

రాష్ట్రంలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను కట్టడి చేయాలని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. జిల్లా కేంద్రంలో కల్తీ మద్యం, బెల్ట్‌షాపులపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఎక్సైజ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. గతంలో మద్యం విక్రయాలు 3.32 కోట్లుకు దిగి 14 శాతం తగ్గాయని, బీర్ల విక్రయాలు 1.12 కోట్లుకు దిగి 60 తగ్గాయని, గతంలో డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కల్తీమద్యం ఏరులై పారుతుందని అన్నారు. బెల్ట్‌షాపులను ఖచ్చితంగా మూసివేయాలని, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి శిక్షలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేశ్వరి, ఎంపీపీ బోర పుష్ప, పాతపట్నం అధ్యక్షురాలు సుశీల, ఎంపీటీసీ మందాకిని, మీనా, గీత పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయొద్దు



ఆముదాలవలస, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయొద్దని నియోజకవర్గం వైకాపా ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో కోటి సంతకాలతో ప్రజా ఉద్యమం అనే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేస్తే వైకాపా పార్టీ తరఫున పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. పేదలకు ఎంతో వరంగా ఉన్న మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం దారుణమన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ ఉద్యమం చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు బెండి గోవిందరావు, సురవరపు నాగేశ్వరరావు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, గురుగుబెల్లి శ్రీనివాసరావు, దుంపల శ్యామలరావు, బద్రి రామారావు, అత్తులూరి రవికాంత్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



కవిటి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

కవిటి మండలం ఇద్దివానిపాలెంలో ఉన్న పలు సమస్యలు ప్రభుత్వ విప్, ఇఛ్చాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌బాబుకు విన్నవించినట్లు రామారావు, పురుషోత్తం, నెహ్రూ, త్రినాధ్ శనివారం తెలిపారు. ముఖ్యంగా ఇళ్లు, మినీ జెట్టీ, నీటి సమస్య మరియు సోలార్ లైట్స్, శ్రీపాండురంగ స్వామి దేవాలయంకు ధూప దీప నైవేద్యం స్కీం కోసం కోరినట్లు తెలిపారు. దీనికి ఎమ్మెల్యే అశోక్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## 13న వైకాపా ఆధ్వర్యంలో నిరసన



వీరఘట్టం, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

వైకాపా పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు వడమలో ఉన్న పాలకొండ ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి లు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం వారు ప్రకటన జారీ చేశారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా తయారు చేశారని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కూడా ఇదే తంతును కొనసాగిస్తూ ప్రజల ప్రాణాలని హరిస్తున్నారని వారు అన్నారు. ఇటువంటి దారుణమైన పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నిరసన కార్యక్రమాన్ని నిరహిస్తున్నామన్నారు. కావున నియోజకవర్గంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఛైర్మన్‌లు వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు.

# శ్రీకాకుళం వార్త



## బాధితురాలుకి మనబడి వెల్ఫేర్ ఆర్థిక సహాయం



సంతబొమ్మాళి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

సంతబొమ్మాళి మండలం వడ్డివాడ గ్రామానికి చెందిన నిరుపేదరాలు ఇప్పిలి శాంతమ్మ కుమార్తె దీపిక ఇటీవల టెక్కలి దగ్గర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. తన రెండు కాళ్ళు విరిగిపోయాయి. ఆమె శ్రీకాకుళంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె శస్త్ర చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయం రిటైర్డ్ ఉపాధ్యాయులు మెండ రామినాయుడు ద్వారా తెలుసుకున్న మనబడి వెల్ఫేర్ అసోసియేషన్, వల్లేవలస ఆమె చికిత్స కోసం 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చేసిన సహాయానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్న, మెండ రామినాయుడు మాస్టర్, బోడాల శంకర్, జడ్డన్న స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ డిడి కృష్ణవేణిని కొనసాగించండి

సీతంపేట, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

పార్వతీపురం మన్యం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఆర్.కృష్ణవేణిని కొనసాగించాలని ఆదివాసీ సేవ సొసైటీ సంఘ నాయకులు మూటక రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనిచేస్తున్న కృష్ణవేణి అర్ధాంతరంగా డిడి పదవి నుంచి తప్పించడం గిరిజన అధికారులకు అవమానపరచడమే అవుతుందన్నారు. డిడిగా కృష్ణవేణిని కొనసాగించకపోతే ఆందోళన బాట పడతామని స్పష్టం చేశారు.

## మద్యం దుకాణాల్లో తనిఖీలు చేపడుతున్న ఎక్సైజ్ సిబ్బంది



రాజాం, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

రాష్ట్రంలో నూతన మద్యం విధానం అమలులోకి వచ్చిన నాటి నుండి నాణ్యమైన ప్రమాణాలకు లోబడి మద్యాన్ని వినియోగదారులకు అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్నాయి. ఈ నిబద్ధతలో భాగంగా రాజాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని మద్యం దుకాణాల్లో మరియు బార్లులలో ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించి, అలాగే నాణ్యత పరీక్షల నిమిత్తం నమూనాలను సేకరించడం జరుగుతుంది. ఆ విధంగా సేకరించిన మద్యం నమూనాలను తక్షణమే ప్రాథమికంగా పరీక్షించి, మరింత ఖచ్చితమైన రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖపట్టణంలో ఉన్న ఎక్సైజ్ ప్రయోగశాలకు పంపించడం జరుగుతుంది. ఒక సంవత్సరం కాలంలో 336 మద్యం నమూనాలను సేకరించి వాటి నివేదికలను పూర్తిగా పరిశీలించడం జరిగింది. అలాగే ఏపీఎస్ బిసిఎల్ సంస్థ ద్వారా సరఫరా అవుతున్న మద్యం పూర్తిగా ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి సురక్షితంగా ఉందని ధ్రువీకరించబడింది. ప్రతి నెలకోసారి రాజాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రతి మద్యం దుకాణాల్లో అలాగే బార్లల్లో మద్యం నాణ్యతపై తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా వినియోగదారులు మద్యం దుకాణాల్లో మద్యం నాణ్యత ప్రమాణాల్లో ఏమైనా అనుమానాలు తలెత్తే పరిస్థితులు ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14405కు ఫిర్యాదులు చేస్తే, తక్షణమే పరిష్కారం చేస్తామని ప్రొసిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఆర్.జై భీమ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పంట కోత ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమం



వంగర, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు పంట కోత ప్రయోగాలపై గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు మండల వ్యవసాయ అధికారి మరియు తహసీల్దార్ అధ్యక్షతన ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. తహశీల్దార్ మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలకు సంబంధించి ఫీల్డ్ సెలక్షన్ వీఆర్వోలు మరియు వీఏఏలు సమన్వయంతో కలిసి పూర్తి చేయాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి టి.కన్నబాబు మాట్లాడుతూ పంట కోత ప్రయోగాల ముఖ్య ఉద్దేశం రైతు పంటల ఉత్పత్తి అంచనాలు ఖచ్చితంగా తెలుసుకోవడం. ఫసల్ భీమా పథకం కింద నష్టం అంచనా వివరాలు సరైనవిగా నిర్ధారించుకోవడం, జిల్లాస్థాయిలో పంటల గణాంక వివరాలు సమీకరించడం, వంగర మండలంలోని 84 వరి పంటకోత ఉపయోగాలు నిర్వహించడం జరుగుతుంది. మండలంలో యాదృచ్ఛికంగా ఎంపిక చేసిన పంట ప్రాంతాలలో అధికారులు మరియు ఫీల్డ్ సిబ్బంది పంటకోత ప్రయోగాలు నిర్వహిస్తారు. తహసీల్దార్ పిన్నింటి రామారావు మాట్లాడుతూ పంటకోత ప్రయోగాల సమయంలో రైతులు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ పంట నమోదుకు సంబంధించి అన్ని ల్యాండ్ పార్సిల్‌లను ఈనెల 25వ తేదీలోగా పూర్తి చేయాలని ల్యాండ్ పార్సిల్స్ వెరిఫికేషన్‌లో ఏమైనా ఇబ్బంది ఉంటే గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, వ్యవసాయ సిబ్బందికి సహకరించాలని తహసీల్దార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి టి.కన్నబాబుతో పాటు తహశీల్దార్ పి.రామారావు, రెవెన్యూ సిబ్బంది మరియు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అల్లాడలో ఆరోగ్య వారోత్సవం



జలుమూరు, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

మండలంలోని అల్లాడలో జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవంను ఘనంగా జరిపారు. అదే విధంగా అవగాహన ర్యాలీలో సమగ్ర శిక్ష అభియాన్ నుండి కెరీర్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ తాండ్ర వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాండ్ర వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు మానసిక ఆరోగ్యము ప్రాధాన్యతను, భావద్వేగ సమతుల్యత గురించి, సానుకూల ఆలోచనల అవసరాన్ని వివరించి అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు 'మనసు బలంగా జీవితం సంతోషంగా', 'మానసిక ఆరోగ్యం మన హక్కు' వంటి నినాదాలతో గ్రామంలో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి మానసిక ఆరోగ్య ప్రతిజ్ఞ చేశారు.

## గెడ్డలపాడులో రక్షణ లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

### చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు



సంతబొమ్మాళి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:

సంతబొమ్మాళి మండలం లక్కీవలస గ్రామ పంచాయతీ తీర ప్రాంతానికి అనుకొని ఉన్న గెద్దలపాడు గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె లేక ప్రమాదానికి పొంచి ఉంది. గ్రామంలో ప్రధాన రహదారిలో ఉన్న రచ్చబండకు అత్యంత సమీపంలో పిల్లలకు అందినంత ఎత్తులో ఉన్న ఈ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లును ఒక సిమ్మెంట్ దిమ్మపై పెట్టిన విద్యుత్ సిబ్బంది వాటి చుట్టూ రక్షణ కవచం పెట్టలేదు. ఎవరైనా అదమరచి అటుగా వెళితే ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గ్రామస్తులు భయాం దోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు చొరవ తీసుకొని ఈ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బీసీ కాలనీలో కుళాయిల ద్వారా బురద నీరు

### కాలనీ వాసులకు తాగునీటికి ఇబ్బందులు



సంతబొమ్మాళి, అక్టోబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి బీసీ కాలనీలో గత 10 రోజులుగా తాగు నీరు అందించే కుళాయిల ద్వారా బురద నీరు వస్తుంది. దీంతో కాలనీవాసులందరూ తాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు బోరు బావులలో బురద నీరు కలవడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని పంచాయతీ సిబ్బంది అంటున్నారు. అయితే ఇలా బురదగా వచ్చిన నీటిని తాగడానికి వాడలేం కదా అని కాలనీ వాసులంటున్నారు. చేసేది లేక ఈ నీటిని వేడి చేసి తాగినా అనారోగ్యం, జ్వరాలు బారిన పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది వరకే గ్రామ పంచాయతీ సర్పంచ్, అధికారులు దృష్టిలో పెట్టమని అయినా రంగు నీరు మారలేదని అంటున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ సర్పంచ్, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి చొరవ చూపి బీసీ కాలనీ వాసుల తాగు నీటి కష్టాలు తొలగించాలని పలువురు కోరుతున్నారు. అలాగే గ్రామంలో పలు వీధులకు గత ఐదు రోజులుగా కుళాయిల ద్వారా తాగు నీరు సరఫరా కావడం లేదు. దీంతో ఆయా వీధులలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. దీనిపై పంచాయతీ అధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కూటమి పాలనలో కుటీర పరిశ్రమల కల్తీ మద్యం..

### 13న ఆందోళనకు సిద్ధమవుతున్న వైసీపీ శ్రేణులు..



చీపురుపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త

రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ముఖ్యమంత్రి దగ్గర నుండి తనయుడు నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ సారధ్యం లో కల్తీ మద్యం కుటీర పరిశ్రమల కొనసాగుతుందని చీపురుపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతరం వలిరెడ్డి శ్రీనివాస నాయుడు మీసాల వరహాల నాయుడు బెల్లాన వంశీ తదితరులు ఆరోపించారు. శనివారం నాడు చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశంలో వారు మాట్లాడారు. మద్యపానాన్ని నిషేధించాలంటూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన లో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం అమ్మకాలు జరిపి వేలాదిమంది నిరుద్యోగులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉపాధి కల్పించామన్నారు. ఆ సమయంలో కల్తీ మద్యం అమ్ముతున్నారంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. ప్రస్తుతం అదే కూటమి పాలకులు కల్తీ మద్యాన్ని కుటీర పరిశ్రమగా అమలు చేస్తూ కోట్లాది రూపాయలను దోచుకుంటున్నా రని వారు ఆరోపించారు. ప్రైవేటు వ్యాపారస్తులకు కల్తీ మద్యాన్ని అమ్ముకుంటూ కోట్లాది రూపాయలు దోచుకుంటున్నారన్నారు. కల్తీ మద్యం కారణంగా వేలాది కుటుంబాలు పెద్దదిక్కును కోల్పోయి వీధిన పడ్డాయి అన్నారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుతో పాటు మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ల పిలుపుమేరకు ఈనెల 13న చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రంలో కల్తీ మద్యంపై చేపట్టిన నిరసన పోరుకు నియోజకవర్గం ఎంపీపీలు సర్పంచులు జడ్పిటిసిలు విధిగా హాజరుకావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రత్యేకించి ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలో గల నాలుగు మండలాల మహిళలు స్వచ్ఛందంగా హాజరు కానున్నారని వారు వివరించారు. చీపురుపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమైన నిరసన కార్యక్రమం చీపురుపల్లి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ మూడు రోడ్ల కూడలి, ఆంజనేయ పురం మీదుగా చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం నాకు చేరుకొని కల్తీ మద్యంతో కూటమి ప్రభుత్వం జరుపుతున్న అరాచకాల పైన వినతి పత్రాన్ని అందజేస్తామని ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ ధన్నాన జనార్ధన, నియోజకవర్గం ఇంటిలెక్చువల్ విభాగం అధ్యక్షులు ఎంవిఎస్ఎన్ రాజు, ముళ్ళు పైడిరాజు, గవిడి సురేష్, రౌతు పైడిరాజు, కర్ణపు అది,పతివాడ అఖిల్,ధన్నాన సత్యం,రామగురువులు,రాంకీ, బలగ రమేష్, డబ్బాడ ఆనంద్, వెంకీ, మురళీ తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధ్యాయుడి ఇంటిలో చోరీ..

### పది తులాల బంగారం.. రెండున్నర లక్ష నగదు.. కేజీన్నర వెండి అపహరణ..



చీపురుపల్లి అక్టోబర్ 11, ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణములోని ఆంజనేయపురం శివారులో గల మదర్ తెరిసా స్కూలు సమీపంలో శుక్రవారం నాడు రాత్రి స్కూలు ఉపాధ్యాయుని ఇంటిలో భారీ చోరీ జరిగింది.. బాధితులు ఉమ్మి సురేష్ దంపతుల కథనం మేరకు బంధువుల ఇంటిలో పెళ్లి నిమిత్తం శుక్రవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో రాజాం పట్టణంలో జరిగిన వివాహ కార్యక్రమానికి వెళ్లారు. అనంతరం రాత్రి ఒంటిగంట సమయంలో ఇంటికి చేరుకొని లోపలికి ప్రవేశించే సమయానికి ఇంటిలో దోపిడీ జరుగుతున్న సంఘటన ను వారు పరిశీలించారు. ఇంటి ప్రక్క భాగము నుండి కిటికీలను తొలగించి దోపిడీకి పాల్పడిన వారు ఇంటిలో చొరబడి సుమారు పది తులాల బంగారం, రెండున్నర లక్షల రూపాయల నగదు, కిలోన్నర వెండి వస్తువులను అప్పగించారు. ఇంటి యజమాని ఉమ్మి సురేష్ అప్రమత్తమై చుట్టుపక్కల ప్రాంతాల వారికి సమాచారం అందించి దోపిడీకి పాల్పడిన వారిని పట్టుకోవడానికి ప్రయత్నించి నప్పటికీ తప్పించుకున్నారు. ఈ ఘటనలో దోపిడీకి పాల్పడిన వ్యక్తి పాదరక్షలను దొంగతనం చేసిన ప్రాంతంలోనే విడిచి వెళ్లిపోయాడు అని బాధితులు వివరించారు. సంఘటన జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందజేయడంతో ఎస్ఐ ఎల్ దామోదర్ రావు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అప్రమత్తమయ్యారు. అప్పటికే దొంగతనం చేసిన వారు పరారు కావడంతో శనివారం ఉదయం డాగ్ స్క్వాడ్, వేలిముద్ర నిపులను రప్పించి చోరీ జరిగిన ప్రాంతంలో ఆధారాలు సేకరించారు. తన కుమార్తె వివాహం కొరకు దాచి ఉంచిన బంగారాన్ని దుండగులు దోచుకెళ్లారంటూ బాధితుడు సురేష్ పోయారు. అదేవిధంగా తాము దాచుకున్న రెండున్నర లక్షల నగలతో పాటు కేజీన్నర వెండిని కూడా అభహరించారని బాధితులు వివరించారు. ఈ మేరకు చీపురుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకు వెంటనే భూములు అప్పగించండి..

### ఐక్య వేదిక చైర్మన్ వద్దే డిమాండ్.. ఎమ్మెల్సీను అడ్డుకున్న పోలీసులు రోడ్డుపై బైటాయింపు

శృంగవరపుకోట,అక్టోబర్11,ప్రభాతవార్త



పరిశ్రమ ఏర్పాటు చేయలేనపుడు రైతుల వద్ద తీసుకున్న భూములను వెంటనే అప్పగించాలని ఆంధ్ర ఉద్యమాల ఐక్య వేదిక వద్దే శోభనాద్రీశ్వర రావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ అద్దతీగ గ్రామంలో ఐక్యం వేదిక ఆధ్వర్యంలో జిందాల్ నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చేశారు. అయితే ముందుగా అక్కడ సమావేశానికి అనుమతి ఇవ్వాలని ఎస్.కోట పోలీసులకు ఐక్యం వేదిక ధరఖాస్తు చేసుకున్నారు. అయితే జిందాల్ లాఅండ్ ఆర్డర్ సమస్య ఉండడం వలన పోలీసులు నిరాకరించారు. అయినప్పటికీ ఐక్య వేదిక చైర్మన్ వద్దే గ్రామానికి చేరుకోవడంతో పోలీసులు అక్కడకు చేరుకుని అడ్డుకున్నారు. అయితే నిర్వాసితులతో కొంత సమయం మాట్లాడి వద్దే సమావేశాన్ని ముగించారు.

### ఎమ్మెల్సీ రోడ్డుపై బైటాయింపు..

బొడ్డవర తన నివాసం నుంచి అద్దతీగలో సమావేశానికి బయలుదేరిన రఘురాజును పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బొడ్డవర తాటిపూడి ప్రధాన రహదారిపై ఆయన బైటాయించారు.ఆసమయంలో ఎమ్మెల్సీకు పోలీసుల మధ్య కొంత వివాదం చోటుచేసుకుంది.ఎమ్మెల్సీను పోలీసులు అడ్డుకోవడం విషయం తెలియడంతో బొడ్డవరలో వందలాదిమంది పైగా ప్రజాసంఘాలు, జిందాల్ వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న రైతులు వెంటనే పరుగులు తీశారు.వారిని కూడా అక్కడ పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో ఐక్యం వేదిక రాష్ట్ర కన్వీనర్ మహదేవ్,అధ్యక్షులు లీడర్ రమణమూర్తి,ప్రగతిశీల జిల్లా మహిళ సంఘం అధ్యక్షులు వి.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖ ప్రత్యేక ఆధార్ క్యాంపులు..

శృంగవరపుకోట,అక్టోబర్11,ప్రభాతవార్త

జాతీయ తపాలా వారోత్సవాలలో భాగంగా రెండు రోజుల పాటు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎస్.కోట పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ సతీష్,ఎస్పీఎం హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 13,14తేదీల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నామని ఈఅవకాశాన్ని ఎస్.కోట పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రైతులకు వ్యవసాయ రంగం పురోగతిపై శిక్షణ



మెరకముడిదాం, అక్టోబర్11,ప్రభాతవార్త

మండలం బుదరాయవలస గ్రామ రైతు సేవా కేంద్రంలో నాబార్డ్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. వ్యవసాయ రంగంలో తాజా ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు, సాంకేతిక పద్ధతులపై దృష్టి సారించాలని కిసాన్ ప్రతినిధులు రైతులకు వివరించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడానికి, ఉత్పాదకతను మెరుగుపరచడానికి,స్థిరమైన వ్యవసాయ పద్ధతుల ద్వారా వారి ఆదాయాన్ని పెంచడానికి రైతులకు శనివారం పలు రకాల సూచనలు చేశారు. కిసాన్ క్రాంతి ఎఫ్.పి.ఓ సీఈఓ వెంకట్ రెడ్డి, బాలి మహేష్, పాల్గొన్నారు.

## ఉచితంగా 50బస్తాలు సిమెంట్

మెరకముడిదాం, అక్టోబర్11,ప్రభాతవార్త



మండలం సిరేలా పేట గ్రామంలో నూతనముగా రామాలయం నిర్మాణానికి శ్రీ శ్రీ దుర్గమల్లేశ్వరి సేవాట్రస్ట్ చైర్మన్, చీపురుపల్లి నియోజకవర్గ రైతుల దేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు, కుమరాం గ్రామ సర్పంచ్ ప్రతినిధి ముల్లు రమణ 50 బస్తాలు సిమెంట్ ఉచితంగా అందించారు. ఆయనకు గ్రామ స్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూర్లె శ్రీను, కెంబూరి మహేష్, అంపోలు సత్యం, రఘుమండల, లక్ష్మణరావు పాల్గొన్నారు.

## గరివిడిలో ఘనంగా బాలిక దినోత్సవ వేడుకలు



గరివిడి, అక్టోబర్,11 ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానికంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా బాలికలకు మధ్య నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు.మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని జెవివి మహిళా సభ్యులు కుసుమ కుమారి,నాగ మల్లీశ్వరి, భవాని,గాయత్రి, ప్రపంచ,జ్యోతి తదితరులు తమ తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక బాధ్యులు ఆంజనేయులు సత్య శ్రీనివాస్, జి.రఘునాథరావు, అజయ్,శివపల్లోని మహిళా సాధికారిత, బాలిక సంరక్షణ పై ఉపన్యసించారు.

## క్వాలిటీ మద్యం అందించటంలో కాంప్రమైజ్ ఉండదు : ఎక్సైజ్ సీఐ దాస్

సాలూరు అక్టోబర్ 11 ప్రభాతవార్త



రాష్ట్రంలో కొత్త మద్యం విధానం అమలులోకి వచ్చి నప్పటి నుంచి నాణ్యమైన (క్వాలిటీ) మద్యం అందించేందుకు ఏపీ సర్కార్ ఇంకా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ నిబద్ధతతో పనిచేస్తున్నాయని ఎక్సైజ్ సీఐ దాస్ ప్రెస్ వివేకరులకు తెలిపారు. శనివారం ఆయన తెలియ జేసిన వివరాల ప్రకారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మద్యం షాపులు అలాగే బార్లు ఎక్సైజ్ సిబ్బంది పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించారన్నారు.అలాగే మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడికక్కడే నమూనాలను సేకరించి అనంతరం రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖలోని ఎక్సైజ్ లేబ రేటరీకి పంపించడం జరుగుతుందని క్వాలిటీ ఇచ్చారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ సరఫరా చేసిన మద్యం పూర్తి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్లుగా వెల్లడైంది న్నారు.ఇకమీదట ప్రతినెల వైన్ షాపులు బారులు ఇంకా బార్లపై తనిఖీలు నిర్వహిస్తామని అలాగే మద్యం నాణ్యతపై కంప్లైంట్ ఇవ్వదలిస్తే ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ లేదా టోల్ ఫ్రీ నెంబరు 14405 కి ఫిర్యాదు చేయవచ్చని స్పష్టం చేశారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర బాలికలకు అవగాహన సదస్సు



లక్కవరపుకోట అక్టోబర్ 11 ప్రభాతవార్త

ఎల్ కోట మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో చదువుతున్న కిషోర్ బాలికలకు యాసి డిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కిషోర్ బాలికలు పాటించవలసిన నియమాలు జాగ్రత్తలపై ఆమె పలు ఉదాహరణలతో పలు సంఘటనలను తెలియజేస్తూ విపులంగా వివరించారు ఐసిడిఎస్ సూపర్వైజర్. భాగ్యలక్ష్మి. అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం..

చీపురుపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త



చీపురుపల్లి మండలం మెట్టపల్లి పి.ఎం శ్రీ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు వలన కలుగు ఇబ్బందులు, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహణ చేస్తూ ఆడబిడ్డ అని చేస్తున్న అబార్షన్‌లు బాగోతం డ్రాపోర్ట్స్ గా నిలుస్తున్న ఆడపిల్లలు మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి పలు విషయాలను నాటికలు రూపంలో ప్రదర్శించి బాలికల్లో చైతన్యం కలిగించడం ద్వారా చైతన్యపరిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి-2 రేజెటి విజయకుమార్, పాఠశాల సిబ్బంది,జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు వి.మోహనరావు,జి.రమణ,సమత కన్వీనర్ ఎమ్.సుశీల, సచివాలయం మహిళా పోలీసు ఎన్ భారతి, ఐసిడిఎస్ టీచర్స్ లక్ష్మి,చంద్రమ్మ పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల్లోని మద్యం నాణ్యమైనదే

నెల్లిమర్,అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాలు మేరకు నెల్లిమర్ల ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల నెల్లిమర్ల, గుర్ల మండలలో ఉన్న 11 మద్యం షాపులను గత రెండు రోజులుగా విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, సదరు షాపులో గల మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించిన్నట్లు నెల్లిమర్ల ఎక్సైజ్ సిఐ వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలు సందర్భంగా లైసెన్సు మద్యం దుకాణాలలో అమ్ముతున్న మద్యం అంతయు అన్ని ప్రామాణిక పద్ధతులను అనుసరించి తయారు చేయబడినదని, విజయనగరం జిల్లాలో గల నెల్లిమర్ల ఐఎంఎల్ డిపో నుండి సరఫరా చేయబడినదేనని ఆయన స్పష్టం చేశారు. జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు నెల్లిమర్ల, గుర్ల మండలలో గల ఊరుకు దూరంగా గల నిర్మా నుష్యంగా ఉండే భవనాలు, షెడ్‌లను పరిశీలించామని, ఎటువంటి అనధికార మద్యం తయారీ ఆనవాళ్ళు లభించలేదని ఆయన స్పష్టం చేశారు. నెల్లిమర్ల, గుర్ల మండలలో గల లైసెన్సు పి.4 షాపులలో లభించే మద్యం పూర్తిగా అధికారికంగా, ప్రామాణిక పద్ధతులను అనుసరించి తయారు చేయబడినదని, పూర్తిగా విజయనగరం జిల్లాకు చెందిన నెల్లిమర్ల ఐఎంఎల్ డిపో నుండి మాత్రమే సరఫరా చేయబడిందనిగా నిర్ధారించిన్నట్లు తెలిపారు. మద్యం వినియోగదారులు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని ఆయన సూచించారు.



## ఎరువులు అధికంగా వాడడం తెగులుకు మూలం : ఆర్.శ్రీనివాస్ రావు

రామభద్రపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ముచ్చర్లవలస గ్రామంలో వ్యవసాయ సంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) జిల్లా పథక సంచాలకులు ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వరి పంటలో సమగ్ర సస్య రక్షణ పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వరి వరి పంటలు అధికంగా ఎరువులు వాడడం వలన తెగుళ్లు, పురుగులు ఉదృతి ఎక్కువ అవుతుంది అని అదే విధంగా వరి పంటను ఆశించే వివిధ పురుగులు మరియు తెగుళ్లను గుర్తించడం, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారి పి.వెంకటరమణ, గ్రామ వ్యవసాయ సహాయకులు బి.రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## అంతరిక్షంలో మానవ మనుగడ సాధించుట స్పేస్ టెక్నాలజీ లక్ష్యం

బొబ్బిలి, అక్టోబర్ 11,ప్రభాతవార్త




అంతరిక్షంలో మానవ మనుగడ సాధించడమే స్పేస్ టెక్నాలజీ లక్ష్యం మనీ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ సార్ శ్రీహరికోట థర్డ్ లాంచ్ ప్యాడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ అన్నారు. స్థానిక రాజ కళాశాలలో ఏర్పా టుచేసిన వరల్డ్ స్పేస్ వీక్ మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా ఆయన విద్యార్థులు మాట్లాడారు. ఈ కార్యక్రమం ప్రస్తుతం కంట్రీలో లిక్విడ్ ఆక్సిజన్ సిస్టం ఉంది టెక్నాలజీ సాంకేతికతలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి భారతదేశంలో మీ అందరికీ తెలిసిందే ఎన్విరాన్మెంటరీ ఆఫీసు ద్వారా ఇప్పటికే భారీ ఉపగ్రహాలు ప్రయోగించడం జరిగింది. లివింగ్ ఇన్ స్పేస్ అనేటువంటి లక్ష్యానికి చేరు అవ్వడానికి కావలసినటువంటి టెక్నాలజీస్ కూడా మనం దీనిలో తయారు చేసుకుంటున్నాం. విద్యార్థులు ఎప్పటికప్పుడు టెక్నాలజీని పరిశోధన చేసి నూతన ఆవిష్కరణలు చేపట్టినాడే ప్రపంచ పటంలో మనం ఒక ఉన్నత వ్యక్తులుగా కొనియాడ పడతాం అన్నారు.కళాశాల యాజమాన్య ప్రతినిధి రావు బద్రి, ఉపాధ్యాయులు ఇతర కళాశాల అధ్యాపకులు సిబ్బంది అభ్యర్థులు పాల్గొన్నారు.

## పోలీసులకు ఎందుకు అంత అత్యుత్సాహం..

### ప్రజా సంఘాల నేతలను అడ్డుకుంటారా.. ఎమ్మెల్సీ మండిపాటు..

శృంగవరపుకోట, అక్టోబర్11,ప్రభాతవార్త



జిందాల్ నిర్వాసితుల కష్టాలు తెలుసుకునేందుకు ప్రజాసంఘాలు వస్తే ఎందుకు ఉలిక్కిపడుతున్నారు. జిందాల్‌లో అక్రమాలు బయటపడతాయ ని భయ పడుతున్నారా పోలీసులు తీరు చూస్తుంటే ప్రజల కోసం కాకుండా కంపెనీ కోసం పనిచేసినట్లుగా కనిపిస్తుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మండిపడ్డారు. శనివారం బొడ్డవరలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం జిందాల్ బాధిత ప్రాంతం కొత్త అద్దతీగకు మాజీమంత్రి వద్దే సోమనాధీశ్వరరావు ప్రగతిశీల రాష్ట్ర మహిళా సంఘ అధ్యక్షురాలు లక్ష్మీ, కేంద్ర ప్రభుత్వ మాజీ సలహాదారు మహాదేవ్‌లు వెళుతుంటే గ్రామం మధ్యలో అడ్డుకొని వారిని ఆపేసారని ఇది రాజ్యాంగ ఉల్లంఘనగా పేర్కొన్నారు. ప్రజల వద్దకు వెళ్లి వారి ఇబ్బందులు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తుంటే అడ్డగింతలు ఏంటని ప్రశ్నించారు. జిందాల్ భూసేకరణలో జరిగిన ఎన్నో అవకతవకలను త్వరలోనే వెలికి తీస్తానని పోలీసుల బెదిరింపులకు తలొగ్గే ప్రశ్నేలేదన్నారు.ఎవరు ఎన్ని చేసినా న్యాయమే గెలుస్తుందని తమకు న్యాయస్థానంపై నమ్మకం ఉందని ఎమ్మెల్సీ రఘురాజు పేర్కొన్నారు.




## రెసిడెన్షియల్ హాస్టల్స్‌లో విద్యార్థులకి ఆరోగ్య తనిఖీలు

కొత్తవలస , అక్టోబర్11,ప్రభాతవార్త

ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వియ్యంపేట పరిధిలో గల డా,బి. ఆర్. అంబేద్కర్ బాలికలు హాస్టల్, సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌ని వైద్యాధికారి డా.గోపాలకృష్ణ సందర్శించారు. ప్రిన్సిపాల్ ఎన్.వి. ఎస్.లక్ష్మి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పిల్లలకి ఆరోగ్యతనిఖీలు నిర్వహించారు. సేఫ్టీ డ్రింకింగ్ వాటర్ ఉందా, లేదా అని, హాస్టల్ కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్, టాయిలెట్స్, డార్మెట్రీ పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్లో ఈగలు, దోమలు రాకుండామెస్‌లు అమర్చాలని తెలిపారు. త్రాగేనీరు ప్రతీవారం నీటి తనిఖీలు చేయించాలని తెలిపారు.ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, హెచ్.వి.పద్మావతి, హెచ్.ఎస్.ఈశ్వరరావు,వైస్ ప్రిన్సిపాల్ మాధవి, హాస్టల్ వార్డెన్ పద్మావతి, స్టాఫ్ నర్స్ దీప, ఆశ వర్కర్ గౌరీ పాల్గొన్నారు.

## నేర నియంత్రణ చర్యలు చేపట్టాలి : ఎస్పీ ఎఆర్ దామోదర్


శృంగవరపుకోట,అక్టోబర్11,ప్రభాతవార్త




నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ తెలిపారు.జిల్లా ఎస్పీగా నూతన భాద్యతలు చేపట్టిన తరువాత మొదటి సారిగా శనివారం ఆయన ఎస్.కోట పోలీసు స్టేషన్ ను సందర్శించారు. ముందుగా స్టేషన్ రికార్డులను అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.కేసులుపై దర్యాప్తు ముమ్మరం చేయాలని అసాంఘిక కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచాలని ఎస్పీ దామోదర్ సిబ్బందికి సూచించారు.ఎస్.కోట సీఐ వివిన్ మూర్తి,ఎస్ఐ,సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలు తనిఖీ : ఎక్సైజ్ సి ఐ శ్రీనివాసరావు

కురుపాం,అక్టోబర్11 ప్రభాతవార్త



కురుపాం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల మద్యం దుకాణాలను శనివారం సాయంత్రం ఎక్సైస్ సీఐ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి నూతన మద్యం విధానాన్ని నియమ నిబంధన ప్రకారం మద్యం షాపులు నడుపుతు నాణ్యమైన మద్యాన్ని అమ్ముతున్నారో లేదో పరిశీలించి నమూనాలు సేకరించి విశాఖపట్టణం రీజనల్ లేబలేటర్ కి పంపించడం జరుగుతుందన్నారు. గతంలో పంపించిన నమూనాలన్నీ కూడా నాణ్యమైన మద్యం ఉన్నట్లు ధృవీకరించారని, మద్యం నాణ్యానికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా 6302936599 నెంబర్ కి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం ఎక్సైస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వయోధిక పాత్రికేయుడు "బొర్రా"కన్నుమూత

గజపతినగరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

వయోధిక పాత్రికేయుడు, ఎపియుడబ్ల్యూజే మాజీ జిల్లా అధ్యక్షుడు బొర్రా సత్య నారాయణ (80) శుక్రవారం రాత్రి కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలు, అనారోగ్యంతో విజయనగరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కొద్ది రోజులుగా చికిత్స పొందుతున్న సత్యనారాయణ రాత్రి పదిన్నర గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. శనివారం స్వగ్రామమైన గజపతినగరంలో ఆయన అంత్యక్రియలు ఘనంగా ముగిశాయి. సీనియర్ పాత్రికేయుడు సత్యనారాయణ మృతి పట్ల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ మంత్రి పడాల అరుణ, మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య,, ఏఎంసీ చైర్మన్ పివిపి గోపాలరాజు, ఎంపీపీ బెల్లన జ్ఞాన దీపిక, జడ్పిటిసి గార తౌడు, మాజీ ఎంపీపీలు కంది తిరుపతి నాయుడు, మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే గజపతినగరం సీనియర్ పాత్రికేయులు ఎస్. నాగభూషణరావు, కె. రామసత్యం, టీ. శ్రీనివాసరావు, వి. కోటేశ్వరరావు, సత్యనారాయణ, ఎస్. శ్రీనివాసరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు దిమిలి అచ్యుతరావు, శివప్రసాద్, రాజు, పంచాది అప్పారావు మహాపాత్రో, శర్మ తదితరులు కూడా తమ సంతాపం తెలిపారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

25 Glorious years



## నియోజకవర్గ రోడ్లకు మహర్దశ ఎమ్మెల్యే

బొబ్బిలి అక్టోబర్ 11 ప్రభాతవార్త

నియోజకవర్గం రోడ్లకు మహర్దశ పట్టిందని ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే రంగారావు అన్నారు శనివారం మండలంలో అలజంగి గ్రామం వద్ద బొబ్బిలి తెర్లాం రోడ్డు పనులకు ఎమ్మెల్యే బేబీ నాయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4.5 కోట్ల రూపాయలు నిధుల నుండి అలాగే ఆకులు కట్ట రోడ్డుకు 2.9 కోట్లు మంజూరు అయ్యాయని ఈ రెండు పనులు నేడు భూమి పూజ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తికావస్తుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ పారాద వంతెన పనులు పూర్తికానందన వర్షాకాలంలో భారీ వాహనాలను అలజంగి తెర్లాం మీదుగా మళ్లించవలసి వచ్చిందనే కారణంగా బొబ్బిలి తెర్లాం మరియు బొబ్బిలి పట్టణ రోడ్లు పనులు ప్రారంభించలేదని పలుమార్లు పత్రికా ముఖంగా తెలియజేయడమైనదన్న అన్నారు వచ్చే వర్షాకాలం ముందే పారాది వంతెన నిర్మాణం పూర్తి చేయడము లక్ష్యంగా చేసుకున్నామని ఆయన వెల్లడించారు. 4.5 కోట్లతో ఆ రోడ్డు కూడా పూర్తి చేయుటకు నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు

### కూటమి సభ్యులు అసంతృప్తి

జనసేన అధ్యక్షులు గిరడ అప్పలస్వామి. బిజెపి వారు కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేసేటప్పుడు ముందుగా ఆహ్వానం చేయకపోవడంపై అసంతృప్తితో ఉన్నామని అన్నారు. ఏకపక్షంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న అన్నారు.

## గొల్లల ములగాంలో వైసీపీ ఆగడాలకు అడ్డుకట్ట వేసాం..

చీపురుపల్లి అక్టోబర్ 11 ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం గొల్లలమూరు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసినందుకే ఆరోపణలు చేస్తున్నారంటూ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గంట్యాడ సత్య నారాయణ అన్నారు. చీపురుపల్లిల జరిగిన సర్వసభ్య సమావేశంలో గ్రామానికి చెందిన కరిమజ్జి శ్రీనివాస రావులో రేషన్ డిపోని టిడిపి కార్యకర్త ఇంటిలో నడుపుతున్నట్లు అధికారులను నిలదీయడం వాస్తవం కాదన్నారు. గొల్లలములగాం గురించి కొన్ని అవాకులు, చవాకులు అబద్ధాలు మాట్లాడారు అని శనివారం పత్రిక ముఖంగా తెలిపారు. రేషన్ డిపో టీడీపీ కార్యకర్త ఇంటిలో ఉంది అని.. ముందుగా గొల్లలములగాం గ్రామం అంటే ఏంటో వైసీపీ నాయకు లకు బాగా తెలుసు అన్నారు. ప్రశాంతంగా ఉన్న గొల్లలమూలగాం గ్రామంలో అల్లర్లు సృష్టించడానికి వైసిపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారని వారు ఖండించారు.



## పువ్వల నాగేశ్వరావు మృతికి ప్రముఖుల సంతాపం

సాలూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త

సాలూరు పట్టణ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు పువ్వల నాగేశ్వరరావు(67) మృతికి మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస్ శనివారం ఉదయం సంతాపం తెలియజేసి నివాళులు అర్పించారు. వివరాల్లోకి వెళితే మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వల.ఈశ్వరమ్మ భర్త నాగేశ్వరావుకు గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతు విశాఖపట్నం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రాత్రి తుదిశ్వాస విడిచారు.రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్,జర్జాపు.ఈశ్వరరావు వైసీపీ నియోజవర్గం నాయకులు కార్యకర్తలు, పట్టణ కౌన్సిల ర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇదిగో గొయ్యి.. ఆదమరిస్తే అంతేనోయి

మక్కువ అక్టోబర్ 11 ప్రభాతవార్త



మండలంలోని సీబిల్లి పెద్దవలస నుండి మావుడి వెళ్లే రహదారికి ఆనుకుని కాముడువల వెళ్లే బీటీ రహదారి మధ్యలో ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద గొయ్యి ఏర్పడింది. ఈ రహదారి నిర్మాణం జరిగి సుమారు నాలుగు సంవత్సరాలు దాటినప్పటికీ రహదారి నిర్వహణ సరిగా లేక ఎక్కడికి అక్కడ రహదారి దెబ్బతింది. రోడ్డు మధ్యలో గొయ్యి గత రెండేళ్లుగా ఏర్పడినప్పటికీ స్థానిక రైతులు జెసిబి సహాయంతో అనేకమార్లు పూడ్చారు. అయితే ఈ ఏడాది వర్షాలు ఎక్కువ అవడంతో రహదారి గొయ్యి పెద్దదిగా అవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు దృష్టికి అనేకమార్లు సమస్య తీసుకువెళ్లపటికి ప్రయోజనం లేకుండా పోయిందని వారు వాపోయారు. ఇప్పటికైనా ఐటీడీఏ అధికారులు చొరవ తీసుకొని గొయ్యిని పూడ్చే ఏర్పాటు చేయాలని కాముడువలస గ్రామ గిరిజనలు కోరుతున్నారు.



## ఏకలవ్య పాఠశాలకు సోకిన పచ్చకామర్ల

### చికిత్స పొందుతున్న 30 మంది విద్యార్థులు

కురుపాం, అక్టోబర్ 11, ప్రభాతవార్త

కురుపాం గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మృతి చెంది, 120 మందికి పచ్చకామర్ల వ్యాధి సోకిన సంఘటన మరువక ముందే కురుపాం ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు శోకటంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. ఏకలవ్యలో 360 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించగా అందులో 30 మందికి పచ్చకామర్ల వ్యాధి సోకినట్లు గుర్తించారు. వీరిలో ఇద్దరు పరిస్థితి విషమంగా వండటంతో వీరికి కేజీహెచ్‌కు తరలించగా మిగిలిన విద్యార్థులకు కురుపాం, పార్వతీపురం జిల్లా ఆస్పత్రిలలో చికిత్స పొందుతున్నారు గురుకులంకు ప్రక్కనే గల ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు వ్యాధి వ్యాపించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

## మేకల కాపరి హత్య

కురుపాం, అక్టోబర్11ప్రభాతవార్త



పొలంలో మేకలు దిగితే కాపరిని హత్య చేసిన ఘటన జరిగింది. శనివారం కురుపాంలో జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హుకుంపేట గ్రామానికి చెందిన రాయగడ మల్లన్న దొర తన వరిచేను లోకి మేకలు దిగాయనే కోపంతో కురుపాం మేదరవీధికి చెందిన రాయగడ రాజుతో ఘర్షణ పడ్డాడు. అక్కడే ఉన్న రాజు తండ్రి పిల్లి రాములు అనే వ్యక్తి తలపై కర్రతో బలంగా కొట్టాడు. దాంతో కుటుంబ సభ్యులు 108 కి సమాచారం ఇవ్వగా అందుబాటులో లేకపోవడంతో సైకిల్ పై క్షతగాత్రుడును ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాములు మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## మద్యం షాపులు పూర్తిస్థాయి తనిఖీలు

గరుగుబిల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

రాష్ట్రంలో నూతన మధ్య విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి నాణ్యమైన మద్యమును అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ నిబద్ధతతో పనిచేస్తున్నాయి ఇందులో భాగంగా విజయనగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ్రీ డిప్యూటీ కమీషనర్ వారి ఆదేశాల మేరకు సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం షాపులు నందు పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించి మద్యం నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించాక అక్కడికక్కడే నమూనాలను పరీక్షించి ఆ తరువాత రసాయన విశ్లేషణ నిమిత్తం విశాఖపట్నంలో గల ఎక్సైజ్ లేబరేటరీకి పంపించడం జరుగుతుంది. ఇందులో భాగంగా గత అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సీతానగరం, బలిజిపేట, గరుగుబిల్లి మండలాల్లో గల 12 లైసెన్స్ ప్రైవేట్ మద్యం షాపుల నుండి నమూనాలను సేకరించి నివేదికలను తెప్పించడం జరిగింది. సాంపిల్స్ ని విశాఖపట్నం లేబరేటరీ కి పంపించడం జరిగింది. ఇక మీదట కూడా ప్రతి నెల అన్ని షాపుల నందు నమూనాలను సేకరించి పరీక్షించడం ద్వారా మద్యం యొక్క నాణ్యతను తెలుసుకోవడం జరుగుతుంది. మరియు ఈ సందర్భంగా వినియోగదారులకు ఎవరికైనా మద్యం నాణ్యతకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే మా టోల్ ఫ్రీ నెంబరు 14405 కి ఫిర్యాదు చేయవచ్చునని సీతానగరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి. పద్మావతి తెలియజేసినారు.

## జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు వరం

కొమరాడ,అక్టోబర్11, ప్రభాతవార్త:



జిఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని కొమరాడ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఉదయ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో శనివారం కుమ్మరగుంటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఎన్.డి.ఏ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. ప్రతి కుటుంబానికి 15,000 వరకు ఆదా అవుతుందని తెలిపారు. కిరాణా సామాగ్రి 13 శాతం, దుస్తులు,చ పాదరక్షలు 7 శాతం, రోజువారి నిత్యవసరాలు 13 శాతం, మందులు 7 నుండి 12 శాతం, ఆరోగ్యం, జీవిత బీమా 18 శాతం, స్టేషనరీ 7 శాతం వరకు పొదుపు అవుతుందని తెలిపారు.తెదేపా నాయకులు గొట్టాపు త్రినాధం, లక్ష్మణరావు, రాఘవేంద్రరావు, భానుజీ రావు, బత్తిలి శ్రీనివాసరావు, నూకరాజు, పడాల హరిప్రసాద్, మజ్జి కిరణ్, కిషోర్ ,బురిడి వేణు, రాజశేఖర్, ఉడతల సత్యం,జనసేన మండల పార్టీ కన్వీనర్ శ్రీకర్ ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్, పి గోపాలకృష్ణ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# తెర




## కథ చాలా యూనిక్‌గా ఉంటుంది ఆడియన్స్‌కి ఖచ్చితంగా నచ్చుతుంది

'మిరాయ్' లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'తెలుసు కదా'. స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్. ప్రముఖ స్టైలిస్ట్‌ఫిల్మ్ మేకర్ నీరజా కోన దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. తెలుసు కదా అక్టోబర్ 17న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ రాశి ఖన్నా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**'తెలుసుకదా' లో మిమ్మల్ని ఎక్స్‌యిట్ చేసిన ఎలిమెంట్స్?**

చాలా ట్రయాంగిల్ లవ్ స్టోరీస్ చూసుకుంటాం. కానీ ఇందులో ఒక యూనిక్ పాయింట్ వుంది. ఆ పాయింట్ మీరు థియేటర్స్‌లో చూడాలి. అది ఆడియన్స్‌ని ఎక్స్‌యిట్ చేస్తుంది. ఈ సినిమా షూటింగ్‌లో చాలాసర్‌ప్రైజ్ అయ్యాను. అలాంటి సర్ ప్రైజ్ ఆడియన్స్ ఎక్స్‌పీరియన్స్ చేస్తారు. చాలా కొత్తఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.

**కథ విన్నప్పుడు ఏం అనిపించింది?**

కథ చాలా ఎంజాయ్ చేశాను. నీరజ ప్రతి క్యారెక్టర్‌ని అద్భుతంగా రాసింది. చాలా లేయర్స్ వున్నాయి. ఇందులో మూడు పాత్రలు చాలా డిఫరెంట్ గా వుంటాయి. ఆ మూడు పాత్రలు బ్యాలెన్స్ చేయడం చాలా టఫ్. నేను చాలా లవ్ స్టోరీస్ చేశాను. కానీ ఇది చాలా డిఫరెంట్. వెరీ న్యూ ఎక్స్ పీరియన్స్. ఈ సినిమా చేస్తున్నపుడు చాలా ట్రిగ్గర్ అయ్యాను.

**సిద్దుతో వర్క్ ఎక్స్ పీరియన్స్ గురించి ?**

సిద్దు ఆన్ సెట్ లో క్రాఫ్ట్ మీద చాలా సీరియస్‌గా వుంటారు. ఆయనకి ప్రతి క్రాఫ్ట్ మీద చాలా గ్రిప్ వుంటుంది.

**డైరెక్టర్ నీరజ గురించి?** నీరజకథ చెప్పినప్పుడు షాక్ అయ్యాను. అంతయూనిక్ స్క్రిప్ట్ ఎలా రాయగలిగారనిపించింది. తనకు ప్రతి విషయంపై నాలెడ్జ్ వుంది. ఒక ఎక్స్ పీరియన్స్ డైరెక్టర్ తో వర్క్ చేసినట్లుగానే అనిపించింది.

**మీకు ఎలాంటి కథలు చేయాలనీ వుంది?** నాకు మైథలాజిక్ సినిమాలు ఇష్టం, అలాగే హారర్ బ్యాక్ డ్రాప్ వున్న కథలు కూడా ఇష్టం.

**తమన్ మ్యూజిక్ గురించి?** తమన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. చాలా పాషన్ తో వర్క్ చేస్తారు. మల్లిక గంధ పెద్ద హిట్ అయ్యింది. పాటలన్నీ చాలా అద్భుతంగా వచ్చాయి.

**శ్రీనిధి గురించి ?** మా కాంబినేషన్‌లో చాలా మంచి సీన్స్ వున్నాయి. తను చాలా ఫన్ పర్సన్. మేము మంచి ఫ్రెండ్స్ అయ్యాం.

**అప్ కమింగ్ ప్రాజెక్ట్స్ గురించి? పవన్ కళ్యాణ్ గారితో ఉస్తాద్ భగత్ సింగ్** చేస్తున్నాను. పవన్ కళ్యాణ్ తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్. ఆయన ఫాలోయింగ్, ఒరా నెక్స్ట్ లెవల్. హిందీలో నాలుగు ప్రాజెక్ట్స్ చేస్తున్నాను. ఆల్ ది బెస్ట్ థాంక్ యూ .

## ప్రొడక్షన్ నంబర్1గా రాబోతోన్న 'అమీర్ లోగ్' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్




యూత్ ఫుల్ కామెడీతో వచ్చే కంటెంట్‌కు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. యూత్‌ను ఆకట్టుకునే చిత్రాల్ని తెరకెక్కించడంలో మేకర్స్ ఎప్పుడూ ముందుంటారు. ఈ క్రమంలో అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్ నుంచి ప్రొడక్షన్ నంబర్ 1గా రానున్న చిత్రంలో ఎంసీ హరి, మనోజ్, శశిధర్ హీరోలుగా.. వేదశ్రీ, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి కీలక పాత్రలు పోషిస్తున్నారు. రమణ రెడ్డి సోమ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మాధవి రెడ్డి సోమ నిర్మాతగా, మనోహర్ రెడ్డి మంచురి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ఈ ప్రొడక్షన్ నెం.1 చిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను మేకర్స్ అధికారికంగా ఆవిష్కరించారు. సక్సెస్ ఫుల్ హీరో శ్రీ విష్ణు చేతుల మీదుగా రిలీజ్ చేయించిన 'అమీర్ లోగ్' టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌ను లాంచ్ చేసిన అనంతరం నటుడు శ్రీ విష్ణు టీంకి ఆల్ ది బెస్ట్ తెలిపారు. 'అమీర్ లోగ్' పేరుతో ఉన్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ చూస్తుంటే.. ముగ్గురు స్నేహితుల చుట్టూ తిరిగే ఓ వినోదాత్మకమైన కథ అని తెలుస్తోంది. పోస్టర్‌లో ఛార్మినార్, ఇరానీ చాయ్ అని రాసి ఉన్న బోర్డుని చూస్తుంటే ఈ స్టోరీ అంతా కూడా హైదరాబాద్ నేపథ్యంలోనే సాగనున్నట్టుగా అనిపిస్తోంది.

ఈ చిత్రానికి ఎస్‌వికె సినిమాటోగ్రఫీని అందిస్తుండగా.. స్మరన్ సాయి సంగీతం అందిస్తున్నారు. రోహిత్ పెనుమత్స ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ పాజిటివ్ ఇంప్రెషన్ ఇవ్వడంతో 'అమీర్ లోగ్' ప్రేక్షకులలో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసింది. ఈ మూవీకి సంబంధించిన ఇతర విషయాల్ని త్వరలోనే ప్రకటించనున్నారు. తారాగణం: ఎంసీ హరి, మనోజ్, శశిధర్, వేదశ్రీ, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి తదితరులు.

## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంతాన ప్రాప్తిరస్తు

టీజర్, లిరికల్ సాంగ్స్ వంటి ప్రమోషనల్ కంటెంట్ తో ప్రేక్షకుల్లో కావాల్సినంత బజ్ క్రియేట్ చేస్తున్న యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ సంతాన ప్రాప్తిరస్తు రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమాను నవంబర్ 14న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ఈ రోజు మేకర్స్ ప్రకటించారు. నేటి సమాజంలో యూత్ కపుల్స్ ఎదుర్కొంటున్న ఓ సమస్య నేపథ్యంగా కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్, ఛాట్ బస్టర్ మ్యూజిక్‌తో రూపొందిన 'సంతాన ప్రాప్తిరస్తు' సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. 'సంతాన ప్రాప్తిరస్తు' చిత్రంలో విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. వెన్నెల కిషోర్ డాక్టర్ భ్రమరం క్యారెక్టర్‌లో నవ్వించబోతున్నారు. మధుర ఎంటర్ టైన్ మెంట్, నిరి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్న 'సంతానప్రాప్తిరస్తు'. చిత్రాన్ని దర్శకుడు సంజీవ్ రెడ్డి రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందించారు. నటీనటులు విక్రాంత్, చాందినీ చౌదరి, వెన్నెల కిషోర్, తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, హర్షవర్ధన్, బిందు చంద్రమోళి, జీవన్ కుమార్, సత్య కృష్ణ, తాగుబోతు రమేష్, అభయ్ బేతిగంటి, కిరీటి, అనీల్ గీల, సద్దాం తదితరులు. టెక్నికల్‌టీమ్:డైరెక్టర్ : సంజీవ్‌రెడ్డి, ప్రొడ్యూసర్:మధుర శ్రీధర్‌రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి, స్టోరీ, స్క్రీన్ ప్లే సంజీవ్ రెడ్డి, షేక్ దావూద్ జి. మ్యూజిక్ డైరెక్టర్ సునీల్ కశ్యప్: బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్: అజయ్ అరసాడ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎ మధుసూదన్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మహి రెడ్డి: పండుగుల



## దిల్‌రాజు, విజయ్ దేవరకొండ.. కొత్త సినిమా ప్రారంభం



పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన స్టార్ హీరో విజయ్ దేవరకొండ, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్, టాలెంటెడ్ డైరెక్టర్ రవికిరణ్ కోలా కాంబినేషన్ క్రేజీ మూవీస్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్న కొత్త సినిమా ఈ రోజు హైదరాబాద్ లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. రాజా వారు రాణి గారు సినిమాతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీసీ సంస్థలో వస్తున్న 59వ సినిమా ఇది. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన కీర్తి సురేష్ నాయికగా నటిస్తోంది. ఈ చిత్ర ముహూర్తపు సన్నివేశానికి ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ ఇవ్వగా, ప్రొడ్యూసర్ నిరంజన్ రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు హను రాఘవపూడి ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ సినిమా ఈ నెల 16వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్ కు వెళ్లనుంది. ఈ ప్రెస్టీజియస్ మూవీని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. నటీనటులు విజయ్ దేవరకొండ, కీర్తి సురేష్, తదితరులు.

## కె - ర్యాంప్‌లో కంప్లీట్ ఎనర్జిటిక్ క్యారెక్టర్ చేశా ఈవెంట్ లో సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం

సక్సెస్‌ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "కె -ర్యాంప్. ఈసినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేశ్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'కె ర్యాంప్' సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహి స్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈరోజుఈ సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో డైలాగ్ రైటర్ రవి మాట్లాడుతూ 'కె ర్యాంప్' సినిమా కథ విన్నప్పుడు చాలా ఎంటర్ టైనింగ్ గా అనిపించింది. ఈ కథను ఎంతో మెచ్యూర్డ్ గా తెరకెక్కించారు మా డైరెక్టర్ నాని. ప్రొడ్యూసర్ రాజేశ్‌కి ప్రతి డైలాగ్ గుర్తుంటుంది. హీరో కిరణ్ అబ్బవరం ఎనర్జిటిక్ గా పర్ ఫార్మ్ చేశారు. మీరు ట్రైలర్ లో చూసింది కొంతే. సినిమా కంప్లీట్‌గా ఎంటర్ టైన్ చేస్తుంది. ఈ సినిమా చేస్తున్న టైమ్ లోనే తప్పకుండా సక్సెస్ అవుతుందనే నమ్మకం కలిగింది. అన్నారు..డైరెక్టర్ జైన్స్ నాని మాట్లాడుతూ, ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నా. ట్రైలర్ లోని ఎనర్జీకి సినిమా ఏమాత్రం తగ్గదు., ఈ దీపావళికివస్తున్న నాలుగు సినిమాలు హిట్ కావాలి. అందులో మన తెలుగు హీరో కిరణ్ చేసిన 'కె ర్యాంప్'ఒక మెట్టు పైనే ఉండాలి. మా సినిమా రిలీజ్ డేట్ ను చాలా రోజుల కిందటే ఫిక్స్ చేశాం. మిగతా చిత్రాలతో పాటు మా మూవీ కూడా సక్సెస్ అయ్యివారి బ్యానర్స్ లాగే మా సంస్థకూ పేరు తెస్తుందని ఆశిస్తున్నాం. యాక్టర్ వీకేనరేష్ మాట్లాడుతూ దీపావళి పండక్కి మీరు కొనే టపాసు రెండు నిమిషాలే ఉంటుంది. కానీ మీరు కొనే టిక్కెట్టుతో మా సినిమా రెండు గంటలు ఎంటర్ టైన్ మెంట్‌ఇస్తుంది. ఈదీపావళి నైట్‌కెర్యాంప్ థియేటర్స్‌లో సెలబ్రేట్ చేసుకుందాం సామజవరగమన సినిమాతో ఈసంస్థ నన్ను కొత్తగా చూపించింది. ఈ చిత్రంతో మరింత వైవిధ్యమైన పాత్రతో మీ ముందుకు వచ్చే అవకాశం కల్పించింది. కిరణ్‌తో కలిసి నటించడాన్ని ఎంజాయ్ చేశాను. ఈ తరంలో టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ జైన్స్ నానితో కె ర్యాంప్ మూవీ చేయడం హ్యాపీగా ఉంది. ఈ కాంబో నుంచి మరిన్ని కె ర్యాంప్ వంటి ఎనర్జిటిక్ మూవీస్ రావాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ. కె ర్యాంప్ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఇంతభారీగా వస్తారని మేమూ ఊహించలేదు. లేకుంటే మరో ప్లేస్‌లో చేసేవాళ్లం. ఈవెంట్ లోపలికి రాలేక బయటే ఉండిపోయిన వారికి సారీ చెబుతున్నా. కొత్త స్క్రిప్ట్ చేద్దామనే ఉద్దేశంతో క అనే సినిమాను చేశాను. అయితే కె ర్యాంప్' ర్యాంప్ మాత్రం మీకోసం నా ఫ్యాన్స్ కోసం చేశాను. అప్పటికి నేను ఒక్క సినిమానే చేసినా నా రెండో చిత్రం ఎస్ఆర్ కల్యాణమండపంను థియేటర్స్ లో చూసి మీరంతా ఆదరించారు. నాపర్ ఫార్మెన్స్ ను ఎంజాయ్ చేశారు. అప్పటి నుంచి నాని నాతో మూవీ చేయాలని అడుగుతూ వచ్చారు. "కె ర్యాంప్"మూవీకి కర్త కర్మ క్రియ అన్నీ నానీనే. ఈ సినిమా చేస్తున్నంతసేపూ నా నవ్వు ఇలాగే ఉంది. దీపావళి కంటే ఈ దీపావళికి ఇంకా బాగుంటుంది నన్ను చూసి నమ్మండి. మీరు థియేటర్స్‌లో గట్టిగా నవ్వుకుంటారు.



## మాస్టర్ మహేంద్రన్ నటించిన 'వసుదేవసుతం' టీజర్ విడుదల..



బేబీ చైత్ర శ్రీ బాదర్ల, మాస్టర్ యువ్వాంశ్ కృష్ణ బాదర్ల సమర్పణలో ధనలక్ష్మి బాదర్ల నిర్మిస్తున్న చిత్రం 'వసుదేవసుతం'. మాస్టర్ మహేంద్రన్ హీరోగా వైకుంఠ్ బోను దర్శకత్వం వహించిన ఈ మూవీకి సంబంధించిన టైటిల్ గ్లింప్స్ ఇప్పటికే అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. రెయిన్‌బో సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను తాజాగా ప్రముఖ హీరో సత్య దేవ్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్..ఈ కథ ధర్మానికి అడ్డొస్తే.. మేనమామ అయినా, లక్షల బంధుగణమైనా, ఎదురుగా కోట్ల సాయుధులే ఉన్నా.. ధర్మ హింస తథైవచ అన్న శ్రీ కృష్ణుడిదే కాదు. ధర్మాన్ని కాపాడేందుకు ఎంతటి మారణహోమానికైనా ఎదురెళ్లే ఓ యువకుడిది అంటూ ఎంతో పవర్ ఫుల్‌గా సాగిన డైలాగ్‌తో టీజర్‌ను అద్భుతంగా ప్రారంభించారు. హీరో ఎంట్రీ.. గుడి, గుప్త నిధిని చూపించినట్టుగా వేసిన షాట్స్, హీరో హీరోయిన్ల ట్రాక్.. హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లతో టీజర్‌ను గూస్ బంప్స్ వచ్చేలా కట్ చేశారు. మరీ ముఖ్యంగా టీజర్ చివర్లో కత్తితో నరికే సీన్ మాత్రం రోమాలు నిక్కబొడుచుకునేలా ఉంది. ఇక ఈ టీజర్ మణిశర్మ ఇచ్చిన ఆర్ఆర్ మాత్రం నెక్స్ట్ లెవెల్లో ఉంది. ఇక పార్కింగ్ మూవీ ఫేమస్ జిజ్జు సన్నీ సినిమాటోగ్రఫీ మాత్రం అద్భుతంగా అనిపిస్తోంది. ఈటీజర్‌లోనే ఇంత గ్రాండ్‌నెస్ కనిపిస్తుందంటే.. సినిమా వేరే లెవెల్లో ఉంటుందని అర్థం అవుతోంది. రిలీజ్ డేట్‌కు సంబంధించిన వివరాల్ని త్వరలోనే చిత్రయూనిట్ ప్రకటించనుంది. తారాగణం: మాస్టర్ మహేంద్రన్, అంబికావాణి, జాన్ విజయ్, మిమ్‌గోపి, సురేష్‌చంద్ర మీనన్, ఈశ్వర్య లక్ష్మి, తులసి, రాజీవ్ కనకాల, టార్జన్, రామరాజు, బద్రమ్, జబర్ధస్త్ రాంప్రసాద్, శివన్నారాయణ, దువ్వాసి మోహన్, సుమేత బజాజ్ తదితరులు.

## "ఫెయిల్యూర్ బాయ్స్ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్



క్రాంతి, అవితేజ్, ప్రదీప్, సుపర్ణ, పవని ప్రధానపాత్రల్లో నటించినసినిమా ఫెయిల్యూర్ బాయ్స్. ఇతర కీలక పాత్రల్లో సుమన్, నాజర్, తనికెళ్లభరణి నటించారు. ఈ చిత్రాన్నిశ్రీ గురుదక్షిణ మూర్తి ఫిలింస్ బ్యానర్ పై వీవీఎస్ కుమార్, ధన శ్రీనివాస్ జామి, లక్ష్మీ వెంకట్ రెడ్డి నిర్మించారు. వెంకట్ రెడ్డి ఉసిరిక దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న"ఫెయిల్యూర్ బాయ్స్" సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనిర్మాత ధన శ్రీనివాస్ జామి మాట్లాడుతూ ఈ రోజు మా "ఫెయిల్యూర్ బాయ్స్" చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా వినోదంతో పాటు మంచి సందేశాన్ని ఇచ్చేలా ఈ చిత్రాన్ని నిర్మించాం. చిత్ర నిర్మాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. అన్నీ కుదిరితే ఈ నెలలోనే మా చిత్రాన్ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం. చిత్ర నిర్మాణంలో నాకు సపోర్ట్ గా నిలిచినా నా స్నేహితుడు వెంకట్ రెడ్డికి థ్యాంక్స్. త్వరలోనే ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కూడా నిర్వహించబోతున్నాం. ఆ రోజు మూవీ గురించి మరింత డీటెయిల్డ్ గా మాట్లాడుతాను. అన్నాంట్రెస్టింగ్ గా ఉంది. ఈ చిత్రంలో సుమన్, నాజర్, తనికెళ్ల భరణి లాంటి మంచి నటులు ఉన్నారు. యంగ్ టీమ్ అంతా ఈ సినిమాకు వర్క్ చేసింది. "ఫెయిల్యూర్ బాయ్స్" సినిమా పెద్ద సక్సెస్ అందుకుని దర్శక నిర్మాతలకు, మూవీ టీమ్ అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా. అన్నారు. ఈ కార్యక్రమంలో "ఫెయిల్యూర్ బాయ్స్"చిత్రానికి పనిచేసిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొని సినిమా విజయంపై నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## మిత్రమండలి సెన్సార్ పూర్తి

యు/ఎ సర్టిఫికెట్ ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా విజయేందర్ దర్శకత్వంలో బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్తాస్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో సెన్సార్ కార్యక్రమాల్ని కూడా చిత్రయూనిట్ పూర్తి చేసుకుంది. మిత్ర మండలిఆద్యంతం వినోదభరితంగా ఉందని, సమాజంలోని వ్యవస్థల మీద సున్నితంగా విమర్శనాస్త్రాల్ని సంధించారని కొనియాడారు. మిత్ర మండలిని బడ్డీ కామెడీ యాంగిల్‌లో చూపిస్తూనే మంచి సెటైరికల్ మూవీగా తెరకెక్కించారని అభినందించారు. అన్నివర్గాల ప్రేక్షకులు చూడాల్సిన చిత్రమని యు/ఎ సర్టిఫికెట్‌ను జారీ చేశారు. ఆద్యంతం అందరినీ ఆకట్టుకునేలా మిత్ర మండలిని తెరకెక్కించారు. మిత్ర మండలిచిత్రంలో ప్రియదర్శి, నిహారిక ట్రాక్.. విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా కామెడీ హైలెట్ కానుందని అర్థం అవుతోంది. ఇక స్పెషల్ అట్రాక్షన్‌గా వెన్నెల కిషోర్, సత్య, వీటీవీ గణేష్ పాత్రలు ఉండబోతోన్నాయి. అందరినీ సర్ ప్రైజ్ చేసేందుకు బ్రహ్మానందం కూడా కనిపించబోతోన్నారు. పాజిటివ్ బజ్ క్రియేట్ చేసిన ఈ మూవీని అక్టోబర్ 16న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. నటీనటులు : ప్రియదర్శి, నిహారిక ఎన్‌ఎమ్, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా నటించారు, వీరిలో వెన్నెల కిషోర్, సత్య, విటివి గణేష్‌తదితరులు. సాంకేతిక బృందం:బ్యానర్: సప్తఅశ్వమీడియా వర్క్స్, వైరా



ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ బివివర్క్స్ బ్యానర్, బన్నీవాస్, నిర్మాతలు: కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, సహనిర్మాత: సోమరాజు, పెన్మెట్సా, ఎగ్జిక్యూటివ్ నిర్మాత : రాజీవ్‌కుమార్, రామ సంగీతం: ఆర్ఆర్ ధ్రువన్‌సినిమాటోగ్రఫీ : సిద్దార్థ్ ఎస్జెఎడిటింగ్ పీకే ప్రొడక్షన్ డిజైన్: గాంధీ నడికుడికర్:కాస్ట్యూమ్స్ శిల్ప టంగుటూరు పీఆర్వో : లక్ష్మీమీ వేణుగోపాల్.

## సురేశ్ ప్రొడక్షన్స్ గోదావరి సిరీస్ 'ఆనందలహరి'

సురేశ్ ప్రొడక్షన్స్ ఎస్‌పిఐ మినీ సగర్వంగా ప్రజెంట్ చేస్తున్న 'ఆనందలహరి' తూర్పు, పశ్చిమ గోదావరి నేపథ్యంలో సాగే హార్ట్ టచ్చింగ్ ఫ్యామిలీ రొమాంటిక్ కామెడీ. ప్రేమ, నవ్వులు కలిపిన ఈ సిరీస్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించబోతోంది.

ఈ సిరీస్‌ను 13వదాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత సాయి వనపల్లి రచన, దర్శకత్వంవహించగా, ప్రవీణ్ ధర్మపురి నిర్మించారు. ఈ అద్భుతమైన ప్రాజెక్ట్‌ని విజనరీ సురేశ్ దగ్గుబాటి బ్యానర్ పై సమర్పిస్తున్నారు. ద్వారాయువ దర్శకులు, రచయితలు, టెక్నీషియన్లకు తమ కథలు, ఆలోచనలను అత్యుత్తమ నాణ్యతతో రూపొందించడానికి అవకాశం కల్పించడం సురేశ్ బాబు లక్ష్యం. రామానాయుడు స్టూడియోస్‌లో ఆధునిక సదుపాయాలతో ఈ కలనునిజంచేస్తోంది. ఆనందలహరిలోఅభిషేక్ బొడ్డేపల్లి, బ్రమరాంబి కాటుటిక ప్రధానపాత్రల్లో నటించారు, జాయ్ సోలమన్ సంగీతాన్ని అందించారు. ఈట్రైలర్‌ఇప్పటికే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. రిఫ్రెషింగ్ టోన్, ప్లజెంట్ విజువల్స్ హ్యూమర్‌తో సిరీస్ కోసం అంచనాలను పెంచింది.

ఈదీపావళికి అక్టోబర్ 17న, ఎహెచ్ఎలో విడుదలకానున్న "ఆనందలహరి"తో గోదావరి కుటుంబాల ఆనందాలు, ఎమోషన్స్‌ని మనసారా ఆస్వాదించడానికి సిద్ధంగా ఉండండి.

